అనుదినం... జనస్వరం


www.navatelangana.com

నవతెలంగాణ

ఆదివారం 02-02-2025

సమగ్ర తెలుగు దినపత్రిక

సంపుటి : 11 సంచిక : 33 | Published from Hyderabad, Rangareddy, Khammam, Karimnagar | 16 పేజీలు + వెబ్‌లో (సోపతి) వెల : 8.00



కార్పొరేట్లకే మూటలు

సామాన్యులకు మాటలే / రూ.50,65,345 కోట్ల కేంద్ర బడ్జెట్

- బీమా రంగంలో 100 శాతం ఎఫ్‌డీఐలు
- రూ.47 వేల కోట్ల డిజిన్వెస్ట్‌మెంట్ లక్ష్యం
- మెడికల్ టూరిజంలో ప్రయివేటు పెట్టుబడులు
- గిగ్ వర్కర్లకు బీమా
- రూ.12 లక్షల వరకు ఆదాయపు పన్ను మినహాయింపు
- ద్రవ్యోల్బణం, పెరిగిన ధరలతో పోలిస్తే తక్కువే

బడ్జెట్ ఇలా..

రెవెన్యూ వసూళ్లు	: రూ.34,20,409 కోట్లు
మూలధన వసూళ్లు	: రూ.16,44,936 కోట్లు
రెవెన్యూ వ్యయం	: రూ.39,44,255 కోట్లు
మూలధన వ్యయం	: రూ.11,21,090 కోట్లు

రంగాలవారీ కేటాయింపులు

1. రక్షణ	- రూ.4,91,732 కోట్లు
2. గ్రామీణాభివృద్ధి	- రూ.2,66,817 కోట్లు
3. హోం వ్యవహారాలు	- రూ.2,33,211 కోట్లు
4. వ్యవసాయం మరియు అనుబంధ కార్యకలాపాలు	- రూ.1,71,437 కోట్లు
5. విద్య	- రూ.1,28,650 కోట్లు
6. ఆరోగ్యం	- రూ.98,311 కోట్లు
7. పట్టణాభివృద్ధి	- రూ.96,777 కోట్లు
8. ఐటీ మరియు టెలికాం	- రూ.95,298 కోట్లు
9. విద్యుత్	- రూ.81,174 కోట్లు
10. వాణిజ్యం, పరిశ్రమ	- రూ.65,553 కోట్లు
11. సామాజిక సంక్షేమం	- రూ.60,052 కోట్లు
12. శాస్త్రీయ విభాగాలు	- రూ.55,679 కోట్లు

కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలమ్మ కార్పొరేట్ల పక్షాన నిలిచారు. సామాన్యులకు తాయిలాలు ఇచ్చినట్టే చేస్తూ, కార్పొరేట్ల ఆదాయాలు మరింత పెరిగే నిర్ణయాలు తీసుకున్నారు. మోడీ సర్కార్ గొప్పగా చెప్తున్న రూ.12 లక్షల వరకు ఆదాయపన్ను రాయితీ వెనుక కార్పొరేట్ల డిమాండ్లు ఉన్నాయి. పెరిగిన ద్రవ్యోల్బణం, నిత్యవసరవస్తువుల ధరలతో సామాన్య, దిగువ, ఎగువ మధ్య తరగతి ప్రజల కొనుగోలు శక్తి సన్నగిల్లింది. ఫలితంగా కార్పొరేట్ల ఆదాయాలు తగ్గాయి. దీనితో పై తరగతుల ప్రజలకు ఆర్థిక వెసులుబాటు కల్పించాలనే డిమాండ్లు పెరిగాయి. వారి ఆదాయాలు పెరిగితే కొనుగోలు శక్తి పెరిగి, తమ సంపద మరింత రెట్టింపు అవుతుందనేది కార్పొరేట్ల విశ్లేషణ. దీనికి ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ కామన్‌మ్యాన్ ట్యాగ్‌లైన్ తగిలించి, కార్పొరేట్ల కోరికను తీర్చారు. ప్రభుత్వరంగ సంస్థల్లో వాటాలు అమ్మేందుకు డిజిన్వెస్ట్‌మెంట్ లక్ష్యాలను పెంచారు. బీమా ప్రీమియంలు భారీగా పెంచేసి, వాటిపై 18 శాతం జీఎస్టీ వసూలు చేస్తూ, ఆ రంగంలోకి వందశాతం విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులకు అనుమతులు ఇచ్చేశారు. బీహార్, ఢిల్లీ ఎన్నికల నేపథ్యంలో సొమ్మును అక్కడే ఎక్కువగా కేటాయించారు. రాష్ట్రాల ఆర్థిక అసమానతలను పట్టించుకోలేదు. తాము, తమ మిత్రపక్షాలు అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో అధిక నిధులు కేటాయించుకున్నారు. కాంగ్రెస్, వామపక్ష పాలిత రాష్ట్రాలపై చిన్నచూపు చూసారు. రైల్వే బడ్జెట్‌లోనూ ఇదే వివక్ష కనిపించింది. యావత్ బడ్జెట్‌లో ఎక్కడా తెలంగాణ పేరే లేకపోవడం మరో విశేషం.

ధరలు పెరిగేవి..

10 - 20 శాతానికి అల్లికల దుస్తులపై కస్టమ్స్ పన్ను పెంపు



- దిగుమతి చేసుకునే కొవ్వొత్తులు, విలాసవంతమైన పడవలు
- పాలీవినైల్ క్లోరైడ్ (పీవీసీ) ఉత్పత్తులు
- విదేశీ చెప్పులు
- స్మార్ట్ మీటర్లు, సోలార్ బ్యాటరీలు



ధరలు తగ్గేవి..

- క్యాన్సర్ మందులు ప్రాణాలను రక్షించే మందులు



- ఎల్‌సీడీ, ఎల్ఈడీ టీవీలు



- మొబైల్ ఫోన్లు
- వైద్య పరికరాల
- తోలు వస్తువులు
- ఫ్రోజెన్ చేపలు
- చేపల పేస్ట్
- వెట్ బ్లూ లెదర్



- క్యారియర్-గ్రేడ్ ఈథర్నెట్ స్విచ్‌లు
- 12 కీలకమైన ఖనిజాలు

న్యూఢిల్లీ : సామాన్యులకు మాటలు చెప్పి.. కార్పొరేట్లు, పారిశ్రామికవేత్తలకు మూటల్లో వడ్డించే మోడీ ప్రభుత్వం తాజా బడ్జెట్‌లోనూ అదే పరంపరను కొనసాగించింది. ఎట్టకేలకు మధ్య తరగతి ప్రజలు, ఉద్యోగుల డిమాండ్‌కు మాత్రం ఎన్‌డీఏ సర్కార్ తలొగ్గింది. ఎన్నో ఏండ్ల నుంచి ఆదాయపు పన్ను పరిమితులను పెంచాలనే డిమాండ్‌తో తాజాగా రూ.12 లక్షల వరకు ఆదాయపు పన్ను మినహాయింపును ఇచ్చింది. అయితే ద్రవ్యోల్బణం, పెరిగిన ధరలతో పోలిస్తే ఇది తక్కువే. ఆర్థిక సంవత్సరం 2025-26కు గాను రూ.50,65,345 కోట్లతో వార్షిక బడ్జెట్‌ను కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ శనివారం పార్లమెంట్‌లో ప్రవేశపెట్టారు. ఇందులో అధిక భాగం పారిశ్రామిక వర్గాలకే దక్కింది. "దేశమంటే మట్టి కాదోయ్.. దేశమంటే మనుషులోయ్" అన్న గురజాడ సూక్తితో ఆర్థికమంత్రి నిర్మలాసీతారామన్ బడ్జెట్‌ను ప్రారంభించారు. పేదలు, యువత, రైతులు, మహిళలకు ప్రత్యేక ప్రాధాన్యతనిస్తున్నామని మాటలు చెప్పారు. కానీ.. ..15లో

రాజకీయ లబ్దే లక్ష్యం

- కేంద్ర బడ్జెట్‌లో సర్కారు తీరు
- ఆదాయ మినహాయింపు అత్తెసరే
- ఎన్నికలు జరిగే ఢిల్లీ, బీహార్‌పై నజర్

16లో..

ఎనిమిది మంది బీజేపీ ఎంపీలు, ఇద్దరు మంత్రులున్నా.. తెలంగాణకు గుండుసున్నా...

- కేంద్ర బడ్జెట్‌లో రాష్ట్రానికి మరోసారి రిక్తహస్తం
- ఒక్క రూపాయీ లేదు.. ఒక్క ప్రాజెక్టుకూ జాతీయ హోదా లేదు
- అటకెక్కిన విభజన హామీలు
- వెనుకబడిన జిల్లాలకూ సాయం చేయని మోడీ సర్కార్

3లో..

ప్రజలను మోసగించారు

సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ

- అసమానతలు పెంచే బడ్జెట్
- మధ్య తరగతి వర్గాల పేరుతో ప్రచారమే
- ప్రజా వ్యతిరేక బడ్జెట్‌పై ఆందోళనలకు పిలుపు


16లో..

రాష్ట్రం ఊసేలేని బడ్జెట్


- కార్పొరేట్ ప్రయోజనాలు కాపాడేందుకే
- రాష్ట్రవ్యాప్త నిరసనలు
- సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీ

3లో..

రూపాయి రాక



రూపాయి పోక



ఇది ప్రజల బడ్జెట్ : మోడీ



కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్‌పై ప్రధాని మోడీ ప్రశంసలు గుప్పించారు. భారతదేశ అభివృద్ధి ప్రయాణంలో ముఖ్యమైన మైలురాయిగా అభివర్ణించారు. ఇది 140 కోట్ల మంది భారతీయుల ఆకాంక్షల బడ్జెట్ అని అన్నారు. ఇది ప్రతి ఒక్క భారతీయుడి కలలను నెరవేరుస్తుందని వివరించారు. ఇది ప్రజల బడ్జెట్ అన్నారు.

బుల్లెట్ గాయాలకు బ్యాండ్ ఎయిడ్ : రాహుల్



కేంద్ర బడ్జెట్‌పై కాంగ్రెస్ ఎంపీ, లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ అసంతృప్తి వ్యక్తం చేశారు. బడ్జెట్‌ను.. 'బుల్లెట్ గాయాలకు బ్యాండ్ ఎయిడ్' అని విమర్శించారు. "ప్రపంచ అనిశ్చితి నడుమ మన ఆర్థిక సంక్షోభాన్ని పరిష్కరించటానికి ఒక నమూనా మార్పు అవసరం. కానీ, ప్రభుత్వ ఆలోచన దివాళా తీసింది" అని రాహుల్ 'ఎక్స్' వేదికగా పేర్కొన్నారు.



పట్టాలు తప్పిన రైలు

బడ్జెట్ రూ.2.52 లక్షల కోట్లు

తెలంగాణకు కేటాయింపులు రూ.5,200 కోట్లే

దక్షిణ మధ్య రైల్వేజోన్ మొత్తానికి రూ.14,500 కోట్లు

రైల్వేకోచ్ ఫ్యాక్టరీ తూచ్...

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ భారతీయ రైల్వేకు రూ.2.52 లక్షల కోట్ల బడ్జెట్ కేటాయించారు. తెలంగాణకు మాత్రం అతి స్వల్పంగా కేవలం రూ.5,200 కోట్లే కేటాయించారు. దక్షిణ మధ్య రైల్వే జోన్ మొత్తానికి కేటాయించిన సొమ్ము దాదాపు రూ.14,500 కోట్లు మాత్రమే. ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టంలోని కాజీపేట కోచ్ ఫ్యాక్టరీ ప్రస్తావన ఈ బడ్జెట్‌లో కూడా లేదు. హైదరాబాద్ మెట్రోరైల్ రెండోదశకు కూడా ఎలాంటి కేటాయింపులు చేయలేదు. పెరుగుతున్న రైల్వే ప్రయాణీకుల సంఖ్యకు అనుగుణంగా సాధారణ బోగీల పెంపునూ బడ్జెట్‌లో ప్రస్తావించలేదు. దక్షిణ మధ్య రైల్వే జోన్ మొత్తానికి 2023-24 ఆర్థిక సంవత్సరంలో రూ.13,786 కోట్లు కేటాయించారు. దానిలో తెలంగాణకు చేసిన కేటాయింపు కేవలం రూ.4,418 కోట్లు, 2024-25లో జోన్‌కు చేసిన కేటాయింపు రూ.14,232.84 కోట్లు. దీనిలో రాష్ట్ర కేటాయింపు కేవలం రూ.5,071 కోట్లు మాత్రమే. 2025-26లో జోన్‌కు చేసిన కేటాయింపు దాదాపు రూ.14,500 కోట్లు ఉన్నట్టు రైల్వే అధికారులు తెలిపారు. గురువారం దీనిపై మరింత స్పష్టత వచ్చే అవకాశాలు ఉన్నాయి. దేనికి ఎంత కేటాయించారు...ఇప్పటి వరకు చేసిన ఖర్చు ఎంత అనే వివరాలను గురువారం దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్‌కుమార్ జైన్ వివరించే అవకాశాలు ఉన్నాయి. ప్రస్తుతం కొనసాగుతున్న ప్రాజెక్టులే తప్ప, కొత్తగా ఎలాంటి కేటాయింపులు ఇవ్వలేదని అధికారులు చెప్తున్నారు. సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ పునరుద్ధరణ పనులకు మాత్రం భారీగా నిధులు కేటాయించినట్టు సమాచారం. రాష్ట్ర ప్రభుత్వం రైల్ కనెక్టివిటీ కోసం కేంద్ర మంత్రులకు పలుమార్లు విజ్ఞప్తులు చేసినా, అవేవి కార్యరూపంలోకి రాలేదు. ప్రస్తుతం నిర్మాణ దశలో ఉన్న భద్రాచలం-డోర్నకల్ (54.65 కి.మీ.,) మనోహరాబాద్-కొత్తపల్లి (151 కి.మీ.,), మనోహరాబాద్-సిద్దిపేట (76 కి.మీ.,), పనుల కొనసాగింపు కోసం బడ్జెట్ కేటాయించారు. డబ్లింగ్ పనులు తప్ప, కొత్త కనెక్టివిటీలను కేంద్రమంత్రి నిర్మలాసీతారామన్ పట్టించుకోలేదు.



మరోమారు దద్దరిల్లిన దండకారణ్యం

మావోయిస్టులు, పోలీసులకు మధ్య ఎదురు కాల్పులు

ఎనిమిది మంది మావోయిస్టుల మృతి

మృతుల సంఖ్య పెరిగే అవకాశం

నవతెలంగాణ-చర్ల

ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం గరియాబాద్ జిల్లాలో జరిగిన ఎన్‌కౌంటర్ మరవక ముందే బీజాపూర్ జిల్లా గంగలూరు దండకారణ్యం దద్దరిల్లింది. గంగలూరు పోలీస్ స్టేషన్ పరిధిలోగల తోడ్కా దండకారణ్య ప్రాంతంలో శనివారం జరిగిన ఎదురుకాల్పుల్లో ఎనిమిది మంది మావోయి స్టులు మృతి చెందినట్టు బీజాపూర్ జిల్లా ఎస్పీ జితేంద్ర యాదవ్ తెలిపారు. తోడ్కా అటవీ ప్రాంతంలో పశ్చిమ బస్తర్ డివిజన్‌కు చెందిన సాయుధ మావోయిస్టులు ఉన్నారనే సమాచారంతో డీఆర్‌జీ, ఎస్‌టీఎఫ్ కోబ్రా 202, సీఆర్‌పీఎఫ్ 222 కార్ప్స్ సంయుక్త బృందం మావోయిస్టు వ్యతిరేక ఆపరేషన్ కోసం బయలుదేరింది. సెర్చ్ ఆపరేషన్ సందర్భంగా శనివారం ఉదయం 08.30 గంటల నుంచి అనేక మార్లు ఎదురుకాల్పులు జరిగాయి. కాల్పుల తర్వాత ఎనిమిది మంది మావోయిస్టుల మృతదేహాలను పోలీసులు ..15లో

సాహసోపేత సంస్కరణలు

బడ్జెట్‌పై పారిశ్రామిక వర్గాలు

సాహసోపేత సంస్కరణలతో మోడీ సర్కార్ నూతన బడ్జెట్‌ను ప్రవేశపెట్టిందని పారిశ్రామిక వర్గాలు, సంఘాలు పేర్కొన్నాయి. ఇది పెట్టుబడులకు మరింత ఊతం ఇవ్వనుందని ప్రశంసించాయి. మధ్యతరగతి ప్రజల వినిమయ శక్తిని పెంచనుందని తెలిపాయి.

పెట్టుబడులకు మరింత ఊతం



నవ తెలంగాణ - హైదరాబాద్

తాజా బడ్జెట్ ఆదాయ పన్ను చెల్లించే లక్షలాది మందిపై భారం తగ్గించనుందని సీఐఐ అధ్యక్షుడు సంజీవ్ పురి పేర్కొన్నారు. ప్రపంచ స్థాయి పన్ను వ్యవస్థకు తీసుకెళ్లేందుకు నిర్ణయాత్మక అడుగు అని తెలిపారు. వ్యవసాయం, ఎంఎస్ఎంఈల స్నేహపూర్వక బడ్జెట్ అని సీఐఐ తెలంగాణ చైర్మెన్ సాయి డి ప్రసాద్ పేర్కొన్నారు. వ్యవసాయం, ఎంఎస్ఎంఈ, యువత, మహిళల్ని దృష్టిలో పెట్టుకొని 2025-26 బడ్జెట్‌ను రూపొందించారని ఫిక్కీ అధ్యక్షుడు హర్షవర్ధన్ అగర్వాల్ పేర్కొన్నారు. సమగ్ర, సమ్మిళిత వృద్ధి లక్ష్యంతో ఉందన్నారు. ఇది అందరికీ స్నేహపూర్వక, సానుకూల, ప్రగతిశీల, అభివృద్ధి ఆధారిత బడ్జెట్ అని ఎఫ్‌టీసీసీఐ అధ్యక్షుడు సురేష్ సింఘాల్ అభిప్రాయపడ్డారు పరిశ్రమలకు, సామాన్యులకు, వ్యాపారులకు, రోగులకు అనుకూలమైందన్నారు. వ్యక్తిగత ఆదాయపు పన్ను పరిమితిని రూ.9 లక్షలకు పెంచాలన్న తమ సిఫారసును ఏకంగా రూ.12 లక్షలకు చేర్చడం తమను ఆశ్చర్యానికి గురి చేసిందన్నారు. మధ్యతరగతి కుటుంబాల వినియోగాన్ని పెంచడానికి రూపొందించిన సవాల్‌తో కూడిన బడ్జెట్‌గా అసోచామ్ అధ్యక్షుడు సంజయ్ నాయర్ అభివర్ణించారు. జీడీపీ ద్రవ్యలోటు 4.4శాతంగా కొనసాగిస్తూనే వ్యక్తిగత ఆదాయ పన్నుదారులకు భారీ ఉపశమనం కలిగించారన్నారు. వ్యవసాయ రంగాన్ని ఈ బడ్జెట్ మరింత బలోపేతం చేయనుందని ఎమెరిటస్, ధనుకా అగ్రిటెక్ లిమిటెడ్ చైర్మెన్ ఆర్‌జి అగర్వాల్ తెలిపారు. వంద తక్కువ ఉత్పాదకత కలిగిన జిల్లాల్లో 1.7 కోట్ల మంది రైతులకు 'ధన ధన్య కిషి యోజన' అమలు చేయడం గ్రామీణ అభివృద్ధికి ముందడుగు అన్నారు. పెరుగుతున్న వినియోగానికి అనుగుణంగా కూరగాయల ఉత్పత్తిని పెంచే ప్రతిపాదనను ..15లో

బీజేపీని తెలంగాణ ఎప్పటికీ క్షమించదు

మంత్రి ఉత్తమ్ విమర్శ



నవతెలంగాణ ప్రత్యేక ప్రతినిధి-హైదరాబాద్

తెలంగాణా ఏర్పాటు నుంచి రాష్ట్రంపై విషం చిమ్ముతున్న మోడీ సర్కార్ తాజాగా ప్రవేశపెట్టిన బడ్జెట్‌లోను రాష్ట్రానికి అన్యాయమే చేసిందని రాష్ట్ర నీటిపారుదల,పౌరసరఫరాల శాఖామంత్రి కెప్టెన్ ఎస్.ఉత్తమ్ కుమార్ రెడ్డి విమర్శించారు. శనివారం కేంద్రప్రభుత్వం ప్రవేశ పెట్టిన బడ్జెట్ పై ఆయన తీవ్రంగా స్పందించారు.నిధుల కేటాయింపులో మరోమారు తెలంగాణాకు తీరని అన్యాయం జరిగిందని ఆయన వ్యాఖ్యానించారు. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ బడ్జెట్ ప్రసంగాన్ని తెలుగు కవి గురజాడ అప్పారావు పద్యంతో మొదలు పెట్టినపటికి బడ్జెట్‌లో తెలంగాణాకు నిధుల కేటాయింపులో స్పష్టమైన వివక్షను చూపిందని ఆయన పేర్కొన్నారు.పైగా గురజాడ పద్యాన్ని ఉటంకించడం ద్వారా బీజేపీ నిఖార్సయిన ఎన్నికల రాజకీయాలకు తెర లేపినట్టు స్పష్టం అవుతుందన్నారు అసలు కేంద్రం నేడు ప్రవేశ పెట్టిన బడ్జెట్ గురించి ఒకే ఒక్క మాటలో చెప్పాలి అంటే ఢిల్లీ,బీహార్ ఎన్నికల బడ్జెట్ గా సంభోదించ వచ్చున్నారు. కేంద్రం చేతిలో తెలంగాణా రాష్ట్రం మరోసారి మోసపోయింది అనడానికి ఈ బడ్జెట్ సాక్ష్యమన్నారు. తెలంగాణా ఏర్పాటయిన 2014 నుంచి ప్రతి బడ్జెట్‌లోను రాష్ట్రానికి అన్యాయం జరుగుతూనే ఉందన్నారు.

పైగా రాష్ట్ర శాసనసభ చేసిన తీర్మానాలను కుడా పక్కన పెట్టిన కేంద్రం తెలంగాణా పట్ల మరోసారి వివక్షను చాటుకుందన్నారు. బయ్యారం స్టీల్ ప్లాంట్, కాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీ, గిరిజన విశ్వవి ద్యాలయం, పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకానికి జాతీయ హెూదా, హైదరాబాద్ లో ఐటీ ఇన్వెస్ట్‌మెంట్ రీజియన్ వంటి హామీలు ఇప్పటికీ అమలుకు నోచుకోక పోవడమే అందుకు అద్దం పడుతుందన్నారు

మార్గదర్శి కేసు నుంచి తప్పుకున్న జడ్జి

విచారణ చేపట్టాలన్న ఏపీ
ఏ ఉత్తర్వులు ఇచ్చినా అమలు చేస్తామన్న తెలంగాణ
వేర్వేరుగా తెలుగు రాష్ట్రాలు కౌంటర్లు దాఖలు

నవతెలంగాణ-హైదరాబాద్

మార్గదర్శి ఫైనాన్షియర్స్ నిబంధనల ఉల్లంఘన కేసులో తెలంగాణ, ఏపీ ప్రభుత్వాలు వేర్వేరుగా కౌంటర్ పిటిషన్లు దాఖలు చేశాయి. మార్గదర్శిపై విచారణ చేపట్టి.. క్రిమినల్ చర్యలకు సూచనలు ఇవ్వాలని తెలంగాణ హైకోర్టులో ఏపీ ప్రభుత్వం కౌంటర్ దాఖలు చేసింది. మార్గదర్శి దాఖలు చేసిన పిటిషన్లను కొట్టివేయాలని తెలిపింది. రూ.5.15 కోట్లు ఉన్న ఎస్క్రో ఖాతాను రాష్ట్ర ప్రభుత్వ ఖజానాకు లేదా రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా(ఆర్‌బీఐ)కి బదిలీ చేయాలని కోరింది. కోర్టు ఇచ్చే ఆదేశాల మేరకు ఆ మొత్తాన్ని ఖాతాదారులకు పంపిణీ చేసేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపింది. హైకోర్టు ఇచ్చే తీర్పునకు కట్టుబడి ఉంటామని, అందుకు అనుగుణంగా చర్యలు చేపడతామని తెలంగాణ ప్రభుత్వం కూడా కౌంటర్ దాఖలు చేసింది. ఈ కేసుపై శుక్రవారం జస్టిస్ శ్యామ్‌కోషి, జస్టిస్ నర్సింగ్‌రావు నందికొండ ధర్మాసనం విచారణకు వచ్చింది. గతంలో మార్గదర్శి కేసులకు న్యాయవాదిగా వ్యవహరించినందున విచారణ చేపట్టేందుకు జస్టిస్ నర్సింగ్‌రావు నిరాకరించారు. దీంతో విచారణ వాయిదా పడింది. చట్ట నిబంధనలను ఉల్లంఘించినందుకు మార్గదర్శి అధినేత రామోజీరావుపై డిపాజిటర్ల పరిరక్షణ చట్టం కింద చర్యలు తీసుకోవాలని కోరుతూ ఈ కేసులో నాంపల్లి కోర్టులో దాఖలు చేసిన ఫిర్యాదును కొట్టివేస్తూ ఉమ్మడి హైకోర్టు 2018, డిసెంబర్ 31న తీర్పు చెప్పింది. దీనిని సవాల్ చేస్తూ మాజీ ఎంపీ ఉండవల్లి అరుణ్‌కుమార్, నాటి ఏపీ ప్రభుత్వం సుప్రీంకోర్టులో అప్పీల్ దాఖలు చేశాయి. అలాగే తీర్పులోని కొంత భాగంపై అభ్యంతరం వ్యక్తం చేస్తూ మార్గదర్శి, రామోజీరావు కూడా సుప్రీంకోర్టును ఆశ్రయించారు. ఈ పిటిషన్లన్నింటిపై విచారణ జరిపిన సుప్రీంకోర్టు ధర్మాసనం 2024, ఏప్రిల్ 9న హైకోర్టు తీర్పును రద్దు చేసింది. డిపాజిట్ల సేకరణకు సంబంధించిన వాస్తవాలపై విచారణ చేయాల్సిందేనని స్పష్టం చేసింది. ఉండవల్లి, ఏపీ సర్కార్ సహా అందరి వాదనలు వినాలని చెప్పింది. మార్గదర్శి తరఫున సుప్రీంకోర్టు సీనియర్ న్యాయవాదులు ముఖుల్ రోహత్గీ, సిద్ధార్థ లూథ్రా, కోర్టు సహాయకుడిగా మాజీ ఎంపీ అరుణ్‌కుమార్, ఏపీ స్పెషల్ జీపీ రాజేశ్వర్‌రెడ్డి, తెలంగాణ పీపీ పల్లె నాగేశ్వర్‌రావు విచారణకు హాజరయ్యారు. అయితే ప్రారంభానికి ముందే విచారణ చేపట్టేందుకు ధర్మాసనం నిరాకరించింది. తదుపరి విచారణను ఏ బెంచ్ చేపట్టబోయేదీ యాక్టింగ్ చీఫ్ జస్టిస్ నిర్ణయించనున్నారు.

భూవివాదంపై చర్యలు తీసుకోండి

మల్కాజిగిరి కలెక్టర్‌కు హైకోర్టు ఆదేశం



నవతెలంగాణ-హైదరాబాద్

మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా గండిమైసమ్మ దుండిగల్ మున్సిపాలిటీ పరిధి బౌరంపేట్‌లోని భూ వివాదంపై చట్టపరమైన చర్యలు చేపట్టాలని కలెక్టర్, దుండిగల్ మున్సిపల్ కమిషనర్‌ను హైకోర్టు ఆదేశించింది. కుత్బుల్లాపూర్ మండలం వాణినగర్ కాలనీకి చెందిన సీహెచ్ యాదగిరిపై గాయత్రి గార్డెన్స్ జీపీఆర్ లే అవుట్ ప్లాట్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ చేసిన ఆరోపణలపై విచారణ జరపాలని తెలిపింది. భూమి హక్కుల జోలికి వెళ్లొద్దని, మూడు నెలల్లోపు దర్యాప్తు పూర్తి చేయాలని పేర్కొంది. ఈ మేరకు జస్టిస్ కె.లక్ష్మణ్ ఉత్తర్వులు జారీ చేశారు. గాయత్రి గార్డెన్స్ జీపీఆర్ లేఅవుట్ ప్లాట్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ 2022, నవంబర్ 21, 28, డిసెంబర్ 13, 27న ఇచ్చిన వినతి పత్రాలను గండిమైసమ్మ దుండిగల్ మున్సిపల్ కమిషనర్ పరిగణించాలని, ప్రతివాది చింతల యాదగిరి వాదనలు కూడా వినాలని తెలిపింది. కోర్టులో పెండింగ్‌లో ఉన్న సూట్‌లు, రిట్ పిటిషన్లు, సీఎంఏ, సెకండ్ అప్పీళ్ల.. తదితర కేసులను పరిగణనలోకి తీసుకోవాలని హైకోర్టు పేర్కొంది. వివాద పరిష్కారానికి కలెక్టర్, కమిషనర్ చర్యలు తీసుకోవాలని వారిని ఆదేశించి విచారణను ముగించింది.

7న పీఎన్‌బీ హోం లోన్ ఎక్స్‌పో

హైదరాబాద్ : ఈనెల 7న పంజాబ్ నేషనల్ బ్యాంక్(పీఎన్‌బీ) హోం లోన్ ఎక్స్‌పో-2025ను నిర్వహించనున్నది. హౌజింగ్ లోన్ పోర్ట్‌పోలియోలో కస్టమర్ బేస్‌ను పెంచే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. నగరంలోని లీ-మెరిడియన్ వద్ద ఈ కార్యక్రమం జరగనున్నది. ఈ ఎక్స్‌పోను పీఎన్‌బీ ఎండీ మరియు సీఈఓ అయిన అశోక్ చంద్ర, క్రెడాయ్, హైదరాబాద్ ప్రెసిడెంట్ రాజశేఖర్‌రెడ్డిలు ప్రారంభించనున్నారు. ఇందులో పీఎన్‌బీ హైదరాబాద్‌కు చెందిన 70కి పైగా బ్రాంచ్‌లు పాల్గొననున్నాయి. ఇంటి కొనుగోలు, నిర్మాణం కోసం ఒక ఫ్లేస్‌లో వినియోగదారులకు వివిధ హౌజింగ్ ఫైనాన్స్ ఆప్షన్లను సమకూర్చటమే ఈ ఎక్స్‌పో ప్రధానోద్దేశమని పీఎన్‌బీ డిప్యూటీ జనరల్ మేనేజర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

కస్టమర్ లోన్ అర్హత, ఇతర వివరాలను బట్టి ప్రిన్సిపాల్ అప్రూవల్ కల్పిస్తామని జోనల్ మేనేజర్ దీపక్ కుమార్ శ్రీవాస్తవ వివరించారు. 8.40 శాతం వడ్డీ రేటుతో తమ కస్టమర్లకు పీఎన్‌బీ హోమ్ లోన్లను అందజేయనున్నదని ప్రకటనలో పేర్కొన్నారు.

ఎమ్మెల్సీ అభ్యర్థులు నర్సిరెడ్డి, అశోక్‌కుమార్‌కు టీజీజేఎల్ఏ మద్దతు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

వరంగల్-ఖమ్మం-నల్లగొండ ఉపాధ్యాయ నియోజకవర్గం నుంచి ఎమ్మెల్సీ అభ్యర్థి, ప్రస్తుత ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డికి, మెదక్-నిజామాబాద్-ఆదిలాబాద్-కరీంనగర్ ఉపాధ్యాయ నియోజకవర్గం నుంచి ఎమ్మెల్సీ అభ్యర్థి వై అశోక్ కుమార్‌కు టీజీజేఎల్ఏ-475 మద్దతు ప్రకటించింది. ఈ మేరకు ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు వస్కుల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి కొప్పిశెట్టి సురేష్ శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. వారి గెలుపు కోసం పూర్తి సహాయ, సహకారాలను అందిస్తామని తెలిపారు. ఉపాధ్యాయులు, అధ్యాపకుల హక్కుల కోసం, ప్రభుత్వ విద్యారంగం బలోపేతం కోసం నిజాయితీగా అవకాశవాదం లేకుండా వారు పాటుపడుతున్నారని పేర్కొన్నారు.

ఇష్టానుసారంగా బోర్లు వేస్తే మనుగడకు ప్రమాదం



తెలంగాణ రిజిస్టర్డ్ హైడ్రాలజిస్ట్ అసోసియేషన్ అధ్యక్షులు డా. రామావత్

నవతెలంగాణ - బంజారాహిల్స్

ఇష్టానుసారంగా బోరుబావులు వేస్తూ పోతే నీటి ఎద్దడి, భూకంపాలకు కారకులవుతున్నారని, చివరకు నివాసానికి ప్రమాదంగా మారుతుందని తెలంగాణ రిజిస్టర్డ్ హైడ్రాలజిస్ట్ అసోసియేషన్ అధ్యక్షులు డా.రామావత్ అన్నారు. హైదరాబాద్ సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో శనివారం తెలంగాణ రిజిస్టర్డ్ హైడ్రోజియలాజిస్ట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఓయూలో పీహెచ్‌డీ చేసిన డాక్టర్ పబ్బు శ్రీనుతో కలిసి ఆయన మాట్లాడారు. రైతులు సర్టిఫైడ్ హైడ్రాలజిస్టులనే నమ్మాలని, ప్రభుత్వ నియమ నిబంధనలు పాటించి బోరు బావులు కొనసాగించాలని సూచించారు. లేకపోతే వ్యవసా యంతోపాటు భూమిపై మనుగడ సాధ్యపడదని చెప్పారు.

భవిష్యత్‌లో నీటి ఎద్దడితోపాటు భూకంపాలు తప్పవని హెచ్చరిం చారు. ప్రస్తుతం అనుమతులు లేకుండా ఇష్టానుసారం బోర్‌వెల్స్ వేస్తున్నారని, దీంతో రానున్న రోజుల్లో తాగు, వ్యవసాయ నీటి ఎద్దడి తప్పదని చెప్పారు. బోరు బావుల చట్టం 2004 నుంచి ఉందని, దానికనుగుణంగానే ఉండాలని, ప్రభుత్వ నియమ నిబంధనలు పాటించేలా మరిన్ని అవగాహన సదస్సులు నిర్వహించేందుకు ఈ సదస్సు ఏర్పాటు చేసినట్టు తెలిపారు. రైతులు అపోహలతో ఎవరో ఏదో చెప్పారని అక్కడ బోరు బావులు వేసి అప్పుల ఊబిలో కూరుకుపోవద్దని సూచించారు. ఈ సమావేశంలో మురళీధర్, రాము మల్యాల, సుమన్,సైదులు తదితరులు పాల్గొన్నారు.

కొమరయ్యకు బీసీటీఏ మద్దతు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

మెదక్-నిజామాబాద్-ఆదిలాబాద్-కరీంనగర్ ఉపాధ్యాయ నియోజకవర్గం నుంచి ఎమ్మెల్సీ అభ్యర్థి మల్క కొమరయ్యకు బీసీటీఏ మద్దతు ప్రకటించింది. శనివారం హైదరాబాద్‌లో కొమరయ్యను ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కె కృష్ణుడు, ప్రధాన కార్యదర్శి ఎ లక్ష్మణ్‌గౌడ్ కలిసి మద్దతు లేఖను అందజేశారు. బీసీ ఉద్యోగ, ఉపాధ్యాయులకు పదోన్నతుల్లో రిజర్వేషన్లు లేవని తెలిపారు. క్రీమిలేయర్ విధానాన్ని తొలగించాలని పేర్కొన్నారు. ఉన్నత విద్యను అభ్యసించేందుకు బీసీ ఉద్యోగులు, ఉపాధ్యాయులకు జీతంతో కూడిన సెలవులను మంజూరు చేయాలని వివరించారు.

IN THE COURT OF THE HON'BLE XXII JUNIOR CIVIL JUDGE, CITY CIVIL COURT : AT : HYDERABAD
O.S. NO 3438 OF 2022

BETWEEN::
M/s ICICI Bank Limited
Having its branch office at 5-9-2,JVL Towers, Opp. Assembly, Saifabad, Hyderabad. Rep., by its POA Holder and Manager, Mr. Devarobina Akshay S/o. Srinivas Aged 23 years, Occ: Manager, R/o. Hyderabad. ...Plaintiff
And
Gunne Suresh Babu ...Defendant
To,
Gunne Suresh Babu
S/D/W/o Somalingam Gunne
Aged about: 50 years, Occ: Business R/o: Plot No. 5, Vivek Nagar Colony, Jillelaguda, Near Heritage, Balapur Ranga Reddy-500079 ...Defendant

The Plaintiff has filed the above original suit for recovery of money against you and the said matter is posted 28-02-2025 your appearance. You are therefore hereby directed to appear before this Hon'ble court on the above said date at 10.30 A.M. either in person or through your counsel, failing which the matter will be decided in your absence as per law.

// BY ORDER OF THE HONOURABLE COURT //
Sd/-
G.KALYAN CHAKRAVARTHY
ADVOCATE
H.No. 6-3-1099/14 & 15, Lake Melody Apartment, Flat No. 301, 3rd Floor, Lane Next to Park Hotel, Raj Bhavan Road, Somajiguda, Hyderabad - 82.

IN THE COURT OF THE HON'BLE VIII JUNIOR CIVIL JUDGE CITY CIVIL COURT AT : HYDERABAD
OS/5423/2023

Between:-
M/s. ICICI Bank Ltd.,
Having Registered Office at: ICICI Towers, Near Chakli Circle, Old Padra Road, Vadodara-390007 and having its Corporate Office at ICICI Bank Towers, Bandra Kurla Complex, Bandra (East), Mumbai-400051. And amongst others Having its branch office at H. No. 6-2-1012, TGV Mansions, Opp. Institution of Engineers, Khairatabad Road, Taj Enclave, Khairtabad, Hyderabad, Telangana- 500004. Rep. by its Authorised Signatory POA Holder Sri. N Chandrasekhar S/o. Nallathambi, Age: 46 Years. Occ: Regional Relationship Manager, R/o Hyderabad ...Plaintiff
And
PEETHALA VENKATA RAO S/o. SURYAKANTHA RAJUPEETHALA, Age: 44 years; Occ: Private Service, H No. 36/126/A, 1ST FLOOR, PAPI REDDY NAGAR, JAGADGIRIGUTTA ROAD NO. 06 QUTHBULPUR, HYDERABAD TELANGANA-500037
Mobile No. 7893337527
Also at: PEETHALA VENKATA RAO, S/o. SURYAKANTHA RAJU PEETHALA, Age: 44 years; Occ: private Service, C/o. KEOLIS HYDERABAD MASS RAPID TRANSIT SYSTEM PRIVATE LIMITED, HYDERABAD METRO RAILWAY DEPOT MIYAPUR, HYDERABAD- 500049
Mobile No:7893337527 ...Defendant/s

The Plaintiff has filed the above original suit for recovery of money against you and the said matter was posted to 18-02-2025 your appearance. You are therefore hereby directed to appear before this Hon'ble court on the above said date at 10:30 A.M. either in person or through your counsel, failing which the matter will be decided in your absence as per law.

// BY ORDER OF THE HONOURABLE COURT// Sd/-
N. SUDARSHAN ADCOVATE
H. No.8-3-322/4/1403
Flat. No. 1403, MPM SS Pinnacle Apartment, Near Pillar. No. A-1061, Ameerpet, Hyderbad- 500073

IN THE COURT OF THE HON'BLE XXII JUNIOR CIVIL JUDGE, CITY CIVIL COURT : AT : HYDERABAD
O.S.NO. 692 OF 2021

BETWEEN::
M/s. ICICI Bank Limited
Having its branch office at 5-9-2, JVL Towers, Opp. Assembly, Saifabad, Hyderabad. Rep. by its POA Holder and Manager Mr. Satish Kumar M S/o. M Thirupati Rao Aged 47 years, Occ: Debt Service Manager, R/o. Hyderabad ...Plaintiff
And
Mr. Ilaiah Muthyala ...Defendant
To,
Mr. Ilaiah Muthyala
S/D/W/o Manasa, Aged about: 35 years, Occ: Private Employee
R/o: H.No. 5-95 Thogarrai Village, Duggondi Mandal, Warangal-506331 ...Defendant

The Plaintiff has filed the above original suit for recovery of money against you and the said matter is posted 28-02-2025 your appearance. You are therefore hereby directed to appear before this Hon'ble court on the above said date at 10.30 A.M. either in person or through your counsel, failing which the matter will be decided in your absence as per law.

// BY ORDER OF THE HONOURABLE COURT //
Sd/-
G. KALYAN CHAKRAVARTHY
ADVOCATE
H.No. 6-3-1099/14 & 15, Lake Melody Apartment, Flat No. 301, 3rd Floor, Lane Next to Park Hotel, Raj Bhavan Road, Somajiguda, Hyderabad - 82.

GHMC
తెలంగాణ ప్రభుత్వం
గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్

నిట్ నెం.45/EE/Div.No.13(Old-7B)/GHMC/2024-25, తేది : 01-02-2025
పని యొక్క పేరు షాద్-ఎ-భారత్ ఫెస్టివల్ (36 సంఖ్యలు) అంచనా మొత్తం రూ.61.35 లక్షలు బిడ్ల స్వీకరణకు ప్రారంభ తేది/ చివరి తేది & సమయం క్ర.సం. 1 నుంచి 36 పనుల కొరకు ప్రారంభం 01.02.2025 సా.05.00 గం. నుంచి వరకు 04.02.2025 సా.05.00 గం. వరకు ఆఫీసర్ పేరు & చిరునామా, సెల్ నెం. ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, డివిజన్ నెం.13 (పాతది-7బి) (కెజెడ్), జిహెచ్ఎంసి, ఖైరతాబాద్, 9154960552 తదుపరి వివరాల కొరకు www.tender.eprocurement.gov.in వద్ద చూడవచ్చును.
సం/- ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, డివిజన్ నెం.13 (పాతది-7బి),జిహెచ్ఎంసి.
DIPR R.O.No.9880-PP/CL/ADVT/1/2024-25, Dt:01.02.2025

బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్ BAJAJ FINANCE

రిజిస్టర్డ్ ఆఫీస్: బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్, ఆఫ్ పూణే-అహ్మద్‌నగర్ రోడ్, విమాన్ నగర్, పూణే-411014.
బ్రాంచ్ ఆఫీస్: బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్, ప్రకాష్‌నగర్, గుమిడెల్లి టవర్స్, 1వ అంతస్తు, హైదరాబాద్, తెలంగాణ-500016

స్వాధీనతా ప్రకటన (స్థిరాస్తి కొరకు)

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్)రూల్స్ 2002లోని రూల్ 8(1)తో చదవగల అనుబంధం-4 ప్రకారం)
ఏదైతే, దిగువ సంతకందారు బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్ (బిఎఫ్ఎల్) యొక్క అధీకృత అధికారిగా, ది సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002లోని రూల్ 3తో చదవగల సెక్షన్ 13(4) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ పేర్కొన్న నోటీసు అందిన తేదీ నుండి 60 రోజులలోపు తదుపరి వడ్డీతోకలిపి బాకీపడిన మొత్తం మరియు బకాయిలను తిరిగిచెల్లించవలసిందిగా క్రింద పేర్కొన్న రుణగ్రహీత(లు)/తాకట్టుదారు(లు)/హామీదారు(లు) కోరుతూ రిజిస్టర్ పోస్ట్("నోటీస్") ద్వారా డిమాండ్ నోటీసును జారీచేశారు. రుణగ్రహీత(లు)/తాకట్టుదారు(లు)/హామీదారు(లు) బకాయిమొత్తాన్ని తిరిగిచెల్లించడంలో విఫలమైనందున, ఇందుమూలంగా రుణగ్రహీత(లు)/ తాకట్టుదారు(లు)/ హామీదారు(లు) మరియు సాధారణంగా ప్రజలకు నోటీసు ఇవ్వడమేమనగా సదరు రూల్స్‌లోని రూల్ 8తో చదవబడు చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద అతనికి సంక్రమించిన అధికారాలతో దిగువ వివరించినఆస్తిని భౌతికంగా స్వాధీనంలోకి తీసుకున్నారు. సెక్యూర్డ్ ఆస్తుల విమోచనానికి అందుబాటులో ఉన్న సమయానికి సంబంధించి, పేర్కొన్న చట్టంలోని సెక్షన్ 13(8) నియమాలపై రుణగ్రహీతదృష్టిని ఆహ్వానించారు. ప్రత్యేకంగా రుణగ్రహీత(లు)/తాకట్టుదారు(లు)/ హామీదారు(లు)మరియు సాధారణంగా ప్రజలను సదరు స్థిరాస్తులతో లావాదేవీలు జరపరాదని మరియు సదరు ఆస్తులతో లావాదేవీలను జరుపదలచినవారు బిఎఫ్ఎల్ వారికి చెల్లింపు/ రియలైజేషన్ తేది వరకు చెల్లించిన కాంట్రాక్చువల్ రేట్‌తో దానిపై తదుపరి వడ్డీ మరియు ఖర్చులు, చార్జీలతో కలిపిదిగువ పేర్కొన్న మొత్తాలను చెల్లించుటకు లోబడి ఉంటుంది.

రుణ ఖాతా నెం./రుణగ్రహీత(లు)/తాకట్టుదారు(లు)/ హామీదారు(ల) పేరు& చిరునామాలు	సెక్యూర్డు స్థిరాస్తి వివరణ	డిమాండ్ నోటీసు తేదీ& మొత్తం / భౌతిక స్వాధీనతా తేదీ
రుణ ఖాతా నెం: 400CDLJA722141, బ్రాంచ్- హైదరాబాద్ 1) నవీన్ కృష్ణ ప్రతాప్ గౌడ్ ఏజెన్సీస్, దీని యజమాని ద్వారా నవీన్ కుమార్ పి, చిరునామా: షాప్ నెం.6-2-976/2, జిఎఫ్, రాజ్‌భవన్ రోడ్, ఖైరతాబాద్-500004.ఇ-మెయిల్: NKPAGENCIES.HYDERABAD @PRESTIGESMARTKITCHEN.COM. సంప్రదించు నెం: 9866169081, ఇక్కడ కుడా: నివాసం: ఇండియా పార్క్ దగ్గర, వనపర్తి, తెలంగాణ-509103. ఇ-మెయిల్: NKPAGENCIES. HYDERABAD @PRESTIGESMARTKITCHEN.COMసంప్రదించు నెం: 9866169081, ఇక్కడ కుడా: నివాసం: ఏ12, ఏ12బి, రిషబ్ హైట్స్, రుక్మిణిపురి హౌసింగ్ సొసైటీ, రాధా, సైనిక్‌పురి, రంగారెడ్డి, తెలంగాణ-500062. 2) నవీన్ కుమార్ ఏ తండ్రి అక్కల ప్రతాప్ గౌడ్, నివాసం: 45-130/1, బసవన్న గడ్డ, వనపర్తి, సవాయిగూడెం, మహబూబ్‌నగర్, తెలంగాణ-509103.ఇ-మెయిల్: NKPGOUD @GMAIL.COM, సంప్రదించు నెం: 9292906364 3) సతూరు సౌజన్య గౌడ్ తండ్రి సత్తూర్ సత్యయ్య గౌడ్, నివాసం:2-35, నాగర్‌కర్నూల్ రోడ్, భూతీపూర్, మహబూబ్‌నగర్, ఆం.ప్ర-509382, సంప్రదించు నెం: 970338927	ఖైరతాబాద్, హైదరాబాద్, తెలంగాణ రాష్ట్రం-500004లోని ఇ.నెం.6-2-976/4/జిఎఫ్, "పావని ఎస్టేట్" యొక్క గ్రౌండ్ ఫ్లోర్‌లోని షాప్ నెం.జి-4 మొత్తం, ఉమ్మడి ఏరియాలోని అనుపాత వాటాతో పాటు (విస్తీర్ణం-షాప్ నెం.జి-4 బిల్ట్ అప్ ఏరియా 402 చదరపు అ.లు, 20చ.గ.ల విస్తీర్ణంలో ఉన్న భూమిలో అనుపాత వాటాతో సహా) సరిహద్దులు: చట్టపరమైన పత్రాల ప్రకారం: తూర్పున-నిర్మాణ అపార్ట్‌మెంట్; పశ్చిమాన: షాప్ నెం.3 (బ్యాంక్), ఉత్తరాన: 4'-0" వెడల్పు బాల్కనీ; దక్షిణాన: షాప్ రూమ్ నెం.2. సందర్శన సైట్ ప్రకారం: తూర్పునఫ నిర్మాణ అపార్ట్‌మెంట్; పశ్చిమాన: షాప్ & ఎన్‌హెచ్65 రోడ్, ఉత్తరాన: 10' వే కారిడాం, దక్షిణాన: ఓబిలి బ్యాంక్.	05.07.2024 & Rs. 4245957.93/- స్వాధీనతా తేది 28.01.2025 ఉ.11గం.ల నుండి మ.1.00గం.లు (భౌతిక స్వాధీనతా)

తేది: 28.01.2025, ప్రదేశం: హైదరాబాద్
అధీకృత అధికారి, బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్ తరపున

భౌతిక స్వాధీనతా ప్రకటన

ICICI Bank
బ్రాంచ్ కార్యాలయం: ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్., 4/10, మైత్రీ టవర్, బొమ్మనహళ్లి హెూసూర్ మెయిన్ రోడ్, బెంగళూరు- 560068.

ICICI బ్యాంక్ యొక్క అధీకృత అధికారిగా, సెక్యూరిటైజేషన్, రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 3తో చదవగల సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలతో చెప్పబడిన నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజుల్లోగా నోటీసులో పేర్కొన్న మొత్తంను తిరిగి చెల్లించవలసిందిగా కోరుతూ దిగువ పేర్కొన్న రుణగ్రహీతలకు డిమాండ్ నోటీసులు జారీచేశారు.

బకాయి మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో రుణగ్రహీత విఫలం చెందిన కారణంగా, ఇందుమూలంగా రుణగ్రహీత మరియు సాధారణ ప్రజలకు నోటీసు ఇవ్వడమేమనగా, దిగువ-పేర్కొన్న తేదీలలో సదరు రూల్స్ యొక్క రూల్ 8తో చదవదగిన చెప్పబడిన చట్టం యొక్క సెక్షన్ 13(4) క్రింద అతనికి/ఆమెకు సంక్రమించిన అధికారాలతో క్రింది సంతకందారు దిగువ వివరించిన ఆస్తిని స్వాధీనం చేసుకున్నారు. సదరు ఆస్తితో లావాదేవీలు జరపరాదని ప్రత్యేకించి రుణగ్రహీత మరియు సాధారణ ప్రజలను ఇందుమూలంగా హెచ్చరిస్తున్నాం. ఆ ఆస్తితో ఏవైనా లావాదేవీలు జరిపినచో ICICI బ్యాంక్ లిమిటెడ్ వారికి చెల్లించుటకు లోబడి ఉంటుంది.

క్ర. సం.	రుణగ్రహీత(ల) పేరు/లోన్ అకౌంట్ నెంబర్	ఆస్తి యొక్క వివరణ/భౌతిక స్వాధీనతా తేది	డిమాండ్ నోటీసు తేదీ/ డిమాండ్ నోటీసులో పేర్కొన్న మొత్తం (రూ.)	బ్రాంచ్ పేరు
1.	ఓంసాయి డెవలపర్స్, వంజవాక సాంబ్రహ్మణ్యం & సుబ్రమణ్యం వంజవాక/ ఫ్లాట్ నెం.103, ఇందూరు కళాంజలి యొక్క మొదటి అంతస్తుపై, హస్మత్‌పేట గ్రామం, జిహెచ్ఎంసి క్రింద కూకట్‌పల్లి సర్కిల్ , బాలానగర్ మండలం, హైదరాబాద్, సికింద్రాబాద్-500011/ 068105500893	ఆస్తి 1 :- ఫ్లాట్ నెం.103, మొదటి అంతస్తుపై, సర్వే నెంబర్లు : 48 & 52 కలిగిన భూమిపై నిర్మించినది. బిల్ట్ అప్ ఏరియా : 1150 చ.అ.లు, అవిభాజ్య వాటా 58 చ.గజాలతోపాటు (మొత్తం 1013 చ.గజాల నుండి), (కామన్ ఏరియాస్ & ఒక కారు పార్కింగ్‌తో కలిపి), "ఇందూరు కళాంజలి"గా తెలిసిన బిల్డింగ్, హస్మత్‌పేట గ్రామం వద్ద ఉన్నది, జిహెచ్ఎంసి క్రింద కూకట్‌పల్లి సర్కిల్ , బాలానగర్ మండలం, మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా, భూమి సరిహద్దులు:- ఉత్తరం: పొరుగువారి ఇల్లు, దక్షిణం : 30 అ.ల రోడ్డు, తూర్పు : 30 అ.ల రోడ్డు, పడమర: రోడ్., ఫ్లాట్ సరిహద్దులు:- ఉత్తరం:ఓపెన్ టు స్కై, దక్షిణం : లిఫ్ట్ &ఓపెన్ టు స్కై, తూర్పు : కారిడార్, పడమర: ఓపెన్ టు స్కై, భౌతిక స్వాధీనతా తేది : 28 జనవరి, 2025.	ఫిబ్రవరి 17, 2024 రూ. 10,27,700.00/-	సికింద్రాబాద్

పైన పేర్కొన్న రుణగ్రహీత(లు)/హామీదారు(లు), మొత్తాన్ని తిరిగి చెల్లించేందుకు 30 రోజుల ప్రకటన ఇవ్వబడింది, ఒకవేళ బకాయిల చెల్లింపులో విఫలమైనట్లయితే సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 8 మరియు 9 క్రింద నియమాల ప్రకారం, ఈ నోటీసు ప్రచురణ తేదీ నుండి 30 రోజులు ముగిసిన తర్వాత తాకట్టుపెట్టిన ఆస్తులు విక్రయించబడును.

తేది : ఫిబ్రవరి 01, 2025,
ప్రదేశం : సికింద్రాబాద్.
నిజాయితీగా, అధీకృత సంతకందారు, ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్ కొరకు.

Piramal Capital & Housing Finance
పిరామల్ క్యాపిటల్ & హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్
CIN: L65910MH1984PLC032639
రిజిస్టర్డ్ ఆఫీసు: యూనిట్ నెం.601, 6వ అంతస్తు, పిరామల్ అమితి బిల్డింగ్, పిరామల్ అగస్త్యా కార్పొరేట్ పార్క్, కమాని జంక్షన్, ఫైర్ స్టేషన్ ఎదురుగా,ఎల్‌బిఎస్ మార్గ్, కుర్లా(వెస్ట్), ముంబయి-400070. టెలి:+91 22 3802 4000.
బ్రాంచ్ ఆఫీసు: డోర్ నెం.7-1-615, 616 & 617/ఎ, ఇంపెరియల్ టవర్స్, 4వ అంతస్తు, అమీర్‌పేట్ మెయిన్ రోడ్, హైదరాబాద్-500016, తెలంగాణ.
సంప్రదించు వ్యక్తి: 1) ధర్మ విజయ ప్రసాద్ వానవర్ల-9493330003, 2) రమణ రావు-9849271633, 3) రోహన్ సావంత్-9833143013

ఇ- వేలం అమ్మకపు ప్రకటన- తదుపరి అమ్మకం

రుణగ్రహీత/ల నుండి బకాయి మొత్తాల రికవరీ కొరకు సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ చట్టం, 2002 క్రింద పిరామల్ క్యాపిటల్ & హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారిచే దిగువ పేర్కొన్న సెక్యూర్డు అసెట్ యొక్క స్వాధీనం చేసుకునేందుకు అనుగుణంగా స్వాధీనంలోని దిగువ వివరించినట్లుగా స్థిరాస్తి యొక్క కొనుగోలు కొరకు "ఎక్కడ ఎలా ఉన్నది, అక్కడ అది అలాగే ప్రతిపాదికన" క్రింది సంతకందారుడు ఆఫర్లను ఆహ్వానిస్తున్నారు. వివరాలు దిగువ విధంగా ఉన్నాయి.

లోన్ కోడ్/ బ్రాంచ్/ రుణగ్రహీత(ల) సహ-రుణగ్రహీత(ల)/ హామీదారు(లు)	డిమాండ్ నోటీసు తేది మరియు మొత్తం	ఆస్తి వివరణ- ఫైనల్	రిజర్వు ధర	ధరావత్తు (ఇఎండి) (ఆర్‌పిలో 10%)	బాకీపడిన మొత్తం (28-01-2025)
లోన్ కోడ్ నెం: ఎం0080282, హైదరాబాద్ (బ్రాంచ్), మేకల మోహన్ (రుణగ్రహీత) మేకల భారతమ్మ (సహ-రుణగ్రహీత1)	తేది.10-01-2023 రూ. 35,65,133/- (రూపాయలు ముప్పైఐదు లక్షల అరవైఐదువేల ఒకవంద ముప్పై మూడు మాత్రమే)	కుత్బుల్లాపూర్, హైదరాబాద్, టిఎస్, ల్యాండ్‌మార్క్ జీడిమెట్ల గ్రామం, పిన్: 500015, రాష్ట్రం: టిఎస్, దేశం ఇండియాలోని బిల్డింగ్ డోర్ నెం.05 083 నుండి 084 102, ఫ్లాట్ నెం./ఫ్లాట్ నెం.102, 1వ అంతస్తు, ఏరియా విస్తీర్ణం 1020 చ.అ.లు/కార్పెట్/ నిర్మితమైన విస్తీర్ణం కలిగియున్న ఆస్తి మొత్తం భాగం.	రూ.37,69,200/- (రూపాయలు ముప్పైఏడు లక్షల అరవై తొమ్మిది వేల రెండు వందలు మాత్రమే)	రూ.3,76,920/- (రూపాయలు మూడులక్షల డెబ్బైఆరువేల తొమ్మిది వందల ఇరవై మాత్రమే)	రూ.44,58,699/- (రూపాయలు నలభైనాలుగులక్షల యాభైఎనిమిది వేల ఆరువందల తొంభై తొమ్మిది మాత్రమే)
లోన్ కోడ్ నెం: ఎం0014890, హైదరాబాద్ (బ్రాంచ్), ఏ మనోరమ్మ (రుణగ్రహీత) అగిరిఅదిరెడ్ (సహ-రుణగ్రహీత1)	తేది.17-08-2023 రూ.40,55,365/- (రూపాయలునలభైలక్షల యాభైఐదువేల మూడువందల అరవై ఐదు మాత్రమే)	ఫ్లాట్ నెం.301, 3వ అంతస్తు, హిల్టాన్ ప్లాటినం, సికింద్రాబాద్, తెలంగాణ- 500025 లోని విస్తీర్ణం కలిగియున్న ఆస్తి మొత్తం భాగం.	రూ.53,70,300/- (రూపాయలు యాభైమూడు లక్షల డెబ్బైవేల మూడువందలు మాత్రమే)	రూ.5,37,030/- (రూపాయలు ఐదులో ల ముప్పైఏడు వేల ముప్పై మాత్రమే)	రూ.48,17,125/- (రూపాయలు నలభైఎనిమిది లక్షలపదిహేడువేల ఒకవంద ఇరవైఐదు మాత్రమే)
లోన్ కోడ్ నెం: ఎం0050087, హైదరాబాద్ (బ్రాంచ్), పండ్ ననీత (రుణగ్రహీత), పి.శ్రీనివాస్ (సహ-రుణగ్రహీత 1)	తేది.10-01-2023 రూ.36,75,661/- (రూపాయలు ముప్పైఆరు లక్షల డెబ్బైఐదువేల ఆరువంద అరవై ఒకటి మాత్రమే)	ఫ్లాట్ నెం.68వి, అబ్దుల్లాపూర్‌మెట్, అబ్దుల్లాపూర్‌మెట్ రెవెన్యూ గ్రామం, కె.వి.రంగారెడ్డి, ల్యాండ్‌మార్క్ న్యూ ఎంఆర్ఓ ఆఫీస్ దగ్గర, సిటీ: కెవి రంగారెడ్డి, పిన్- 501505, రాష్ట్రం: టిఎస్, దేశం: ఇండియాలోని విస్తీర్ణం కలిగియున్న ఆస్తి మొత్తం భాగం.	రూ.38,88,000/- (రూపాయలు ముప్పైఎనిమిది లక్షల ఎనభైఎనిమిది వేలు మాత్రమే)	రూ.3,88,800/- (రూపాయలు మూడులక్షల ఎనభైఎనిమిదివేల ఎనిమిది వందలు మాత్రమే)	రూ.44,53,192/- (రూపాయలు నలభైనాలుగు లక్షల యాభైమూడు వేల ఒకవందల తొంభై రెండు మాత్రమే)

ఇ-వేలం తేది: 18-02-2025, ఉ11.00గం.ల నుండి మ.2.00గం.ల వరకు (ప్రతి 5 నిమిషాల చొప్పున అపరిమిత పొడిగింపుతో),
బిడ్ దాఖలుచేయుటకు చివరి తేది: 17-02-2025, సా.4.00గం.లకు ముందు.
అమ్మకం యొక్క వివరణాత్మక నియమ నిబంధనల కొరకు దయచేసి, www.piramalfinance.com/e-Auction.html లో కల్పించిన లింకును చూడండి లేదా piramal.auction@piramal.com ద్వారా మాకు ఇమెయిల్ చేయండి.
రుణగ్రహీత/హామీదారు/తాకట్టుదారుకు SARFAESI చట్టం క్రింద చట్టబద్ధమైన 15 రోజుల అమ్మకపు ప్రకటన
వేలం తేదీకి ముందు తేదీ వరకు వర్తించు వడ్డీతోసహా పూర్తిగా సెక్షన్13(2) నోటీసులో పేర్కొన్నట్లుగా పూర్తి బకాయిని చెల్లించవలసిందిగా పై పేర్కొన్న రుణగ్రహీత/హామీదారును కోరబడుచున్నది, విఫలం చెందిన ఎడల, ఆస్తి వేలంవేయబడుతుంది మరియు మిగతా బకాయిల కొరకు రుణగ్రహీత / హామీదారు నుండి వడ్డీ& ఖర్చులు ఏవైన ఉన్నట్లైతే వాటి నుండి వసూలు చేయబడుతుంది.

తేది: 02.02.2025
ప్రదేశం: హైదరాబాద్-అం.ప్ర
సం/- (అధీకృత అధికారి), పిరామల్ క్యాపిటల్ & హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

భౌతిక స్వాధీనతా ప్రకటన

ICICI Bank
బ్రాంచ్ కార్యాలయం: ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్., 4/10, మైత్రీ టవర్, బొమ్మనహళ్లి హెూసూర్ మెయిన్ రోడ్, బెంగళూరు- 560068.

ICICI బ్యాంక్ యొక్క అధీకృత అధికారిగా, సెక్యూరిటైజేషన్, రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 3తో చదవగల సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలతో చెప్పబడిన నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజుల్లోగా నోటీసులో పేర్కొన్న మొత్తంను తిరిగి చెల్లించవలసిందిగా కోరుతూ దిగువ పేర్కొన్న రుణగ్రహీతలకు డిమాండ్ నోటీసులు జారీచేశారు.

బకాయి మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో రుణగ్రహీత విఫలం చెందిన కారణంగా, ఇందుమూలంగా రుణగ్రహీత మరియు సాధారణ ప్రజలకు నోటీసు ఇవ్వడమేమనగా, దిగువ-పేర్కొన్న తేదీలలో సదరు రూల్స్ యొక్క రూల్ 8తో చదవదగిన చెప్పబడిన చట్టం యొక్క సెక్షన్ 13(4) క్రింద అతనికి/ఆమెకు సంక్రమించిన అధికారాలతో క్రింది సంతకందారు దిగువ వివరించిన ఆస్తిని స్వాధీనం చేసుకున్నారు. సదరు ఆస్తితో లావాదేవీలు జరపరాదని ప్రత్యేకించి రుణగ్రహీత మరియు సాధారణ ప్రజలను ఇందుమూలంగా హెచ్చరిస్తున్నాం. ఆ ఆస్తితో ఏవైనా లావాదేవీలు జరిపినచో ICICI బ్యాంక్ లిమిటెడ్ వారికి చెల్లించుటకు లోబడి ఉంటుంది.

క్ర. సం.	రుణగ్రహీత(ల) పేరు/లోన్ అకౌంట్ నెంబర్	ఆస్తి యొక్క వివరణ/భౌతిక స్వాధీనతా తేది	డిమాండ్ నోటీసు తేదీ/ డిమాండ్ నోటీసులో పేర్కొన్న మొత్తం (రూ.)	బ్రాంచ్ పేరు
1.	శ్రీనివాసరావు వందన / లక్ష్మీనాయుడు వందన / LBHYD00002442607/ LBHYD00005040884	షెడ్యూల్ "ఎ" ఆస్తి :- మొత్తం.,భూమి విస్తీర్ణం : 14546 చ.గజాలు, మొత్తం భూమి విస్తీర్ణం : 19360 చ.గజాల నుంచి (భౌతిక కొలత ద్వారా తేలిన భూమి 14674 చ.గజాలు, సర్వే నెం.10 యొక్క భాగంగా ఉన్నది, కొండాపూర్ గ్రామం యొక్క శేరిలింగంపల్లి మండలం, ఆర్.ఆర్. జిల్లా మరియు సరిహద్దులు :- ఉత్తరం: పొరుగువారి భూమి, దక్షిణం : రోడ్ మరియు పొరుగువారి భూమి, తూర్పు : రోడ్, పడమర: పొరుగువారి భూమి., షెడ్యూల్ "బి" ఆస్తి :- ఫ్లాట్ నెం. 724 మొత్తం, 7వ అంతస్తులో, బ్లాక్-డి యొక్క విస్తీర్ణం : 1800 చ.అ.లు, డిమార్కేటెడ్ ఏరియాస్‌తో కలిపి, కామన్ ఏరియా మరియు రెండు పార్కింగ్ స్థలాలు కాకుండా 120 చ.అ.లు సెల్లార్ 1లో, అవిభాజ్య భూమిలో వాటా 64.87 చ.గజాలు లేదా 54.23 చ.మీటర్లు, మొత్తం భూమి విస్తీర్ణం : 14546 చ.గజాల యొక్క "వాసవి శాంతినికేతన్"లో,సర్వే నెం.10 యొక్క భాగంగా ఉన్నది, కొండాపూర్ గ్రామం, శేరిలింగంపల్లి మండలం, ఆర్.ఆర్. జిల్లా మరియు సరిహద్దులు :- ఉత్తరం: కారిడార్ & ఓపెన్ టు స్కై, దక్షిణం : ఓపెన్ టు స్కై, తూర్పు : ఓపెన్ టు స్కై & ఫ్లాట్ నెం.723, పడమర: ఓపెన్ టు స్కై & ఫ్లాట్ నెం.725/ భౌతిక స్వాధీనతా తేది : 30-01-2025.	08/02/2024 Rs. 79,18,458.00/-	హైదరాబాద్

పైన పేర్కొన్న రుణగ్రహీత(లు)/హామీదారు(లు), మొత్తాన్ని తిరిగి చెల్లించేందుకు 30 రోజుల ప్రకటన ఇవ్వబడింది, ఒకవేళ బకాయిల చెల్లింపులో విఫలమైనట్లయితే సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 8 మరియు 9 క్రింద నియమాల ప్రకారం, ఈ నోటీసు ప్రచురణ తేదీ నుండి 30 రోజులు ముగిసిన తర్వాత తాకట్టుపెట్టిన ఆస్తులు విక్రయించబడును.

తేది : ఫిబ్రవరి 01, 2025,
ప్రదేశం : హైదరాబాద్.
నిజాయితీగా, అధీకృత సంతకందారు, ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్ కొరకు.

భౌతిక స్వాధీనతా ప్రకటన

ICICI Bank
బ్రాంచ్ చిరునామా: ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్, 4/10, మైత్రీ టవర్, బొమ్మనహళ్లి హెూసూర్ మెయిన్ రోడ్, బెంగళూరు- 560068.

దిగువ సంతకందారుడు ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారిగా, సెక్యూరిటైజేషన్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 3తో చదవగల సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలతో సదరు నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజుల్లోగా నోటీసులో పేర్కొన్న మొత్తంను తిరిగి చెల్లించవలసిందిగా కోరుతూ దిగువ పేర్కొన్న రుణగ్రహీతలకు డిమాండ్ నోటీసులు జారీచేయబడినవి.

రుణగ్రహీత పొందిన బకాయి మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో విఫలం చెందిన కారణంగా, ఇందుమూలంగా రుణగ్రహీత మరియు సాధారణ ప్రజలకు నోటీసు ఇవ్వడమేమనగా, దిగువ-పేర్కొన్న తేదీలలో సదరు రూల్స్ యొక్క రూల్ 8తో చదవదగిన సదరు చట్టం యొక్క సెక్షన్ 13(4) క్రింద అతనికి/ఆమెకు సంక్రమించిన అధికారాలతో క్రింది సంతకందారు దిగువ వివరించిన ఆస్తిని స్వాధీనం చేసుకొన్నారు. ప్రధానంగా రుణగ్రహీత మరియు సాధారణ ప్రజలను ఇందుమూలంగా హెచ్చరించడమేమనగా, సదరు ఆస్తితో లావాదేవీలు జరపరాదని మరియు ఏదేని లావాదేవీలు జరుపదలచిన వారు ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్ వారికి చెల్లించుటకు లోబడి జరుపుకోవచ్చును.

క్ర. సం.	రుణగ్రహీత(ల) పేరు/ రుణ ఖాతా నెంబర్	ఆస్తి యొక్క వివరణ/ భౌతికంగా స్వాధీనతా తేది	డిమాండ్ నోటీసు తేది/ డిమాండ్ నోటీసులో పేర్కొన్న మొత్తం (రూ.)	బ్రాంచ్ పేరు
1.	సంజన లగుమవరపు/ నాదరి యాదగిరి/ LBHYD00006341612/ TBHYD00006322146	కొర్రెముల గ్రామం, చౌదరిగూడ గ్రామపంచాయతీ, ఘట్కేసర్ మండలం, మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా, ఎస్.ఆర్.ఓ.నారపల్లి పరిధిలోని సర్వే నెం.754& 755 లోని ఎక 4-31 గుంటల విస్తీర్ణపు పూర్తి భూమిలోని 42 చ.గ.లు లేదా 35.11 చ.మీ.ల విస్తీర్ణపు విడదీయలేని స్థల భాగంతో 1516 చ.అ.ల ప్లింత్ ఏరియా (ఉమ్మడి ఏరియాతో కలిపి) మరియు కార్‌పార్కింగ్ విస్తీర్ణంతో "వెంకటాద్రి హైట్స్"బ్లాక్-బి యొక్క మొదటి అంతస్తు లోని ఫ్లాట్ నెం.117 మొత్తం భాగం మరియు మొత్తం భూమి సరిహద్దులు: ఉత్తరం: 30' వెడల్పు రోడ్డు, దక్షిణం: పి.ఎస్.రెడ్డి& బ్రదర్స్ భూమి, తూర్పు: సర్వే నం.864లోని భూమి, పడమర: బి.వి.ప్రేమ్ రాజ్ యాదవ్ భూమి. మొదటి అంతస్తులో ఫ్లాట్ నెం.117కు సరిహద్దులు: ఉత్తరం: కారిడార్, దక్షిణం: ఓపెన్ టు స్కై, తూర్పు: కారిడార్ మరియు ఓపెన్ టు స్కై, పడమర: ఓపెన్ టు స్కై / భౌతిక స్వాధీనతా తేది: 27-01-2025	13/12/2023 Rs. 48,19,730.00/-	హైదరాబాద్
2.	సంజన లగుమవరపు/ నాదరి యాదగిరి/ LBHYD00006529931/ TBHYD00006427802	కొర్రెముల గ్రామం, చౌదరిగూడ గ్రామ పంచాయతీ, ఘట్కేసర్ మండలం, మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా, ఎస్.ఆర్.ఓ.నారపల్లి పరిధిలోని సర్వే నెం.754 & 755 లోని ఎక 4-31 గుంటల విస్తీర్ణపు పూర్తి భూమిలోని 31 చ.గ.లు లేదా 25.91 చ.మీ.ల విస్తీర్ణపు విడదీయలేని స్థల భాగంతో 1100 చ.అ.ల ప్లింత్ ఏరియా (ఉమ్మడి ఏరియాతో కలిపి) మరియు కార్‌పార్కింగ్ విస్తీర్ణంతో "వెంకటాద్రి హైట్స్"బ్లాక్-బి యొక్క గ్రౌండ్ ఫ్లోర్ లోని అసంపూర్తి ఫ్లాట్ నెం.జి-25 మొత్తం భాగం మరియు మొత్తం భూమి సరిహద్దులు: ఉత్తరం: 30' వెడల్పు రోడ్డు, దక్షిణం:పి.ఎస్. రెడ్డి& బ్రదర్స్ భూమి, తూర్పు: సర్వే నెం.864లోని భూమి, పడమర: బి.వి.ప్రేమ్ రాజ్ యాదవ్ భూమి. గ్రౌండ్ ఫ్లోర్‌లోని అసంపూర్తి జి-25 కు సరిహద్దులు: ఉత్తరం: ఓపెన్ టు స్కై, దక్షిణం: ఓపెన్ టు స్కై, తూర్పు: కారిడార్, పడమర: ఓపెన్ టు స్కై / భౌతిక స్వాధీనతా తేది: 27-01-2025	13/12/2023 Rs. 47,72,005.00/-	హైదరాబాద్

ఇందుమూలంగా పైన పేర్కొన్న రుణగ్రహీత(లు)/ హామీదారు(ల)కు మొత్తాలను తిరిగి చెల్లించవలసిందిగా 30 రోజుల ప్రకటన ఇవ్వబడింది, ఒకవేళ బకాయిల చెల్లింపులో విఫలమైనట్లయితే సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 8 మరియు 9 క్రింద నియమాల ప్రకారం, ఈ నోటీసు ప్రచురణ తేదీ నుండి 30 రోజులు ముగిసిన తర్వాత తాకట్టుపెట్టిన ఆస్తులను విక్రయించబడును.

తేది: ఫిబ్రవరి 01, 2025
ప్రదేశం: హైదరాబాద్
అధీకృత అధికారి, ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్ తరపున

ఎనిమిది మంది బీజేపీ ఎంపీలు, ఇద్దరు మంత్రులున్నా..

తెలంగాణకు గుండుసున్నా...

కేంద్ర బడ్జెట్‌లో రాష్ట్రానికి మరోసారి రిక్తహస్తం | ఒక్క రూపాయీ లేదు..

- ఒక్క ప్రాజెక్టుకూ జాతీయ హోదా లేదు
- అటకెక్కిన విభజన హామీలు
- వెనుకబడిన జిల్లాలకూ సాయం చేయని మోడీ సర్కార్

బి.వి.యన్.పద్మరాజు

అనుకున్నదే జరిగింది. వరసగా ఎనిమిదోసారి బడ్జెట్‌ను ప్రవేశపెట్టిన కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తెలంగాణకు మరోసారి రిక్తహస్తాన్నిచ్చారు. రాష్ట్రం నుంచి ఎనిమిది మంది బీజేపీ ఎంపీలు, ఇద్దరు కేంద్ర మంత్రులున్నా... మనకు వచ్చింది మాత్రం గుండు సున్నా. ఒక్క రూపాయీ రాలేదు.. ఒక్క ప్రాజెక్టుకూ జాతీయ హోదా దక్కలేదు. పొరుగు రాష్ట్రమైన ఆంధ్రప్రదేశ్‌కు వివిధ ప్రాజెక్టుల కింద రూ.15 వేల కోట్లు కేటాయించిన కేంద్రం... ఆ లెక్కలోకి తెలంగాణను తీసుకోలేదు. వెనుకబడిన జిల్లాల జాబితాలో రాయలసీమ, ఉత్తరాంధ్రను పరిగణనలోకి తీసుకున్న కేంద్రం తెలంగాణలోని ములుగు, భూపాలపల్లి, మహబూబాబాద్, భద్రాద్రి కొత్తగూడెం, ఆదిలాబాద్ లాంటి వెనుకబడిన ఆదివాసీ ప్రాంతాలు, జిల్లాలను సైతం పట్టించుకోకపోవటం గమనార్హం. రహదారులు, భవనాల గురించి కేంద్ర బడ్జెట్‌లో పేర్కొన్నా.. అవన్నీ జాతీయ మౌలిక వసతుల కల్పనలో భాగంగా చేశారే తప్ప తెలంగాణకు ప్రత్యేకం కాదని ఆర్థిక విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. పాలమూరు-రంగారెడ్డి, కాళేశ్వరం తదితర ప్రాజెక్టులకు జాతీయ హోదా కల్పించాలంటూ గత బీఆర్ఎస్, ఇప్పటి కాంగ్రెస్ ప్రభుత్వాలు మొత్తుకున్నా కేంద్రం పట్టించుకోకపోవటం గమనార్హం. రాష్ట్రంలోని దాదాపు రెండు వేల గిరిజన, ఆదివాసీ ప్రాంతాల్లో వేసవిలో తాగునీటి ఎద్దడి తీవ్రంగా ఉంటోందంటూ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల కేంద్రానికి నివేదించింది. ఇదే సమయంలో మిషన్ భగీరథ నిర్వహణ కోసం నిధులివ్వాలని కోరింది. ఈ రెండింటికీ కలిపి రూ.10 వేల కోట్ల మేర సాయం చేయాలంటూ రేవంత్ సర్కార్ కోరినప్పటికీ నిర్మలమ్మ తన పద్దులో ఆ ప్రస్తావనే చేయలేదు.

రాష్ట్రంలో నిర్మించతలపెట్టిన రీజనల్ రింగు రోడ్డు (ఆర్ఆర్ఆర్), మెట్రో రైల్ రెండో దశ, మూసీ ప్రక్షాళన, ఆ నదితో గోదావరి అనుసంధానం, వరంగల్‌లో అండర్ గ్రౌండ్ డ్రయినేజీ, హైదరాబాద్ సీవరేజీ మాస్టర్ ప్లాన్, బందరు-హైదరాబాద్ గ్రీన్‌ఫీల్డ్ హైవే, రేడియల్ రోడ్లకుగాను రూ.1.63 లక్షల కోట్లను కేటాయించాలంటూ రాష్ట్ర ప్రభుత్వం మోడీ సర్కారును కోరింది. ఈ మేరకు ముఖ్యమంత్రి రేవంత్, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క పలుమార్లు కేంద్రానికి విజ్ఞప్తి చేసినా ప్రస్తుత బడ్జెట్‌లో వాటి ఊసే లేకపోవటం గమనార్హం. తెలంగాణకు ఒక్క నవోదయ పాఠశాలనుగానీ, ఒక్క సైనిక స్కూల్‌ను గానీ ఇవ్వలేదు. రాష్ట్రానికి ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ (ఐఐఎమ్), ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ (ఐఐఐటీ), ఐసర్, ఎన్ఐడీలను కేటాయించాలంటూ కొన్నేండ్ల నుంచి కోరుతున్నా వాటికీ అతీగతీ లేదు.

ఇక వాటి సంగతిఅంతే...

మరోవైపు రాష్ట్ర విభజన చట్టంలోని హామీలను కేంద్రం తన బడ్జెట్‌లో ప్రస్తావించకుండా వాటిని అటకెక్కిం చింది. బయ్యారంలో ఉక్కు కర్మా గారం, ఐటీఐఆర్ పునరుద్ధరణ, సాగునీటి ప్రాజెక్టులకు జాతీయ హోదా తదితరాలను బడ్జెట్‌లో పూర్తిగా విస్మరించింది.



బకాయిలపై మౌనం...

రాష్ట్రంలోని వెనుకబడిన జిల్లాల అభివృద్ధి కోసం గత ఆరేండ్ల నుంచి కేంద్రం ఒక్క పైసా ఇవ్వటం లేదు. ఆ బకాయి కింద రావాల్సిన రూ.1,800 కోట్లు, సెంట్రల్లీ స్పాన్సర్డ్ స్కీమ్స్ (కేంద్ర ప్రాయోజిత పథకాలు)కు సంబంధించిన బకాయిలు రూ.490 కోట్లు, ఉమ్మడి ఆస్తుల నిర్వహణలో భాగంగా ఆంధ్రప్రదేశ్ నుంచి రావాల్సిన రూ.409 కోట్లను ఇవ్వాలంటూ రాష్ట్ర ప్రభుత్వం కోరుతున్నా వాటి గురించి బడ్జెట్‌లో ప్రసావించకపోవటం గమనార్హం.

రాష్ట్రంపై చిన్నచూపు...

మొత్తంగా చూస్తే తెలంగాణపై కేంద్రం చిన్నచూపును ప్రదర్శిస్తోంది. గత పదేండ్లుగా రాష్ట్రంపై అంతకుమించిన వివక్ష కొనసాగుతోంది. ఈశాన్య రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలను మినహాయిస్తే నిర్మలమ్మ బడ్జెట్‌లో అత్యధిక వాటాను ఉత్తరప్రదేశ్ దక్కించుకుంటే, అతి తక్కువ నిధులతో తెలంగాణ సరిపెట్టుకుంది.

ఊసేలేని ప్రాజెక్టులు...

హైదరాబాద్‌లో రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేయబోయే ఫ్యూచర్ సిటీ, పారిశ్రామిక కారిడార్లు, లెదర్ పార్కులకు నిధుల సాయం చేయాలంటూ రాష్ట్ర ప్రభుత్వం కేంద్రాన్ని కోరింది. గోదావరి పరీవాహక ప్రాంతాల్లోని బొగ్గు బ్లాకులను సింగరేణికి కేటాయించాలనీ, హైదరాబాద్‌లో సెమీ కండక్టర్ల కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని రాష్ట్ర మంత్రులు పలుమార్లు కేంద్రానికి విజ్ఞప్తి చేశారు. అయితే వీటి గురించి బడ్జెట్‌లో ఒక్క ముక్క లేకపోవటం గమనార్హం.

రాష్ట్రం ఊసేలేని బడ్జెట్

కార్పొరేట్ ప్రయోజనాలు కాపాడేందుకే

రాష్ట్రవ్యాప్త నిరసనలు : సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీ



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన 2025-26 బడ్జెట్‌లో తెలంగాణ ఊసేలేదని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీ విమర్శించారు. బడా కార్పొరేట్ శక్తుల ప్రయోజనాలను కాపాడే విధంగా ఉందని తెలిపారు. సామాన్య ప్రజలకు నేరుగా లబ్ధి కల్పించేందుకు ఎలాంటి ప్రసంగం, పథకం లేదని శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వేతన జీవులను పెద్దఎత్తున సంతృప్తి పరుస్తామంటూ ముష్టి వేసినట్టు ఊరట కల్పించారని తెలిపారు. దేశ ప్రజల బడ్జెట్ అంటూ ప్రధాని మోడీ గొప్పలు చెప్పుకోవడం విడ్డూరంగా ఉందని విమర్శించారు. ప్రజా వ్యతిరేకంగా ఉన్న బడ్జెట్‌ను నిరసిస్తూ రాష్ట్రవ్యాప్తంగా నిరసనలు తెల్పాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో బీజేపీ నుంచి ఇద్దరు కేంద్ర మంత్రులు, ఆరుగురు ఎంపీలున్నా రాష్ట్రానికి రావాల్సిన నిధులను రాబట్టలేకపోయారని తెలిపారు. రాష్ట్ర విభజన హామీలను గాలికొదిలేశారని పేర్కొన్నారు. ఆదిలాబాద్‌లో సీసీఐ ఫ్యాక్టరీలు, రాష్ట్రంలో విమానాశ్రయాల ఏర్పాటుకు రైల్వేకోచ్ ఫ్యాక్టరీ, బయ్యారం ఉక్కు ఫ్యాక్టరీ, ఐఐఎం, హైస్పీడ్ రైల్వే ట్రాక్‌లకు నిధుల ఊసే లేదని విమర్శించారు. రాబోయే ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని కొన్ని రాష్ట్రాలకు మాత్రమే నిధులు కేటాయించారని తెలిపారు.

ఎరువుల సబ్సిడీ నిధుల్లో కోత

రూ.50,65,345 కోట్లతో ప్రవేశపెట్టిన కేంద్ర బడ్జెట్‌లో రూ.12,76,338 కోట్లు, అంటే 25.2 శాతం వడ్డీల చెల్లింపునకే కేటా యించారని జాన్‌వెస్లీ వివరించారు. వ్యవసాయ రంగానికి గతం కన్నా రూ.10 వేల కోట్లు తగ్గించారని తెలిపారు. ఎరువుల సబ్సిడీకి రూ.11 వేల కోట్లు కోత విధించారని పేర్కొన్నారు. ప్రధాని మోడీ దేశంలో రూ.25 కోట్ల మందిని దారిద్ర్య రేఖకు ఎగువకు తెచ్చామని చెప్తూనే 2029 వరకు 80 కోట్ల మందికి ఐదు కిలోల చొప్పున రేషన్ షాపుల ద్వారా ఉచిత బియ్యం పంపిణీ చేస్తామన్నారని గుర్తు చేశారు. ఉపాధి హామీ చట్టానికి 2023-24లో రూ.89,154 కోట్లు ఖర్చు చేయగా, ప్రస్తుత బడ్జెట్‌లో రూ.86 వేల కోట్లు మాత్రమే కేటాయించారని తెలిపారు. దళిత, గిరిజనులకు బడ్జెట్, సబ్‌ప్లాన్ కింద చేసిన కేటాయింపులు ఆ వర్గాల అభివృద్ధికి ఏమాత్రం ఉపయోగపడడం లేదని పేర్కొన్నారు. ఈ వర్గాలకు కేటాయించిన నిధులను నోడల్ ఆఫీసర్ ద్వారా ఆవాసాలు, రహదారులు, తాగునీరు, విద్య, వైద్య సౌకర్యాలు కల్పిస్తే ఆ వర్గాల్లో కొంతమేరకైనా అభివృద్ధి జరుగుతుందని వివరించారు. దళితులకు 16 శాతం కేటాయించాల్సి ఉండగా, ఐదు శాతం నిధులు మాత్రమే కేటాయించారని విమర్శించారు. గిరిజనులకు ఏడు శాతం నిధులు కేటాయింపు నకు బదులు రెండు శాతం కేటాయించారని తెలిపారు. విద్య, వైద్య రంగాలకు చాలా స్వల్పంగా కేటాయింపులు మూడు శాతంలోపే కేటా యింపులు న్యాయని పేర్కొన్నారు. పారి శ్రామిక రంగం ఉత్పత్తికి బడ్జెట్ కేటాయింపులు పెంచాలని కేంద్ర ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు. కార్పొరేట్లకు పన్ను రాయి తీలు, బ్యాంకుల అప్పుల ఎగవేతకు అవకాశం కల్పిస్తూ తయారు చేసిన ఈ బడ్జెట్‌ను పారి శ్రామిక, వ్యవసాయ అభివృద్ధికి అనుకూలంగా తీర్చిదిద్దాలని కోరారు. వలసలను, ఆత్మహత్య లను నిరోధించే విధంగా బడ్జెట్‌ను రూపొందించాలని తెలిపారు.

ఆదాయ వాటా తగ్గించే చర్యలు

తెలంగాణపై కేంద్రం వివక్ష | నిధుల కేటాయింపులో చిన్నచూపు



సాగు నీటి ప్రాజెక్టుల పట్ల నిర్లక్ష్యం

రాష్ట్ర ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని కేంద్రం సముచితంగా స్పందించాలి :

డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్క

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

తెలంగాణ రాష్ట్రాన్ని కేంద్రం పూర్తిగా నిర్లక్ష్యం చేసిందని డిప్యూటీ సీఎం, ఆర్థిక మంత్రి మల్లు భట్టివిక్రమార్క విమర్శించారు. కేంద్ర బడ్జెట్ 2025-26పై ఆయన ప్రతిస్పందించారు. రాష్ట్రాల ఆదాయ వాటా తగ్గించే చర్యలు, నిధుల కేటాయింపులో వివక్షతో పాటు రాష్ట్ర సాగు నీటి ప్రాజెక్టుల పట్ల నిర్లక్ష్యం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని కేంద్రం సముచితంగా స్పందించాలని డిమాండ్ చేశారు. 'కేంద్ర బడ్జెట్ 2025-26లో కొన్ని వస్తువుల కస్టమ్స్ సుంకాలను తగ్గించినప్పటికీ, సెస్‌లను పెంచడం ద్వారా రాష్ట్రాలకు వెళ్లాల్సిన ఆదాయపు వాటాను మరింత తగ్గించింది. ఈ విధానం కేంద్రం-రాష్ట్రాల ఆర్థిక సంబంధాల్లో రాష్ట్రాల న్యాయమైన వాటాను దెబ్బతీసేలా ఉంది. కేంద్ర బడ్జెట్‌లో కేంద్ర సహాయ పథకాలకు (సీఎస్ఎస్) కేటాయింపు గతేడాది రూ. 4,15,356 కోట్ల నుంచి రూ. 5,41,850 కోట్లకు (30.5 శాతం వృద్ధి) పెంచబడింది. రాష్ట్రాల ఆర్థిక స్వతంత్రతను పెంచాలనే రాష్ట్రాల డిమాండ్‌ను పరిగణించకుండా, సీఎస్ఎస్‌పై ఆధారపడే విధానాన్ని మరింత పెంచడం ఆర్థిక సమాఖ్య స్ఫూర్తికి విరుద్ధం.... " అని భట్టి విమర్శించారు.

" కేంద్ర బడ్జెట్‌లో బీహార్ రాష్ట్రానికి వివిధ పథకాల ద్వారా అధిక నిధులు కేటాయించినప్పటికీ, గతంలో ఆ రాష్ట్రం ఆదాయంలో ప్రాశస్త్యాన్ని చూపింది. ఆర్థిక లోటు అనుమతించిన పరిమితికి తక్కువగా ఉంది. అయితే, సమర్థవంతమైన వనరుల వినియోగ సామర్థ్యం ఉన్న తెలంగాణ వంటి రాష్ట్రాలను నిర్లక్ష్యం చేయడం కేవలం తెలంగాణకే కాకుండా, దేశ అభివృద్ధికి కూడా నష్టం కలిగించే అంశం. తెలంగాణ రాష్ట్రం సాగు ప్రాజెక్టులను ప్రాధాన్యతగా భావిస్తూ నిరంతరం పని చేస్తుంది. కానీ, ఈ కేంద్ర బడ్జెట్‌లో రాష్ట్ర సాగు ప్రాజెక్టులకు గణనీయమైన నిధులు కేటాయించలేదు. రైతులను ఆర్థికంగా బలోపేతం చేయడంలో ఈ బడ్జెట్ వైఫల్యం చెందింది. కేంద్రం వ్యవసాయ అభివృద్ధి గురించి గొప్పగా మాట్లాడుతున్నా, తెలంగాణలోని సాగు ప్రాజెక్టులను పక్కనపెట్టడం దారుణం... " అని డిప్యూటీ సీఎం ఆగ్రహం వ్యక్తం చేశారు.

" కేంద్ర బడ్జెట్‌లో బీహార్‌లో కొత్త గ్రీన్‌ఫీల్డ్ విమానాశ్రయాల అభివృద్ధికి నిధులు కేటాయించింది. అయితే, తెలంగాణలోని వరంగల్ విమానాశ్రయ అభివృద్ధికి ఎలాంటి ప్రస్తావన లేదు. హైదరాబాద్‌లో ఉన్న ఒకే ఒక ప్రధాన విమానాశ్రయంపై మోడీ సర్కారు ఆధారపడటం వల్ల రాష్ట్రీయ వద్ధికి ఆటంకం కలుగుతోంది. వరంగల్ విమానాశ్రయ అభివృద్ధి ద్వారా ప్రాంతీయ సంయోగాన్ని మెరుగుపరచి, రాష్ట్ర ఆర్థికాభివృద్ధికి దోహదం చేసే అవకాశం ఏర్పడేది. తెలంగాణ, దేశంలో కృత్రిమ మేధస్సు (ఏఐ) రంగంలో అగ్రగామిగా నిలుస్తోంది. ఎన్ విడియ, ఇంటెల్, అబాడ్ వంటి గ్లోబల్ సంస్థల భాగస్వామ్యంతో "తెలంగాణ ఏఐ మిషన్" (టి-ఏఐఎం) విజయవంతంగా అమలవుతోంది. అయితే, గతంలో కేంద్రం ప్రకటించిన 3 ఏఐ కేంద్రాల స్థాపనలో తెలంగాణను పూర్తిగా విస్మరించడం దారుణం. తాజా బడ్జెట్‌లో ప్రకటించిన ఏఐ కేంద్రాల ఎంపిక ప్రక్రియలో ఈ అన్యాయాన్ని సరిదిద్దాలి.... " అని మల్లు భట్టివిక్రమార్క డిమాండ్ చేశారు. "బడ్జెట్ ప్రసంగంలో గ్రామీణ ఉపాధి హామీ పథకం ప్రస్తావన లేదు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి కేటాయించిన రూ. 86,000 కోట్లు గత ఆర్థిక సంవత్సరంలో వాస్తవంగా ఖర్చుచేసిన రూ. 89,263 కోట్ల కంటే తక్కువ. ఇది గ్రామీణ ఉపాధి కల్పనను మరింత దెబ్బతీసే అవకాశం ఉంది. ఈ బడ్జెట్ 'గరీబ్, యువ, అన్నదాత, నారీ' (పేదలు, యువత, రైతులు, మహిళలు) సంక్షేమాన్ని ముందుగానే హైలైట్ చేసినప్పటికీ, వారిని ప్రోత్సహించే ఎటువంటి స్పష్టమైన కార్యక్రమాలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైంది. కార్యాచరణ పథకం లేకుండా ఇచ్చిన హామీలు ప్రజలకు ఒరిగేలా ఉండవని .. " ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. కేంద్ర బడ్జెట్ 2025-26 మరోసారి రాష్ట్రాల హక్కులను విస్మరించిందని డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్క విమర్శించారు. రాష్ట్ర అభివృద్ధికి అవసరమైన ప్రాధాన్యతను కేంద్ర ప్రభుత్వం ఇవ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని, కేంద్రం సముచితంగా స్పందించాలని డిమాండ్ చేశారు.


అన్ని వర్గాలకు సమన్యాయం చేసే డ్రీమ్ బడ్జెట్

కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి



నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

పేదలు, మధ్యతరగతి ప్రజలు, రైతుల సంక్షేమానికి బాటలు వేస్తూనే అన్ని వర్గాలకు సమన్యాయం చేసే 'డ్రీమ్ బడ్జెట్' ఇది అని కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి.కిషన్‌రెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు ఆయన శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. వికసిత్ భారత్ లక్ష్యాలను చేరుకునేలా రూపొందించిన బడ్జెట్ ఉందని తెలిపారు. వ్యక్తిగత ఇన్ కమ్ టాక్స్ పరిధిని రూ.12 లక్షలకు పెంచడం చాలా పెద్ద నిర్ణయమని పేర్కొన్నారు. ఎమ్ఎస్ఎమ్ఈలు, చిన్నపరిశ్రమలకు ఈబడ్జెట్ ఎంతో ఉపయోగకరంగా ఉండబోతున్నదని తెలిపారు. అన్ని రాష్ట్రాల ప్రయోజనాలకు పెద్దపీట వేస్తూ.. సహకార సమాఖ్య స్ఫూర్తిని గౌరవించిన బడ్జెట్ ఇది అని వివరించారు. అన్ని సంక్షేమ పథకాలకు నిధులను పెంచడం అభినందనీయమని పేర్కొన్నారు. ప్రధానమంత్రి నరేంద్రమోడీకి, ఆర్థికమంత్రి నిర్మలాసీతారామన్ ధన్యవాదాలు తెలిపారు.



ఇది ముమ్మాటికీ వివక్షే

కేంద్ర బడ్జెట్‌పై సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 2025-26 బడ్జెట్‌లో తెలంగాణ పట్ల వివక్షతను ప్రదర్శించిందని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు విమర్శించారు. రాష్ట్రంలో సగం లోకసభ స్థానాల్లో బీజేపీ ఎంపీలు గెలిచినా రాష్ట్రానికి అదనంగా సాధించింది సున్నా అని శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. 11 ఏండ్లు అవుతున్నా విభజన హామీలను ఇప్పటికీ పూర్తి స్థాయిలో అమలు చేయలేదని పేర్కొన్నారు. కేవలం బీజేపీ ప్రభుత్వానికి అండగా ఉన్న బీహార్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలకే ప్రత్యేకంగా నిధులను కేటాయించిందని వివరించారు. ఢిల్లీ ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని ఉద్యోగులు, మధ్యతరగతి ఓటర్లు ఎక్కువ ఉన్నందునే ఆదాయ పన్ను పరిమితిని పెంచారని తెలిపారు. పెరిగిన ధరలు నిరుద్యోగం చూస్తే ఇది స్వల్ప ఊరట మాత్రమేనని పేర్కొన్నారు. ఆర్థిక అసమానతలు తీవ్రమైన నేపథ్యంలో సంపద పన్ను, కార్పొరేట్ పన్ను విధించాలనే డిమాండ్లను కేంద్రం బేఖాతరు చేసిందని తెలిపారు. ఇటీవల నిజామాబాద్‌కు ప్రకటించిన జాతీయ పసుపు బోర్డు, అంతకు ముందు ఏడాది ప్రకటించిన గిరిజన విశ్వవిద్యాలయానికి సంబంధించి నిధుల కేటాయింపుపై స్పష్టత లేదని వివరించారు.



చిల్లిగవ్వ తేలేకపోయారు

బీజేపీ, కాంగ్రెస్ ఎంపీలు క్షమాపణ చెప్పాలి : బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

కేంద్రం శనివారం పార్లమెంట్‌లో ప్రవేశపెట్టిన 2025-26 బడ్జెట్‌లో తెలంగాణకు చెందిన బీజేపీ, కాంగ్రెస్ ఎంపీలు రాష్ట్రానికి చిల్లిగవ్వ తేలేక పోయారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కె.తారకరామారావు ఒక ప్రకటనలో విమర్శించారు. రాష్ట్ర ప్రయోజనాలను తాకట్టు పెడుతున్న సీఎం రేవంత్ రెడ్డి, బీజేపీకి చెందిన కేంద్ర మంత్రులు, ఎంపీలు తెలంగాణ సమాజానికి క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. జాతీయ పార్టీలు ఎప్పటికీ తెలంగాణ ప్రయోజనాలను కాపాడలేవని మరోసారి కేంద్ర బడ్జెట్‌తో రుజువైందని గుర్తు చేశారు. ఇతర రాష్ట్రాలనుంచి ప్రాతినిథ్యం వహిస్తున్న బీజేపీ ఎంపీలు తమ ప్రాంతాలకు నిధుల వరద పారిస్తుంటే, తెలంగాణ ఎంపీలు, నిస్సహాయ మంత్రులు చేతకాని దద్దమ్మల్లా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. పార్లమెంట్‌లో ప్రాంతీయ పార్టీలకు బలమున్న బీహార్, ఆంధ్రప్రదేశ్ వంటి రాష్ట్రాలకు దక్కిన ప్రాధాన్యం చూసి నేర్చుకోవాలని హితవు పలికారు. ఐఐటీ, ఐఐఎం, ఐసర్, ఎన్ఐడీ, ట్రిపుల్ ఐటీ వంటి ఉన్నత విద్యాసంస్థల్లో ఏదీ ఇవ్వకపోవడం ఇక్కడి విద్యార్థులకు, యువతకు, తీవ్ర అన్యాయం చేయడమేనని అన్నారు. దేశ అత్యున్నత చట్టసభలో హామీ ఇచ్చిన విభజన హక్కులను కూడా కేంద్ర ప్రభుత్వం నెరవేర్చలేదని ఆవేదన వ్యక్తం చేశారు. బయ్యారం ఉక్కు ఫ్యాక్టరీ, ఐటీఐఆర్ పునరుద్ధరణ, సాగునీటి ప్రాజెక్టులకు జాతీయ హోదా వంటి హామీల అమలుకు నోచుకోలేదని ఆరోపించారు. కేంద్ర బడ్జెట్‌లో ప్రాధాన్యతలు, కేటాయింపులు చూస్తే, కేవలం బీజేపీ పాలిత రాష్ట్రాలకు పెద్దపీట వేసి, ఇతర రాష్ట్రాలకు అన్యాయం చేశారని విమర్శించారు. దేశ ఖజానా నింపే దక్షిణాది రాష్ట్రాలపై కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యం చేయడం సమాఖ్య స్ఫూర్తికి విరుద్ధమని వ్యాఖ్యానించారు.

తెలంగాణకు గాడిద గుడ్డే

బీహార్ ఎన్నికల కోసమే కేంద్ర బడ్జెట్ : టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్



నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన రూ.50.65 లక్షల కోట్ల బడ్జెట్‌లో తెలంగాణ రాష్ట్రానికి ఇచ్చింది గాడిద గుడ్డే అని టీపీసీసీ అధ్యక్షులు మహేష్‌కుమార్‌గౌడ్ పేర్కొన్నారు. రాష్ట్రానికి ఒక్క పైసా కూడా ప్రత్యేకంగా కేటాయించలేదని తెలిపారు. రానున్న బీహార్ అసెంబ్లీ ఎన్నికలు ఉండడంతో అక్కడ రాజకీయ లబ్ధి కోసమే బీజేపీ కేంద్ర బడ్జెట్‌ను ఉపయోగించుకుంటుందని ఒక ప్రకటనలో పేర్కొన్నారు. దేశ ప్రజల నుంచి పన్నుల రూపంలో వసూలు చేసే బడ్జెట్‌లో అందరికీ సమానంగా ఇవ్వాలని సూచించారు. నిర్మలమ్మ తన బడ్జెట్ ప్రసంగంలో గురజాడ అప్పారావు 'దేశమంటే మట్టి కాదోయ్, దేశమంటే మనుషులోయ్' అన్న పదాలను వాడారని, మరి తెలంగాణ ప్రజలు మనుషులు కారా? అని ప్రశ్నించారు. తెలుగు మహిళ అయిన నిర్మలా సీతారామన్ కేంద్రంలో వరసగా ఎనిమిదో సారి బడ్జెట్ ప్రవేశపెట్టినందుకు ఆమెకు శుభాకాంక్షలు తెలిపారు. తెలుగు కోడలు అయి ఉండి కూడా తెలంగాణపై ప్రేమ చూపలేదని విమర్శించారు. కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు తీరని అన్యాయం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంపై బీజేపీ సర్కారు వివక్ష చూపిస్తుందని తెలిపారు. రాజకీయంగా తెలంగాణను దెబ్బతీయాలని చూస్తున్నదని పేర్కొన్నారు. తెలంగాణకు ఎన్నికల సమయంలో ప్రధాని, బీజేపీ నాయకులు ఇచ్చిన హామీలు ఏమయ్యాయని ప్రశ్నించారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు, ఎంపీలు, కేంద్ర మంత్రులను, ప్రధాన మంత్రిని కలిసి తెలంగాణ రాష్ట్రానికి రావాల్సిన అనేక అంశాలపై విజ్ఞప్తి చేశారని గుర్తు చేశారు. రైల్వే ప్రాజెక్టులు, విభజన హామీలు, పాలమూరు రంగారెడ్డి నీటి పారుదల ప్రాజెక్టుకు జాతీయ హోదా, ఐటీఐఆర్, బయ్యారం కోచ్ ఫ్యాక్టరీ, ఐఐఎం లాంటి అనేక ప్రాజెక్టులు పెండింగ్‌లో ఉన్నాయని తెలిపారు. రాష్ట్రం నుంచి రూ. 40 వేల కోట్ల జీఎస్టీ కేంద్రానికి వెళ్తోందని గుర్తు చేశారు. ఆ మేరకు అయిన తెలంగాణకు కేంద్రం నుంచి నిధులు రావాల్సి ఉందని తెలిపారు.

ఇది బీహార్ బడ్జెట్

కేసీఆర్ అంబేద్కర్ విగ్రహం పెడితే.. రేవంత్ రెడ్డి తాళం వేశారు : మాజీమంత్రి ఎమ్మెల్యే హరీశ్‌రావు

నవతెలంగాణ-సిద్దిపేట

ఈ బడ్జెట్ బీహార్ బడ్జెట్ అని, బడేబాయ్ అని మోడీని రేవంత్ మెచ్చుకుంటున్నారు కానీ బడేబయ్ ఈ చోటేబాయ్‌ని పట్టించుకోవడం లేదని మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు అన్నారు. సిద్దిపేట పట్టణ పరిధిలోని 3వ వార్డు రంగదాంపల్లిలో అంబేద్కర్ విగ్రహాన్ని శనివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నిర్మలా సీతారామన్ ప్రవేశ పెట్టిన కేంద్ర బడ్జెట్ అన్ని రాష్ట్రాలకు కాకుండా కొన్ని రాష్ట్రాలకే అన్నట్టు ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. బడ్జెట్ సమ యంలో దేశమంటే మట్టి కాదోయ్ దేశమంటే మనుష లోయ్ అని సీతారామన్ అన్నారని, కానీ అన్ని రాష్ట్రాలకూ నిధులు కేటాయించలేదని విమర్శించారు. పోయినసారి ఆంధ్రకు, ఈసారి బీహార్‌కు బడ్జెట్‌లో పెద్దపీట వేసి తెలంగాణకు మాత్రం మొండిచేయి చూపారని ఆవేదన వ్యక్తం చేశారు.. హైదరాబాద్‌లో కేసీఆర్ 125 అడుగుల అంబేద్కర్ విగ్రహం పెడితే.. రేవంత్‌రెడ్డి విగ్రహం వద్ద గేటుకు తాళాలు వేశారని, భేషజాలకు పోకుండా అంబేద్కర్ విగ్రహాన్ని అందరూ చూసేందుకు అవకాశం కల్పించాలని కోరారు. కేసీఆర్ దళితబంధును రూ.10 లక్షలతో ప్రారంభిస్తే కాంగ్రెస్ ప్రభుత్వం దానిపై ఉలుకు, పలుకు లేదని, ఇప్పటికైనా తిరిగి ప్రారంభించాలని కోరారు. అంబేద్కర్ ఓవర్సీస్ పథకాన్ని కేసీఆర్ ప్రారంభించారని, తద్వారా ఎంతోమంది పిల్లలు ఇతర దేశాలకు వెళ్లారని గుర్తు చేశారు. ఈ ప్రభుత్వం వచ్చి 14 నెలలు అయినా అంబేద్కర్ ఓవర్సీస్ స్కాలర్‌షిప్ విడుదల చేయలేదన్నారు.

ఎస్సీ వర్గీకరణకు బీఆర్ఎస్ పూర్తి మద్దతు ఇస్తుందని, సీఎం రేవంత్‌రెడ్డి ఉద్యోగ నియామకాల్లో.. రిజర్వేషన్‌లో వర్గీకరణ ప్రకారం అమలు చేస్తామని చెప్పి, ఇప్పటి వరకు పట్టించుకోలేదన్నారు. ఎమ్మెల్సీ రఘోత్తం రెడ్డి మాట్లాడుతూ.. చదువుకోవడం ద్వారానే అభివృద్ధి చెందుతామని అంబేద్కర్ చెప్పారన్నారు. గత ప్రభుత్వం చదువును అందరికీ అందించడానికి గురుకులాలను ఏర్పాటు చేసిందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మెన్ రాజనర్సు, కౌన్సిలర్ రేణుక తిరుమల్‌రెడ్డి, అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు రాజకుమార్, నాయకులు కనకయ్య, శ్రీనివాస్, దర్శన్, రమేష్, నాగిరెడ్డి, ఐలయ్య, శేఖర్, అంజి, చందు పాల్గొన్నారు.





మహావిషాద కారకులెవ్వరు!

ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్ మహాకుంభమేళాలో జరిగిన తొక్కిసలాటలో సామాన్యభక్తులు అంతమంది మరణించడం, క్షతగాత్రులవడం మహా విషాదాన్ని నింపింది. కుంభమేళాలు, జాతరలు, పుణ్యస్నానాలు కొత్తగా జరుగుతున్నవేమీకాదు. కానీ వీటిపైనున్న విశ్వాసాలు మరింత పెంచి మూఢత్వంలోకి తీసుకువెళ్తున్న తీరు ఆందోళన కలిగిస్తున్నది. ఎవరి నమ్మకాలు వారికుంటాయి. అయితే ప్రభుత్వమే ఆ నమ్మకాలను ప్రచారం చేసి ప్రజల్ని పెద్దఎత్తున సమీకరించడం, అలాంటి సమూహ సమ్మర్ధంలో తొక్కిసలాటలు చోటుచేసుకుని సామాన్యులు బలి కావటం అత్యంత విషాదకరం. దాదాపు 40కోట్ల మంది ప్రజలు కుంభమేళాకు వస్తారని అంచనావేసిన ప్రభుత్వం దానికి సరిపడ ఏర్పాట్లు, సౌకర్యాలు, జాగ్రత్తలు తీసుకోకపోవటం వల్లనే ఇలాంటి ఘటనలు చోటుచేసుకుంటున్నాయి. ఇందుకు ప్రభుత్వమే బాధ్యత వహించాలి. ఇలాంటి మతసమీకరణ క్రతువును తమ రాజకీయ స్వార్థానికి వినియోగించుకోవాలని చూస్తున్నవారూ ఈ నష్టానికి బాధ్యులు.

ఒకవైపు అమెరికా ఆర్టిఫిషియల్ ఇంటిజెన్స్ కనుగొని శాస్త్ర సాంకేతికతతో ముందుకుపోతుంటే, మరోవైపు చైనా 'డీప్‌సీక్' తయారు చేసి తన విజ్ఞానానికి పదును పెడుతున్నది. మనం మాత్రం కాలుష్యపు నీటిలో మునగడం కోసంప్రాణాలనూ పణంగా పెట్టడానికి ముందుకురుకుతున్నాం. పతనం అంచున నిలబడ్డాం. మునగడానికి మనకో మతవిశ్వాసం ఉంది. ముంచడానికొక రాజకీయమూ ఉంది. మునిగి చావడానికి జనాలూ ఉన్నారు. దేవుడు అంటే అందరినీ సమంగా చూస్తాడని కదా అనుకునేది! కానీ వ్యవహారం అలా జరగదు. భక్తుల్లోను వి.ఐ.పి భక్తులూ, వి.వి.ఐ.పి భక్తులూ ఉన్నారు. ఏర్పాట్లలోనూ తేడాలు. సన్యాసులకు, దిగంబర సాధువులకు, సెలబ్రెటీలకు ప్రత్యేక సదుపాయాలు, రక్షణలు. కానీ సాధారణ భక్తుల గోడును వినేవాడెవడు! చివరికి ఆ దేవుడూ వినడు! అందుకే అప్పుడెప్పుడో రచయిత చలం ఇలా అంటాడు. "మీ దేవుడు మీ డబ్బుకి దాసుడు. మీ నంగి పూజలకి, స్వార్థ ప్రార్థనలకీ వశ్యుడు. దొంగభక్త పరాధీనుడు" అని.


> "ప్రపంచంలో ఏ దేశంలో కూడా మతం పట్ల ఇంత అంధభక్తి, వెర్రితనం ఉండదు. పాలకులు ఏం చేస్తున్నారు? పేరు అధికారం కోసం జనాల మూఢ నమ్మకాలని వాడుకుంటున్నారు. మతం కోసం ప్రజలు చనిపోతున్నారు. ఎందుకు? వారు గంగలో స్నానం చేస్తే తమ పాపాలు తొలగిపోతాయని నమ్మేలా చేయబడుతున్నారు.దీనికంటే అజ్ఞానం ఏముంటది?"

పాపాలను పోగొట్టే దేవుడు ప్రాణాలను కాపాడలేడా! ఈ సందర్భంగా థేరీగాథల సంకలనంలోని రెండున్నర వేలయేండ్ల క్రితపు బౌద్ధ భిక్షుని పాకృతగాథ గుర్తుకువస్తుంది. ఒకదాసి కూతురు నదిలో నీటి కోసం వెళ్లగా అక్కడ ఓ బ్రాహ్మణుడు నదిలో మునగడం చూసి- మేము యజ మానురాలి తిట్లకు, శిక్షలకు భయపడి నదిలోకి రాక తప్పలేదు. కాళ్లూ చేతులు వణికే చలిలో నీవు దేవునికి భయపడి నీటిలో మునుగుతున్నావెందుకు అని ప్రశ్నిస్తుంది. అప్పుడా బ్రాహ్మణుడు నదీస్నానం వల్ల సర్వపాపాలూ హరిస్తాయి. దుష్కర్మల నుండి విముక్తి లభిస్తుంది అంటాడు. దానికి ఆ దాసీ కూతురు అయితే కప్పలు, మొసళ్లు, నీటిపాములు, జలచరాలన్నీ స్వర్గార్హత పొందిన పుణ్యజీవులా? దొంగలు, దుర్మార్గులు, హంతకులు, ఈ నీరు నెత్తిన చల్లుకుంటే వారి పాపాలు తొలిగి పుణ్యాత్ములవుతారా? నీటికి పాపాలను తొలగించే శక్తుంటే, పుణ్యాలనూ కూడా తొలగిస్తుంది. అన గానే నేను తప్పుచేశాను. నన్ను మీరు ఉత్తమ మార్గంలోకి మళ్లించారని బ్రాహ్మణుడు చెబుతాడు.అంత తార్కికంగా ఆలోచించే ప్రజల వారసులు నేడు పర్వదినాల పేరిట నదుల్లో మునగడానికి వెళ్లి మరణిస్తున్నారు.

1954లో జరిగిన మహాకుంభమేళా తొక్కిసలాటలోనూ వేయిమంది జనులు చనిపోయినప్పుడు అంబేద్కర్ అన్నమాటలు నేటికీ వర్తిస్తాయి. "ప్రపంచంలో ఏ దేశంలో కూడా మతం పట్ల ఇంత అంధభక్తి, వెర్రితనం ఉండదు. పాలకులు ఏం చేస్తున్నారు? పేరు అధికారం కోసం జనాల మూఢ నమ్మకాలని వాడుకుంటున్నారు. మతం కోసం ప్రజలు చనిపోతున్నారు. ఎందుకు? వారు గంగలో స్నానం చేస్తే తమ పాపాలు తొలగిపోతాయని నమ్మేలా చేయబడుతున్నారు.దీనికంటే అజ్ఞానం ఏముంటది?" అని వేలెత్తి చూపాడు. అయినా మనం మారలేదు. 'భక్తి రసం తెప్పలుగా మారుతోంది. డ్రయినేజీ స్కీము లేక డేంజరుగా మారుతోంది' కూడా. అంతేకాదు, నేడు భక్తిని, విశ్వాసాన్ని, మతాన్ని రాజకీయాల్లోకి తెచ్చి, మొత్తం భారతదేశ ఆధునిక స్వభావాన్నే మార్చే ప్రయత్నం జరుగుతోంది. ఈ కుంభమేళాలోనే ఫిబ్రవరి2 వసంత పంచమి ఎంతో ప్రాశస్త్యం కలదని, కావున ఆరోజున భారతదేశాన్ని హిందూ రాష్ట్రంగా మార్చడానికి అవసరమయిన నూతన మనువాద రాజ్యాంగాన్ని ఆవిష్కరించబోతున్నామని, సనాతన ధర్మ పండితులు దీన్ని తయారు చేశారని ప్రకటించారు. కేంద్ర ప్రభుత్వానికి ఈ గ్రంథాన్ని అందిస్తామని హిందూ రాష్ట్ర సంవిధాన నిర్మాణ కమిటీ వెల్లడించింది. అంటే లౌకిక, గణతంత్ర, ప్రజాస్వామిక రాజ్యాంగాన్నే మార్చే ఆలోచనలు కుంభమేళాలో సామాన్యభక్తుల మృత్యుఘోషతో పాటు దృశ్యమవుతున్నాయి. ఇదీ వీరి భక్తిలోని ఆధిపత్య అధికార అనురక్తి. శాస్త్రీయ ఆలోచనలకు, దేశ ప్రగతికి ఆటంకాలుగా పరిణమిస్తున్న ఈ విషయాల పట్ల ప్రజలు చైతన్య యుతంగా ఆలోచించాలి. జరుగుతున్న విషాదాలకు, రాబోయే ప్రమాదాలకు కారకులను గమనించాలి.

సంపాదకీయం

మౌనిఅమాస మహావిషాదంలో కుంభమేళా



తెలకపల్లి రవి

అది ఊహించని విషాదమేమీ కాదు. దానిపై ఏలిన వారి వాదనలూ,విన్యాసాలు కూడా ఊహించదగినవే. మహాకుంభమేళా గురించి సాగిన మహా హడావుడి ప్రచారంతో పోలిస్తే అక్కడ ముప్పై మంది బలైన తర్వాత రాజ్యమేలుతున్న మౌనం అలవాటైందే. కోట్లాది మంది పుణ్యస్నానం చేయడానికి వస్తారని ఊదరగొట్టిన పాలకులు అంతమంది ప్రజల భద్రత కోసం ప్రత్యేకంగా ఎలాటి ఏర్పాట్లు చేశారనేదానికి మాత్రం సమాధానం లేదు. ట్రాఫిక్, మంచినీరు, రాకపోకలు,పారిశుధ్యం ఏ విషయంలోనూ కోట్లమందికి అవసరమైన ఏర్పాట్లు అక్కడ లేవు. వారు కోరుకున్నట్టు స్నానాలు చేయడం పెద్ద సవాలుగా మారింది. వీఐపీలకు మాత్రం పవిత్రజలాల్లో మునకలు వేసేందుకు కావలసినంత వసతి కల్పించారు. వారికోసం విస్తారమైన సహాయక వ్యవస్థ ఏర్పాటు చేశారు. వారికి ఎలాగూ సమస్య వుండదు గానీ, భద్రత అవసరమైంది సామాన్య యాత్రీకులకే. తొక్కిసలాటల్లో చిక్కేది ప్రాణాలు కోల్పోయేది వారే. ప్రయాగరాజ్‌గా పేరు మారిన అలహాబాద్ త్రివేణీ సంగమంలో మౌని అమావాస్యనాడు జరిగిన ఘోర విషాదం అందుకు భిన్నమైంది కాదు. మృతి చెందినవారి కుటుంబాలకు రూ.25 లక్షల చొప్పున సహాయం ప్రకటించడం తప్ప లోతైన పరిశీలన గానీ, కనీస ఆత్మ విమర్శ గానీ లేవు. సర్కారు సంగతి అలావుంచితే బడా మీడియాలో పెద్ద భాగం కూడా ఇదే తంతు. అదే రోజున అమిత్‌షా స్నానం ఈవెంట్‌ను గొప్పగా చెప్పిన మీడియా ఈ విషాదం తీవ్రతను దాని వెనక వైఫల్యాలను నివేదించడంలో విఫలమైంది లేదా దాటేసింది. ఇంకా దారుణమేమంటే ఈ రోజున ప్రాణాలు పోగొట్టుకున్నవారు నేరుగా స్వర్గానికి వైకుంఠానికి పోతారని కూడా ప్రచారాలు సోషల్‌మీడియాలో నడుస్తున్నాయి. పురాణ సంబంధమైన విషయాల రచనలో సిద్ధహస్తుడైన దేవదత్తుని పట్నాయక్ దీనిపై వ్యాఖ్యానిస్తూ విశ్వాసం అనేది ఎలాటి విషాదానికైనా భాష్యం చెప్పగలదని అన్నారు. ఎందుకంటే త్రివేణీ సంగమంలో ఈ కుంభమేళా వెనక నమ్మకమే అది.దేవదానవులు సముద్రాన్ని మధించి అమృతం పొదించినప్పుడు కొన్నిచుక్కలు త్రివేణీ సంగమంలో కలిశాయి గనక అది పవిత్ర ప్రదేశమైందంటారు భక్తులు. త్రివేణీ అంటూ మూడు నదులను సూచిస్తున్నా సరస్వతీ నది ఉనికి ఇప్పటికీ అగోచరమే. కాకపోతే మీడియా విస్తరణ కారణంగా క్రమేణా ఇలాంటి క్రతువులు భారీ ఈవెంట్లుగా మారిపోయాయి.



అఘోరాల,అఖడాల హడావుడి

పన్నెండేండ్లకు ఒకసారి జరిగే పుష్కరాలు 12 గడిస్తే అంటే 144 ఏండ్లకు ప్రత్యేక మహాకుంభమేళాలో పాల్గొనడం పూర్వజన్మ సుకృతం తప్ప మరొకటి కాదనే ప్రచారాలు ఉధృతంగా నడిచాయి. అందులోనూ మౌని అమావాస్య మరింత ప్రత్యేకమన్నారు.ఈ సహస్రాబ్ది ప్రారంభంలో 2001లో కుంభమేళా నాటికే మీడియా సందడి మిన్నంటింది.అప్పుడే నగ్న నాగసాధువులు ప్రత్యేకాకర్షణగా మారిపోయారు.పత్రికల నిండా చానళ్ల ప్రసారాల్లో వారే. హిందీ మీడియాలో ఇది మరెన్నో రెట్లు అధికంగా వుంటుంది.నాగసాధువులు శంకరాచార్యుడు ఎప్పుడో స్థాపించిన శాఖకు చెందిన వారుగా చెబుతుంటారు. వారికోసం కేటాయించిన స్థలాలనే అఖడాలు అంటారు. కుంభమేళాల్లో ఇలాంటి అఖాడాలు అనేకం వుంటాయి. యూపీ ప్రభుత్వం కుంభమేళాలో మత సమ్మేళనం (పార్లమెంటు)కూడా జరుపుతారు. యూపీ ప్రభుత్వం ఇందుకు స్థలం కేటాయించడం గతంలోనే వివాదమైంది.

భక్తితో పాటు భంగు కూడానా?

ఈ సాధువుల్లో ఎవరు ఎక్కువ ఏ బృందం ముందు ఎవరు వెనక వంటి అంశాలపై తగాదాలు కూడా జరుగుతుంటాయి. విదేశాల నుంచి వచ్చేవారికి ప్రత్యేక ప్రచారం హైప్ వుంటాయి. భక్తి భజనలతో పాటు భంగు వంటివి కూడా ఇక్కడ యథేచ్ఛగా సేవిస్తుంటారని అంతర్జాతీయ మీడియా కథనాలు చెబుతుంటాయి. క్రమం తప్పకుండా వాటిని చిత్రించేందుకే తాను కుంభమేళాకు వస్తుంటానని ఫ్రెంచి ఫొటోగ్రాఫర్ ఒకరు ప్రకటించారు. అసలు తాను వచ్చేదే అందుకోసమని ముంబాయికి చెందిన నరేంద్ర మీడియాతో చెప్పారు. గతంలోనైతే నిర్మోహి అఖడాకు చెందిన తాతంబరి బాబా ఫోకస్ పొందారు. దేశీయ సాధువులకు తోడు మామూలు సన్యాసులు కూడా వస్తారు.వీరందరితో ప్రయాగరాజ్ ముందే కిక్కిరిసిపోయింది. మొబైల్ ఫోన్లు ఇంటర్‌నెట్లు విచ్చలవిడిగా వ్యాపింపచేసే సందేశాలు, సమాచారాలతో మొదలుపెట్టినా త్వరగానే వాటికి అంతరాయం ఏర్పడిందట. ప్రత్యేకించి జియో, ఎయిర్‌టెల్ నెట్‌వర్క్‌లు గంటలతరబడి పనిచేయలేదట. ఒకవైపు అమావాస్యరోజు స్నానం చేస్తేనే పుణ్యం అత్యధికంగా వస్తుందనే నమ్మకం,మరోవైపు కదలలేని తొక్కిడి, ఇంకోవైపు ట్రాఫిక్ ఆంక్షలు, సమాచారం తెలుసుకోలేని ప్రతిష్టంభన వీటన్నిటి మధ్యన ఈ విధమైన విషాదాలు జరడగంలో ఆశ్చర్యం ఏముంది? అసలు ఎంతమంది చనిపోయారనే దానిపైన కూడా కనీస స్పష్టత లేకపోయింది. ఇక తమవారు ఏమైపోయారనే భయాందోళనలు మరింత ఒత్తిడి పెంచుతాయి.

> రిషభ్ మేళా,కుంభమేలా,సింహాస్థమేలా, ఇలాచాలా వున్నాయి. అయితే నెమ్మదిగా ఈ అమృతం ప్రయాగరాజ్ దగ్గరైతే ఎప్పుడూ వుంటుందనే నమ్మకాలతో వీటన్నిటికీ కుంభమేళా అనే పేరు ఖాయం చేశారు. బీజేపీకి మెజార్టీ రాకపోవడం, త్వరలో యూపీ శాసనసభ ఎన్నికలు జరగనుండటం వల్ల ఈసారి మరింత కేంద్రీకరించారు. ఈ ఊపులోనే నటుడు ప్రకాశ్‌రాజ్ వంటివారు కూడా స్నానాలు చేస్తున్నట్టు ఫేక్ విడియో సృష్టించి వదిలారు, దానికి ఆయన తీవ్రంగా స్పందించడమే గాక సిగ్గులేదా ఇలా చేయడానికి అని ప్రశ్నించారు. ఇంతగా ప్రచారం చేసినవారు వచ్చిన వారికి తగినట్టు భద్రతా ఏర్పాట్లు ఏమాత్రం చేయకపోవడం నిజంగా సిగ్గుచేటే.

నిజంగా జరిగిందేంటి?

వీఐపీల తాకిడి మధ్య ట్రాఫిక్‌ను క్రమబద్ధం చేసేపేరుతో అలాగే ఆపివుంచి, తర్వాత అందరిని ఒకే చిన్న వంతెన మీదుగా వదలడంతో ఈ దారుణం జరిగిందని ప్రాథమిక నివేదికలు చెప్పాయి. 28చిన్న చిన్న వంతెనలను ఒకేసారి రాకపోకలు నిలిపేశారు.దాంతో లక్షల కోట్ల యాత్రీకులు చిన్న చిన్న రోడ్లపై పడ్డారు.ఆ తొక్కిసలాటలో వారు గంగానదిని దాటడం అసంభవమే అయింది. దానికితోడు జనవరి 28న అంటే అమావాస్య రోజున పోలీసులు విచక్షణా రహితంగా ఎటుపడితే అటు తోసేయడం అడ్డుకోవడం ఉద్రిక్తత పెంచింది. ఉదయం మొదలైన ఈ ఒత్తిడి రాత్రి వేళకు పరాకాష్టకు చేరి మహోపద్రవంగా మారింది, సంధ్య వాలుతున్న కొద్ది అమావాస్య తిథి ఘడియలు వస్తున్నాయని లౌడ్ స్పీకర్లలో ప్రకటనలు మార్మోగాయి. నిజంగా స్నానం చేయవలసింది తెల్లవారుజామున అని అనుభవజ్ఞులైన పెద్దవారైన యాత్రీకులు చెబుతుండడంతో లక్షల మంది నదీతీరంలోనే నిద్రపోయారు. తెల్లవారగానే లేచి నదిలో మునగాలని వారి ఆలోచనగా వుండింది. అయితే అర్ధరాత్రి 1.30 సమయంలో నదీ తీరానికి కొత్తగా యాత్రీకుల బృందం ఒకటి వచ్చింది.వారి రాకతో వచ్చిన తొక్కిడి ఒకటైతే వెంటనే పోలీసులు వారిని ఇరుకైన సందుల్లోకి తోయడం మొదలెట్టారట. ఈ పరస్పర తోపులాటలో గందరగోళం, అయోమయం తాండవించాయి.క్రమేణా ఇది అందరిలో భయాందోళనలకు కంగారుకు కారణమైంది. అంతపెద్ద యాత్రీకుల బృందాలను పోలీసులు తోసేస్తుంటే వారు ముందుకు వచ్చినప్పుడు అక్కడ నిద్రపోతున్న వేల లక్షల మంది భక్తుల గతి ఏమయ్యేట్టు? అసహాయంగా వారిలో అనేకులు ప్రాణాలు కోల్పోయారు.కేవలం నిర్వహణాలోపం వల్లనే ఇంత ఘోరం జరిగిందనేది అక్కడ ప్రతివారి నోటవినిపించిన మాట.

వీఐపీల జాతర

దానికి తోడు అందరూ అన్నట్టు ఈ కుంభమేళా వీఐపీ కేంద్రంగా జరిగింది.వారి సెల్ఫీలు, ఫొటో ఆప్‌లు,ప్రచారం కోసం మీడియాను తెచ్చుకోవడం, వివాదాస్పద వ్యాఖ్యలు చేయడం అంతా వాతావరణాన్ని కల్లోలితం చేసింది.విదేశీ ప్రతినిధి బృందాలను గొప్పగా చూపించడం మరో ప్రహసనమైంది. ఈ క్రమంలో మామూలు భక్తులు పూర్తిగా విస్మరణకు గురయ్యారు. షరా మామూలుగా ఇలాంటి భారీ జాతరలు వ్యాపారాలకు ప్రత్యేక సందర్భాలు.పర్యాటక ఆర్థిక వ్యవస్థకు ఇవే కీలకమనే వ్యూహంతో వున్నదాన్ని పదిరెట్లు ప్రచారంలో పెట్టడం, అసలు ప్రపంచంలో కెల్లా ఇదే అతి పెద్ద సంఘటన అనే భావం పెంచాలన్నది కేంద్రం యోచన.ఇక సనాతనవాదులైతే గనక భౌతిక ప్రపంచంలో ఎన్నికొరతలున్నా ఆధ్యాత్మిక ప్రపంచంలో మత విశ్వాసాల్లో భారతీయులకు సాటిలేదని చాటిచెప్పడానికి కుంభమేళాను వేదికగా చేసుకుంటారు.మౌని అమావాస్య రోజున క్రైస్తవుల జెరూసలేములో కన్నా, ముస్లిం పవిత్రక్షేత్రమైన మక్కాలోకన్నా ఇక్కడే ఎక్కువమంది సమకూరారని ప్రపంచానికి చూపడం వారి పరమలక్ష్యమని చెబుతారు దేవదత్తుని పట్నాయక్. పైగా హిందూ మతగ్రంథం ఏదీ ఆ మాట ఆదేశించకపోయినా కేవలం స్వచ్ఛందంగా ఇంతమంది రావడం మా మతం గొప్పతనమనేది సనాతనల ప్రచార సారం,ఇక్కడే ఆయన ఇరకో ఆసక్తికరమైన విషయం చెబుతారు.తీర్థాల్లో స్నానం చేసే ఈ సనాతనులనే బౌద్ధులు ఒకప్పుడు తాంత్రికులు అని పిలిచేవారట, సంప్రదాయ మతాల్లో ఆలోచించడం కన్నా ఆచరించడం పాటించడం ముఖ్యమట,తంతు చేయాలు గాని దాని ప్రయోజనమేమిటనిఎక్కువగా ఆలోచించరాదనేది తాంత్రికుల మాట.

హిందూత్వ పోటీ

హిందూత్వ ప్రచారం పెరిగేకొద్దీ హిందూమతానికి కూడా ఇస్లాం వలె ఏదో ఒక ప్రక్రియ కావాలనే ప్రయత్నం పెరిగింది.ముస్లిములు హజ్‌చేసినట్టుగా హిందువులు కూడా ఏదోఒకటి చేయాలి గనక 2024లో అయోధ్యలో సమీకృతులైనట్టే 2025లో ప్రయాగరాజ్‌కు చేరుకున్నారని పట్నాయక్ ఇచ్చిన వివరణ తర్కబద్ధంగానే కనిపిస్తుంది.ఏడో శతాబ్దిలో మొదటగా కనిపిస్తున్న ఈ కథలు ప్రస్తావనలు కాలక్రమంలో చాలా మార్పులకు గురైనాయి. మోడీ హయాంలో యోగి పాలనలో అవి పరాకాష్టకు చేరాయి. దీనికి మళ్లీ రాశులతో సంబంధం. రిషభ్ మేళా,కుంభమేలా,సింహాస్థమేలా, ఇలాచాలా వున్నాయి. అయితే నెమ్మదిగా ఈ అమృతం ప్రయాగరాజ్ దగ్గరైతే ఎప్పుడూ వుంటుందనే నమ్మకాలతో వీటన్నిటికీ కుంభమేళా అనే పేరు ఖాయం చేశారు. బీజేపీకి మెజార్టీ రాకపోవడం, త్వరలో యూపీ శాసనసభ ఎన్నికలు జరగనుండటం వల్ల ఈసారి మరింత కేంద్రీకరించారు. ఈ ఊపులోనే నటుడు ప్రకాశ్‌రాజ్ వంటివారు కూడా స్నానాలు చేస్తున్నట్టు ఫేక్ విడియో సృష్టించి వదిలారు, దానికి ఆయన తీవ్రంగా స్పందించడమే గాక సిగ్గులేదా ఇలా చేయడానికి అని ప్రశ్నించారు. ఇంతగా ప్రచారం చేసినవారు వచ్చిన వారికి తగినట్టు భద్రతా ఏర్పాట్లు ఏమాత్రం చేయకపోవడం నిజంగా సిగ్గుచేటే. గతంలోనూ ఈ ప్రాంతంలో ఇలాగే వందలమంది తొక్కిసలాటలో మరణించిన ఘటనలు నమోదైవున్నాయి. తెలుగునాట తిరుపతిలోతొక్కిసలాట, పదేళ్లకిందట గోదావరిపుష్కరాల్లో తొక్కిసలాట గుర్తు చేసుకుంటే విశ్వాసంతో పాటు భద్రత కూడా చూసుకోవాలనే విచక్షణ చాలా అవసరమని స్పష్టమవుతుంది.

దబిడి - దిబిడి



సాయంత్రమైంది. రాణి వంటింట్లో ఉంది. రాజు పిల్లల్ని తయారు చేస్తున్నాడు. బంటి, స్వీటి డ్రెస్‌లు ఏవి ఎలా వేయాలో చెబుతున్నారు. ఆ రోజు స్వీటి బర్త్‌డే.

"రా ! తొందరగా స్టార్ట్ చేద్దాం !" కేకేశాడు రాజు.

"ఆఁ వస్తున్నా!" అంటూ పని ముగించుకుని వచ్చింది రాణి.

ఇక ఆలస్యం చేయకుండా మ్యూజిక్ స్టార్ట్ చేశాడు. ఇంతలో బయట కారు శబ్దమైంది. రాజు ఎంతో అభిమానించే పువ్వు గుర్తు పార్టీ నాయకుడు తొండి కుమార్ తన అనుచరులతో సహా వచ్చాడు. పేద్ద కేక్ కూడా తెచ్చాడు. స్వీటితో కేక్ కోయించాడు. రాజు ఆనందానికి అవధులు లేవు! కళ్లనీళ్ల పర్యంతమయ్యాడు.

"ఇంత బిజీగా ఉన్న నీవు వస్తావనుకోలేదన్నా!" అన్నాడు పూడుకుపోయిన గొంతుతో.

"గదేంది తమ్మీ! నీవు మనపార్టీల ఎంత ముఖ్యమైన కార్యకర్తవు.నీబిడ్డ కూడా వచ్చే జనరేషన్‌లో మన పార్టీని ముందుకు తీసుకుని పోవాలి! అందుకే వచ్చిన.." అన్నాడు తొండి కుమార్, రాజును సముదాయిస్తూ.

"అన్నా ! కూర్చో! మా పిల్లలు డాన్స్ చేస్తారు!" అంటూ రాజు మ్యూజిక్ ప్రారంభించాడు.

దబిడి దిబిడి పాట ప్రారంభమయ్యింది! బాలకృష్ణ గెటప్‌లో బంటిగాడు, ఊర్వశి గెటప్‌లో స్వీటి డాన్స్ చేస్తున్నారు.

పిల్లలు వేసే స్టెప్పులకు అందరూ చప్పట్లు కొడుతూ, ఎంకరేజ్ చేస్తున్నారు. మరికొందరు విజిల్స్ కూడా వేస్తున్నారు!

"ఆపండ్రా! ఆపండి!" అంటూ గర్జన లాంటి శబ్దం విన్పించింది! మ్యూజిక్ ఆపేసి అందరూ వెనుదిరిగి చూశారు!

ఆపమంటూ గర్జించింది! నాయనమ్మ!

"నాయనమ్మ రావే! స్వీటి బర్త్‌డేకు వస్తానని ముందే ఎందుకు చెప్పలేదు?' అని నిష్టూరంగా మాట్లాడుతూ నాయనమ్మ చేతులు పట్టుకున్నాడు రాజు.

ఒక్క ఉదుటన రాజు చేతులను విదిల్చింది నాయనమ్మ! దాంతో రాజు వెళ్లి సోఫాలో పడ్డాడు

ఏమిత్రా! ఆ పాటేంటి! ఆ స్టెప్పులేంటి ! ఆ బట్టలేంటి? కోపంగా అడిగింది నాయనమ్మ!

"అది నా అభిమాన హీరో పాట! దానికి డాన్స్ చేస్తున్నారు! నీవు కూడా చూడు! బాగుంటుంది!" అంటూ ఏదో చెప్పబోయాడు రాజు.

రాజు మాటలు పూర్తి కానేలేదు! చెంప చెళ్లుమనిపించింది! నాయనమ్మ! మళ్లీ వెళ్లి సోఫాలో పడ్డాడు రాజు.

"ఏం బాగుంటుందిరా ! వాళ్లిద్దరూ అన్నా చెల్లెళ్లు ! ఆ స్టెప్పులు అట్లా వేయొచ్చా! రెండు చేతులు బిగించి, ఆ పిల్ల వెనకా ముందు గుద్దుడు ఏందిరా ? తెలివి లేదా !" మరింత కోపంగా అన్నది నాయనమ్మ!

"అది మామూలు డాన్స్ కాదు! పద్మభూషణ్ అవార్డు డాన్స్.అది తెలుసుకో నాయనమ్మా!" అన్నాడు తొండి కుమార్.

"ఇలాంటి డాన్సులకే అవార్డు, అదీ పద్మ భూషణ్ అవార్డు ఇస్తారా! ఒరే రాజా, నీక్యూడా డాన్సు వచ్చు కదా ! నీవు వెళ్లి మీ లీడర్ భార్యతో ఇదే డాన్స్ చెయ్యిరా ! నీ క్యూడా అవార్డు వస్తుంది!" అన్నది నాయనమ్మ.

రాజు సోఫాలో నుండి ఉత్సాహంగా లేచాడు.

"నేనొప్పుకోను ! కుదరదంతే!" గట్టిగా అరిచాడు తొండికుమార్.



"చూశావా! అవార్డు పొందిన డాన్సు కదా! మీ ఇంట్లోని వాళ్లతో చేయమంటుంటే, వినగానే వద్దన్నావు! మరి పరాయి ఆడవాళ్లతో ఆ వెకిలి స్టెప్పులు వేస్తుంటే చూసి ఎంజాయ్ చేస్తారా! సిగ్గులేదా?" నిలదీసింది నాయనమ్మ.

"అవార్డు పాటకి, డాన్సుకి కాదు! యాభై ఏండ్లు ఆయన కళామతల్లికి ఎనలేని సేవ చేశాడు! అందుకిచ్చారు!" అన్నాడు తొండి కుమార్ ఉక్రోశంగా.

"నా వయస్సు డెబ్బై ఏండ్లు! గత యాభై ఏండ్లుగా ఆయనగారు చేసిన సినిమాలు చూసిన! మాట్లాడిన మాటలు కూడా విన్నా. ఒక్కటైనా ప్రజల సమస్యల మీద, వారి కష్టసుఖాల మీద తీసిన సినిమా ఉందా ! వరసబెట్టి కత్తితో నరుకుడే! అలాంటి సినిమాలకు అవార్డులా? అదేనా కళామతల్లికి సేవ !" అన్నది నాయనమ్మ.

"అది వీరరసం ! నాయనమ్మా !" అన్నాడొకడు తొండి కుమార్ వెనక నుండి ముందుకు వచ్చి!

వాడ్ని నాయనమ్మ ఈడ్చి కొట్టింది! వాడు వెళ్లి గోడకు గుద్దుకున్నాడు. "వెధవ కూతలు కూసేవాడి దవడ పగలకొట్టడమే వీరరసమంటే! ఆయన ఏ మీటింగ్‌లోనైనా సరే! వెకిలి మాటలు మాట్లాడకుండా ఉపన్యాసం ఇచ్చాడా! ఆడవాళ్లని ఏనాడైనా గౌరవంగా చూశాడా! అలాంటి వాడికి అవార్డు ఇస్తారా?" అన్నది నాయనమ్మ.

"ఝాన్సీలక్ష్మి వేశం వేసిన కంగనకు కూడా అదే అవార్డు వచ్చింది!" అన్నాడు మరొకడు తొండి కుమార్ వెనక నుండి.

"కంగనకు అవార్డు ఇచ్చిన వాడి పళ్లు రాలగొట్టాలి! వాడెవడో కడుపుకి అన్నం తింటాడా, గడ్డి తింటాడా? గిట్టుబాటు ధర కావాలని రాత్రింబవళ్లు చలిలో పోరాడుతున్న రైతులకి వ్యతిరేకంగా మాట్లాడినందుకా అవార్డు! తెర మీద దేశ నాయకురాలి పాత్ర వేస్తే చాలదు! తెరవెనక కూడా అలాగే ఉండాలి! అన్నది నాయనమ్మ

"మీ నాయనమ్మకి పెద్దగా దేశభక్తి లేదు రాజు!" అన్నాడు తొండికుమార్.

"మీకుందా దేశభక్తి! ఉంటే ఆ జపాన్ వాడికెందుకు అవార్డు ఇచ్చారు?" నిలదీసింది నాయనమ్మ

తొండి కుమార్‌కి ఏం చెప్పాలో తోచలేదు!

"గద్దర్‌కి అవార్డు ఇవ్వనందుకే ఇవ్వన్ని మాట్లాడుతున్నావు కదా నాయనమ్మా!" అన్నాడు మరొకడు తొండి కుమార్ వెనక దాక్కుంటూ.

నాయనమ్మ పెద్దగా నవ్వింది!

"గద్దర్‌కి అవార్డు ఇస్తే ఎంత? ఇవ్వకుంటే ఎంత? అలాంటి వారికి అవార్డులు ఇవ్వకపోవటమే మంచిది!" అన్నది నాయనమ్మ.

తొండి కుమార్‌కి ఏమీ అర్థం కాలేదు! గుండు గొక్కున్నాడు.


"నీకు అర్థం కాలేదా? అవార్డులకి ఒక విలువ, గౌరవం ఉంటాయి. ఆయా రంగాల్లో నిష్ణాతులైన వారికి, సేవచేసిన వారికి ఆవార్డులు ఇస్తే సముచితంగా ఉంటుంది! ఆవార్డుకి విలువ పెరుగుతుంది! తీసుకున్నవారి గౌరవం కూడా పెరుగుతుంది !" అన్నది నాయనమ్మ.

"మన సంస్కృతి పెంచేలా అవార్డులు ఇచ్చారు!" అన్నాడు తొండికుమార్.

"సంస్కతి అంటే తెలుసా నీకు! సంస్కృతి అంటే మన జీవనవిధానం! భవిష్యత్ తరాలకు మనం అందించే వారసత్వం! పద్మభూషణ్, పద్మశ్రీ లాంటి ఉన్నత అవార్డులు ఇచ్చేటపుడు, ఇవి చూసుకున్నారా! ఏదో పేరుకి ఇద్దరు ముగ్గురు గొప్పవారికి ఇచ్చారు! గాని గత పదేండ్లలో మీరు అవార్డులు ఇచ్చిన వారంతా మన సంస్కృతిని నాశనం చేస్తున్న వారే ఉన్నారు! మహిళను దేవీ స్వరూపంగా కొలిచే సంస్కృతి మనది! అందుకే సంక్రాంతి, ఓనమ్, ఉగాది లాంటి పండుగలు ఏర్పాటు చేసుకున్నాము. మీరు ఇచ్చిన అవార్డుల్లో కష్టజీవుల సంస్కృతి లేదు! మీదంతా దబిడి - దిబిడి సంస్కృతి" అన్నది నాయనమ్మ.

- ఉషాకిరణ్

రోడ్డు భద్రతా మాసోత్సవాలు ముగింపు - పరిశీలన



డి.జి.నరసింహారావు
9490098540

తెలంగాణ రాష్ట్రంలో జనవరి నెలను రోడ్డు భద్రతా మాసోత్సవంగా ప్రకటించింది ప్రభుత్వం. ఈ సందర్భంగా జరిగిన చర్చా వేదికలో పోలీసు అధికారులు, విద్యావేత్తలు, రోడ్డు ట్రాన్స్‌పోర్టు అధికారులతో పాటు, నేను కూడా పాల్గొన్నాను. రాష్ట్రంలో 2014లో 71,52,803 వాహనాలు రోడ్లపై తిరుగుతుండగా, 2024 నాటికి వీటి సంఖ్య 1,71,41,898 వాహనాలు తిరుగుతున్నట్లుగా గణాంకాలు తెలిజేస్తున్నాయి. హైదరాబాదు నగరంలో 88 లక్షలకు పైగా వాహనాలు తిరుగుతుండగా, ప్రతియేటా 18 వేలకు పైగా కొత్త వాహనాలు వస్తున్నట్లుగా పోలీసు అధికారులు తెలియజేసారు. రాష్ట్రంలో 27,737 కిలో మీటర్ల మేర ఆర్ అండ్ బీ శాఖ పరిధిలో రోడ్లు ఉన్నాయి. 25,634 కిలో మీటర్లు బీటీ రోడ్లు, 882 కిలో మీటర్ల సీసీ రోడ్లు, 316 కిలోమీటర్ల మెటల్ రోడ్లు, 903 కిలో మీటర్ల నాన్ మెటల్ రోడ్లు ఉన్నాయి.

దేశ వ్యాపితంగా ప్రతిఏడాది లక్షా80వేల మంది రోడ్డు ప్రమాదంలో మరణిస్తున్నారు. తెలంగాణ రాష్ట్రంలో కూడా రోడ్డు ప్రమాదాల్లో ప్రతిఏడాది 10వేల నుండి 15వేల వరకు మరణిస్తున్నారు. రోడ్డు ప్రమాదాల నివారణకు పోలీసు శాఖ తరపున అనేక కాలేజీల్లో, స్కూల్స్‌లో విద్యార్థులకు అవగాహనా కార్యక్రమాలు నిర్వహించారు. రోడ్లపై వాహనాలు నడిపేటప్పుడు హెల్మెట్లు ధరించడం, కారులో సీటు బెల్టు పెట్టుకోవడం, స్పీడ్ కంట్రోల్‌లో ఉంచుకోవడం, ట్రాఫిక్ నియమాలు పాటించడం ద్వారా రోడ్డు ప్రమాదాలను, మరణాలను నివారించడానికి అవకాశం ఉంటుంది. హైదరాబాదులో రోజురోజుకూ ట్రాఫిక్ పెరిగిపోవడం వలన వాహనదారుల సమయం, ఇంధనం ఖర్చు పెరిగిపోతుండడం ఆందోళనకరంగా మారుతున్నది. రద్దీ సమయాల్లో పోలీసు శాఖ వారు ట్రాఫిక్ నియంత్రణపై కేంద్రీకరించకుండా ప్రజలపై చలాన్లు విధించడంపైనే ఉత్సాహం చూపిస్తున్నట్లుగా కనపడుతున్నది. అంతేకాకుండా ట్రాఫిక్ కష్టాలకు వాహనాల సంఖ్య కాకుండా, రోడ్ల నిర్వ హణ అస్తవ్యస్తంగా ఉంటున్నది. కొత్తగా రోడ్లు వేసిన మరుక్షణం ఇతర శాఖలు, డ్రయినేజీ పేరుతో, ఎలక్ట్రికల్ లైన్ల పేరుతో కేబుల్ లైన్ల పేరుతో ఇష్టం వచ్చినట్లు రోడ్లను తవ్వేసి సకాలంలో వాటిని పూడ్చడానికి ప్రయత్నాలు జరగడంలేదు. దానికి కారణం ఆయా శాఖల మధ్య సమన్వయం లేకుండా పనిచేయడమే కారణంగా తెలుస్తున్నది. చాలాచోట్ల రోడ్లు వేసిన తర్వాత డ్రయినేజీ మూతల దగ్గర రోడ్లకు సమాంతరంగా నిర్వహించకపోవడం వలన రోడ్డు ప్రమాదాలు, ట్రాఫిక్ నెమ్మదించడం లాంటి సమస్యలు తలెత్తుతున్నాయి. రోడ్ల నిర్వహణలో కూడా ప్రధాన రోడ్లు మినహా, అంతర్గత రోడ్ల నిర్వహణపై ప్రభుత్వం దృష్టి సారించాల్సిన అవసరం ఎంతైనా ఉన్నది. రోడ్లపై ఇష్టం వచ్చినట్లుగా స్పీడ్ బ్రేకర్లు వేయడం, జీబ్రాలైన్లు కరెక్టుగా వేయక పోవడం, ట్రాఫిక్ లైట్ల వద్ద స్టాప్ లైన్లకు సరైన రంగులు వేయడం లాంటి చర్యలపై శ్రద్ధ పెట్టాల్సిన అవసరం ఉంది.

వాహనాలు కొనుగోలు చేసేటప్పుడు వాహన లైసెన్సులు, పార్కింగ్ ప్రదేశాలను తనిఖీలు నిర్వహించాలని, హెల్మెట్ లేకుండా ద్విచక్ర వాహనాలు అమ్మరాదనే సూచనలు కూడా పాటించాల్సిన అవసరం ఉన్నది. మాదాపూర్, కొండాపూర్, ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్, జూబ్లీహిల్స్, బంజారాహిల్స్ ప్రాంతాల్లో అతి చిన్నరోడ్లు ఉన్న ప్రాంతాల్లో హైరైజ్ బిల్డింగ్‌లకు, 30, 40 అంతస్తుల అపార్ట్‌మెంట్‌లకు పర్మిషన్లు ఇస్తూ, ఒక్కొక్క ప్రాంతం నుండి ఉదయం, సాయంత్రం సమయాల్లో ఒకే ప్రాంతం నుండి వేలాదిగా వాహనాలు రావడం ట్రాఫిక్ సమస్యలకు కారణమవుతుంది. బిల్డింగ్‌లు కట్టే సమయంలో రోడ్లు, డ్రయినేజీల పేరుతో, నీటి సరఫరా లైన్ల పేరుతో, కేబుల్స్ పేరుతో రోడ్లను తవ్వి ట్రాఫిక్ ఇబ్బందులకు గురిచేస్తున్న ట్లుగా తెలుస్తున్నది. ఈ విషయంలో కూడా శాఖల మధ్య సమన్వయం చాలా అవసరం ఉన్నది. కరోనా వ్యాధి తర్వాత వ్యక్తిగత వాహనాల వినియోగం పెరిగి ట్రాఫిక్ జామ్‌లకు కారణంగా తెలుస్తున్నది. ట్రాఫిక్ పెరగడం మూలంగా కాలుష్య సమస్యలు కూడా తలెత్తుతున్నాయి. వ్యక్తిగత వాహనాల వినియోగం తగ్గించడా నికి ప్రజా రవాణాను మెరుగుపరచాలి. గతంలో తగ్గించిన ఆర్టీసీ బస్సులను పునరుద్ధరిస్తూ కొత్త బస్సుల సంఖ్యను పెంచాలి. నగరం చుట్టు ప్రక్కల ప్రాంతాల ప్రజలకు సౌకర్యంగా ఉన్న ఎంఎంటీఎస్ రైళ్ల సంఖ్యను, ట్రిప్పులను పెంచాలి. అలాగే పట్టణంలోని కొన్ని ప్రాంతాలకే పరిమితమైన మెట్రో సేవలను ఇతర ప్రాంతాలకు విస్తరించడం ద్వారా ట్రాఫిక్ సమస్యలను కొంత మేరకు తగ్గించే అవకాశం ఉంటుంది.



> ట్రాఫిక్ పెరగడం మూలంగా కాలుష్య సమస్యలు కూడా తలెత్తుతున్నాయి. వ్యక్తిగత వాహనాల వినియోగం తగ్గించడానికి ప్రజా రవాణాను మెరుగుపరచాలి. గతంలో తగ్గించిన ఆర్టీసీ బస్సులను పునరుద్ధరిస్తూ కొత్త బస్సుల సంఖ్యను పెంచాలి. నగరం చుట్టు ప్రక్కల ప్రాంతాల ప్రజలకు సౌకర్యంగా ఉన్న ఎంఎంటీఎస్ రైళ్ల సంఖ్యను, ట్రిప్పులను పెంచాలి. అలాగే పట్టణంలోని కొన్ని ప్రాంతాలకే పరిమితమైన మెట్రో సేవలను ఇతర ప్రాంతాలకు విస్తరించడం ద్వారా ట్రాఫిక్ సమస్యలను కొంత మేరకు తగ్గించే అవకాశం ఉంటుంది.

పై విషయాలపై చర్చలు ముగిసిన అనంతరం వెంటనే పోలీసు అధికారులు, రిజర్వు కానిస్టేబుల్స్‌గా ఉన్న వారిని 350 మందికి పైగా ట్రాఫిక్ నియంత్రణకు కేటాయించడం అభినందించతగ్గ విషయం. రోడ్ల భద్రత ఒక్క పోలీసుల సమస్యగా చూడకుండా, ప్రభుత్వంలోని అన్ని శాఖలు సమన్వయంతో వ్యవహరించడం, మేధావులను, పౌర సంఘాలను, విద్యావేత్తలను కూడా సమీకరించి, వారి సూచనలను, సలహాలను తీసుకోవడం ద్వారా రాబోయే రోజుల్లో రోడ్డు ప్రమాదాలను నివారించడం ద్వారా, మరణాలను తగ్గించడం, పర్యావరణ సమస్యలను తగ్గించడానికి కృషి జరగాలని, ప్రభుత్వం కూడా తగు చర్యలు తీసుకోవాల్సిన అసరం ఎంతైనా ఉన్నది.

కాసాని స్ఫూర్తితో భవిష్యత్ పోరాటాలు

- సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు తమ్మినేని వీరభద్రం



నవతెలంగాణ-కొత్తగూడెం

సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు కాసాని ఐలయ్య స్ఫూర్తితో భవిష్యత్ పోరాటాలకు సిద్ధం కావాలని సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు తమ్మినేని వీరభద్రం పిలుపునిచ్చారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలోని మంచికంటి భవన్‌లో శనివారం కాసాని చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కొత్తగూడెం ప్రాంతంలో కమ్యూనిస్టు ఉద్యమాన్ని నిర్మించడంలో కాసాని కీలక పాత్ర పోషించారని, పార్టీని నిర్మించే క్రమంలో ఎన్నో ఆటంకాలు, శత్రువుల నుంచి భౌతిక దాడులను కూడా ఎదుర్కొన్నారని గుర్తు చేశారు. తన యావత్ జీవితాన్ని పార్టీకి, ప్రజలకు అంకితం చేసిన ధన్యజీవి కాసాని అని కొనియాడారు. ఇండ్ల స్థలాల పోరాటాల్లో జైలుకెళ్లారని, పేదలకు భూమి పంచేవరకూ పట్టువదలని విక్రమార్కుడిలా పోరాటాలు చేసి సాధించారని చెప్పారు. ప్రస్తుతం పాలకవర్గాల ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటాలు నిర్వహించే క్రమంలో కాసాని మన మధ్య లేకపోవడం కమ్యూనిస్టు ఉద్యమానికి తీరని లోటని అన్నారు. పేదల పక్షాన పోరాటమే కాసానికి ఇచ్చే ఘనమైన నివాళి అని అన్నారు.

గ్రామ గ్రామాన కాసాని సంతాప సభలు : సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మచ్చా వెంకటేశ్వర్లు

కామ్రేడ్ కాసాని సంతాప సభలు జిల్లాలో వారం రోజులపాటు గ్రామ గ్రామాన నిర్వహించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మచ్చా వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. జిల్లా ఏర్పడ్డాక మొదటి సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శిగా జిల్లాలో పార్టీని నడిపించడంలో, ప్రజా పోరాటాలు నిర్మించడంలో కాసాని తనదైన ముద్ర వేశారని కొనియాడారు. కాసాని సంతాప సభలకు అఖిల భారత నాయకత్వం హాజరు కానున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పోతినేని సుదర్శన్, రాష్ట్ర కమిటీ సభ్యులు అన్నవరపు కనకయ్య, ఏజే.రమేష్, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కె.బ్రహ్మాచారి, లిక్కి బాలరాజు, అన్నవరపు సత్యనారాయణ, జిల్లా కమిటీ సభ్యులు భూక్యా రమేష్, నిమ్మల వెంకన్న, నందిపాటి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

విద్యారంగానికి రూ.1.28 లక్షల కోట్లు

- గతేడాది కంటే తగ్గిన కేటాయింపులు
- కొఠారి కమిషన్ సిఫారసులను పట్టించుకోని మోడీ సర్కారు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్



కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన 2025-26 బడ్జెట్‌లో విద్యారంగానికి రూ.1,28,650 కోట్లు కేటాయించింది. మొత్తం బడ్జెట్‌ను రూ.50,65,345 కోట్లు ప్రతిపాదించింది. దీంతో విద్యారంగానికి 2.54 శాతం నిధులను కేటాయించింది. 2024-25 కేంద్ర బడ్జెట్ రూ.47.65 లక్షల కోట్లలో విద్యారంగానికి రూ.1.24 లక్షల కోట్లు (2.61 శాతం) నిధులను ప్రతిపాదించింది. అంటే గతేడాది కన్నా 0.07 నిధులను తగ్గించింది. పదేండ్ల నుంచి విద్యారంగానికి కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం నిధులను తగ్గిస్తూ వస్తున్నది. 3.16 శాతం నుంచి ప్రస్తుతం 2.54 శాతానికి తగ్గించడం గమనార్హం. విద్యా కార్పొరేటీరణ, ప్రయివేటీకరణలో భాగంగా ప్రభుత్వ విద్యారంగాన్ని బలోపేతం చేసేందుకు సరిపోయినన్ని నిధులు కేటాయించకుండా మోడీ సర్కారు నిర్వీర్యం చేస్తున్నది. కొఠారి కమిషన్ సిఫారసుల ప్రకారం విద్యారంగానికి కేంద్ర బడ్జెట్‌లో పది శాతం నిధులను కేటాయించాలి. అంటే ప్రస్తుతం ప్రవేశ పెట్టిన బడ్జెట్‌లో విద్యకు రూ.5,06,534 కోట్లు ప్రతిపాదించాలి. కనీసం అందులో సగం కేటాయించినా రూ.2,53,267 కోట్లు అవుతాయి. మోడీ ప్రభుత్వం కొఠారి కమిషన్ సిఫారసులను ఏమాత్రం పట్టించుకోలేదని అర్థమవుతున్నది. దేశంలో ఐఐటీలు, ఐఐఎస్‌లలో కొత్తగా పది వేల మందికి ఫెలోషిప్‌లను ఇవ్వనున్నట్టు బడ్జెట్‌లో మంత్రి నిర్మలా సీతారామన్ ప్రకటించారు. ఐఐటీ పాట్నాలో మౌలిక వసతులను మెరుగుపరుస్తామని చెప్పారు. దేశంలోని ప్రభుత్వ పాఠశాలల్లో 50 వేల అటల్ టింకరింగ్ ల్యాబ్‌లను ఏర్పాటు చేస్తున్నట్టు వివరించారు. కొఠారి కమిషన్ సిఫారసుల ప్రకారం జీడీపీలో ఆరు శాతం, కేంద్ర బడ్జెట్‌లో పది శాతం నిధులను విద్యారంగానికి కేటాయించాలని విద్యార్థి, ఉపాధ్యాయ, అధ్యాపక సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. ఎక్కువ నిధులను కేటాయిస్తేనే ఉపాధ్యాయ ఖాళీలు భర్తీ చేసేందుకు అవకాశముంటుందనీ, మౌలిక వసతులను మెరుగుపర్చడానికి వీలవుతుందని సూచిస్తున్నాయి.

అనుమతుల్లేవు..పైసలూ లేవు

సాగునీటి ప్రాజెక్టులకు అరకొర 'ఏఐబీపీ' సాయం

- కృషి సంచాయ్ నిధులూ అత్తెసరే
- నదుల అనుసంధానానికి కాసులు కరువే

బి.బసవపున్నయ్య

తెలంగాణకు కేంద్రం సహాయ నిరాకరణ కొనసాగింది. చివరకు బడ్జెట్‌లోనూ వివక్ష చూపించింది. రాష్ట్రం చేసిన ప్రతిపాదనలను తిరస్కరించింది. ఆయా రంగాలకు భారీగా నిధులు కేటాయించాలంటూ చేసిన విజ్ఞప్తులను తుంగలో తొక్కింది. మోడీ సర్కారులోని ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ రాష్ట్రంలోని సాగునీటి రంగానికి కేటాయించిన కాసులు ఆశాజనకంగా లేవు. సాధారణంగా వచ్చే రొక్కం తప్ప, ప్రత్యేకంగా కేటాయింపులు చేయలేదు. దీంతో రాష్ట్ర ప్రజలు నిరాశకు గురయ్యారు. ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి ప్రభుత్వం విధానం ప్రకారం సాధారణ ప్రాజెక్టులతోపాటు ప్రాధాన్యతా ప్రాజెక్టులకూ నిధుల కొరతను ఎదుర్కోనుంది. ఏండ్లతరబడి పెండింగ్‌లో ఉంటున్న ఈ ప్రాజెక్టులకు ఇక రాష్ట్రం సొంత నిధుల నుంచే ఖర్చుపెట్టుకోవాల్సి ఉంటుంది. మేము నయాపైసా ఇవ్వబోమని బడ్జెట్ ద్వారా మోడీ సర్కారు తెలంగాణకు చెప్పకనే చెప్పింది. దీంతో రాష్ట్రంలోని ప్రాజెక్టుల నిర్మాణాలు నత్తను తలపించనున్నాయి.



కృషి సంచాయ్..

నీటిని నిల్వచేసేందుకు నిర్మించే వాటర్‌షెడ్లు, ఇతర పథకాల కోసం చేపట్టిన 'కృషి సంచాయ్ యోజన' పథకానికి ఆర్థిక మంత్రి బడ్జెట్‌లో స్వల్పంగా నిధులు కేటాయించారు. గతంలో వీటికి రూ.4000 కోట్లు కేటాయించగా, ఈసారీ రూ.2505 కోట్లిచ్చి కోతపెట్టారు. ఆయా పథకాలకు సబ్సిడీనిచ్చి అమలుచేయాల్సి ఉంటుంది. దేశవాప్తంగా జల్‌జీవన్ మిషన్ ద్వారా రూ.67 వేల కోట్లు ఇచ్చారు. దీని ద్వారా రాష్ట్ర ప్రభుత్వ పథకం మిషన్ భగీరథకు ఎంతిస్తారనే సంగతి ప్రశ్నార్థకమే.

నదుల అనుసంధానానికి అంతంతే


కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సొంత ప్రాజెక్టు నదుల అనుసం ధానానికి ఆశించిన స్థాయిలో నిధుల కేటాయింపు లేదు. గత ఏడాదిలో రూ.4000 కోట్లు ఇచ్చి, ఈసారీ రూ.2400కు కుదించారు. నదుల అనుసంధానం పేరుతో సమీక్షలు, సమావేశాలు పెట్టి హడావిడి చేయడం మినహా కేంద్రం మరే పురోగతి సాధించలేదు. ఈ విషయమై తెలంగాణ, ఏపీ, కర్నాటక రాష్ట్రాల మధ్య భిన్నాభిప్రాయాలు నెలకొన్నాయి.

ఏఐబీపీ నిధులూ కరువే

సాగునీటి ప్రాజెక్టుల కోసం కేంద్రం ప్రత్యేకంగా ఒక పథకానికి శ్రీకారం చుట్టింది. ఆక్సిలరేటేడ్ ఇరిగేషన్ బెనిఫిట్ ప్రాజెక్టు(ఏఐబీపీ) పథకం గత ఏడాది రూ.8260 కోట్లను కేటా యించగా, తాజా బడ్జెట్‌లో రూ. 6621 కోట్లకు కుదించారు. ఆయా సాగునీటి ప్రాజె క్టులలో అన్ని రకాల అనుమతులు ఉన్న ప్రాజెక్టులకే ఈ పథకం నిధులు అందజేస్తారు. కాగా తెలం గాణలో సాగునీటి ప్రాజెక్టులైన పాలమూరు- రంగారెడ్డి, కాళేశ్వరం ప్రాజెక్టులకు ఈ బడ్జెట్‌లో నయాపైసా ఇవ్వలేదు. కాళేశ్వరంపై విచారణ జరుగుతుం డటం, పాలమూరుకు పూర్తిస్థాయిలో అను మతులు లేకపోవడం, పక్క రాష్ట్రాల ఫిర్యాదులు చేయడంతో నిధుల కేటాయింపులు జరగలేదనే ప్రచారం జలసౌధలో చోటుచేసుకుంది.

20 శాతం వడ్డీలకే

కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన రూ. 50 లక్షల కోట్ల బడ్జెట్‌లో 20 శాతం నిధులు చేసిన అప్పులకు వడ్డీ కట్టడానికి సరిపోతాయి. కృషి సంచాయ్ యోజన, ఏఐబీపీ పథకాలకూ నిధులు పెంచలేదు. గత ఏడాది చేసిన కేటాయింపులు సరిగ్గా ఖర్చు చేయలేదు. సాగునీటి ప్రాజెక్టుల ఊసు బడ్జెట్‌లో తక్కువే.



సాగునీటిరంగ నిపుణులు సారంపల్లి మల్లారెడ్డి

దళితులకు తీవ్ర అన్యాయం

కేటాయింపులకు, ఖర్చులకు మధ్య వ్యత్యాసం

- దేశవ్యాప్త సబ్ ప్లాన్ అమలు చేయాలి
- నేడు రాష్ట్రవ్యాప్త నిరసనలు : కేవీపీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి స్కైలాబ్ బాబు

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్



కేంద్రంలోని మోడీ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన 2025-2026 బడ్జెట్‌లో దళితులకు తీవ్ర అన్యాయం జరిగిందని కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం(కేవీపీఎస్) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి స్కైలాబ్‌బాబు ఆందోళన వ్యక్తం చేశారు. అంకెల్లో తప్ప ఆచరణలో దళితుల అభివృద్ధికి చేసింది శూన్యమేనని విమర్శించారు. బడ్జెట్‌లో దళితులకు జరిగిన అన్యాయంపై ఆదివారం రాష్ట్ర వ్యాప్తంగా నిరసనలు తెలపాలని ఆయన పిలుపునిచ్చారు. దేశంలో 20 కోట్ల జనాభా కలిగిన దళితులకు జనాభా దామాషా ప్రకారం బడ్జెట్ కేటాయింపులు జరగలేదని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం గత పదేండ్లుగా అంకెలను పెంచుతుంది తప్పితే..వాటి ఖర్చులో అన్యాయం చేస్తున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. 20 శాతం జనాభా కలిగిన దళితులకు 16 శాతం మాత్రమే బడ్జెట్‌లో కేటాయింపులు జరిగాయని తెలిపారు. స్పెషల్ కాంపోనెంట్ ప్లాన్ కింద రూ.1,68,478 కోట్లు సంక్షేమ బడ్జెట్‌లో రూ. 13,611 కోట్లు కేటాయించగా అంబరిల్లా బడ్జెట్‌లో రూ.9,400 కోట్లు కేటాయించారని పేర్కొన్నారు. మొత్తం బడ్జెట్‌లో సుమారు రూ.8వేల కోట్లు రివైజ్ చేశారని తెలిపారు. దీనివల్ల దళితులకు అన్యాయం జరిగిందన్నారు. 2024 -25 బడ్జెట్‌లో రూ. 1,65,597.70 కోట్లు కేటాయించి, ప్రస్తుతం 2025 -26 బడ్జెట్‌లో కేవలం రూ.3000 కోట్లు మాత్రమే పెంచారని పేర్కొన్నారు. అది కూడా జనాభా దామాషా ప్రకారం పెంచలేదన్నారు. దళితుల బడ్జెట్‌ను అంబరిల్లా స్కీం ప్రకారంగా 102 శాఖల ద్వారా ఖర్చు చేస్తున్నారనీ, మొత్తం బడ్జెట్‌ను ప్రతి రాష్ట్రానికి ఒక నోడల్ అధికారిని కేటాయించి బడ్జెటంతా ఒకచోట పుల్ చేసి కేవలం దళితుల సంక్షేమం కోసమే వారి ప్రత్యక్ష ప్రయోజనాల కోసమే ఖర్చు చేయాలన్నారు. కానీ కేంద్ర ప్రభుత్వం గత పదేండ్లుగా దళితుల బడ్జెట్‌ను దళితేతరులకు ఖర్చుపెట్టిందని ఆవేదన వ్యక్తం చేశారు. రోడ్లు, భవనాలు, పార్కులు వీటన్నింటి అభివృద్ధి కోసం దళితుల బడ్జెట్‌ను ఖర్చు పెట్టారని విమర్శించారు దళితుల విద్యా, వైద్యం, ఉపాధి, మంచినీటి, రహదారుల, విద్యుత్ దీపాల సౌకర్యం కోసం దళితుల బడ్జెట్‌ను ఖర్చు చేయాలన్నారు. దేశవ్యాప్తంగా ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ చట్టం అమలు చేయకపోవడం వల్ల దళితులకు జనాభా దామాషా ప్రకారం నిధులు కేటాయించబడటం లేదన్నారు. దళితులు నేటికీ అక్షరాస్యతలో 64శాతం దగ్గరే ఆగిపోయారనీ, వారి అక్షరాస్యత అభివృద్ధి కోసం చేసింది శూన్యమన్నారు. రాష్ట్రంలో దళిత మహిళల్లో కేవలం 30 శాతం మాత్రమే అక్షరాస్యత ఉందని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో కనీస ప్రాథమిక సౌకర్యాలకు, ఇండ్లు, ఉపాధికి నోచుకోవడం లేదన్నారు. వారు దుర్భర పరిస్థితులు ఎదుర్కొంటున్నారని చెప్పారు.

చండీగఢ్ విద్యుత్ సంస్థ ప్రయివేటీకరణ తగదు

- వెంటనే నిలిపివేయాలని సీపీఐ (ఎం) డిమాండ్

న్యూఢిల్లీ : చండీగఢ్ విద్యుత్ సంస్థను ప్రయివేటీకరించేందుకు చేస్తున్న ప్రయత్నాలను వెంటనే నిలిపివేయాలని సీపీఐ(ఎం) డిమాండ్ చేసింది. ఈ మేరకు పార్టీ పొలిట్‌బ్యూరో శనివారం ఒక ప్రకటన విడుదల చేసింది. "అత్యంత లాభదాయకంగా ఉన్న, సమర్థవంతంగా పనిచేస్తున్న, తక్కువ విద్యుత్ ఛార్జీలు వసూలు చేస్తున్న విద్యుత్ సంస్థను ప్రయివేటీకరించేందుకు అధికార యంత్రాంగం ప్రయత్నిస్తున్నది. అత్యంత విలువ కలిగిన ఈ సంస్థను ఓ పద్ధతి లేకుండా కేవలం రూ.174.63 కోట్ల ప్రారంభ ధరకు విక్రయానికి పెట్టారు. సంస్థ విలువను సరిగా మదింపు చేయలేదు. గత కొన్ని సంవత్సరాలుగా ఈ సంస్థ రూ.250 కోట్ల లాభాన్ని ఆర్జిస్తున్నది. ప్రయివేటీకరణ ప్రయత్నాలకు వ్యతిరేకంగా చండీగఢ్ విద్యుత్ ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులు, వృద్ధులు, మహిళలు, చిన్నారులు గత 50 రోజులుగా ప్రదర్శనలు నిర్వహిస్తున్నారు. చండీగఢ్ ప్రజలంతా ప్రయివేటీకరణ వ్యతిరేక వేదికను ఏర్పాటు చేసి ఆందోళన సాగిస్తున్నారు. సంబంధిత ఉద్యోగులు, ప్రజల గోడును పట్టించుకోకుండా అధికారులు ఎస్మాను ప్రయోగించి, ఉద్యమ నాయకత్వంపై ఎఫ్ఐఆర్ నమోదు చేయించారు. ఆందోళనలో చివరి ప్రయత్నంగా విద్యుత్ ఉద్యోగులు సమ్మె నోటీసు ఇచ్చారు. ఉత్తరప్రదేశ్, రాజస్థాన్‌లో కూడా విద్యుత్‌రంగ ప్రయివేటీకరణకు ఇలాంటి ప్రయత్నాలే జరుగుతున్నాయి. ఇంధన సార్వభౌమత్వానికి, దేశ భద్రతకు ఇది ప్రమాదకరం" అని వివరిం చింది.చండీగఢ్ విద్యుత్ సంస్థను ప్రయివేటీకరించే ప్రయత్నాలను మానుకోవాలని సీపీఐ(ఎం) పొలిట్‌బ్యూరో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేసింది. చండీగఢ్ అధికార యంత్రాంగం తక్షణమే అణచివేత చర్యలకు స్వస్తి చెప్పాలనీ, భాగస్వాములందరితో చర్చలు ప్రారంభించాలని కోరింది.

సర్వత్రా ప్రయివేటీకరణ

జీడీపీలో కదలిక రావాలంటే కార్మికులు, కష్టజీవుల వేతనాలు పెరగాలి

అదనపు కేటాయింపులు, ద్రవ్యోల్బణాన్ని న్యూట్రల్ చేయటానికే: దాక్టర్ అందె సత్యం, ప్రముఖ ఆర్థిక విశ్లేషకులు



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్


కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ 2025-26 ఆర్థిక సంవత్సరానికి ప్రవేశపెట్టిన వార్షిక బడ్జెట్‌లో సర్వత్రా ప్రయివేటీకరణ జపం చేశారని ప్రముఖ ఆర్థిక విశ్లేషకులు డాక్టర్ అందె సత్యం వ్యాఖ్యానించారు. పన్నులు, ఇంధనం, పట్టణాభివృద్ధి, గనుల తవ్వకాలు, ఆర్థికం, నియంత్రణల సంస్కరణల రంగాల్లో ప్రయివేటీకరణకు రెడ్ కార్పెట్ వేయటం పట్ల ఆయన తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ఈ అంశంపై దేశవ్యాప్తంగా లోతైన చర్చ జరగాల్సిన అవసరముందని అభిప్రాయపడ్డారు. 'గతేడాది (2024-25) కేంద్రం రూ.48 లక్షల కోట్లతో బడ్జెట్‌ను ప్రవేశపెట్టింది. కానీ వాస్తవిక బడ్జెట్ రూ.47 లక్షల కోట్లని తేలింది. దీన్నిబట్టి బడ్జెట్లలో పేర్కొన్న ప్రతిపాదనలను నెరవేర్చటానికి ప్రభుత్వం కృషి చేయలేదనే విషయం తేటతెల్లమవుతోంది. ప్రస్తుతం ద్రవ్యోల్బణం ఐదు శాతంగా కొనసాగు తోంది. ఈ క్రమంలో కేంద్ర ఆర్థిక మంత్రి 2025-26 ఆర్థిక సంవత్సరానికి రూ.50.06 లక్షల కోట్లతో బడ్జెట్‌ను ప్రతిపాదించారు. ఈ రకంగా పెంచిన బడ్జెట్ ద్రవ్యోల్బణాన్ని న్యూట్రల్ చేయటానికి మాత్రమే ఉపయోగపడుతుంది. కాబట్టి గతేడాదితో పోలిస్తే ప్రస్తుత బడ్జెట్‌లో అదనపు కేటాయింపులున్నట్టు భావించాల్సిన అవసరం లేదు. బడ్జెట్‌ను పార్లమెంటులో ప్రతిపాదించినప్పటి నుంచి ఆదాయపు పన్ను మినహాయింపుల గురించి మీడియాలో పెద్ద ఎత్తున చర్చ జరుగుతున్నది. ఈ రకంగా పన్నులను మినహాయించటం వల్ల వాస్తవానికి ప్రభుత్వ ఆదాయం లక్ష కోట్లు తగ్గుతుంది. అయినప్పటికీ పన్నుల రూపంలో వచ్చే మొత్తం ఆదాయం రూ.25 లక్షల కోట్లకన్నా తగ్గటం లేదు. ప్రజలకు కనపడే ఎమ్ఎస్ఎమ్ఈలకు రూ.5 కోట్ల నుంచి రూ.10 కోట్ల రుణాలు, స్టార్టప్పులకు ఇచ్చే రుణాలను రూ.10 కోట్ల రూ.20 కోట్లకు పెంచటం, వంద జిల్లాల్లో వ్యవసాయ ఉత్పత్తికి కేంద్రీకరించి పెంచటం లాంటి కొన్ని ప్రజారంజకరమైన చర్యలు బడ్జెట్‌లో అగుపడుతూ ఉన్నాయి. విధానపరంగా చూస్తే ప్రయివేటీకరణను కేంద్రం తన మార్గంగా ఎంచుకున్నదని స్పష్టమవుతోంది. బీమా(ఇన్సూరెన్స్)రంగంలో విదేశీ ప్రత్యక్ష పెట్టుబడుల (ఎఫ్‌డీఐలు)వాటాను 74 శాతం నుంచి వంద శాతానికి పెంచారు. తద్వారా స్వయం సమృద్ధిలో 50 ఏండ్లుగా ప్రధాన పాత్ర వహించిన ఆ రంగాన్ని బంగారు బాతును చంపిన చందంగా చంపేశారు. విద్యుత్ సంస్కరణల పేరిట ఎఫ్ఆర్‌బీఎమ్ చట్టం కింద మరో 0.5 శాతం అప్పులిస్తామంటూ రాష్ట్రాలకు ఆశపెట్టారు. తద్వారా ఆయా సంస్కరణలను అమలు జరిపేందుకు శరవేగంగా పూనుకుంటున్నారు. మరోవైపు జీడీపీ తగ్గింది కాబట్టి, కొనుగోలు శక్తిని పెంచాలనే ఉద్దేశంతో ఇన్‌కమ్ ట్యాక్స్‌లో రిబేట్లు ఇచ్చారు. వాస్తవానికి కొనుగోలు శక్తి పెరగాలంటే కార్మికులు, ఉద్యోగుల వేతన స్థాయి పెరగాలి, వృత్తిదారులు, అసంఘటితరంగ కార్మికుల కనీస వేతనాలు, రైతుల ఆదాయాలు పెరగాలి. అప్పుడే కొనుగోలు శక్తి పెరిగి, జీడీపీలో కదలిక వచ్చే అవకాశముంది' అని అందె సత్యం తెలిపారు.

దిగజారిన పఠనా సామర్థ్యం

ఏటా పడిపోతున్న చూసి చదవగల పిల్లల శాతం | తీసివేత, కూడికలూ చేయలేని పరిస్థితి

- 96 శాతం ఇండ్లల్లో స్మార్ట్‌ఫోన్ వినియోగం
- మూడేండ్లకే బడికి.. అయినా మెరుగుపడని విద్యాప్రమాణాలు
- ప్రీ ప్రైమరీ చేరికలు 'ప్రయివేటు'లోనే ఎక్కువ
- పాఠశాల స్థాయి చేరికల్లో ప్రభుత్వ విద్యాలయాల్లో మెరుగు
- అసర్-2024 నివేదికలో ఇదీ రాష్ట్ర పరిస్థితి

వార్షిక విద్యాస్థాయి నివేదిక 'అసర్-2024' సర్వే ప్రకారం 2018తో పోల్చితే దేశంతోపాటు రాష్ట్రంలోనూ విద్యార్థుల్లో పఠనా సామర్థ్యం తగ్గుతూ వస్తోంది. చదవడం, చిన్నపాటి లెక్కలు చేసే సామర్థ్యాలు పడిపోయాయి. కరోనా కాలం తరువాత పరిస్థితి మరింత దిగజారినట్టు ఆ నివేదిక సారాంశం. ఎనిమిదో తరగతి చదివే విద్యార్థుల్లో దాదాపు సగం మంది 2వ తరగతి తెలుగు పాఠాన్ని తప్పుల్లేకుండా చదవలేకపోతున్నట్టు తాజా 'అసర్' సర్వేలో వెల్లడైంది. మరోవైపు ప్రయివేటు కంటే ప్రభుత్వ పాఠశాలల్లో చేరికలు రాష్ట్ర వ్యాప్తంగా సరాసరి పెరిగినప్పటికీ ప్రాథమిక, ప్రాథమికోన్నతస్థాయి వరకు పిల్లలను ప్రయివేటుకే పంపిస్తున్న పరిస్థితి.



నవతెలంగాణ - కరీంనగర్ ప్రాంతీయ ప్రతినిధి

2024 సంవత్సరానికి సంబంధించిన వార్షిక విద్యాస్థాయి నివేదిక (అసర్)ను స్వచ్ఛంద సంస్థ ప్రథమ్ విడుదల చేసింది. తెలంగాణ రాష్ట్రంలోని 270 గ్రామాల్లో మొత్తం 5,306 ఇండ్లకు వెళ్లి 3 నుంచి 16 సంవత్సరాల వయసున్న విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలు పరీక్షించింది. అలాగే 14 నుంచి 16 ఏండ్ల వయసు వారిలో డిజిటల్ అక్షరాస్యతపై సర్వే నిర్వహించి ఈ వివరాలు వెల్లడించింది. ఎక్కువ మంది విద్యార్థులు తెలుగు పాఠ్యాంశాలను చదవలేకపోతున్నట్టు వీరి సర్వేలో తేలింది. ఇక తీసివేతలు, భాగహారాలు చేయడంలోనూ పిల్లల్లో కనీస సామర్థ్యాలు కొరవడుతున్నట్టు పేర్కొంది. 96 శాతం విద్యార్థుల ఇండ్లల్లో స్మార్ట్‌ఫోన్ ఉందని, వారిలో 74.70 శాతం మంది విద్యార్థులు వాటిని బడులకు తెచ్చుకుంటున్నారని తెలిపింది. సర్కార్ బడులకు వచ్చే విద్యార్థుల హాజరు 2022లో 75.50 శాతం ఉండగా.. అది 2024కి 73.50 శాతానికి పడిపోయినట్టు సర్వే వెల్లడించింది. కానీ టీచర్ల హాజరు శాతం మాత్రం గత సర్వే మాదిరిగానే 85.50 శాతంగా ఉంది.

2014 నుంచి పడిపోతున్న పఠనాసామర్థ్యం

అసర్ సంస్థ ప్రతియేటా చేస్తున్న సర్వేలో ఆసక్తికర విషయాలు వెలుగుజూశాయి. ప్రధానంగా మూడో తరగతి పిల్లలు పుస్తకాల్లోని వచనాలు చూసి చదివే వారి సంఖ్య క్రమంగా తగ్గుతోంది. కారణాలేమైనా 2014 నుంచి పరిశీలిస్తే పరిస్థితి మరీ దారుణంగా ఉంది. అసర్ నివేదిక ప్రకారం.. 2014లో ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలల విద్యార్థులు 19.9 శాతం మంది మాత్రమే వచనాలు చదవగా, క్రమంగా వీరి సంఖ్య తగ్గుతూ 2024 వచ్చే సరికి దారుణంగా పడిపోయింది. 2024లో చేసిన సర్వే నివేదిక ప్రకారం.. 6.3శాతం పిల్లలు మాత్రమే తమ 3వ తగరతి స్థాయి వచనాలు చదవగలుగుతున్నారు. అదే 5, 6వ తరగతి పిల్లలు తమ కింది తరగతి స్థాయి వచనాలు చదవడంలోనూ ఇదే పరిస్థితి కనిపిస్తోంది. 2014లో 5వ తరగతి పిల్లలు 54.5శాతం మంది చదవగలిగితే, 6వతరగతి పిల్లలు 73.9శాతంగా ఉన్నారు. 2024 వచ్చే సరికి 5వతరగతి పిల్లలు 31.5శాతం మంది, 6వతరగతి పిల్లలు 50.8శాతం మంది మాత్రమే కిందిస్థాయి తరగతి వచనాలు చూసి చదవగలుగుతున్నారు.

అసర్ - 2024లో రాష్ట్రంలోని విద్యార్థుల పఠనాసామర్థ్యాల పరిస్థితి...

- ప్రభుత్వ పాఠశాలల్లో చేరిన 6-14 ఏండ్లలోపు పిల్లలు : 59.8
- 3 నుంచి 5వ తరగతి పిల్లల్లో లర్నింగ్ లెవల్స్
  (2తరగతి వచనాలు చదవగలిగేవారి శాతం) : 18.0
  (2వతరగతి తీసివేతలు చేయగలిగేవారి శాతం): 49.0
- 6 నుంచి 8వతరగతి పిల్లల్లో లర్నింగ్ లెవల్స్
  (2వతరగతి వచనాలు చదవగలిగేవారి శాతం) :46.4
  (2వ తరగతి తీసివేతలు చేయగలిగేవారి శాతం) : 34.7

అసర్ - 2018లో రాష్ట్రంలోని విద్యార్థుల పఠనాసామర్థ్యాల పరిస్థితి...

- ప్రభుత్వ పాఠశాలల్లో చేరిన 6-14 ఏండ్లలోపు పిల్లలు : 41.8
- 3 నుంచి 5వ తరగతి పిల్లల్లో లర్నింగ్ లెవల్స్
  (2తరగతి వచనాలు చదవగలిగేవారి శాతం) : 30.9
  (2వతరగతి తీసివేతలు చేయగలిగేవారి శాతం): 49.8
- 6 నుంచి 8వతరగతి పిల్లల్లో లర్నింగ్ లెవల్స్
  (2వతరగతి వచనాలు చదవగలిగేవారి శాతం) :64.4
  (2వ తరగతి తీసివేతలు చేయగలిగేవారి శాతం) : 41.8

2024లో 6-16ఏండ్లలోపు పిల్లలు ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలల్లో చేరిన వివరాలుఇవీ..

వయసు	ప్రభుత్వ	ప్రయివేటు	బడిమానేసినవారు
6-14	59.8	39.2	0.5
7-16	60.6	38.1	0.7
11-14	64.8	33.6	0.7
15-16	67.9	28.9	2.5

కార్మిక వ్యతిరేక బడ్జెట్

- ప్రభుత్వరంగ సంస్థల నిర్వీర్య కుట్ర : సీఐటీయూ

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

పార్లమెంట్‌లో ఆర్థిక మంత్రి నిర్మలాసీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్ కార్మిక వర్గానికి వ్యతిరేకంగా ఉందనీ, ప్రభుత్వ రంగ సంస్థలను నిర్వీర్యం చేసే కుట్ర జరుగుతున్నదని సీఐటీయూ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు చుక్కరాములు, పాలడుగు భాస్కర్ పేర్కొన్నారు. బడ్జెట్‌ను వ్యతిరేకిస్తూ నిరసనలు చేయాలని పిలుపునిచ్చారు. ఈ మేరకు శనివారం వారు ఒక ప్రకటన విడుదల చేశారు. రూ.50,65,345 కోట్ల బడ్జెట్‌లో పారిశ్రామిక రంగానికి రూ.5,300 కోట్లు మాత్రమే కేటాయించడమేంటని నిలదీశారు. పారిశ్రామివేత్తల రాయితీల కోసం మాత్రం రూ.13,145 కోట్లు కేటాయించడమేంటని నిలదీశారు. ప్రభుత్వరంగ సంస్థలు, నవరత్నాలు, దేశంలోని 78 మినీ రత్నాలను ప్రయివేటీకరించడం, అమ్మివేయడం, కార్మిక సంస్కరణలను వేగవంతం చేయడం తన విధానం అని కేంద్రం ప్రకటించడం దుర్మార్గమని పేర్కొన్నారు. కేంద్ర బడ్జెట్ కార్మికులకు, ఉద్యోగులకు వ్యతిరేకంగానూ, ప్రభుత్వరంగ సంస్థలను ధ్వంసం చేసేదిగా ఉన్నదని విమర్శించారు. నరేంద్ర మోడీ నయా ఉదారవాద విధానాల వల్ల దేశ స్థూల ఉత్పత్తిలో పారిశ్రామిక రంగం వాటా క్షీణించి 27 శాతంగా నమోదయ్యిందని తెలిపారు. కార్మికుల నిజ వేతనాలు 5 ఏండ్ల కనీస స్థాయికి పడిపోయాయని వాపోయారు. ఎకానమిక్ సర్వే ప్రకారం 2017-18లో కార్మికుల వేతనాలు రూ.9,454 ఉండగా అవి 9.1 శాతం తగ్గి రూ.8,918కి దిగజారాయని వివరించారు. మహిళా కార్మికుల ఉపాధి 32 శాతం తగ్గిందని పేర్కొన్నారు. 2017-18 పురుషుల వేతనాలు రూ.12,665 నుండి 2023-24లో 11,858 తగ్గగా, మహిళల వేతనాలు రూ.10,116 నుండి రూ.8,857కు తగ్గాయని వివరించారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కనీస వేతనాలను రూ.26 వేలు చేయాలనే డిమాండ్‌ను కేంద్రం విస్మరించిందని విమర్శించారు. విద్యుత్, కార్మిక సంస్కరణలను వేగంగా అమలు చేస్తామని ప్రకటించడం దుర్మార్గమని పేర్కొన్నారు. మధ్యతరగతి ఉద్యోగులకు రూ.12 లక్షల వరకు పన్ను మినహాయింపు అంటూ ప్రకటిస్తూనే స్లాబ్‌లను నిర్ణయించి గందరగోళపరిచిందని తెలిపారు. అప్పులను పూడ్చుకోడానికి సంపద పన్నులు భారీగా పెంచాల్సి ఉంటే సంపదపై పన్ను కేవలం 3 శాతం మాత్రమే పెంచారని పేర్కొన్నారు. విభజన చట్టంలో హామీలైన ఖాజీపేట రైల్వే వ్యాగన్ ఫ్యాక్టరీ, బయ్యారం ఉక్కు పరిశ్రమ, గిరిజన యూనివర్సిటీ, తెలంగాణ రాష్ట్రంలోని వెనకబడిన జిల్లాల అభివృద్ధికి ఏటా రూ.450 కోట్లు ఇస్తామనే హామీల అమలుకు బడ్జెట్‌లో మొండి చేయి చూపించిందని విమర్శించారు. బీహార్‌లో జరగబోయే ఎన్నికల్లో లబ్ధి పొందేందుకు భారీగా రాయితీలిచ్చిందని గుర్తుచేశారు. బీమా రంగంలో 100 శాతం ఎఫ్‌డిఐలు తీసుకురావడాన్ని తప్పుబట్టారు. స్కీం వర్కర్లను కార్మికులుగా గుర్తించి కనీస వేతనాలు, పిఎఫ్, ఈఎస్ఐ, పెన్షన్, రిటైర్మెంట్ బెనిఫిట్స్, ఉపాధి హామీ కోసం నిధులు పెంచకపోవడం లాంటి అంశాలు ప్రమాదకరంగా ఉన్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. బడ్జెట్ సవరించి ఉద్యోగులకు, కార్మికులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.



కార్మిక, రైతు, ప్రజా వ్యతిరేక బడ్జెట్

- కార్పొరేట్ బహుళజాతి కంపెనీలకే అనుకూలం
- ప్రజల ఆదాయం పెంచని బడ్జెట్‌ను వ్యతిరేకించాలి : సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షులు చుక్క రాములు
- సంగారెడ్డిలో నిరసన

నవతెలంగాణ-సంగారెడ్డి

కేంద్ర బడ్జెట్ పూర్తిగా కార్మిక, రైతు, ప్రజా వ్యతిరేకం అని సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షులు చుక్క రాములు ఆవేదన వ్యక్తం చేశారు. 2025-26 సంవత్సరానికి సంబంధించి కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ శనివారం పార్లమెంట్‌లో ప్రవేశపెట్టిన బడ్జెట్ పూర్తిగా కార్మిక, కర్షక ప్రజావ్యతిరేకంగా ఉన్నదని.. సంగారెడ్డిలోని న్యూ బస్టాండ్ వద్ద సీఐటీయూ ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా చుక్క రాములు మాట్లాడుతూ.. ప్రయివేటీకరణకు ఊతమిచ్చేలా, విధానాలను ముందుకు తీసుకెళ్లడానికి, విదేశీ కంపెనీలను పెంచే విధంగా ఈ బడ్జెట్ ఉన్నదన్నారు. ఆదాయం పెరగాలంటే కార్మికులకు కనీస వేతనం పెంచాలని, పెరుగుతున్న ధరలకు అనుగుణంగా రూ.26 వేల కనీస వేతనం గురించి బడ్జెట్లో లేదన్నారు. నిజవేతనం తగ్గుతున్నా.. పెంచే ప్రయత్నం చేయలేదన్నారు.

అంతర్జాతీయంగా 2014 నుంచి ఇప్పటివరకు ముడి చమురు ధరలు 50శాతం తగ్గితే.. దేశంలో మాత్రం ధరలు పెంచారన్నారు. పెట్రోల్, డీజిల్ ధరలు తగ్గించే విధంగా ప్రతిపాదన ఏదీ చేయలేదన్నారు. ప్రజలపై.. విద్య, వైద్యం మీద పరోక్షంగా పన్నులు వేయడానికి కేంద్ర ప్రభుత్వం ప్రయత్నం చేస్తోందని విమర్శించారు. దేశానికి అన్నం పెడుతున్న రైతాంగానికి గిట్టుబాటు ధర, సబ్సిడీల గురించి ప్రస్తావించలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజల ఆదాయం పెంచకుండా, నిరుద్యోగ సమస్యకు పరిష్కరించడం చూపకుండా, స్కీంవర్కర్ల ఆదాయం పెంచకుండా, ప్రభుత్వరంగ సంస్థలను కాపాడకుండా, ఎవరికోసం ఈ బడ్జెట్ అని ప్రశ్నించారు. బడ్జెట్‌లో సవరణలు చేసి కార్మిక కర్షక ప్రజా అనుకూలంగా రూపొందించాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వ కార్మిక కర్షక ప్రజావ్యతిరేక బడ్జెట్‌ను నిరసిస్తూ రాష్ట్రవ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు చేపట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కార్యదర్శి జి.సాయిలు, కార్మికులు మల్లారెడ్డి, భూషణం, రమేష్, విట్టల్, శ్రావణ్, యాదయ్య, శివ కుమార్, లక్ష్మణ్, ఖలీల్, రేవంత్ కుమార్, బాలరాజ్, అంబయ్య పాల్గొన్నారు.

9న డీట్ మెగా జాబ్‌మేళా

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

డిజిటల్ ఎంప్లాయిమెంట్ ఎక్స్చేంజ్ ఆఫ్ తెలంగాణ (డీఈఈటీ), శ్రీచైతన్య విద్యాసంస్థల ఆధ్వర్యంలో ఈనెల9న మెగా జాబ్‌మేళా నిర్వహిస్తున్నట్టు రాష్ట్ర పరిశ్రమల శాఖ డైరెక్టర్ డాక్టర్ జి.మల్సూర్ ఒక ప్రకటనలో తెలిపారు. హైదరాబాద్ ప్రాంతంలోని శ్రీ చైతన్య విద్యా సంస్థల్లో లెక్చరర్లు, ట్యూటర్లు, అడ్మినిస్ట్రేషన్‌కు సంబంధించి 33 కేటగిరీల్లో 500కు పైగా ఉద్యోగ ఖాళీలను ఈ మెగా జాబ్ మేళా ద్వారా భర్తీ చేయనున్నట్టు తెలిపారు. బోధన, అడ్మినిస్ట్రేషన్, మేనేజ్‌మెంట్ రంగంలో కనీస డిగ్రీ విద్యార్హత కలిగిన వారు అర్హులని పేర్కొన్నారు. ఆసక్తి గలవారు డీఈఈటీలో తమ పేరు నమోదు చేసుకోవాలని సూచించారు.

కరీంనగర్ ప్రతిమ వైద్య కళాశాల పీజీ విద్యార్థిని మృతి

- డాక్టర్ వేధింపులతో ఆత్మహత్య చేసుకుందని తండ్రి ఫిర్యాదు

నవతెలంగాణ - కరీంనగర్ క్రైమ్

కరీంనగర్ జిల్లా రూరల్ మండలం నగునూరు గ్రామంలోని ప్రతిమ వైద్య కళాశాలకు చెందిన పీజీ విద్యార్థిని అనుమానాస్పద స్థితిలో మృతిచెందింది. రూరల్ పోలీసులు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల మేరకు.. హైదరాబాద్ అబిడ్స్ నాంపల్లికి చెందిన ఆర్తి సాహూ(21) ప్రతిమ వైద్య కళాశాలలో పీజీ రెండో సంవత్సరం చదివేది. గత నెల 30న మధ్యాహ్నం 3గంటల సమయంలో వాంతులు, విరోచనాలు అవుతున్నాయని తోటి విద్యార్థినికి తెలిపింది. రాత్రి 8గంటలకు వాంతులు ఎక్కువవడంతో వెంటనే ప్రతిమ ఆస్పత్రికి తీసుకెళ్లారు. ఆ సమయంలోని వారి బాత్‌రూంలో నీలం కలర్‌తో నిండిన వాటర్ బాటిల్‌ను తోటి విద్యార్థిని గమనించింది. వెంటనే ఆర్తి అక్కకు ఫోన్ చేసి చెప్పింది. అయితే, చికిత్స అనంతరం ఆర్తి హాస్టల్ రూమ్‌కు వచ్చింది. మరుసటి రోజు జనవరి 31న మళ్లీ వాంతులు, విరోచనాలు కావడంతో కళాశాల ఆస్పత్రిలో చేర్పించారు. కుటుంబ సభ్యులు వచ్చిన తరువాత సాయంత్రం 6గంటలకు మెరుగైన చికిత్స నిమిత్తం కరీంనగర్ నగరంలోని మెడికవర్ ఆస్పత్రికి తీసుకెళ్లారు. అక్కడ చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి ఆర్తి సాహూ శనివారం మృతిచెందింది. కాగా, వైద్య కళాశాలలో డాక్టర్ ఆశిష్ వేధింపులకు గురిచేసినట్టు అనుమానం వుందని మృతురాలి తండ్రి రాజేంద్ర సాహూ పోలీసులకు ఫిర్యాదు చేశారు.

రెండు నెలల కిందట ఆర్తితో డాక్టర్ ఆశిష్ గొడవపడి చెంపమీద కొట్టాడని, ఆ విషయం తన పెద్ద కూతురుకు ఫోన్‌చేసి చెప్పిందని తెలిపారు. జనవరి 29న తన కూతురుతో కలిసి చదువుతున్న గ్రూపు వారు ఆశిష్ ఇంటికి వెళ్లగ్గా, ఆమె ఎందుకు రాలేదని ఒత్తిడి చేసినట్టు పేర్కొన్నారు. దాంతో మరుసటి రోజు మధ్యాహ్నం ఆశిష్ ఇంటికి ఒంటరిగా వెళ్లి తిరిగి వచ్చిన తరువాతే ఏదో పురుగల మందు తాగి ఆత్మహత్య చేసుకుందని, డాక్టర్ ఆశిష్‌పై తమకు అనుమానం ఉందని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్టు రూరల్ ఇన్‌స్పెక్టర్ ప్రదీప్ తెలిపారు.

ఎన్నికల కోసం వరాలు..

కార్మిక, రైతు, కూలీలకు మొండిచెయ్యా?

- ఆర్థిక సంస్కరణల కొనసాగింపే లక్ష్యంగా కేంద్రం అడుగులు
- కార్మిక, రైతు, వ్యకాస సంఘాల విమర్శ
- హైదరాబాద్‌లో బడ్జెట్ ప్రతుల దహనం
- నేడు, రేపు రాష్ట్రవ్యాప్త నిరసనలకు పిలుపు



నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

'ఎన్నికల కోసం బీహార్‌కు వరాలు..కార్మిక, కర్షక, కూలీలకు మొండి చేయి సిగ్గు..సిగ్గు. ధరల స్థిరీకరణకు బడ్జెట్‌లో నిధులు పెంచాలి. స్కీమ్ వర్కర్లను కార్మికులుగా గుర్తించి, పథకాలకు నిధులు పెంచాలి. కార్మిక సంస్కరణలకు వ్యతిరేకించండి. ఉపాధిహామీ చట్టానికి బడ్జెట్‌లో నిధులు పెంచాలి. రైతు రుణమాఫీ పథకాన్ని అమలు చేయాలి. మోడీ ప్రభుత్వం ప్రజా వ్యతిరేక బడ్జెట్ డౌన్‌డౌన్. కార్మిక, రైతు, కూలీలకు బడ్జెట్‌లో న్యాయం జరిగే వరకు పోరాడుతాం..పోరాడుతాం' అంటూ సీఐటీయూ, ఏఐకేఎస్, ఏఐఏడబ్ల్యూయూ సంఘాలు నినదించాయి. కేంద్ర ప్రభుత్వం శనివారం పార్లమెంట్‌లో ప్రవేశ పెట్టిన బడ్జెట్ ముమ్మాటికి ప్రజావ్యతిరేకమైందని విమర్శించాయి. కార్పొరేట్లకు, సంపన్నులకు అనుకూలంగా ఉన్న ఆ బడ్జెట్ ప్రతులను ఆయా సంఘాల నేతలు శనివారం హైదరాబాద్‌లోని ఆర్టీసీ క్రాస్‌రోడ్స్‌లో దహనం చేశారు. ఆ సందర్భంగా సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్, తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి సాగర్, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్ వెంకట్రాములు మాట్లాడారు. బడా పారిశ్రామిక వేత్తలకు లాభాలు చేకూర్చే విధంగా, వ్యవసాయ రంగాన్ని దివాలా తీయించే విధంగా, ఉపాధి హామీని నిర్వీర్యం చేసే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం బడ్జెట్ రూపొందించిందని ఆందోళన వ్యక్తం చేశారు. రూ.50,65,345 కోట్లతో 2025-26 కేంద్ర బడ్జెట్‌ను ఆర్థికమంత్రి నిర్మాలా సీతారామన్ పార్లమెంట్‌లో ప్రవేశపెట్టారని చెప్పారు. గత బడ్జెట్ కంటే సుమారు రూ.3 లక్షల కోట్లు అదనంగా కేటాయించినా జీడీపీ లోటు 4.4శాతంగా చూపడం ఆర్థిక వ్యవస్థపై ప్రతికూల ప్రభావం చూపనుందని ఆవేదన వ్యక్తం చేశారు. బడ్జెట్‌లో ఫిస్కల్ రెవెన్యూ లోటు రూ.15,68,936 కోట్లు కాగా, నికర లోటు రూ.5,23,246 కోట్లుగా ఉందన్నారు. మొత్తం బడ్జెట్‌లో మార్కెట్ అప్పులు రూ.11,53,834 కోట్లుకాగా, ఇతర అప్పులు రూ.15,66,452 కోట్లని చెప్పారు. మొత్తం అప్పులు రూ.27,20,286 కోట్లుగా ప్రతిపాదిం చడాన్ని బట్టి మన ఆర్థిక వ్యవస్థపై ప్రతికూల ప్రభావం పడనున్నదని విశ్లేషించారు. ప్రజా వ్యతిరే కేంద్ర బడ్జెట్‌ను రాష్ట్రంలోని కార్మిక, రైతాంగ, వ్యవసాయ కార్మికులు తీవ్రంగా వ్యతిరేకిం చాలని పిలుపునిచ్చారు. దీనికి వ్యతిరేకంగా ఆది, సోమవారాల్లో అన్ని జిల్లా కేంద్రాల్లో నిరసన కార్యక్రమాలు నిర్వహిం చాలని పిలుపునిచ్చారు. లేబర్ కోడ్‌లను రద్దు చేయాలనీ, కనీస వేతనం రూ.26వేలకు పెంచాలనీ, స్కీమ్ వర్కర్లను కార్మికులుగా గుర్తించాలని డిమాండ్ చేశారు. అసంఘటిత రంగ కార్మికుల సంక్షేమం గురించి ఎందుకు ప్రస్తావించలేదని ప్రశ్నించారు. కార్యక్రమంలో సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్వీ రమ, వీఎస్ రావు, భూపాల్, పి.జయలక్ష్మి, కార్యదర్శి జె వెంకటేశ్, కోశాధికారి ఒంగూరి రాములు, నగర అధ్యక్షులు కె కుమారస్వామి, రాష్ట్ర నాయకులు కోటం రాజు, శ్రీకాంత్, వై సోమన్న, సునీత, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బి పద్మ, ఆర్ ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

టికెట్ కొనకుండా లాటరీ గెలిచిన వ్యక్తి రేవంత్‌రెడ్డి

- కేసీఆర్ అంటే హిస్టరీ.. రేవంత్ రెడ్డి అంటే లాటరీ
- అంబేద్కర్ రాసిన రాజ్యాంగంతోనే తెలంగాణ
- ప్రశ్నించే హక్కు వల్లే లగచర్ల రైతుల విజయం : బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్
- వికారాబాద్ జిల్లా దాస్యనాయక్ తండాలో అంబేద్కర్ విగ్రహావిష్కరణ



నవతెలంగాణ దోమ/కుల్కచర్ల

కేసీఆర్ అంటే హిస్టరీ.. రేవంత్ రెడ్డి అంటే లాటరీ, టికెట్ కొనకుండా లాటరీ గెలిచిన వ్యక్తి రేవంత్‌రెడ్డి అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఎద్దేవా చేశారు. ఎన్నికల సందర్భంగా ఇచ్చిన ఏ ఒక్క హామీనీ అమలు చేయలేదన్నారు. సీఎం పేరు అనుముల రేవంత్‌రెడ్డి కాదని.. అబద్ధాల రేవంత్‌రెడ్డి అని విమర్శించారు. కట్టె లేకుండా కేసీఆర్ నడవడం పక్కన పెట్టు.. దమ్ముంటే రేవంత్ కమీషన్ లేకుండా ప్రభుత్వాన్ని నడపాలని సవాల్ విసిరారు. వికారాబాద్ కుల్కచర్ల మండల పరిధిలోని దాస్యనాయక్ తండాలో శనివారం అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించారు. అనంతరం సమావేశంలో కేటీఆర్ మాట్లాడుతూ.. నాలుగు కోట్ల తెలంగాణ ప్రజల ఆత్మగౌరవాన్ని, రాష్ట్రాన్ని సాధించి నిలబెట్టిన వ్యక్తి కేసీఆర్ అనే విషయం రేవంత్‌రెడ్డి గుర్తుంచుకోవాలన్నారు. కేసీఆర్ కొట్టే దెబ్బ ఎట్లుంటదో రేవంత్‌కు తెలియదు కానీ ఆయన పాత గురువు, కొత్త బాస్ రాహుల్, వాళ్ల అమ్మకి బాగా తెలుసని అన్నారు. కేసీఆర్ అసెంబ్లీకి రావడం కాదు రేవంత్‌రెడ్డికి దమ్ముంటే లగచర్లకి రావాలని సవాల్ విసిరారు. ఇప్పటికైనా బూతు పురాణం మానేసి పరిపాలనపై దృష్టి సారించాలన్నారు. బీఆర్ఎస్ హయాంలో పంట సాగు చేసే సమయంలో రైతుబంధు వేస్తే.. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో రైతుబంధు వేస్తోందన్నారు. ఒక్క గ్రామంలో కూడా వంద శాతం రుణమాఫీ కాలేదని, దీనిపై తాను చర్చకు సిద్ధమని, వందశాతం రుణమాఫీ చేసినట్టు నిరూపిస్తే రాజకీయాల నుంచి తప్పుకుంటానని సవాల్ విసిరారు. ఎన్నికల సందర్భంగా మహిళలకు ఇచ్చిన హామీలు ఏమైయ్యాయని ప్రశ్నించారు. అంబేద్కర్ కొందరివాడు కాదని.. అందరి వాడని అన్నారు. స్వేచ్ఛ, మాట్లాడే హక్కును కల్పించిన వ్యక్తి అంబేద్కర్ అన్నారు. ఆయన కల్పించిన హక్కుతోనే లగచర్ల రైతులు పోరాడి విజయం సాధించారని తెలిపారు. ఇదే స్ఫూర్తితో ప్రభుత్వంపై పోరాడాలన్నారు. తమపై తప్పుడు కేసులు పెడితే భయపడబోమని స్పష్టం చేశారు. గిరిజన తండాలను గ్రామ పంచాయతీలుగా చేసి, గిరిజనులను స్వయం పాలకులుగా చేసిన ఘనత కేసీఆర్‌దేనని సేవాలాల్ సేన జాతీయ అధ్యక్షులు సంజీవ్‌నాయక్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు సబితాఇంద్రారెడ్డి, పాడి కౌశిక్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు కొప్పుల మహేష్‌రెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, మెతుకు ఆనంద్, పైలెట్ రోహిత్‌రెడ్డి, నరేందర్‌రెడ్డి, బాల్క సుమన్, ఎమ్మెల్సీలు మహమ్మద్ అలీ, నవీన్‌కుమార్‌రెడ్డి, బీఆర్ఎస్ నేత ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్, నాయకురాలు రజిని సాయిచంద్ తదితరులు పాల్గొన్నారు.

అయ్యో పాపం..

- సొంత గూడు లేక.. అంబులెన్స్‌లోనే మృతదేహం
- నేతన్న కుటుంబానికి అండగా నిలిచిన ప్రజలు
- స్పందించిన జిల్లా కలెక్టర్
- బాధిత కుటుంబానికి డబుల్ బెడ్‌రూం ఇంటి తాళం



నవతెలంగాణ - ముస్తాబాద్

సొంత గూడు లేక.. రాత్రంతా మృతదేహంతో అంబులెన్స్‌లోనే గడిపింది ఓ కుటుంబం. వారికి స్థానికులు అండగా నిలిచారు. విషయం తెలిసిన వెంటనే స్పందించిన జిల్లా కలెక్టర్ ఆ కుటుంబానికి డబుల్ బెడ్ రూం ఇంటి తాళం అప్పగించారు. ఈ ఘటన రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండల కేంద్రంలో జరిగింది. వివరాలిలా ఉన్నాయి.. నేత కార్మికుడు బిట్ల సంతోష్(48) కొద్ది సంవత్సరాలుగా క్యాన్సర్ వ్యాధితో బాధపడుతూ హైదరాబాద్ ఆస్పత్రిలో శుక్రవారం రాత్రి మృతిచెందాడు. నిలువ నీడలేని నిరుపేద కుటుంబం వారిది. మృతదేహాన్ని అంబులెన్స్‌లో ముస్తాబాద్‌కు తీసుకొచ్చారు. సొంత ఇల్లు లేకపోవడంతో అద్దె ఇంట్లోకి రానిస్తారో.. లేదోనని రాత్రంతా అంబులెన్స్‌లోనే మృతదేహాన్ని ఉంచారు. దహన సంస్కారాలకు కూడా డబ్బులు లేని దుస్థితి వారిది. భార్య శారద, ఇద్దరు కుమార్తెలు, కొడుకు ఉన్నారు. చివరకు పురాతన కాలంనాటి.. ముగ్గురు అన్నదమ్ముల పొత్తులో ఉన్న.. శిథిలమై కూలిపోయిన ఇంట్లో మృతదేహాన్ని వేశారు.

క్షణాల్లో స్పందించిన జిల్లా కలెక్టర్

సొంత ఇల్లు లేకపోవడంతో రాత్రంతా అంబులెన్స్‌లోనే మృతదేహంతోపాటు మృతుని భార్య శారద, కుమార్తెలు, కుమారుడు ఉన్నారు. ఈ దయనీయమైన పరిస్థితి సోషల్ మీడియాలో వైరల్ కావడంతో మండల ప్రజలు, నాయకులు కొంత ఆర్థిక సహాయం చేశారు. ఈ విషయాన్ని కాంగ్రెస్ మండల అధ్యక్షులు కెకె.మహేందర్‌రెడ్డికి తెలియగా.. ఆయన వెంటనే కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. క్షణాల్లో స్పందించిన కలెక్టర్ ఆ కుటుంబానికి వెంటనే డబుల్ బెడ్‌రూమ్ మంజూరు చేశారు. తహసీల్దార్ సురేష్, ఎంపీడీవో వీరయ్య, ఈవో రమేష్, మండల అధ్యక్షులు బాల్‌రెడ్డి, కాంగ్రెస్ నాయకులు డబుల్ బెడ్ రూమ్ ఇంటి తాళాలను బాధిత కుటుంబానికి అప్పగించారు.

కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు అన్యాయం

మాజీ మంత్రి పొన్నాల లక్ష్మయ్య

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు అన్యాయం జరిగిందని మాజీ మంత్రి పొన్నాల లక్ష్మయ్య విమర్శించారు. శనివారం తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఏపీ పునర్విభజన చట్టంలో ఇచ్చిన హామీల గురించి బడ్జెట్‌లో ప్రస్తావన లేదని ఆరోపించారు. బయ్యారం ఉక్కు ఫ్యాక్టరీ, ఐటీఐఆర్ పునరుద్ధరణ, సాగునీటి ప్రాజెక్టులకు జాతీయ హోదా వంటి హామీలు అమలుకు నోచుకోలేదని ఆరోపించారు. కేంద్ర బడ్జెట్‌లో ప్రాధాన్యతలు, కేటాయింపులు చూస్తే, కేవలం బీజేపీ పాలిత రాష్ట్రాలకు పెద్దపీట వేసి, ఇతర రాష్ట్రాలకు అన్యాయం చేశారని విమర్శించారు. కేసీఆర్ హయాంలో రూపొందిన పథకాల స్ఫూర్తే బడ్జెట్‌లో కనిపించిందని పేర్కొన్నారు. తెలంగాణ నుంచి ఎనిమిది మంది బీజేపీ ఎంపీలు గెలిచినా మోడీ ప్రభుత్వం రాష్ట్రానికి శఠగోపం పెటిందని ఆరోపించారు. తెలంగాణ ప్రజలు ఎన్నికల్లో కాంగ్రెస్, బీజేపీకి తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు.

యువతను విస్మరించిన కేంద్రం : డీవైఎఫ్ఐ

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన 2025-26 బడ్జెట్‌లో యువతను విస్మరించారని భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య (డీవైఎఫ్ఐ) రాష్ట్ర కమిటీ విమర్శించింది. ఈ మేరకు ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కోట రమేష్, కార్యదర్శి ఆనగంటి వెంకటేశ్ శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. దేశంలో పెరుగుతున్న నిరుద్యోగం, ఆర్థిక అసమానతలను పరిష్కరించడంలో కేంద్ర ప్రభుత్వం విఫలమైందని తెలిపారు. నిరుద్యోగం గురించి బడ్జెట్‌లో ప్రస్తావన లేదని పేర్కొన్నారు. యువతకు ఉపాధి అవకాశాల కల్పన కోసం స్పష్టమైన విధానాన్ని ప్రకటించలేదని విమర్శించారు. ఆర్థిక అసమానతలను పరిష్కరించడానికి బదులుగా మరింత తీవ్రతరం చేసేలా ఈ బడ్జెట్ కేటాయింపులున్నాయని తెలిపారు.

యువత నైపుణ్యాభివృద్ధికి సరైన కేటాయింపుల్లేవని పేర్కొన్నారు. ప్రజల సంక్షేమం కంటే కార్పొరేట్ ప్రయోజనాలకే ప్రాధాన్యత ఇచ్చారని తెలిపారు. రాష్ట్ర విభజన హామీల అమలుకు ఎలాంటి నిధులను కేటాయించలేదని విమర్శించారు. రాష్ట్ర ప్రజలను కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం మరోసారి మోసం చేసిందని తెలిపారు. రాష్ట్రం నుంచి ఎనిమిది మంది ఎంపీలున్నా రాష్ట్రానికి నిధులు సున్నా అని పేర్కొన్నారు. కేంద్ర బడ్జెట్‌ను వ్యతిరేకిస్తూ ఆదివారం రాష్ట్రవ్యాప్తంగా నిరసన కార్యక్రమాలను చేపడతామని తెలిపారు.

గుడిసెలోకి దూసుకెళ్లిన కారు

- నాలుగేండ్ల బాలుడు మృతి
- మేడిపల్లి పీఎస్ పరిధిలో ఘటన

నవతెలంగాణ-బోడుప్పల్

కారు అతివేగం వల్ల అదుపుతప్పి గుడిసెలోకి దూసుకెళ్లడంతో నాలుగేండ్ల బాలుడు మృతిచెందాడు. ఈ ఘటన మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా మేడిపల్లి పీఎస్ పరిధిలో జరిగింది. పోలీసులు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. మహబూబాబాద్ జిల్లా పెద్దగుడురు మండలం గుండెంగా తేజావత్ రాంసింగ్ తండాకు చెందిన వాంకుడోతు అశోక్, అనుషా దంపతులు. పీర్జాదిగూడ కార్పొరేషన్ పరిధిలోని సీపీఆర్ఐ రోడ్డు ప్రాంతంలో నిర్మాణంలో ఉన్న ఒక బిల్డింగ్ వద్ద వాచ్‌మెన్‌గా పనిచేస్తూ అక్కడే గుడిసెలో జీవనం సాగిస్తున్నారు. శుక్రవారం రాత్రి 11 గంటల సమయంలో ఐ 20 స్పోర్ట్స్ కారు అతివేగంగా వచ్చి గుడిసెలోకి దూసుకెళ్లింది. దాంతో నిద్రిస్తున్న వాచ్‌మెన్ కుమారుడు అక్షిత్(4) తలకు బలమైన గాయమైంది. వెంటనే బాలుడిని స్థానిక ఆస్పత్రికి తరలించారు. పరిస్థితి విషమించడంతో అక్కడి నుంచి గాంధీ ఆస్పత్రికి తరలించగా చికిత్స అందించినా ఫలితం లేకపోయింది.

పరిస్థితి విషమించి మృతిచెందాడు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్ఐ తిరుపతయ్య తెలిపారు. బాలుడి మృతదేహానికి పోస్టుమార్టం అనంతరం స్వగ్రామంలో అంత్యక్రియలు నిర్వహించనున్నట్టు బంధువులు తెలిపారు. ఘటన సమయంలో కారులో ఇద్దరు ఉండగా, వారు కూడా గాయపడి ఓ ప్రయివేటు ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు.

చిత్తడి నేలలతోనే జీవ వైవిధ్యం

అటవీ శాఖ మంత్రి కొండా సురేఖ

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

జీవ వైవిధ్య పరిరక్షణలో చిత్తడి నేలల పాత్ర అద్వితీయమైనదనీ, వాటితోనే అది సాధ్యమని అటవీ పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. చిత్తడి నేలల పరిరక్షణ దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం ఆమె ఒక ప్రకటన విడుదల చేశారు. "చిత్తడి నేలలు జీవ వైవిధ్యానికి ఆలవాలంగా ఉన్నాయి. కాలుష్య తీవ్రత కారణంగా పర్యావరణ అసమతుల్యతతో తలెత్తే దుష్ప్రభావాలను అరికట్టడంలోనూ, నీటి నాణ్యతను పెంచడంలోనూ చిత్తడి నేలలు వడపోత వ్యవస్థగా పనిచేస్తున్నాయి. అరుదైన మత్స్య, వృక్షజాతుల జీవనానికి తోడ్పాటునందించడంతో పాటు వరదలను నియంత్రిస్తూ, దేశ, విదేశీ పక్షులకు ఆవాసాన్ని కల్పిస్తూ పర్యావరణానికి మేలు చేస్తున్నాయి. సాగు, తాగు నీటి అవసరాలను తీరుస్తూ మానవాళికి జీవనభద్రతను కల్పిస్తున్నాయి" అని మంత్రి పేర్కొన్నారు. ఐక్యరాజ్య సమితి అనుబంధ సంస్థ యునెస్కో ఆధ్వర్యంలో ఈ ఏడాది 'మన భవిష్యత్తు కోసం చిత్తడి నేలల పరిరక్షణ' అనే నేపథ్యంతో ప్రపంచవ్యాప్తంగా అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తోందని తెలిపారు. రాష్ట్రంలోని మంజీర రిజర్వాయర్, పాకాల సరస్సు, కిన్నెరసాని రిజర్వాయర్, రామప్ప సరస్సు, అమీన్ పూర్ సరస్సులను చిత్తడి నేలలుగా గుర్తించినట్టు ఆమె పేర్కొన్నారు. ఎకో టూరిజం పాలసీలోనూ చిత్తడి నేలల సైట్లకు ప్రాధాన్యత ఇవ్వనున్నట్టు వివరించారు. చిత్తడి నేలల పరిరక్షణలో ప్రభుత్వ కృషికి తోడు ప్రజల సహకారం కావాలని మంత్రి సురేఖ పేర్కొన్నారు.

వైద్యారోగ్య రంగం పట్ల చిన్నచూపు

- అంతంత మాత్రమే కేటాయింపులు
- నిపుణుల సూచనలు బేఖాతరు
- జీడీపీలో 5 నుంచి 10 శాతం కేటాయించాలని డిమాండ్
- 1.8 శాతంతో సరిపెట్టిన కేంద్ర ప్రభుత్వం

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్


పేదల ఆరోగ్యాన్ని మరోసారి కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యం చేసింది. వైద్యం పేరుతో కార్పొరేట్, ప్రయివేటు దోపిడీ పెరిగిన నేపథ్యంలో ...దాన్నుంచి పేదలకు, మధ్యతరగతి ప్రజలకు భరోసా కల్పించాల్సిన సర్కారు ఆ దిశగా ప్రాధాన్యతనివ్వలేదు. కనీసం 5 నుంచి 10 శాతం వైద్యారోగ్య రంగానికి కేటాయింపులు జరపాలని ప్రజారోగ్య ఉద్యమకారులు, సంఘాలు అనేక సంవత్సరాలుగా చేస్తున్న డిమాండ్‌ను ఈ సారి కూడా పెడచెవిన పెట్టింది. రూ.50 లక్షల కోట్లకుపైగా బడ్జెట్ ప్రవేశపెడితే అత్యంత కీలకమైన ప్రజారోగ్య రంగానికి రూ.98 వేల కోట్ల (1.8 శాతం)తో సరిపెట్టింది. డిమాండ్‌కు, చేసిన కేటాయింపులకు మధ్య వ్యత్యాసం ఎక్కువగా ఉంది. దీంతో పేదల ఆరోగ్యానికి పెద్దగా మేలు కలిగేది ఏమీ లేదని నిపుణులు చెబుతున్నారు.

కేటాయింపుల్లో ఎక్కువ శాతం ఉద్యోగుల జీతభత్యాలు, నిర్వహణకే సరిపోయేలా ఉన్నాయి. డిజిటల్ హెల్త్, ఆయుష్మాన్ భారత్ వంటి వాటికి కేటాయింపులు చేసినా వీటితో కార్పొరేట్లకే ప్రయోజనం కలుగనున్నది. దీంతో ఈ కేటాయింపులతో కొత్తగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు తదితర ఆస్పత్రులను కొత్తగా మంజూరు, నిర్మాణాలకు ఉపయోగపడేది సందేహాస్పదమే. వైద్య సీట్లను ఐదేండ్లలో 75 వేలకు పెంచనున్నట్టు ప్రతిపాదించినా, దీంతో ఇప్పటికిప్పుడు పేద రోగులకు ఒనగూరే ప్రయోజనం కనిపించడం లేదు.

దీంతో తెలంగాణ రాష్ట్రానికి సంబంధించి కూడా ఆరోగ్య రంగంలో కొత్తగా ప్రాజెక్టులు చేపట్టే పరిస్థితి కనిపించడం లేదు.


జీడీపీలో 6 శాతం, బడ్జెట్ కనీసం 10 శాతం తగ్గకుండా కేటాయిస్తే తప్ప ప్రజారోగ్య రంగం గాడిన పడే పరిస్థితి లేదు. ఈ నేపథ్యంలో 1.8 శాతంతో ఏదో కేటాయించామా అంటే కేటాయించామన్నట్టుగా కేంద్ర బడ్జెట్‌లో పేదల ఆరోగ్యాన్ని చిన్నచూపు చూశారు.

ప్రయివేటీకరణకే ఉపయోగం : భూపాల్




కేంద్ర బడ్జెట్‌లో వైద్యారోగ్యానికి అతి తక్కువ బడ్జెట్ కేటాయించారని తెలంగాణ యునైటెడ్ మెడికల్, హెల్త్ ఎంప్లాయీస్ యూనియన్ (టీయుఎంహెచ్ఈయూ) గౌరవాధ్యక్షులు భూపాల్ విమర్శించారు. రూ.1.23 లక్షల కోట్లు అంటూనే రికవరీ పేరుతో రూ.27 వేల కోట్లు తీసి నెట్ కేటాయింపులుగా రూ.98 వేల కోట్లు చూపించారని తెలిపారు. అంకెల గారడీని ప్రదర్శించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజారోగ్య పరిరక్షణలో కీలక పాత్ర పోషించే క్షేత్రస్థాయి సిబ్బంది ఆశావర్కర్లు తదితరుల జీతాలు పెంచాల్సిన అవసరముందనీ, అయితే అందుకు తగినట్టు ఈ బడ్జెట్‌లో కేటాయింపులు కనిపించడం లేదని అన్నారు. డిజిటల్ హెల్త్, ఆయుష్మాన్ భారత్ వంటి వాటికి కేటాయించిన కేటాయింపులు కార్పొరేట్లు, ప్రయివేటు రంగానికే ఉపయోగమని చెప్పారు. ప్రభుత్వ ఆరోగ్య రంగాన్ని నిర్లక్ష్యం చేసి ప్రయివేటీకరణను ప్రోత్సహించేలా కేంద్ర బడ్జెట్ ఉందని విమర్శించారు.

మందుల ధరల తగ్గింపును పట్టించుకోలేదు : ఏ.వీ.నాగేశ్వర్ రావు



పేద రోగులకు మందుల ధరలు భారంగా మారిన నేపథ్యంలో వాటి ధరలను తగ్గించే దిశగా కేంద్ర బడ్జెట్ లేదని తెలంగాణ మెడికల్ అండ్ సేల్స్ రిప్రజెంటేటివ్స్ యూనియన్ సంయుక్త ప్రధాన కార్యదర్శి ఏ.వీ.నాగేశ్వర్ రావు విమర్శించారు. క్యాన్సర్‌కు సంబంధించి 35 రకాల మందులపై ఎక్సైజ్ డ్యూటీ తగ్గించారనీ, దీంతో దిగుమతి చేసుకున్న కొన్ని మందులకే తప్ప మెజారిటీ మందుల కొనుగోలుదారులకు ఒరిగేది ఏమి ఉండదని చెప్పారు. దేశంలో డయాబెటిక్, హైపర్ టెన్షన్, కార్డియో వాస్క్యులర్ తదితర దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తుల బాధలను పట్టించుకోలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. మందులపై జీఎస్టీని పూర్తిగా ఎత్తేయకుండా, డ్రగ్ ప్రైస్ కంట్రోల్ ఆర్డర్‌ను పునరుద్ధరించి ధరల నియంత్రణను ప్రభుత్వ అధీనంలో పెట్టుకో కుండా కార్పొరేట్‌కు అప్పగించిందని చెప్పారు. ప్రాజెక్ట్ లింక్‌డ్ ఇంటెన్సివ్‌తో కార్పొరేట్లకే ఉపయో గమని చెప్పారు. ఎస్ఆర్ ప్రజారంజకంగా లేని బడ్జెట్ ఆరోగ్యరంగానికి మొండిచేయి చూపించిందని విమర్శించారు.


ఇన్ఫెక్షన్ల నివారణపై దృష్టి ఏది? : డాక్టర్ రంగారెడ్డి బుర్రి



దేశవ్యాప్తంగా ప్రమాదకరంగా మారిన ఇన్ఫెక్షన్లను నివారించడంపై కేంద్ర బడ్జెట్ దృష్టి సారించలేదని ఇన్ఫెక్షన్స్ కంట్రోల్ అకాడమీ ఆఫ్ ఇండియా అధ్యక్షులు డాక్టర్ రంగారెడ్డి బుర్రి తెలిపారు. క్యాన్సర్‌కు సంబంధించి స్క్రీనింగ్, ప్రివెన్షన్‌పై మరింత శ్రద్ధ పెట్టాల్సిందని అభిప్రాయపడ్డారు. ఆరోగ్యానికి పెను ప్రమాదంగా మారి ఎప్పుడైనా ఒక బాంబులా పేలే ప్రమాదమున్న యాంటీ మైక్రోబయల్ రెసిస్టెన్స్ (ఏఎంఆర్) వ్యూహం కనిపించలేదని చెప్పారు. ప్రాథమిక ఆరోగ్య సంరక్షణను నిర్లక్ష్యం చేశారనీ, కోట్లాది మంది అణగారిన వర్గాల వైద్యఖర్చులను తగ్గించేందుకు తగిన పరిష్కారాలు చూపలే దన్నారు. పౌష్టికాహారాన్ని ప్రోత్సహించడం, ఆరోగ్యసంరక్షణను డిజిటల్‌తో అనుసంధానించడం, క్యాన్సర్ కేర్‌ను అందు బాటులోకి తేవడం బాగుందని కొనియాడారు. బోధనా సిబ్బంది, మౌలిక సదుపాయాల కల్పనను బలోపేతం చేయ కుండా 10 వేల మెడికల్ సీట్లను పెంచడం వైద్యవిద్య నాణ్యతను దెబ్బతీస్తుందని హెచ్చరించారు. నాణ్యత లేకుండా విద్యాసంస్థల సంఖ్య పెంచితే భవిష్యత్తులో దేశ ఆరోగ్య సంరక్షణకు ఇబ్బంది అని చెప్పారు.

పురుగులమందు తాగి ఇద్దరు ఆత్మహత్య

మరొకరి పరిస్థితి విషమం



నవతెలంగాణ- తలమడుగు

ఆదిలాబాద్ జిల్లా తలమడుగు మండలం ఉమ్డం గ్రామ శివారు ప్రాంతంలోని ఓ చేనులో పురుగుల మందు తాగి ఇద్దరు ఆత్మహత్య చేసుకున్నారు. మరొకరి పరిస్థితి విషమంగా ఉంది. కుటుంబ సభ్యులు, గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం.. ఉమ్డం గ్రామానికి చెందిన ఆకుల రాకేష్(35) తన మేనమామ లక్షెట్టి స్వామి ఊరైన తాంసి మండలం కప్పర్లలో ఉంటున్నారు. సొంతూరు ఉమ్డంలో పొలం ఉండటంతో కప్పర్ల నుంచి ద్విచక్ర వాహనంపై రాకేష్ భార్య లావణ్య, మేన మరదలు స్పందన(19), కూతురు ప్రశంసతో కలిసి చేనుకు వెళ్లారు. అక్కడ వెంట తీసుకెళ్లిన పురుగుల మందును మొదట రాకేష్ తాగాడు. ఆ తర్వాత మేన మరదలు స్పందన, భార్య లావణ్య తాగారు. దీన్ని గమనించిన కూతురు ప్రశంస వెంటనే కుటుంబ సభ్యులకు ఫోన్ ద్వారా సమాచారం అందించింది. కుటుంబీకులు ఘటన స్థలానికి చేరుకొని వారిని రిమ్స్‌కు తరలించారు. పరీక్షించిన వైద్యులు రాకేష్, స్పందన అప్పటికే మృతిచెందినట్టు నిర్ధారించారు. చికిత్స పొందుతున్న లావణ్య పరిస్థితి విషమంగా ఉందని వైద్యులు చెప్పారు. ఇదిలా ఉండగా, కుటుంబంలో ముగ్గురు ఆత్మహత్యాయత్నం చేయడం.. అందులో ఇద్దరు మృతిచెందడం స్థానికంగా కలకలం రేపింది. గ్రామస్థులు పెద్ద సంఖ్యలో రిమ్స్ వద్దకు చేరుకున్నారు. కుటుంబ సభ్యుల రోదనలు మిన్నంటాయి. ఆత్మహత్యకు గల కారణాలపై పోలీసులు విచారణ ప్రారంభించారు. రిమ్స్ ఆస్పత్రిలో డీఎస్పీ జీవన్‌రెడ్డి, రూరల్ సీఐ ఫణిధర్, ఎస్ఐ అంజమ్మ మృతదేహాలను పరిశీలించారు. ఆత్మహత్యకు గల కారణాలను కుటుంబ సభ్యులు, స్నేహితులు, గ్రామస్తులను అడిగి తెలుసుకున్నారు. జిల్లా కేంద్రంలో మృతుడు రాకేష్ పురుగుమందుల దుకాణం నిర్వహిస్తున్నాడు. రాకేందర్ అనే వ్యక్తి నుంచి రాకేష్‌కు రూ.60లక్షలు రావాల్సి ఉండగా.. పదే పదే అడిగినప్పటికీ ఇవ్వకపోవడంతోనే మనస్తాపం చెంది ఆత్మహత్య చేసుకున్నట్టు అతని బావమరిది నగేష్ పోలీసులకు ఫిర్యాదు చేశారు.

రేపటినుంచి ఇంటర్ ప్రాక్టికల్స్

- 2,008 పరీక్షా కేంద్రాలు
- సీసీ కెమెరాలు తప్పనిసరి
- 4,29,052 మంది విద్యార్థుల దరఖాస్తు
- మిక్స్‌డ్ ఆక్యుపెన్సీలో ఉన్న 180 కాలేజీలకు గుర్తింపు
- ఒక్కో కళాశాల యాజమాన్యం రూ.లక్ష జరిమానా చెల్లించాల్సిందే
- సెకండియర్ విద్యార్థులు నేరుగా ఫీజు కట్టడం మా తప్పిదమే
- భవిష్యత్తులో పునరావృతం కాకుండా చర్యలు : ఇంటర్ బోర్డు కార్యదర్శి కృష్ణ ఆదిత్య

ఏర్పాట్లు పూర్తి



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో ఇంటర్మీడియెట్ ప్రాక్టికల్స్ పరీక్షలు సోమవారం నుంచి ప్రారంభమవుతాయని ఇంటర్ బోర్డు కార్యదర్శి కృష్ణ ఆదిత్య చెప్పారు. వాటిని నిర్వహించేందుకు ఏర్పాట్లన్నీ పూర్తి చేశామన్నారు. ప్రాక్టికల్ పరీక్షల నిర్వహణ కోసం 33 జిల్లాల్లో ఒకేషనల్‌తో కలిపి 2,008 కేంద్రాలను ఏర్పాటు చేశామని వివరించారు. వాటిలో సీసీ కెమెరాలు తప్పనిసరిగా ఉండాలని అన్నారు. శనివారం హైదరాబాద్ లోని నాంపల్లిలో ఇంటర్ బోర్డు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈనెల 22 వరకు ప్రాక్టికల్ పరీక్షలు జరుగుతాయని చెప్పారు. హాల్‌టికెట్లను డౌన్‌లోడ్ చేసుకునేందుకు విద్యార్థులకు లింక్ పంపిస్తామన్నారు. వెబ్‌సైట్‌లోనూ అందుబాటులో ఉంటాయని వివరించారు. ప్రాక్టికల్ పరీక్షలు నిర్వహించే ప్రతి కాలేజీలోనూ సీసీ కెమెరాలు తప్పనిసరిగా ఉండాలన్నారు. రాష్ట్రంలో ప్రభుత్వ కాలేజీలు 424, ప్రభుత్వ రంగ కాలేజీలు 1,346, ప్రయివేటు కాలేజీలు 1,476 కలిసి మొత్తం 3,246 జూనియర్ కాలేజీలకు అనుబంధ గుర్తింపు ఇచ్చామని అన్నారు. ఇంటర్ ప్రథమ సంవత్సరంలో 4,88,336 మంది, ద్వితీయ సంవత్సరంలో 5,07,956 మంది విద్యార్థులు దరఖాస్తు చేశారని చెప్పారు. ఇంటరాక్టివ్ వాయిస్ రెస్పాన్స్ (ఐవీఆర్) సేవలు ఉదయం ఎనిమిది నుంచి సాయంత్రం ఎనిమిది గంటల వరకు విద్యార్థులకు అందుబాటులో ఉంటుందనీ, 92402 05555 నెంబర్‌ను సంప్రదించాలని కోరారు. అందులో ఐదుగురు ఉద్యోగులు ఉంటారని అన్నారు. రాష్ట్రంలో మిక్స్‌డ్ ఆక్యుపెన్సీలో 207 కాలేజీలున్నాయని వివరించారు. వాటిలో 180 కాలేజీలకు ప్రస్తుత విద్యాసంవత్సరంలో గుర్తింపు ప్రకటించామన్నారు. 27 కాలేజీలకు ఇవ్వలేదనీ, వాటిలో ఒక్క విద్యార్థి కూడా లేరని చెప్పారు. 180 కాలేజీల్లో ద్వితీయ సంవత్సరం విద్యార్థులు 30 వేల మంది గుర్తింపు లేకుండానే నేరుగా ఫీజు చెల్లించారని వివరించారు. ఇంటర్ బోర్డులో సాంకేతిక లోపం వల్ల ఈ తప్పిదం జరిగిందనీ, భవిష్యత్తులో ఇలాంటివి పునరావృతం కాకుండా చూస్తామని అన్నారు. వాటిలో చదివే ఫస్టియర్ విద్యార్థులు 34,502 మంది ఫీజు చెల్లించారని వివరించారు. గుర్తింపు లేకుండా నిబంధనలకు విరుద్ధంగా విద్యార్థులకు ప్రవేశాలు కల్పించినందుకు ఒక్కో కాలేజీ యాజమాన్యంపై రూ.లక్ష జరిమానా విధించామని చెప్పారు. విద్యార్థులు ఒక్కొక్కరు ఫీజుకు అదనంగా రూ.2,500 ఆలస్య రుసుం చెల్లించాలన్నారు.

2,3 రోజుల్లో జేఎల్ అభ్యర్థులకు నియామక పత్రాలు

సోమవారం ప్రాక్టికల్ పరీక్షలు ప్రారంభమయ్యాక రెండు, మూడు రోజుల్లో జేఎల్ పోస్టులకు ఎంపికైన అభ్యర్థులకు నియామకపత్రాలను ఇస్తామని కృష్ణ ఆదిత్య చెప్పారు. ధ్రువపత్రాల పరిశీలన పూర్తయ్యిందని అన్నారు. కౌన్సెలింగ్ నిర్వహించి పోస్టింగ్‌లు ఇస్తామని వివరించారు. గెస్ట్ లెక్చరర్లకు ప్రస్తుతానికి ఇబ్బంది లేదన్నారు. ఇప్పటికే పనిచేస్తున్న జూనియర్ లెక్చరర్లకు ప్రిన్సిపాళ్లుగా, డిగ్రీ లెక్చరర్లుగా పదోన్నతులను కల్పిస్తామని అన్నారు. దీంతో గెస్ట్ లెక్చరర్లు కొనసాగడానికి అవకాశముంటుందని చెప్పారు.

ప్రభుత్వ కాలేజీ విద్యార్థుల కోసం డీవోలను నియమించలేదు

ప్రాక్టికల్ పరీక్షల నిర్వహణకు సంబంధించి ప్రభుత్వ కాలేజీల్లో విద్యార్థులు నష్టపోకూడదనే ఉద్దేశంతో డిపార్ట్‌మెంటల్ అధికారుల (డీవో)ను నియమించలేదని కృష్ణ ఆదిత్య చెప్పారు. అధ్యాపకుల్లేకుంటే నెలరోజులపాటు విద్యార్థుల చదువులపై ప్రభావం పడుతుందని అన్నారు. అందుకే డీవోలను నియమించకుండా కాలేజీల్లో అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకున్నామని చెప్పారు. దాని వల్ల ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో ఫలితాలు పెరిగేందుకు దోహదపడుతుందని వివరించారు. పదో తరగతి విద్యార్థులకు అమలవుతున్నట్టుగా ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో విద్యార్థులకు సాయంత్రం అల్పాహారం అందించాలని ప్రభుత్వానికి నివేదించామని అన్నారు. వచ్చే విద్యాసంవత్సరంలో అనుబంధ గుర్తింపు ప్రక్రియను నిర్ణీత గడువులోగా ఇచ్చేలా ప్రణాళిక రూపొందిస్తామని చెప్పారు. వార్షిక పరీక్షల్లో చీఫ్ సూపరింటెండెంట్ గదిలో సీసీ కెమెరాలు ఉంటాయని వివరించారు. ప్రయివేటు జూనియర్ కాలేజీ యాజమాన్యాలతో చర్చలు జరిపామన్నారు. సీసీ కెమెరాల ఏర్పాటుకు అంగీకరించారని చెప్పారు. పరీక్షలకు ముందు కూడా విద్యార్థులు ఫీజు చెల్లించేందుకు వస్తున్నారనీ, భవిష్యత్తులో ఇలా జరగకుండా చూస్తామని అన్నారు.

'వికసిత భారత్' ఉత్తదే : టీజీఎస్

- నేడు, రేపు రాష్ట్రవ్యాప్తంగా నిరసనలు



నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

కేంద్ర బడ్జెట్ కేటాయింపుల్లో ఎన్నడు లేని విధంగా గిరిజనుల అభివృద్ధి, సంక్షేమానికి తీవ్ర అన్యాయం జరిగిందని తెలంగాణ గిరిజన సంఘం(టీజీఎస్) రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎం ధర్మ నాయక్, ఆర్ శ్రీరాం నాయక్ శనివారం ఒక ప్రకటనలో ఆరోపించారు. వికసిత్ భారత్ అంటూ ప్రచారాన్ని ఊదరగొట్టిన కేంద్ర బీజేపీ ప్రభుత్వం గిరిజనులను మరింత పేదరికంలో నెట్టే విధంగా బడ్జెట్ కేటాయింపులున్నాయని విమర్శించారు. మొత్తం బడ్జెట్‌లో గిరిజన జనాభా నిష్పత్తి ప్రకారం రాజ్యాంగబద్ధంగా 7శాతం నిధులు కేటాయించాలనీ, సబ్ ప్లాన్‌కు రూ. 3,54,574 కోట్లు కేటాయించాల్సి ఉండగా కేవలం రూ.1,29,249 కోట్లు మాత్రమే కేటాయించి కేంద్రం తీరని అన్యాయం చేసిందని ఆరోపించారు. ఇందులోనే గిరిజన వ్యవహారాల శాఖకు గతేడాది రూ.13వేల కోట్లు కేటాయించగా ఈ ఏడాది అదనంగా కేవలం 1,925 కలిపి 14,925 కోట్లు మాత్రమే కేటాయించి చేతులు దులుపుకుందని విమర్శించారు. గిరిజనుల అభివృద్ధికి నేరుగా ఉపయోగపడే రంగాల్లో కేటాయింపులు పూర్తిగా తగ్గించి కార్పొరేట్లు, బడా కాంట్రాక్టర్లు, ధనవంతుల ప్రయోజనాలకు లబ్ది చేకూర్చే రంగాల్లో మాత్రం గణనీయమైన కేటాయింపులు చేసిందని తెలిపారు. ఉన్నత విద్యలో గిరిజన విద్యార్థులను మరింత ప్రోత్సహించాల్సిన కేంద్ర ప్రభుత్వం, గతేడాది రూ.240 కోట్లు కేటాయించగా ఈ ఏడాది కేవలం రూ.2 కోట్లు మాత్రమే కేటాయించడం దేనికి సంకేతమో ప్రభుత్వం సమాధానం చెప్పాలని నిలదీశారు.

గచ్చిబౌలి ప్రీజం పబ్‌లో కాల్పుల కలకలం

- కానిస్టేబుల్‌పై కాల్పులు జరిపిన దుండగుడు

నవతెలంగాణ-మియాపూర్



రంగారెడ్డి జిల్లా గచ్చిబౌలి ప్రీజం పబ్‌లో కాల్పులు కలకలం సృష్టించాయి. పాత నేరస్థున్ని పట్టుకునేందుకు వెళ్లిన పోలీసులపై దుండగుడు రెండు రౌండ్ల కాల్పులు జరిపాడు. ఈ ఘటనలో కానిస్టేబుల్ గాయపడ్డాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం..

గచ్చిబౌలి పోలీస్ స్టేషన్ పరిధి నానక్‌రామ్‌గూడలోని ప్రీజం పబ్‌కి కొద్ది రోజులుగా పాత నేరస్థుడు ప్రభాకర్ వచ్చి వెళ్తున్నట్టు పోలీసులకు సమాచారం అందింది. శనివారం రాత్రి అతన్ని పట్టుకునేందుకు సైబరాబాద్ సీసీఎస్ పోలీసులు వెళ్లారు. దీన్ని గమనించిన సదరు దొంగ ఒక్కసారిగా పోలీసులపైకి రెండు రౌండ్ల కాల్పులు జరిపాడు. ఈ ఘటనలో ఓ కానిస్టేబుల్ తొడ భాగంపై బుల్లెట్ దూసుకెళ్లింది. అప్రమత్తమైన పోలీసులు పబ్ సిబ్బంది సాయంతో దుండగుడు ప్రభాకర్‌ను పట్టుకున్నారు. గాయపడిన కానిస్టేబుల్‌ను ఆస్పత్రికి తరలించారు. అయితే, చాలా పేరు ఉన్న ఈ పబ్‌లోకి సాధారణ విజిటర్‌లాగా సదరు మోస్ట్ వాంటెడ్ వ్యక్తి లోపలికి ఎలా వెళ్లాడు అనే దానిపై అనేక అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. గాయపడిన కానిస్టేబుల్ ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని పోలీసులు తెలిపారు.

ఉపాధి కూలీలను దగా చేయడమే

- రూ.3 లక్షల కోట్లకు పెంచాలి : డీబీఎఫ్ జాతీయ కార్యదర్శి పి.శంకర్

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

కేంద్ర బడ్జెట్ లో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టానికి నిధులు పెంచకపోవడం ఉపాధి కూలీలను దగా చేయడమేనని డీబీఎఫ్ జాతీయ కార్యదర్శి పి.శంకర్ విమర్శించారు. ఆ చట్టాన్ని ఎత్తివేసే కుట్రలో భాగంగానే ఒక్క రూపాయి కూడా పెంచలేదని పేర్కొన్నారు. దేశ వ్యాప్తంగా ఉపాధి హామీ జాబ్ కార్డు గల 14.55 కోట్ల కుటుంబాలు అర్ధాకలికి గురిగాక తప్పదని పేర్కొన్నారు. 100 రోజుల పనిదినాలకు కేవలం 41 రోజులు మాత్రమే కల్పించి చట్టాన్ని ఎత్తేసే కుట్ర చేస్తున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. బడ్జెట్‌ను సవరించి రూ.3 లక్షల కోట్లకు పెంచాలని డిమాండ్ చేశారు. తెలంగాణకు పది వేల కోట్ల రూపాయలు కేటాయించాలని కోరారు. ప్రస్తుతం కూలీలకు అమలవుతున్న రెండు లక్షల ప్రమాద బీమాను పది లక్షలకు పెంచాలనీ, రైతు బీమా మాదిరిగానే కూలీ బీమా పథకాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు.

షరతులు వర్తిస్తాయి

- విద్యుత్‌రంగంపై వేలాడుతున్న కేంద్రం కత్తి
- సంస్కరణలు అమలు చేస్తేనే రాష్ట్రాలకు సబ్సిడీలు
- ప్రయివేటురంగంలో క్లీన్ అండ్ గ్రీన్ ఎనర్జీకి పెద్దపీట

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

దేశంలోని విద్యుత్ రంగానికి కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ రూ.81,174 కోట్లు కేటాయించారు. అదే సందర్భంలో షరతులు వర్తిస్తాయి అనే ట్యాగ్‌లైన్‌ను జోడించారు. సంస్కరణలు అమలు చేస్తేనే డబ్బులు ఇస్తామని తేల్చిచెప్పారు. క్లీన్ అండ్ గ్రీన్ ఎనర్జీని ప్రోత్సహించాలనే షరతు పెట్టారు. మోటార్లకు మీటర్లు తప్పనిసరి అని చెప్పేశారు. ఈ షరతుల ఫలితంగా డబ్బుల కోసం రాష్ట్రాలు వాటిని అమలు చేయక తప్పని పరిస్థితిని సృష్టించారు. ఇంధనరంగంలో పేదల కోసం ఎలాంటి సబ్సిడీ పథకాలను ప్రకటించలేదు. గ్రామీణంలో సోలార్‌తో పాటు ఇతర పునరుత్పాదక ఇంధన ఏర్పాట్లు చేసుకోవాలనీ, దానికోసం ప్రయివేటు, కార్పొరేట్ సంస్థలకు అనుమతులు ఇవ్వడాన్ని మరింత సరళీకరిస్తున్నట్టు ప్రకటించారు. కేంద్రం విధిస్తున్న షరతుల వల్ల దేశంలోని విద్యుత్ పంపిణీ సంస్థలు (డిస్కంలు) ఇప్పటికే పీకల్లోతు ఆర్థిక కష్టాల్లో ఉన్నాయి. కేంద్రం విధించిన కొత్త షరతులతో డిస్కంల ఆర్థిక పరిస్థితి మరింత దిగజారే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఇప్పటికే విద్యుత్ సవరణ చట్టాన్ని అమల్లోకి తెచ్చేందుకు కేంద్రప్రభుత్వం నానా అవస్థలు పడుతున్న విషయం తెలిసిందే. ఆ చట్టం అమల్లోకి రాకముందే దానిలోని అంశాలను షరతుల రూపంలో రాష్ట్రాలపై రుద్ది, మార్గాన్ని సుగమం చేసుకోవాలని కేంద్ర భావిస్తుంది. నిర్మలమ్మ బడ్జెట్ దానికి కొనసాగింపుగానే నిధుల్ని కేటాయించింది.

ఉపాధి హామీకి మొండి చేయి

- కార్పొరేట్లకు రాయితీలు పేదలపై భారాలు
- గ్రామీణ పేదలను విస్మరించిన బడ్జెట్‌కు వ్యతిరేకంగా నిరసనలు : తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

మోడీ సర్కార్ బడ్జెట్‌లో ఉపాధి హామీ చట్టానికి మొండి చేయి చూపిందని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జి.నాగయ్య, ఆర్.వెంకట్రాములు విమర్శించారు. పేదలకు, రైతాంగానికి సబ్సిడీల్లో కోతలు విధించడాన్ని నిరసిస్తూ రాష్ట్రవ్యాప్తంగా బడ్జెట్ పత్రాలను దహనం చేయాలని పిలుపునిచ్చారు. ఈ మేరకు శనివారం వారు ఒక ప్రకటన విడుదల చేశారు. రూ.50,65,345 లక్షలకోట్ల బడ్జెట్ లో గ్రామీణ పేదలకు కట్ చేసి బడా కార్పొరేట్లకు రాయితీలను ఇచ్చిందని తెలిపారు. ప్రజల కొనుగోలు శక్తిని పెంచే గ్రామీణ ఉపాధి హామీ పనికి గతేడాది కేటాయించిన రూ.86 వేల కోట్లను మాత్రమే బడ్జెట్లో చూపించడాన్ని తప్పుబట్టారు. ఆహార భద్రతకు గత సంవత్సరం బడ్జెట్లో రూ.2.75 లక్షల కోట్లు కేటాయించగా ఈ బడ్జెట్లో 2.4 లక్షల కోట్లకు కుదించడం దుర్మార్గమని పేర్కొన్నారు. యూరియా సబ్సిడీని గత బడ్జెట్లో 1.19 లక్షల కోట్లు కేటాయించిన ప్రభుత్వం 1.18 లక్షల కోట్లకు కుదించిందని తెలిపారు. ప్రధానమంత్రి ఆవాస్ యోజన కింద పేదలకు ఇండ్ల నిర్మాణం చేయడానికి గత బడ్జెట్లో 54,500 కోట్లు కేటాయించిన ప్రభుత్వం 32,486 కోట్లకు కుదించిందని పేర్కొన్నారు. ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ కేటాయింపులు సంక్షేమ విద్యార్థుల స్కాలర్‌షిపులు, ఫీజు రీయింబర్స్‌మెంట్, సామాజిక పింఛన్లు, అంగన్వాడీ కేంద్రాలకు నిధుల కేటాయింపు వంటి వాటి ఊసే లేదని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామీణ రక్షిత మంచినీటి సరఫరాకు నిధులను తగ్గించడం దుర్మార్గమని పేర్కొన్నారు. మరో పక్క ప్రభుత్వ భూముల అమ్మకం ద్వారా రూ.10 లక్షల కోట్లను ఆదాయం సమకూర్చుకుంటామని కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ ప్రకటించడం ఆందోళనకరమైన అంశమని తెలిపారు. దాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు.

సీనియర్ టీచర్లకు ప్రయోజనం లేదు

- కేంద్ర బడ్జెట్‌పై ఎస్టీయూటీఎస్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 2025-26 బడ్జెట్‌లో ప్రకటించిన ఆదాయపు పన్ను మినహాయింపులు, శ్లాబులు పెంచినా సీనియర్ ఉపాధ్యాయులకు పెద్దగా ప్రయోజనం లేదని ఎస్టీయూటీఎస్ అధ్యక్షులు ఎం పర్వత్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి జి సదానందంగౌడ్ విమర్శించారు. బడ్జెట్‌లో 12 నెలల గ్రాస్ సాలరీ నుంచి రూ.75 వేలు స్టాండర్డ్ డిడక్షన్ తీసివేస్తే వచ్చే ఆదాయం రూ.12 లక్షల్లోపు ఉంటే పన్ను నుంచి మినహాయింపు పొందుతారని వివరించారు. కొత్త పన్ను విధానంలో పన్ను రిబేట్‌ను రూ.25 వేల నుంచి రూ.60 వేలకు పెంచారని తెలిపారు. పన్ను విధించిన ఆదాయం రూ.12 లక్షల్లోపు ఉన్న వారికే ఇది వర్తిస్తుందని స్పష్టం చేశారు. రాబోయే ఐదేండ్లలో దేశవ్యాప్తంగా డిజిటల్ లెర్నింగ్ వనరుల యాక్సెస్ కోసం 50 వేల పాఠశాలల్లో అటల్ టింకరింగ్ ల్యాబ్‌లను నెలకొల్పనున్నట్టు ప్రకటించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఇవి విద్యార్థుల్లో ఆసక్తి, సృజనాత్మకత, శాస్త్రీయ దృక్పథం పెంచుతాయని వివరించారు.

రూ.12 లక్షల వరకు పన్ను మినహాయింపుపై టీఆర్టీఎఫ్ హర్షం

కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో రూ.12 లక్షల వరకు ఆదాయపు పన్ను మినహాయింపును ప్రకటించడం పట్ల టీఆర్టీఎఫ్ అధ్యక్షులు కటకం రమేష్, ప్రధాన కార్యదర్శి ఎం అంజిరెడ్డి హర్షం వ్యక్తం చేశారు. పాత పన్ను విధానంలో ఎలాంటి పెంపుదల లేకపోవడం సరైంది కాదని తెలిపారు.

ఐటీ శ్లాబ్ పెంచడం పట్ల తపస్ హర్షం

ఇంద్ర బడ్జెట్‌లో ఉద్యోగ, ఉపాధ్యాయ, వేతన జీవులకు రూ.12 లక్షల వరకు ఆదాయ పన్ను మినహాయింపు ఇవ్వడం పట్ల తపస్ రాష్ట్ర అధ్యక్షులు హన్మంత్‌రావు, ప్రధాన కార్యదర్శి నవాత్ సురేష్ హర్షం ప్రకటించారు.

వేతన జీవులకు నిరాశే : పీఆర్టీయూ తెలంగాణ

అధిక మొత్తం వేతనాలు కలిగిన ఉద్యోగ, ఉపాధ్యాయులకు కేంద్ర బడ్జెట్ నిరాశను మిగిల్చిందని పీఆర్టీయూ తెలంగాణ అధ్యక్షులు ఎం చెన్నయ్య, ప్రధాన కార్యదర్శి ఎండీ అబ్దుల్లా విమర్శించారు. పాత పన్ను విధానంలో కనీసం రూ.15 లక్షల వరకు మినహాయింపునివ్వాల్సిందని తెలిపారు. కేవలం కొత్త పన్ను విధానంలోనే కొంత ఊరట కలిగిందని పేర్కొన్నారు.

పాత పన్ను విధానంలో మార్పు లేకపోవడం శోచనీయం : టీఎస్‌సీపీఎస్ఈయూ

కేంద్ర బడ్జెట్‌లో కొత్త పన్ను విధానంలో రూ.12 లక్షల వరకు పన్ను మినహాయింపునిచ్చి పాత పన్ను విధానంలో ఎలాంటి మార్పు లేకపోవడం శోచనీయమని టీఎస్‌సీపీఎస్ఈయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు మ్యాన పవన్‌కుమార్ విమర్శించారు. మధ్య తరగతి ప్రజలను పొదుపునకు దూరం చేసేందుకు కేంద్రం కొత్త పన్ను విధానాన్ని ప్రోత్సహిస్తున్నదని తెలిపారు. పాత పన్ను విధానంలో రూ.పది లక్షల వరకు మినహాయింపునిచ్చేలా సవరించాలని డిమాండ్ చేశారు.

వ్యవసాయ బడ్జెట్ పెంచాల్సిన అవసరం ఉంది

దొంతి నర్సింహారెడ్డి, వ్యవసాయ విధాన విశ్లేషకులు



నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

కేంద్ర బడ్జెట్‌లో వ్యవసాయ బడ్జెట్ పెంచాల్సిన అవసరమున్నది. బడ్జెట్ పెంచడమే కాకుండా, సరిగా ఖర్చు చేసే సామర్థ్యాన్ని పెంచుకోవాలి. అరకొర నిధులు కూడా ఖర్చు చేయలేని పరిస్థితి నుంచి ప్రభుత్వం బయటపడాలి. పత్తి రైతులు నాసి రకం బీటి ప్రత్తి విత్తనాల వల్ల దిగుబడి, పత్తి నాణ్యత తగ్గి, పెట్టిన పెట్టుబడులు తిరిగిరాక అప్పుల పాలౌతున్నారు. కేంద్ర బడ్జెట్‌లో కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియాకు ఇచ్చే నిధుల్లో ప్రతి సేకరణకు రాష్ట్రాల వారీగా కేటాయింపులు చేయాలి. ప్రతి యేటా ఇక్కడ సేకరణ రకరకాల కారణాలు చెప్పి తగ్గిస్తున్నారు. పసుపు రైతులకు మద్దతుగా జాతీయ పసుపు బోర్డు ఏర్పాటు చేసినా ఈ బడ్జెట్‌లో కూడా కేటాయింపులు లేవు. ఒక ప్రత్యేక చట్టం ద్వారా కేంద్ర పసుపు బోర్డు నిధులు ఇవ్వాలి. ప్రకృతి వైపరీత్యాల వల్ల నష్టపోయిన రైతులకు తగిన పరిహారానికి నిధులు కూడా కేంద్ర బడ్జెట్ ఇచ్చి ఉంటే బాగుండేది.

భూ నిర్వాసితుల్లో వితంతువుంటే వేరే కుటుంబంగా పరిహారం ఇవ్వాలి :హైకోర్టు

నవతెలంగాణ-హైదరాబాద్

ఏదైనా ప్రాజెక్టు కోసం భూసేకరణ చేపడితే నిర్వాసితుల్లో వితంతువులు ఉంటే వాళ్లను వేరే కుటుంబంగా పరిగణించి పరిహారం ఇవ్వాలని హైకోర్టు కీలక ఉత్తర్వులు జారీ చేసింది. ఆర్‌అర్ ప్యాకేజీని అమలు చేయాలని, పునరావాసం, పునర్నిర్మాణం పథకాన్ని అమలు చేయాలని పేర్కొంది. ఈ విషయంలో గతంలోనే ఉత్తర్వులు ఉన్నాయని గుర్తు చేసింది. సిద్దిపేట జిల్లా తొగుట మండలం వేములఘాట్‌లో కొమురవెల్లి మల్లన్న సాగర్ ప్రాజెక్ట్ నిమిత్తం ప్రారంభించిన భూ సేకరణతో ఇండ్లు కోల్పోయిన వితంతువులను ప్రత్యేక కుటుంబంగా పరిగణించి పునరావాస, పునర్నిర్మాణ పథకం కింద పరిహారం చెల్లించాలని తెలిపింది. బాధితులు సమర్పించిన వినతి పత్రాన్ని పరిశీలించి నాలుగు నెలల్లోగా ఆర్‌అర్ ప్యాకేజీ అమలు చేయాలని జస్టిస్ కె.లక్ష్మణ్ ఇటీవల తీర్పునిచ్చారు. కొమురవెల్లి మల్లన్న సాగర్ ప్రాజెక్ట్ నిమిత్తం వేములఘాట్ గ్రామ పరిసరాల్లో 2016-19 మధ్యకాలంలో సుమారు 2500 ఎకరాలను ప్రభుత్వం సేకరించింది.

రైతు వ్యతిరేక బడ్జెట్‌పై నేడు ఆందోళనలు

తెలంగాణ రైతు సంఘం పిలుపు

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

రైతు వ్యతిరేక, కార్పొరేట్ అనుకూల కేంద్ర బడ్జెట్‌ను వ్యతిరేకంగా ఆదివారం రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లా, మండల కేంద్రాల్లో ఆందోళనలు నిర్వహించాలని తెలంగాణ రైతు సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పోతినేని సుదర్శన్‌రావు, టి. సాగర్ పిలుపునిచ్చారు. బడ్జెట్ ప్రతులను దహనం చేయాలని ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వ్యవసాయాన్ని సేంద్రియ వ్యవసాయంగా మార్చాలన్న ప్రయత్నంలో ఎరువుల సబ్సిడీని తగ్గించిందని తెలిపారు. ఇప్పటికే ఎరువుల వినియోగం తగ్గడం వల్ల వ్యవసాయ ఉత్పాదకత తగ్గుతున్నదని ఆందోళన వ్యక్తం చేశారు. జనాభాకు తగిన ఆహారోత్పత్తిని పెంచేందుకు ప్రభుత్వం ఎలాంటి నిధులు కేటాయించడం లేదని విమర్శించారు. ఉద్యాన సాగు విస్తీర్ణాన్ని పెంచేందుకు బడ్జెట్ కేటాయింపులు లేవని గుర్తు చేశారు. ఫలితంగా, కూరగాయలు, పండ్లు, పూలతోపాటు వంట నూనెలు, పప్పులను 4.8లక్షల కోట్ల మేర దిగుమతి చేసుకుంటున్నాయని గుర్తు చేశారు. ఫసల్ బీమా, రైతుబీమా, కిసాన్‌సమ్మాన్, ఆర్‌కెవివై, వ్యవసాయ మౌలిక వసతుల కల్పనకు రూపొందించిన పథకాలకు నిధుల కేటాయింపులను విస్మరించిందని తెలిపారు. మార్కెట్ జోక్యం, ప్రకృతి వైపరీత్యాల పరిహారం, సన్న, చిన్నకారు రైతులకు ఎరువులు, విత్తనాలు సబ్సిడీపై ఇచ్చేందుకు నిధులు కేటాయించకుండా రైతులకు న్యాయం ఎలా జరుగుతుందని ప్రశ్నించారు. అన్ని వ్యవసాయోత్పత్తులకు మద్దతు ధర హక్కును కల్పించేందుకు, రైతుల రుణ విముక్తి కోసం ఎలాంటి చర్యలు తీసుకోలేదని విమర్శించారు. ప్రస్తుత బడ్జెట్‌ను పున:పరిశీలించి వ్యవసాయానికి కనీసం ఎనిమిది శాతం కేటాయించాలని డిమాండ్ చేశారు.

వ్యవసాయ రంగాన్ని విస్మరించిన కేంద్రం : రైతు కమిషన్ చైర్మెన్ ఎం. కోదండరెడ్డి

కేంద్ర ప్రభుత్వం వ్యవసాయ రంగాన్ని విస్మరించింది. భారీ బడ్జెట్ ప్రవేశ పెట్టి వ్యవసాయ రంగానికి ఆశించిన స్థాయిలో కేటాయింపులు లేవు. గత బడ్జెట్‌కు కంటే ఇప్పుడు పెంచింది రూ. 5 వేల కోట్లు మాత్రమే. మొత్తం బడ్జెట్‌లో కేవలం 2.51 శాతం మాత్రమే. ఈ బడ్జెట్ లో గ్రామీణ ప్రాంతాలకు సంబంధించి కొత్త ఆలోచన ఏమీ లేదు.మొత్తంగా కేంద్ర ప్రభుత్వం వ్యవసాయానికి బడ్జెట్ కంటితుడుపు చర్య. ఈ రంగాన్ని అంతర్గతంగా బడా పెట్టుబడిదారులకు అప్పగించాలనే ఉద్దేశం కనిపిస్తున్నది.

కేంద్ర విధానాలతో వ్యవసాయరంగం కుదేలు : మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి

కేంద్ర ప్రభుత్వ విధానాలతో వ్యవసాయ రంగం కుదేలు అవుతున్నది. ఎరువుల సబ్సిడీ గతేడాది బడ్జెట్‌లో ఫర్టిలైజర్ రివైజ్డ్ ఎస్టిమేట్ రూ.1,71,299 కోట్లు ఉంటే, ఈ ఏడాది బడ్జెట్ ఎస్టిమేట్ రూ.1,67,887 కోట్లు మాత్రమే ఉంది. ఎరువులపై 3,412 కోట్ల సబ్సిడీని తగ్గించింది. ఇది వ్యవసాయ రంగం, రైతులపై తీవ్రమైన ప్రతికూల ప్రభావం చూపుతుంది. ఏడాదిలో 30 సార్లు ఢిల్లీకి వెళ్లిన సీఎం రేవంత్‌రెడ్డి ఏం సాధించారో తెలంగాణ ప్రజలకు చెప్పాలి.ఎనిమిది మంది బీజేపీ, ఎనిమిది మంది కాంగ్రెస్ ఎంపీలు ఉన్నా.. ఎనిమిది రూపాయలు కూడా తేలేదు. తెలంగాణ ప్రయోజనాలు కాపాడటంలో కాంగ్రెస్, బీజేపీల వైఫల్యం కనిపిస్తున్నది.

ఎన్డీయే రాష్ట్రాలకే దక్కిన నిధులు

- తెలంగాణను దగా చేసిన కేంద్రం : ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్



కేంద్ర బడ్జెట్‌లో రాష్ట్రానికి తీరని అన్యాయం జరిగిందని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆవేదన వ్యక్తం చేశారు. శనివారం హైదరాబాద్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ బడ్జెట్ కేటాయింపులన్నీ ఎన్నికలు జరగబోయే రాష్ట్రాలు, ఎన్డీయే భాగస్వామ్య రాష్ట్రాలకే దక్కాయని వాపోయారు. కేంద్ర జీడీపీలో తెలంగాణ వాటా 5 శాతంగా ఉన్నప్పటికీ ఆమేరకు కూడా నిధులు కేటాయించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. "రాష్ట్రం నుంచి పన్నులు రూపంలో రూ.26 వేల కోట్లు కేంద్రానికి వెళ్లాయి. ఈ రూపంలో కేంద్రానికి నిధులు వెళ్లాయనేది గతంలో కంటే 12 శాతం మేర పెరిగినా రాజకీయ కారణాలతో తెలంగాణపై చిన్నచూపు చూశారు. బీజేపీకి రాష్ట్రం నుంచి 8 మంది ఎంపీలను ఇచ్చినా తెలంగాణ ప్రజలకు మోడీ ప్రభుత్వం ద్రోహం చేసింది. బీహార్, ఢిల్లీ, ఏపీ, గుజరాత్ రాష్ట్రాలకు ప్రాధాన్యత ఇవ్వడం కక్ష సాధింపు కాదా? సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పలుమార్లు ప్రధానితో సహా కేంద్ర మంత్రులను కలిసి నిధులు కేటాయించాలని కోరారు. మెట్రో రెండో దశ ప్రాజెక్టు (76.4 కిలోమీటర్ల) విస్తరణకు కేంద్రం వాటాగా రూ.17,212 కోట్లు కేటాయించాలని కోరినా రూపాయి కూడా ఇవ్వలేదు. ప్రపంచస్థాయి నగరంగా అభివృద్ధి చెందుతోన్న హైదరాబాద్, శివారు మున్సిపాలిటీలకు సీఎస్ఎంపీ కింద నిధులు కేటాయించాలని విన్నవించినా బడ్జెట్‌లో కేటాయింపులు చేయకుండా అన్యాయం చేశారు." అని పేర్కొన్నారు."ఆర్టికల్ 1 ప్రకారం ఇండియా ఈజ్ ఏ యూనియన్ ఆఫ్ స్టేట్స్. బీజేపీ దృష్టిలో మాత్రం దేశమంటే ఎన్నికలు జరగబోయే రాష్ట్రాలు మాత్రమే. ఈసారి బీహార్ పై వరాల జల్లు కురిపించారు. పెద్దన్నలా అన్ని రాష్ట్రాలను సమానంగా చూడాల్సిన నైతిక బాధ్యతను విస్మరించి.. కొన్ని రాష్ట్రాలపైనే ప్రేమను చూపిస్తున్నారు. . సమాఖ్య స్ఫూర్తిని విస్మరిస్తూ ప్రతి బడ్జెట్‌లోనూ ఇదే ధోరణిని అవలంబిస్తున్నారు" అని శ్రీధర్‌బాబు విమర్శించారు.

రైతుల జీవనోపాధులపై దెబ్బ

- గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి కల్పనపై కొరవడిన దృష్టి
- ఉపాధి చట్టానికి అరకొర కేటాయింపులే
- ప్రజా వ్యతిరేక బడ్జెట్‌కు నిరసనగా 5న బడ్జెట్ కాపీల దగ్ధం
- ఏఐకేఎస్ పిలుపు

న్యూఢిల్లీ : రైతులు, కార్మికులు, నిరుపేదల జీవనోపాధులపై కేంద్ర బడ్జెట్ దెబ్బ కొట్టిందని అఖిల భారత కిసాన్ సభ (ఏఐకేఎస్) విమర్శించింది. సంపన్నులను, కార్పొరేట్ సంస్థలను మరింత కుబేరులుగా మార్చేందుకే ఈ బడ్జెట్ ఉపయోగపడుతుందని వ్యాఖ్యానించింది. ఈ మేరకు ఒక ప్రకటన జారీ చేసింది. వ్యవసాయ అనుబంధ రంగాలు అందించే వాటా జీడీపీలో 16శాతానికి పెరిగినప్పటికీ ఆ రంగాలకు ఇచ్చిన కేటాయింపులు గతేడాది సవరించిన అంచనాల కన్నా తక్కువగా వున్నాయని పేర్కొంది. 2024-25లో సవరించిన అంచనాలు రూ.3,76,720.41 కోట్లు వుండగా, 2025-26లో కేటాయింపులు కేవలం రూ.3,71,687.35కోట్లుగా మాత్రమే వున్నాయి. ద్రవ్యోల్బణాన్ని కూడా పరిగణనలోకి తీసుకుంటే ఈ కేటాయింపుల విలువ ఇంకా తగ్గిపోతుందని పేర్కొంది. రైతులు ఈ ప్రభుత్వానికి ప్రాధాన్యత కాదనే అంశం ఈ బడ్జెట్‌తో తేటతెల్లమైందని విమర్శించింది. కనీస మద్దతు ధరకు చట్టబద్ధమైన హామీ కల్పించడం గురించి ఈ బడ్జెట్ ప్రస్తావించలేదు. సేకరణ విస్తరణ లేదా రైతులను రుణ ఊబి నుండి విముక్తి కల్పించడం వంటి అంశాల ఊసే లేదు. ప్రోత్సాహక ధరలకు హామీ కల్పించాలని పార్లమెంటరీ స్థాయీ సంఘం చేసిన సిఫారసులు గాలికి వదిలేశారు.

2017-18లో వ్యవసాయ రంగంలో ఉపాధి 44.1 శాతం వుండగా, 2023-24నాటికి 46.1 శాతానికి పెరిగింది. అంటే పట్టణాల్లో ఉపాధి అవకాశాలు లేకపోవడంతో ప్రజలు మళ్ళీ గ్రామీణ ప్రాంతాలకే మళ్లుతున్నారని తెలుస్తోంది. గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి కల్పనపై ప్రత్యేకంగా దృష్టి పెట్టలేదు. పైగా గ్రామీణ ప్రాంతాలకు ఎంతో కీలకమైన మహాత్మాగాంధీ ఉపాధి హామీ చట్టానికి అరకొర కేటాయింపులు చేశారు. పంటల బీమాకు ప్రధాన మంత్రి ఫజల్ బీమా యోజనకు కేటాయింపుల్లో భారీ కోత పడింది. ఏకంగా రూ.మూడు వేల కోట్ల మేర కేటాయింపులు తగ్గాయి. ప్రధాన మంత్రి కిసాన్ సమ్మాన్ నిధికి కేటాయింపుల్లో పెంపు లేదు. ఎరువుల సబ్సిడీని తగ్గించారు. ధరల సుస్థిరతకు హామీ కల్పిస్తూ రాబోయే నాలుగేండ్లలో నాఫెడ్, ఎన్‌సిసిఎఫ్‌లు పప్పు ధాన్యాలను సమీకరిస్తాయని ప్రకటించడంలో ఎలాంటి కొత్తదనం లేదు. కనీస మద్దతు ధరకు కొనుగోలు చేయడానికి ప్రయివేటు రంగం సుముఖంగా లేదనే వాస్తవాన్ని ఇది బహిర్గతం చేసింది.

0.025 శాతం నిధులతో సంక్షేమం ఎలా? : ఎన్‌పీఆర్‌డీ

- హైదరాబాద్‌లో బడ్జెట్ పత్రాల దహనం
- నేడు జిల్లా కేంద్రాల్లో నిరసనలు

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

కేంద్ర బడ్జెట్‌లో వికలాంగులకు కేటాయింపుల్లో నిర్లక్ష్యాన్ని ప్రదర్శించిందని వికలాంగుల హక్కుల జాతీయ వేదిక(ఎన్‌పీఆర్‌డీ) రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కె వెంకట్, ఎం అడివయ్య విమర్శించారు. శనివారం హైదరాబాద్‌లో బడ్జెట్ ప్రతులను దహనం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మొత్తం బడ్జెట్‌లో వికలాంగుల సంక్షేమానికి 0.025 కేటాయించడమంటేనే వికలాంగుల పట్ల వారి చిత్తశుద్ధి అర్థమవుతోందన్నారు. నోడల్ డిపార్ట్‌మెంట్, వికలాంగుల సాధికారత శాఖకు చేసిన మొత్తం కేటాయింపుల్లో 4 శాతం పెరుగుదల కనిపించినప్పటికీ, జనాభాకు అనుగుణంగా కేటాయించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. యాక్సెసిబుల్ ఇండియా క్యాంపెయిన్ వంటి ప్రధాన కార్యక్రమాలకు మద్దతు ఇవ్వడంలోనే కాకుండా వికలాంగుల హక్కుల చట్టం అమలుకు కూడా చాలా ముఖ్యమైన పాత్ర పోషించే స్కీమ్ ఫర్ ది ఇంప్లిమెంటేషన్ ఆఫ్ పర్సన్స్ విత్ డిజేబుల్స్ యాక్ట్ (ఎస్ఐపీడీఏ), ఈ ఏడాది కేటాయింపులో మరింత తగ్గుదల కనిపించిందన్నారు. 2022-23లో కేటాయించిన రూ. 240.39కోట్ల నుండి గతేడాది రూ. 135.33కోట్లకి తగ్గించబడిందనీ, దీన్ని ఈ ఏడాది రూ.115.10కోట్లుగా కేటాయించిందని తెలిపారు. వివిధ కేంద్ర రంగ పథకాలు, ప్రాజెక్టులకు మొత్తం కేటాయింపులు గతేడాది బడ్జెట్‌లో రూ.758.01 కోట్లు ఉండగా, ప్రస్తుత ఏడాదిలో రూ.741.80 తగ్గించిందని ఆందోళన వ్యక్తం చేశారు. మానసిక ఆరోగ్య సమస్యల గురించి వరుసగా రెండోసంవత్సరం ఆర్థిక సర్వే చేసిన హెచ్చరికను పూర్తిగా విస్మరించారన్నారు. కొన్ని సంస్థలకు కేటాయింపుల్లో స్వల్ప పెరుగుదల తప్ప, ప్రభుత్వం మానసిక వికలాంగుల సంక్షేమానికి పొంచి ఉన్న భారీ సంక్షోభాన్ని పట్టించుకోనట్లు కనిపిస్తోందని ఆరోపించారు. ఈ పరిస్థితుల దృష్ట్యా టెలిమెంటల్ హెల్త్ ప్రోగ్రామ్ కోసం కేటాయింపులు గత సంవత్సరం కేటాయించిన రూ. 90 కోట్ల నుండి ఈ ఏడాది రూ. 79.60 కోట్లకు తగ్గించడం ఆందోళనకరమన్నారు.

వ్యవసాయానికి అన్నీ కోతలే

- ఎరువుల సబ్సిడీకి రూ.17 వేల కోట్లు తగ్గింపు
- పీఎం కిసాన్ సమ్మాన్ యోజన ఊసేలేని వైనం

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్



కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ రూ. 50,65,345 కోట్లుగా ఉన్నప్పటికీ వ్యవసాయ రంగానికి ఆశించిన స్థాయిలో కేటాయింపులు జరగలేదు. రూ.1,71,437 కోట్లు వ్యవసాయానికి ఇచ్చినట్లే ఇచ్చి అందులో మత్స్య శాఖను కూడా కలిపింది. వాస్తవానికి రూ.1,27,290 కోట్లు మాత్రమే పూర్తి వ్యవసాయ రంగానికి కేటాయించింది. గత బడ్జెట్‌కు ఇప్పుడు పెంచింది రూ.5 వేల కోట్లు మాత్రమే. మొత్తం బడ్జెట్‌లో కేవలం 2.51 శాతమే కేటాయింపులు చేసింది. పప్పులు, వంట నూనెలు, చక్కర, మసాల దినుసులన్నీ దిగుమతి చేసుకునే పరిస్థితి. చివరికి పసుపు కూడా పక్కదేశాల నుండి దిగుమతి అవుతున్నది. ఎరువుల సబ్సిడీ కూడా రూ. 3,412 వేల కోట్లకు తగ్గించింది. వాటి ధరలు పెరిగి రైతులపై భారం పెరగనుంది. ఈ బడ్జెట్‌లో గ్రామీణ ప్రాంతాలకు సంబంధించి కొత్త ఆలోచన ఏమీ లేదు. భారత దేశంలోనే తెలంగాణలో ఒకే ఒక్క ఎన్ఐఆర్‌డీ ఉన్నది. దాని కోసం రూ. 77 కోట్ల నిధులు కేటాయించాలంటూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదించినప్పటికీ పైసా కూడా కేటాయించలేదు. ప్రకృతి వ్యవసాయం వైపు కోటి మంది రైతులను మళ్లిస్తామంటూ గొప్పలు చెప్పిన కేంద్రం...బడ్జెట్‌లో మాత్రం రూ.616 కోట్లు మాత్రమే కేటాయించి చేతులు దులుపుకుంది. పీఎం కిసాన్ సమ్మాన్ యోజన ఊసేత్తలేదు. కిసాన్ క్రెడిట్ కార్డు పరిమితి రూ. 3 లక్షల నుంచి రూ. 5 లక్షలకు పెంచింది. గత బడ్జెట్‌తో పోల్చితే రూ. 100 కోట్లు మాత్రమే పెంచింది. మార్కెట్ ప్రకృతి పంటకు డిమాండ్ ఉన్నది. కానీ కేంద్ర సర్కార్ బడ్జెట్‌లో ప్రాధాన్యత ఇవ్వలేదు. గ్రామాలల్లో వ్యవసాయ కూలీల కొరత నివారణ కోసం ఏ విధమైన ప్రతిపాదన బడ్జెట్‌లో లేదు. వెనుకబడ్డ 100 జిల్లాలను గుర్తించి పప్పు దినుసులను పండించేందుకు ప్రోత్సహిస్తామని చెప్పిన కేటాయింపులు తక్కువగా ఉన్నాయి. మద్దతు ధరలపై స్పష్టత ఇవ్వలేదు గతంలో కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన మూడు సాగు చట్టాలు తీసుకొచ్చి, ప్రయివేట్ మార్కెట్‌కు ఊతం ఇచ్చేలా ఉన్నది. రైతు, ఉత్పత్తి వ్యవస్థను ప్రోత్సహిస్తామంటూ చెబుతూ నిధులు కేటాయించలేదు. మిర్చి, సోయా, పసుపు, వరి ధాన్యం, తదితర పంటలకు తగిన నాణ్యమైన విత్తనాలు దొరకడం లేదు. విత్తనాల ఖర్చు కూడా ఆయా రైతులకు పెరుగుతున్నది. ఈ ప్రధాన సమస్యకు తగిన నిధులు, పథకాలు లేవు. కేంద్ర బడ్జెట్‌లో నిధులు ఇవ్వలేదు. విత్తన రైతులు, విత్తనాలు కొనే రైతుల మీద విత్తన కంపెనీల దాష్టీకం పెరుగుతున్నది. అందులో తెలంగాణ రైతుల పరిస్థితి మరి దారుణంగా ఉన్నది. విత్తన రైతుల ఆదాయాన్ని పెంచేందుకు కేంద్రం ఆర్థిక సర్వే చేపట్టింది. ఆ సమస్యలను పరిష్కరించేందుకు బడ్జెట్‌లో ప్రస్తావనే లేదు. పంటల దిగుబడికి, విస్తీర్ణానికి నీటి లభ్యత పెంచాలి. చెరువులు, కుంటలు, కాలువల పూడిక ద్వారా నీటి నిలువ సామర్థ్యం పెంచడం, చెరువులను, నది జలాలతో అనుసంధానించడం ద్వారా నీటి లభ్యత పెంచుకోవడం ప్రథమ కర్తవ్యం. ఇలాంటి బహత్ కార్యక్రమానికి కావాల్సిన మూల ధనం ఒక సవాలు అయితే, నిర్వహణ ఖర్చులు, నిర్వహణ వ్యవస్థ కూడా ఆలోచించాల్సిందే. కేంద్రం నుంచి తెలంగాణా సాగు నీటి వనరుల అభివృద్ధికి, నిర్వహణకు నిధుల కేటాయింపులు లేవు. తెలంగాణ ప్రయోజనాలు కాపాడటంలో కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యం చేసింది.

వాస్తవ ఆదాయంపైనే పన్ను

- హైకోర్టులో టెక్ మహీంద్రాకు వెసులుబాటు

నవతెలంగాణ-హైదరాబాద్

లేని ఆదాయం ఉన్నట్లుగా చూపించి సమస్యల్లో కూరుకుపోయిన సత్యం కంప్యూటర్ సంస్థను స్వాధీనం చేసుకున్న టెక్ మహీంద్రాకు హైకోర్టులో వెసులుబాటు లభించింది. 2002-09 మధ్య సత్యం కంపెనీకి చెందిన వాస్తవ ఆదాయంపైనే ఆదాయపు పన్నును లెక్కించాలని శుక్రవారం తీర్పును వెల్లడించింది. సత్యం కంపెనీ చూపిన ఊహాజనిత ఆదాయానికి అనుగుణంగా పన్ను లెక్కించడం సరికాదని తెలిపింది. సత్యం కుంభకోణం నేపథ్యంలో 2002-09 మధ్య వాస్తవ ఆదాయం ఆధారంగా పన్ను మదింపునకు సీబీడీటీ అనుమతించకపోవడాన్ని మహీంద్రా, సత్యం హైకోర్టులో సవాల్ చేసిన పిటిషన్‌ను జస్టిస్ పి శ్యాంకోశీ, జస్టిస్ ఎన్. తుకారాంజీలతో కూడిన ధర్మాసనం విచారించింది. సత్యం మాజీ చైర్మెన్ రామలింగరాజు లేని ఆదాయాన్ని చూపిన లెక్కల మేరకు పన్ను చెల్లించాలనడం సరికాదన్న టెక్ మహీంద్రా వాదనతో ధర్మాసనం ఏకీభవించింది. రికార్డుల్లోని ఆదాయం ప్రకారం పన్ను చెల్లించాలని, వాస్తవ ఆదాయ వివరాలను సమర్పించాలని సత్యం కంపెనీకి మహీంద్రా ఆదేశాలు జారీ చేసింది. తాజాగా సమర్పించే రిటర్న్‌ను పరిగణనలోకి తీసుకోవాలంటూ ఆదాయపు పన్ను శాఖను ఆదేశించింది.

మైనార్టీలకు రూ.3350 కోట్లే

- కేంద్ర బడ్జెట్‌లో సంక్షేమానికి మొండి చెయ్యి : ఆవాజ్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి ఎండీ. అబ్బాస్

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్



కేంద్ర బడ్జెట్‌లో మైనార్టీ సంక్షేమానికి కేవలం రూ.3,350 కోట్లు మాత్రమే కేటాయించారని ఆవాజ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎండీ అబ్బాస్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వం వారి సంక్షేమానికి బడ్జెట్‌లో మొండిచెయ్యి చూపిందని విమర్శించారు. రూ. 50 లక్షల కోట్ల బడ్జెట్‌లో ఈ విధమైన వివక్ష తగదని హితవు పలికారు. గతంలో కేటాయించిన వాటికంటే పెద్ద ఎత్తున కోతలు విధించారని ఆరోపించారు. పోస్ట్ మెట్రిక్ స్కాలర్‌షిప్‌లో కేంద్రం రూ.700 కోట్ల కోత విధించిందని ఆవేదన వ్యక్తం చేశారు. మరోవైపు వక్ఫ్ భూములను డిజిటలైజ్ చేస్తామని చెప్తూనే, రెండోవైపు వక్ఫ్ బడ్జెట్‌లో కోతలు విధించారని ఆవేదన వ్యక్తం చేశారు. మైనార్టీ విద్యకు బడ్జెట్‌లో రూ. 900కోట్ల కోత విధించిందని తెలిపారు. స్కిల్ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్‌లకు కూడా కోతలు విధించి మైనార్టీ నిరుద్యోగ యువత ఆశలపై నీళ్ల చల్లిందని విమర్శించారు. రాష్ట్రాల్లోని మైనార్టీ డెవలప్‌మెంట్ కార్పొరేషన్లకు నిధులు సమకూర్చి, మైనారిటీ యువతకి, చిన్న వృత్తులు చేసుకునే వారికి ఆర్థిక సహాయం అందజేయాల్సిన నేషనల్ మైనారిటీ డెవలప్‌మెంట్ కార్పొరేషన్‌కు నిధుల కేటాయింపులే లేవన్నారు. కేంద్ర ప్రభుత్వ స్కీములకు బడ్జెట్‌లో రూ. 900 కోట్ల కోత విధించిందని పేర్కొన్నారు. సామాజిక సేవలకు రూ. 1200 కోట్ల కోత విధించిందనీ, వివిధ శాఖలకు సంబంధించిన స్కీములను ఒకే గొడుగు కింద అమలు చేసే అంబరిల్లా స్కీమ్‌లకు రూ. 1200 కోట్ల కోత విధించిందని తెలిపారు.

విజయంతో ముగిస్తారా?

- భారత్, ఇంగ్లాండ్ ఆఖరు టీ20 నేడు
- రాత్రి 7 నుంచి స్టార్‌స్పోర్ట్స్‌లో..

భారత్, ఇంగ్లాండ్ టీ20 సిరీస్ తుది ఘట్టానికి చేరుకుంది. ఆతిథ్య భారత్ సిరీస్ దక్కించుకున్నా.. అభిమానుల అంచనాలకు తగ్గట్టు సిరీస్ సాగలేదు. భారీ స్కోర్లు నమోదవుతాయని అనుకున్న సిరీస్‌లో.. ఇప్పటివరకు 200 పరుగుల మార్క్ తాకలేదు. వాంఖడే సహజంగా పరుగుల పిచ్. ఆఖరు మ్యాచ్‌లోనైనా అసలుసిసలు ధనాధన్ మెరుపులు ఉంటాయా? భారత్, ఇంగ్లాండ్ ఐదో టీ20 పోరు నేడు.

నవతెలంగాణ-ముంబయి



ఇక్కడైనా మెరుస్తారా?

బ్యాటింగ్ లైనప్‌లో భారీ హిట్టర్లు సంజు శాంసన్, సూర్యకుమార్ యాదవ్. ధనాధన్ మెరుపులకు సంజు పెట్టింది పేరు. విలక్షణ బ్యాటింగ్‌తో బౌలర్లకు చుక్కలు చూపించటంలో సూర్య దిట్ట. కానీ ఈ సిరీస్‌లో ఈ ఇద్దరు నిరాశపరిచారు. సంజు శాంసన్ నాలుగు మ్యాచుల్లో 26, 5, 3, 1 పరుగులే చేశాడు. సూర్యకుమార్ యాదవ్ 0, 12, 14, 0 పరుగులతో సరిపెట్టాడు. టాప్ ఆర్డర్‌లో ఈ ఇద్దరు తేలిపోవటంతో టీమ్ ఇండియా భారీ స్కోరు ఆశలకు గండి పడుతోంది. టాప్ ఆర్డర్‌లో సూర్య, సంజు మెరిస్తే వాంఖడేలో భారత్ అలవోకగా 200 పరుగులు చేయగలదు. అభిషేక్ శర్మ, తిలక్ వర్మతో పాటు ఆల్‌రౌండర్లు హార్దిక్ పాండ్య, శివం దూబె ఫామ్‌లో ఉన్నారు. రింకు సింగ్ తనదైన ఇన్నింగ్స్ ఆడేందుకు ఎదురు చూస్తున్నాడు. అర్షదీప్ సింగ్‌తో కలిసి హార్దిక్ పాండ్య, శివం దూబె పేస్ బాధ్యతలు పంచుకోనున్నారు. వరుణ్ చక్రవర్తి, రవి బిష్ణోయ్, అక్షర్ పటేల్ త్రయం ఇంగ్లాండ్‌ను మళ్లీ మాయ చేయాలని చూస్తున్నారు. అర్షదీప్ సింగ్ స్థానంలో మహ్మద్ షమి తుది జట్టులోకి వచ్చే అవకాశాలు ఉన్నాయి.

ఊరట కోసం

ఆఖరు మ్యాచ్ వరకు సిరీస్ ఫలితంపై ఉత్కంఠ ఉంటుందని అంచనా వేయగా.. ఇంగ్లాండ్ స్పిన్‌కు విలవిల్లాడింది. స్పిన్‌కు అనుకూలించే పిచ్‌లపై పేసర్లతో బరిలోకి దిగుతోంది. వాంఖడేలోనూ బట్లర్, మెక్‌కలమ్ ద్వయం అదే ప్రణాళిక అమలు చేయనున్నారు. పుణెలో శివం దూబె కంకషన్ సబ్‌స్టిట్యూట్‌పై ఇంగ్లాండ్ కెప్టెన్ అభ్యంతరాలు వ్యక్తం చేశాడు. వాంఖడేలో నెగ్గితే.. నైతిక విజయం తమదేనని ఇంగ్లాండ్ ఊరట చెందనుంది. దీంతో బట్లర్ సేన నేడు విజయమే లక్ష్యంగా బరిలోకి దిగుతోంది. ఫిల్ సాల్ట్, బెన్ డకెట్, జోశ్ బట్లర్, లివింగ్‌స్టోన్, హ్యారీ బ్రూక్‌లు ఫామ్‌లో ఉన్నప్పటికీ.. సమిష్టిగా ఏ మ్యాచ్‌లోనూ మెరవటం లేదు. ఇది ఇంగ్లాండ్‌కు ప్రతికూలంగా మారింది. ఆఖరు మ్యాచ్‌లోనైనా బ్యాటర్లు కలిసికట్టుగా రాణిస్తే ఇంగ్లీశ్ జట్టు గెలుపు కోసం పోరాడేందుకు వీలుంటుంది. జోఫ్రా ఆర్చర్, సకిబ్ మహమూద్, బ్రైడన్ కార్సె సహా జెమీ ఓవర్టన్‌లు పేస్ బాధ్యతలు చూసుకోనుండగా.. ఆదిల్ రషీద్‌పై స్పిన్ భారం పడింది.

తుది జట్లు (అంచనా) :

భారత్ : సంజు శాంసన్, అభిషేక్ శర్మ, తిలక్ వర్మ, సూర్యకుమార్ యాదవ్, రింకు సింగ్, హార్దిక్ పాండ్య, శివం దూబె, అక్షర్ పటేల్, రవి బిష్ణోయ్, వరుణ్ చక్రవర్తి, అర్షదీప్ సింగ్.

ఇంగ్లాండ్ : ఫిల్ సాల్ట్, బెన్ డకెట్, జోశ్ బట్లర్, హ్యారీ బ్రూక్, లివింగ్‌స్టోన్, జాకబ్ బెతెల్, బ్రైడన్ కార్సె, జెమీ ఓవర్టన్, జోఫ్రా ఆర్చర్, ఆదిల్ రషీద్, సకిబ్ మహమూద్.

హైదరాబాద్ లక్ష్యం 220

ఛేదనలో ప్రస్తుతం 23/1

నాగ్‌పూర్ : రంజీ ట్రోఫీ లీగ్ దశను విజయంతో ముగించేందుకు హైదరాబాద్ రంగం సిద్ధం చేసుకుంది. గ్రూప్-బిలో అగ్రజట్టు విదర్భను తొలి ఇన్నింగ్స్‌లో 190 పరుగులకు ఆలౌట్ చేయగా.. రెండో ఇన్నింగ్స్‌లో ఆ జట్టు 355 పరుగుల భారీ స్కోరు చేసింది. కరుణ్ నాయర్ (105) సెంచరీతో మెరవగా.. ఓపెనర్ అథర్వ (93), హర్ష్ దూబె (55) అర్థ సెంచరీలతో కదం తొక్కారు. మహ్మద్ సిరాజ్ (3/59), సివి మిలింద్ (2/41) రాణించటంతో 95.2 ఓవర్లలో విదర్భ ఆలౌట్ అయ్యింది. హైదరాబాద్‌కు 220 పరుగుల లక్ష్యాన్ని నిర్దేశించింది. ఛేదనలో ఓవర్లలో ఓ వికెట్ కోల్పోయి 23 పరుగులు చేసిన హైదరాబాద్.. విజయానికి మరో 197 పరుగుల దూరంలో నిలిచింది. హైదరాబాద్ తొలి ఇన్నింగ్స్‌లో 326 పరుగులు చేసిన సంగతి తెలిసిందే. విదర్భ, హైదరాబాద్ రంజీ మ్యాచ్‌లో నేడు ఆఖరు రోజు.

టైటిల్ ఊరిస్తోంది!



- భారత్, దక్షిణాఫ్రికా అమ్మాయిల అమీతుమీ
- ఐసీసీ మహిళల అండర్-19 టీ20 వరల్డ్‌కప్ ఫైనల్ నేడు

కౌలాలంపూర్ : టీమ్ ఇండియా అమ్మాయిలు వరుసగా రెండో ఐసీసీ టైటిల్‌పై కన్నేశారు. 2023లో తొలి అండర్-19 టీ20 వరల్డ్‌కప్ సాధించిన మన అమ్మాయిలు.. నేడు డిఫెండింగ్ చాంపియన్‌గా టైటిల్‌ను నిలుపుకునేందుకు రంగం సిద్ధం చేసుకున్నారు. అద్భుత విజయాలతో ఫైనల్‌కు చేరుకున్న భారత అండర్-19 అమ్మాయిలు నేడు టైటిల్ పోరులో ఫేవరేట్‌గా బరిలోకి దిగుతున్నారు. తెలుగమ్మాయి గొంగడి త్రిష, కమలిని సూపర్ ఫామ్‌లో ఉన్నారు. వైష్ణవి శర్మ, సిసోడియలు బంతితో దుమ్మురేపుతున్నారు. సఫారీ శిబిరంలో జెమ్మా, సిమోన, మెసోలు బాగా ఆడుతున్నారు. 2023 ఐసీసీ మెన్స్ టీ20 ప్రపంచకప్ ఫైనల్లో సఫారీలు భారత్‌కు టైటిల్ కోల్పోయారు. తాజా ఫైనల్లో భారత్‌పై నెగ్గి.. తీయని ప్రతీకారం తీర్చుకునేందుకు దక్షిణాఫ్రికా అమ్మాయిలు ఎదురు చూస్తున్నారు!. నేడు మధ్యాహ్నం 12 గంటలకు ఫైనల్ మ్యాచ్ ఆరంభం.

ఈ విజయం.. మాకో గుణపాఠం : దిల్‌రాజు



'బడ్జెట్ కాదు కథలే ఇంపార్టెంట్. మేము కూడా కథల్ని నమ్ముకుని సినిమాలను నిర్మించాం. అయితే మేము కూడా కాంబినేషన్స్ అని గత నాలుగు ఐదు ఏళ్ళుగా తడబడు తున్నాం. దర్శకుడు అనిల్ మళ్ళీ మాకు రూటు చూపించారు. 'సంక్రాంతికి వస్తున్నాం' సినిమా సెన్సేషనల్ హిట్. ఈ సక్సెస్‌తో తను మాకొక రహదారి వేసి ఇచ్చాడు. మా సంస్థ నుంచి అద్భుతమైన సినిమాలు రావడానికి ఇది మాకు ఒక బిగ్ ఎనర్జీ. ఈ సక్సెస్ కూడా మాకొక గుణపాఠం నేర్పించింది' అని నిర్మాత దిల్‌రాజు అన్నారు.

వెంకటేష్, అనిల్ రావిపూడి, శ్రీవెంకటేశ్వర క్రియేషన్స్ కాంబినేషన్‌లో రూపొందిన చిత్రం 'సంక్రాంతికి వస్తున్నాం'. దిల్ రాజు సమర్పణలో శిరీష్ ఈ చిత్రాన్ని నిర్మించారు. మీనాక్షి చౌదరి, ఐశ్వర్య రాజేష్ హీరోయిన్స్‌గా నటించారు. జనవరి 14న ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ చిత్రం అందరినీ అద్భుతంగా అలరించి, రికార్డ్ బ్రేకింగ్ హౌస్ ఫుల్ కలెక్షన్స్‌తో పొంగలికి బ్లాక్‌బస్టర్ విజయాన్ని అందుకుంది. అంతేకాకుండా ఇంకా సక్సెస్‌ఫుల్‌గా రన్ అవుతోంది. ఈ నేపథ్యంలో మేకర్స్ డిస్ట్రిబ్యూటర్స్ గ్రాటిట్యూడ్ మీట్ నిర్వహించారు.

ఊహించనివి రెండు జరిగాయి : అనిల్ రావిపూడి

'ప్రేక్షకులు లేకపోతే ఈ విజయాన్ని మేం ఊహించలేం. ఎర్లీ మార్నింగ్ షోస్‌కి ఫ్యామిలీస్‌తో కలిసి సినిమా చూశారంటే మామూలు విషయం కాదు. ఇలాంటి అద్భుతాలు చూస్తూ ఎంజాయ్ చేయడమే. నా కెరీర్‌లో ఇదొక మిరాకిల్. ఈ విజయాన్ని ఆస్వాదిస్తున్నాను. ఈ సినిమా సక్సెస్‌లో మేజర్ క్రెడిట్ వెంకటేష్‌కి దక్కుతుంది. మీనాక్షి చౌదరి, ఐశ్వర్య చాలా అద్భుతంగా పెర్ఫామ్ చేయడంతో పాటు ప్రమోషన్స్‌లో కూడా చాలా హెల్ప్ చేశారు. నిర్మాత హ్యాపీగా ఉండాలనే టార్గెట్ పెట్టుకుని సినిమాను తీస్తుంటాను. ఇప్పటివరకు ఎనిమిది సినిమాలు చేస్తే ఆరు సినిమాలు దిల్‌రాజుతో చేశాను. ఎస్‌వీసీ బ్యానర్ ఎన్నో గొప్ప సినిమాలు తీసిన బ్యానర్. ఆ బ్యానర్ కొన్ని జనరేషన్స్ వరకు ఉండాలి, ఉంటుంది. డిస్ట్రిబ్యూటర్స్ ఈవెంట్ చేయడం చాలా ఆనందంగా ఉంది. డిస్ట్రిబ్యూటర్స్‌కి వచ్చిన నెంబర్స్ అన్ని చాలా అద్భుతంగా ఉన్నాయి. ఈ సంవత్సరం సంక్రాంతి డిస్ట్రిబ్యూటర్స్‌కి మెమరబుల్ అయింది. ఈ సినిమా ద్వారా నేనెప్పుడూ వినలేను, చూడలేనేమో అనుకునేవి రెండు జరిగాయి. ఆరు రోజుల్లో 100 కోట్లు షేర్ కొట్టింది. రీజనల్ ఫిలింకి చూడలేనేమో అనుకున్న 300 కోట్ల గ్రాస్ నెంబర్ చూడబోతున్నాను. చాలా హ్యాపీగా ఉంది. నెక్స్ట్ చేయబోయే సినిమాలకు చాలా బాధ్యత పెరిగింది. నెక్స్ట్ ఎగ్జిబిటర్స్‌తో కూడా ఒక ఈవెంట్ చాలా గ్రాండ్‌గా నిర్వహించి, ఈ సినిమా సక్సెస్ షీల్డ్స్‌ని ఇవ్వాలని భావిస్తున్నాం'.

డిస్ట్రిబ్యూటర్లని తలెత్తుకునేలా చేసిన సినిమా : నిర్మాత శిరీష్

'ఇంత పెద్ద సక్సెస్ ఇచ్చిన అనిల్ రావిపూడికి థ్యాంక్స్. ఎప్పుడూ మాతోనే ఇలానే ఉండాలి. డిస్ట్రిబ్యూటర్స్‌ని హ్యాపీగా చేస్తూ సినిమాలు తీస్తూనే ఉండాలి. మా సంస్థ డిస్ట్రిబ్యూషన్ నుంచే మొదలైంది. ఒక 20 ఏళ్ల క్రితం డిస్ట్రిబ్యూటర్‌కి ఉన్న విలువ ఈరోజు లేదు ఇలాంటి సమయంలో డిస్ట్రిబ్యూటర్ తలెత్తుకునేలా చేసిన సినిమా 'సంక్రాంతికి వస్తున్నాం'. నిజాయితీగా ఈ సినిమా ఇంత చేసింది అని తలెత్తుకుని చెప్తున్న సభ ఇది. మాతోపాటు జర్నీ చేస్తున్న మా డిస్ట్రిబ్యూటర్స్ అందరికీ కృతజ్ఞతలు'.

పాన్ ఇండియా రికార్డులను బ్రేక్ చేసిన లోకల్ సినిమా

'పాన్ ఇండియా సినిమాలే కాదు.. లోకల్ సినిమాలూ రికార్డులను బ్రేక్ చేస్తాయని ఈ సినిమా నిరూపించింది. ఒక్కమాటలో చెప్పాలంటే పాన్ ఇండియా రికార్డులను బ్రేక్ చేసిన లోకల్ సినిమా 'సంక్రాంతికి వస్తున్నాం' అని పంపిణీదారులు సాయి కృష్ణ, రాజేష్ దండా, హరి, శోభన్, ఎల్విఆర్ అన్నారు.

నవచిత్రం

భిన్న కాన్సెప్ట్‌తో 'అసుర సంహారం'



క్రైమ్, సస్పెన్స్, థ్రిల్లర్ చిత్రాలకు ఎప్పుడూ డిమాండ్ ఉంటుంది. ప్రస్తుతం డిఫరెంట్ కాన్సెప్ట్, కంటెంట్ ఓరియెంటెడ్ చిత్రాలను చూసేందుకు ప్రేక్షకులు మరింత ఆసక్తి చూపిస్తున్నారు. వీటి కోవలోనే 'అసుర సంహారం' చిత్రం రూపొందుతోంది. 750 చిత్రాలకు పైగా నటించి, మెప్పించిన తనికెళ్ల భరణి ప్రధాన పాత్రధారిగా ఇందులో కనిపించబోతున్నారు.

ఈ మూవీని శ్రీ సాయి ప్రవర్తిక బోయళ్ళ సమర్పణలో శ్రీ సాయి తేజో సెల్యూలాయిడ్స్ బ్యానర్ పై సాయి శ్రీమంత్, శబరిష్ బోయెళ్ళ నిర్మించనున్నారు. ఈ మూవీకి కథ, స్క్రీన్ ప్లే, మాటలు, దర్శకత్వం ఇలా అన్నింటిని కిషోర్ శ్రీకృష్ణ హ్యాండిల్ చేయనున్నారు.

ఈ మూవీలో తనికెళ్ల భరణి విలేజ్ డిటెక్టివ్‌గా ఓ విభిన్నమైన పాత్రలో నటిస్తుండగా, మిధున ప్రియ కీలక పాత్రని పోషిస్తున్నారు.

విలేజ్ క్రైమ్ డ్రామాగా రూపొందుతున్న ఈ చిత్రానికి సంబంధించిన షూటింగ్ త్వరలోనే ప్రారంభం కానుంది. ప్రస్తుతం ప్రీ ప్రొడక్షన్ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. 'ఓ డిఫరెంట్ చిత్రాన్ని ప్రేక్షకులకు అందించాలనే సంకల్పంతో ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నాం. తనికెళ్ళభరణిని ఇందులో చాలా కొత్తగా చూడబోతున్నారు. ఈ సినిమా కోసం ఆయన మాకెంతో సహకారాన్ని అందిస్తున్నారు. త్వరలోనే చిత్రానికి సంబంధించిన మరిన్ని వివరాలు తెలియజేస్తాం' అని చెప్పారు. ఈ చిత్రానికి నిర్మాత : సాయి శ్రీమంత్, శబరిష్ బోయెళ్ళ, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ : మిధున ప్రియ, కెమెరామెన్:బాలు ఏబీసీడీ, సంగీతం : కరీం అబ్దుల్, ఆర్ట్ : దశరథ్, పాటలు : ఎస్ ప్రవీణ్ కుమార్, ఫైట్స్ : భరత్ కాళహస్తి, ఎడిటర్ : నరేంద్ర కుమార్, కథ, స్క్రీన్ ప్లే, మాటలు, దర్శకత్వం : కిషోర్ శ్రీకృష్ణ.

అంతకు మించి..




డ్యాన్స్ లవర్స్‌ను మెస్మరైజ్ చేసిన 'డ్యాన్స్ ఐకాన్ సీజన్1'కు కొనసాగింపుగా 'డ్యాన్స్ ఐకాన్ సీజన్ 2'- వైల్డ్ ఫైర్' ఈనెల14వ తేదీ నుంచి ఆహా ఓటీటీలో ప్రీమియర్‌కు రెడీ అవుతోంది.

ఈ షోకు ఓంకార్, హీరోయిన్ ఫరియా అబ్దుల్లా, శేఖర్ మాస్టర్ హోస్ట్‌లుగా వ్యవహరిస్తున్నారు.

'డ్యాన్స్ ఐకాన్ 2- వైల్డ్ ఫైర్' కార్యక్రమంలో దేశవ్యాప్తంగా కంటెస్టెంట్స్ పాల్గొంటున్నారు. హిప్ హాప్, క్లాసికల్, కాంటెంపరరీ స్టైల్స్‌లో డ్యాన్స్ పర్‌ఫార్మెన్స్ ఆకట్టుకోనున్నాయి.

ఈ నేపథ్యంలో 'డ్యాన్స్ ఐకాన్ 2 వైల్డ్ ఫైర్' గురించి ఓంకార్ మాట్లాడుతూ,'ఈ షో మీకు మరింత ఎంటర్‌టైన్‌మెంట్ ఇస్తుంది. ఇందులో ఐదుగురు కంటెస్టెంట్స్ మిమ్మల్ని సర్‌ప్రైజ్ చేస్తారు. పంచభూతాల్లాంటి వారి పర్‌ఫార్మెన్స్ మిమ్మల్ని మెస్మరైజ్ చేస్తుంది. ముఖ్యంగా ఇద్దరు పిల్లల పర్‌ఫార్మెన్స్ టాక్ ఆఫ్ ది టౌన్ అవుతుంది. ఇలాంటి షో చేసే అవకాశం ఇచ్చిన ఆహాకు థ్యాంక్స్' అని తెలిపారు. "డ్యాన్స్ ఐకాన్ సీజన్ 1' టైమ్‌లో కూడా నన్ను హోస్ట్‌గా అడిగారు. అప్పుడు కొన్ని ప్రాజెక్ట్స్ వల్ల చేయలేకపోయాను. ఇప్పుడు దీనికి హోస్ట్‌గా చేస్తుండటం సంతోషంగా ఉంది. ఓంకార్, శేఖర్ మాస్టర్‌తో కలిసి పని చేస్తుండటం ఆనందంగా ఉంది. ప్రతి ఎపిసోడ్ అదిరిపోయే ట్విస్టులతో ఆకట్టుకుంటుంది' అని నాయిక ఫరియా అబ్దుల్లా చెప్పారు. హోస్ట్ శేఖర్ మాస్టర్ మాట్లాడుతూ, "డ్యాన్స్ ఐకాన్ సీజన్ 1'ను పెద్ద సక్సెస్ చేశారు. ఇప్పుడు 'డ్యాన్స్ ఐకాన్ 2 - వైల్డ్ ఫైర్' మీ ముందుకు వస్తోంది. ఈ షోలో తీసుకున్న పంచభూతాల కాన్సెప్ట్ పేరుకు తగినట్లే ఐదుగురు కంటెస్టెంట్స్ పర్ ఫార్మెన్స్ అద్భుతంగా సెట్ అయ్యింది. ఆహాలో ఈ నెల 14 తేదీ రాత్రి 7 గంటల నుంచి అదిరిపోయే పర్‌ఫార్మెన్స్‌ల కోసం చూడండి' అని అన్నారు. మెంటార్ యష్ మాస్టర్ మాట్లాడుతూ, 'ఈ షోను సరికొత్తగా డిజైన్ చేశారు. ప్రతి ఒక్క ఆడియెన్‌ను ఆకట్టుకుంటుంది. ఆహాను సబ్‌స్క్రైబ్ చేసుకోని వారు వెంటనే చేసుకుని మా షోను చూడండి. ఈనెల 14 నుంచి మిమ్మల్ని ఈ షో ఎంటర్‌టైన్ చేయబోతోంది. ఇలాంటి షోలో నేను మెంటార్‌గా ఉండటం ఆనందంగా ఉంది' అని అన్నారు.

'సూర్యాపేట్ జంక్షన్'లో ఏం జరిగింది?



ఈశ్వర్, నైనా సర్వర్

'కొత్తగా మా ప్రయాణం' చిత్రంలో హీరోగా నటించిన ఈశ్వర్, నైనా సర్వర్ జంటగా నటించిన మూవీ 'సూర్యాపేట్ జంక్షన్'.

యోగాలక్ష్మి ఆర్ట్ క్రియేషన్స్ బ్యానర్‌పై అనీల్ కుమార్ కాట్రగడ్డ, ఎన్.శ్రీనివాసరావు నిర్మించిన ఈ చిత్రానికి రాజేష్ నాదెండ్ల దర్శకత్వం వహించారు.

ఈశ్వర్, నైనా సర్వర్, అభిమన్యు సింగ్ ప్రధాన పాత్రల్లో నటించిన ఈ సినిమా ట్రైలర్ లాంచ్ ఈవెంట్ ప్రసాద్‌ల్యాబ్‌లో ఘనంగా జరిగింది.

ఈ సందర్భంగా హీరో ఈశ్వర్ మాట్లాడుతూ,'ఈ సినిమాకు కథ నేనే రాశాను. సూర్యాపేట పరిసరాల్లో జరిగే కథ. గవర్నమెంట్ నుంచి ఉచితాలు తీసుకోవడం వల్ల ముఖ్యంగా మధ్యతరగతి ప్రజలు ఎలాంటి సమస్యల్లో ఇరుక్కుంటున్నారో తెలిపే సబ్జెక్టు ఇది. మంచి కథ ఉంటే తెలుగు ప్రేక్షకులు అదరిస్తారు, హిట్టు చేస్తారని ఎన్నో సార్లు రుజువైంది. అందుకే ఈ సినిమా చేశాం. సినిమాలో యాక్షన్ సీన్స్ కూడా సహజంగానే ఉంటాయి. 4 పాటలు కూడా ఉన్నాయి. డైరెక్టర్ రాజేశ్ ఈ కథను చాలా బాగా తెరకెక్కించారు. మీరందరూ అదరిస్తారని ఆశిస్తున్నాను' అని అన్నారు.

'ఈ సినిమాలో నేను జ్యోతి పాత్రలో నటించాను. యూత్‌కు బాగా నచ్చే సబ్జెక్ట్ ఇది. నాకు ఈ అవకాశం ఇచ్చిన నిర్మాతలకు కృతజ్ఞతలు' అని హీరోయిన్ నైనా చెప్పారు. ప్రొడ్యూసర్ అనిల్ కుమార్ కాట్రగడ్డ మాట్లాడుతూ,'మా హీరో ఈశ్వర్ నన్ను నమ్మి ఈ అవకాశం ఇచ్చినందుకు థ్యాంక్స్. ఆయన కథకి పూర్తి న్యాయం చేశారు. కన్నడ, మలయాళం చిత్రాలలో హీరోయిన్‌గా నటించిన నైనా సర్వర్‌కి ఇది తెలుగులో మొదటి సినిమా. అయినప్పటికీ చాలా చక్కగా నటించింది. గబ్బర్ సింగ్ ఫేమ్ అభిమన్యు సింగ్ పోషించిన విలన్ రోల్ ఈ సినిమాకు కీలకం. ఇంకా చమ్మక్ చంద్ర, భాషా, లక్ష్మణ్ సంజయ్ (బలగం ఫేమ్) హరీష్ చాలా మంది ఈ సినిమాలో నటించారు. రోషన్ సాలూరి, గౌర హరి అద్భుతమైన మ్యూజిక్ ఇచ్చారు. ఇందులో ఉన్న మూడు పాటలు, ఒక ఐటమ్ సాంగ్ ప్రేక్షకులను ఖచ్చితంగా అలరిస్తాయి. ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ వర్క్ శరవేగంగా జరుగుతుంది' అని చెప్పారు.

తెలుగులోనూ విశేష స్పందన



ఆకాష్ మురళి, అదితి శంకర్(డైరెక్టర్ శంకర్ కుమార్తె) జంటగా 'పంజా'ఫేం విష్ణు వర్ధన్ తెరకెక్కించిన రొమాంటిక్ యాక్షన్ థ్రిల్లర్ 'ప్రేమిస్తావా'.

ఈ చిత్రం సంక్రాంతి కానుకగా తమిళంలో 'నేసిప్పాయా' పేరుతో విడుదలై బ్లాక్ బస్టర్ టాక్ సొంతం చేసుకుంది. మైత్రీ మూవీ డిస్ట్రిబ్యూటర్స్ 'ప్రేమిస్తావా' అనే టైటిల్‌తో జనవరి 31న తెలుగు రాష్ట్రాల్లో విడుదల చేశారు. తెలుగులో సైతం ఈ సినిమా అందరినీ అలరించి సూపర్ హిట్ అందుకుని, సక్సెస్ ఫుల్‌గా రన్ అవుతోంది.

ఈ సందర్భంగా నిర్వహించిన సక్సెస్‌మీట్‌లో హీరో ఆకాష్ మురళి మాట్లాడుతూ,' తెలుగు ప్రేక్షకులకు ధన్యవాదాలు. నన్ను తెలుగు ఇండస్ట్రీలోకి ఎంతో ప్రేమతో వెల్‌కమ్ చేయడం ఆనందంగా ఉంది. చాలా మంది ప్రేక్షకులు ఇది నా డెబ్యు సినిమాలా అనిపించడం లేదని చెప్పడం గొప్ప కాంప్లిమెంట్‌గా భావిస్తున్నాను. సినిమాకి మంచి స్పందన లభిస్తోంది. ఇంత ప్రేమని అందించిన ప్రేక్షకులకు థ్యాంక్స్. ఇందులో లవ్ స్టోరీ అందరూ రిలేట్ చేసుకునేలా ఉందనే ప్రశంసలు వస్తున్నాయి' అని తెలిపారు.

'తెలుగులోనూ ఈ సినిమా చాలా అద్భుతంగా రీచ్ అయ్యింది. స్క్రీన్స్ పెరుగుతున్నాయని మైత్రీ వారు చెప్పడం చాలా ఆనందంగా అనిపించింది' అని డైరెక్టర్ విష్ణు వర్ధన్ చెప్పారు. నిర్మాత స్నేహ మాట్లాడుతూ, సినిమాకి చాలా అద్భుతమైన రెస్పాన్స్ వచ్చింది. మంచి రివ్యూలు వచ్చాయి. తమిళంతోపాటు తెలుగులోనూ ఈ సినిమా మంచి ఆదరణ పొందడం చాలా ఆనందంగా ఉంది' అని అన్నారు.

ఓపెన్ జిమ్‌ను ప్రారంభించిన కార్పొరేటర్



నవతెలంగాణ - హస్తినాపురం

ఆరోగ్యంగా ఉండేందుకు ఓపెన్ జిమ్‌లు ఎంతో ఉపయోగపడతాయని హస్తినాపురం కార్పొరేటర్ బానోత్ సుజాత నాయక్ అన్నారు. డివిజన్ పరిధిలోని డిఆర్‌డిఎల్ కాలనీలో రూ.10లక్షల 50వేలతో ఏర్పాటు చేసిన ఓపెన్ జిమ్‌ను కాలనీ సంక్షేమ సంఘం సభ్యులతో కలిసి శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితుల్లో ప్రతి ఒక్కరూ ప్రతిరోజు ఒక గంట సేపు వ్యాయామం చేయాలని, అందులో భాగంగా జిమ్‌లు ఎంతో ఉపయోగపడతాయన్నారు. ఈ కార్యక్రమంలో సంక్షేమ సంఘం అధ్యక్షుడు రాంప్రసాద్, రాజేంద్రప్రసాద్, కరుణాకర్ రెడ్డి, గోపిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, శేఖర్ రెడ్డి, బ్రహ్మారెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, మమతా మల్లేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

టీఈజీఏ ఆధ్వర్యంలో డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణ



నవతెలంగాణ - చంపాపేట్

తెలంగాణ ఎంప్లాయిస్ గెజిటెడ్ అసోసియేషన్ (టీఈజీఏ) 12వ వార్షిక డైరీ, క్యాలెండర్‌ను ప్రజా దర్బార్, ప్రజా భవన్ వేదికగా మంత్రి సీతక్క చేతుల మీదుగా విడుదల చేయడం చాలా సంతోషంగా ఉందని ప్రెసిడెంట్ రామచందర్, జనరల్ సెక్రటరీ సురేష్ నాయక్, ప్రత్యేక ప్రొఫెసర్ శంకర్ నాయక్ అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బంజారా ఉద్యోగులకు సంబంధించిన సమస్యలను పరిష్కరించడానికి తెగ ఎప్పుడు కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమాన్ని నిర్వహించడానికి వివిధ జిల్లాల అధ్యక్షులు, కార్యదర్శులు, కార్యనిర్వాహక బృందం పాలుపంచుకోవడం చాలా గొప్ప విషయమన్నారు.

ల్యాండ్ పూలింగ్‌కు ఫుల్.. నిరుపేదలకు నిల్..

సీపీఐ(ఎం) రంగారెడ్డి జిల్లా కార్యదర్శి పగడాల యాదయ్య



నవతెలంగాణ - దిల్‌సుఖ్ నగర్

ల్యాండ్ పూలింగ్‌కు ఫుల్ భూములు..నిరుపేదలకు నిల్ భూములు ఇదే రేవంత్ రెడ్డి ప్రభుత్వ విధానమని రంగారెడ్డి జిల్లా సీపీఐ(ఎం) కార్యదర్శి పగడాల యాదయ్య ఆరోపించారు. రంగారెడ్డి జిల్లా సీపీఐ(ఎం) కార్యదర్శి వర్గ సమావేశాన్ని శనివారం దిల్‌సుఖ్‌నగర్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుపేదలకు నివాస స్థలాలు ఇవ్వడానికి ప్రభుత్వం వద్ద భూములు లేవని బుకాయిస్తుందని ఆరోపించారు. ల్యాండ్ పూలింగ్‌కు ఫుల్‌గా భూములు ఏ విధంగా కేటాయిస్తున్నారని ప్రశ్నించారు. రాష్ట్ర వ్యాప్తంగా ఇందిరమ్మ ఇళ్ల కోసం పేదలు ఎనభై లక్షల మంది దరఖాస్తు చేసుకున్నారని వివరించారు. ప్రభుత్వ అధికారులు మాత్రం నలభై లక్షల మంది వివరాలను మాత్రమే రికార్డు చేసిందని ఆరోపించారు. చివరకు ఇరవై లక్షల మందికి మాత్రమే ఇందిరమ్మ ఇళ్లు ఇస్తామని తెలంగాణ ప్రభుత్వం చెప్పడం గమనించాల్సిన విషయం అన్నారు. ఏడాదికి రెండున్నర లక్షల ఇళ్లు మాత్రమే ఇస్తామని సంబంధిత మంత్రి పేర్కొన్న నేపథ్యంలో నాలుగు ఏళ్లలో ఇరవై లక్షల ఇళ్లు ఏ విధంగా పూర్తి చేస్తారో ప్రభుత్వం స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు.

తీవ్రంగా నష్టపోతున్న రైతులు..

అవుటర్ రింగ్ రోడ్డు కొంగర కలాన్ నుంచి ఆకు తోటపల్లి వరకు గ్రీన్ ఫీల్డ్ రోడ్ పేరుతో సుమారు 41 కిలో మీటర్ల మేర ప్రభుత్వం రోడ్డు నిర్మిస్తుందని వెల్లడించారు. ఈ రోడ్డు నిర్మాణం కారణంగా సుమారు 4 వేల 7 వందల మంది రైతులు ఒక వెయ్యి ఇరవై ఏడు ఎకరాల భూమిని కోల్పోతున్నారని పేర్కొన్నారు. ఈ ప్రాంతంలో బహిరంగ మార్కెట్లో ఒక ఎకరం రెండు కోట్ల నుంచి ఐదు కోట్ల వరకు ధర ఉందన్నారు. రైతులకు ఒక ఎకరానికి కేవలం ఇరవై ఐదు లక్షల రూపాయలు మాత్రమే చెల్లిస్తామని చెప్పడం ద్వారా రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని అభిప్రాయపడ్డారు. ఫార్మాసిటీలో భూములు కోల్పోయిన రైతులకు కూడా న్యాయం జరగడం లేదని, సీపీఐ(ఎం) జిల్లా శాఖ అధ్వర్యంలో పోరాటం తీవ్రం చేస్తామని హెచ్చరించారు. ఫార్మాసిటీలో ఏడు వేల మంది రైతులు 11 వేల 7 వందల ఎకరాల భూమిని కోల్పోయారని వివరించారు. భూములు కోల్పోయిన రైతులకు ఒక ఎకరానికి ఒక గుంట భూమిని హెచ్ ఎండీఏ ద్వారా అభివృద్ధి చేసి ఇస్తామని నేటికీ పొజిషన్ ఇవ్వలేదని తెలిపారు. రామోజీ ఫిల్మ్ సిటీ భూములుపై కూడా త్వరలో కార్యాచరణ తీసుకుంటామని స్పష్టం చేశారు.

ఒక్క ఏడాదికే రూ.లక్ష 37వేల కోట్ల అప్పు..

ఎన్నికలకు ముందు బీఆర్ఎస్ ఏడున్నర లక్షల కోట్ల రూపాయల అప్పు చేసిందని ఆరోపించిన రేవంత్ రెడ్డి.. నేడు ఒక్క ఏడాదికే ఒక లక్ష 37 వేల కోట్ల రూపాయల అప్పు చేశాడని ఆరోపించారు. రాష్ట్రానికి ఒక నెలకు 18 వేల కోట్ల రూపాయల ఆదాయం వస్తుందని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన సంక్షేమ పథకాలకు ఒక నెలకు 30 వేల కోట్ల రూపాయలు అవసరం ఉందని పేర్కొన్నారు. ఇప్పుడు వస్తున్న 18 వేల కోట్ల రూపాయలను ప్రభుత్వ ఉద్యోగాల జీతభత్యాలకు ఆరు వేల ఐదు వందల కోట్లు, మరో ఆరు వేల ఐదు వందల కోట్లు రూపాయలు వడ్డీలు, ఐదు వేల ఐదు వందల కోట్లు సంక్షేమ పథకాలకు ఇస్తున్న విషయాన్ని స్వయంగా సీఎం చెబుతున్న విషయాన్ని ఈ సందర్భంగా గుర్తుచేశారు. ప్రభుత్వం కనీస వేతనాన్ని అమలు చేసి అవుట్ సోర్సింగ్, కాంటాక్ట్ ఉద్యోగులను పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. అదే విధంగా ఫీజు రీయింబర్స్మెంట్ కూడా ప్రభుత్వం విడుదల చేయాలని కోరారు. ఈ సమావేశంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు చంద్రమౌళి, డి. రాంచందర్, ఇ. నర్సింహా, డి. జగదీష్, కె. భాస్కర్, కె. జగన్ పాల్గొన్నారు.

సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించాలి

రాచకొండ సీపీ సుధీర్ బాబు

రాచకొండ ఐటి సెల్, ఎస్ఓటీ, ఉప్పల్ పోలీస్ స్టేషన్ కార్యాలయాలను సందర్శించిన కమిషనర్



నవతెలంగాణ-సిటీబ్యూరో

రాచకొండ కమిషనరేట్ పరిధిలో శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా వివిధ పోలీసు విభాగాల అధికారులు, సిబ్బంది పనితీరు, సామాన్య ప్రజలకు అందిస్తున్న సేవలను సమీక్షించడానికి కమిషనర్ సుధీర్ బాబు శనివారం ఎల్‌బీనగర్‌లోని రాచకొండ ఐటి సెల్, ఎస్ఓటీ కార్యాలయాలతోపాటు ఉప్పల్ పోలీస్ స్టేషన్ సందర్శించారు. ఈ సందర్భంగా ఐటి సెల్ కార్యాలయ సిబ్బందితో మాట్లాడి, రాచకొండ పరిధిలో శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా పలు కేసుల దర్యాప్తులో సాంకేతిక ఆధారాలను అందించడంతో పాటు, పెట్రోలింగ్, బ్లూ కోల్ట్స్, 100 డయల్ వంటి అత్యవసర సేవల అమలులో ఐటి సెల్ పోషిస్తున్న పాత్రను అభినందించారు. ఐటి సెల్ కార్యాలయంలోని సోషల్ మీడియా, ఇతర విభాగాల స్టాఫ్ పనితీరు సమీక్షించారు. సీసీటీవీల అవసరాన్ని ప్రజల్లో మరింతగా ప్రచారం చేయాలని, వాటి నిర్వహణను మరింత పటిష్ఠం చేయాలని సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో బాధితుల వద్దకు పోలీసులు మరింత త్వరగా చేరుకునేలా సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించాలని, నూతన విధానాలను రూపొందించాలని సూచించారు. ఎస్ఓటీ కార్యాలయాన్ని సందర్శించి సిబ్బందితో మాట్లాడారు. రాచకొండ పరిధిలో డ్రగ్స్ సరఫరా చేసే ముఠాలను, అంతర్రాష్ట్ర సైబర్ క్రైమ్ ముఠాలను ఉక్కుపాదంతో అణచివేయాలని సూచించారు. ఇతర దేశాల నుండి వచ్చిన శరణార్థులు మరియు ఇతర రాష్ట్రాల నుంచి పని కోసం భారీగా హైదరాబాద్ నగరానికి వస్తున్న వివిధ కార్మికులు ఎటువంటి నేరాలకు పాల్పడకుండా ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. ఉప్పల్ పోలీస్ స్టేషన్ సందర్శించిన సీపీ స్టేషన్ లోని రికార్డులను పరిశీలించడంతో పాటు రిసెప్షన్, పెట్రోలింగ్ స్టాఫ్ వంటి పలు విభాగాల పనితీరు, సీసీటీవీల నిర్వహణ వంటి అంశాలను సమీక్షించారు. సమస్యాత్మక ప్రాంతాల సిబ్బంది ఎల్లవేళలా అప్రమత్తంగా ఉండాలని అధికారులను ఆదేశించారు. పోలీస్ స్టేషన్ పరిధిలో శాంతి భద్రతల పరిరక్షణకు తీసుకుంటున్న చర్యలను అడిగి తెలుసుకున్నారు. మహిళా భద్రతకు అధిక ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓటీ అదనపు డీసీపీ షాకీర్ హుస్సేన్, ఏసిపి ఐటి సెల్ నరేందర్ గౌడ్, ఇన్‌స్పెక్టర్ ఎలక్షన్ రెడ్డి మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలని వినతి

నవతెలంగాణ-చంపాపేట్

సమస్యలను పరిష్కరించాలని సీపీఐ(ఎం) పార్టీ నాయకులు కోరారు. ఈ మేరకు శనివారం సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీని ఆర్టీసీ క్రాస్ రోడ్‌లోని ఎంబి భవన్‌లో మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ యాకుత్‌పురా జోన్ గౌలిపుర కాబేళ స్లాటర్ హౌసును ఓపెన్ చేయాలని కోరారు. గత 20 సంవత్సరాలుగా గౌలిపుర కబేలా స్థలంపై కొంతమంది ప్రైవేటు వ్యక్తులు రెవిన్యూ, మున్సిపల్ అధికారులకు తప్పుడు సమాచారం ఇచ్చి ఆక్రమించుకున్న ఆ భూమిని వెంటనే ప్రజల అవసరాల కోసం ఉపయోగించాలని కోరారు. గతంలో ఈ విషయంపై అనేక సందర్భాలలో జీహెచ్ఎంసీ హెడ్ ఆఫీస్ ఎదుట ధర్నా, కలెక్టర్‌ను, ఆర్డీవోను కూడా కలవడం జరిగిందని గుర్తుచేశారు. అంతేకాదు ఈ సమస్యపై ఈ మధ్యకాలంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన హైడ్రా అధికారులను కూడా ఫిర్యాదు చేసినట్టు పేర్కొన్నారు. హైడ్రా అధికారులు వచ్చి ఆ స్థలాన్ని పరిశీలించి 10 రోజులు అవుతున్నా ఇప్పటి వరకూ ఎలాంటి చర్యలు తీసుకోలేదని ఆరోపించారు. ఈ సమస్య పరిష్కారం కాకపోతే సీపీఐ(ఎం) పార్టీ



ప్రజల పక్షాన రాజీలేని పోరాటం చేస్తుందని జాన్‌వెస్లీ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) యాకుత్‌పురా మలక్‌పేట్ జోన్ కార్యదర్శి ఎం, బాల నాయక్, కమిటీ సభ్యులు ఎం. శరవన్ కుమార్, ఆర్య కటిక సంఘం కార్యదర్శి రమేష్, శివకుమార్, గోవింద్, కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలకు కంప్యూటర్స్ అందజేత



నవతెలంగాణ-హయత్‌నగర్

నియోజకవర్గ పరిధిలో ఉన్న మన్సూరాబాద్ డివిజన్‌లోని ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, మండల పరిషత్ ప్రైమరీ స్కూళ్లకు ఐడీబీఐ బ్యాంక్ నిర్వాహకులు రూ.1.75 లక్షలతో మూడు కంప్యూటర్లు, ప్రింటర్స్, టేబుల్స్‌ను శనివారం పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్యామ్ సుందర్ రెడ్డి, కవిత రెడ్డిలకు అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జీహెచ్ఎంసీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్, కార్పొరేటర్ కొప్పుల నర్సింహా రెడ్డి, ఎల్బీనగర్ ఐడీబీఐ బ్యాంక్ మేనేజర్, డీజీఎం తను మైకేల్‌లు హాజరయ్యారు. ఈ సందర్భంగా బ్యాంకు మేనేజర్ మాట్లాడుతూ పేద విద్యార్థుల భవిషత్ కోసం కంప్యూటర్లను అందజేసినట్టు పేర్కొన్నారు. ఈ పరికరాలతో మరింత ఉన్నతమైన విద్యతో పాటు, సాంకేతికతను నేర్చుకొని అన్ని రంగాల్లోనూ విద్యార్థులు ముందుండాలని సూచించారు. కార్పొరేటర్ మాట్లాడుతూ ఎల్బీనగర్ నియోజకవర్గంలోని ప్రత్యేకంగా తాను చదువుకున్న మా మన్సూరాబాద్ డివిజన్ ప్రభుత్వ పాఠశాలను ఎన్నుకొని ఐడీబీఐ బ్యాంక్ నిర్వాహకులు సీఎస్ఆర్ ఫండ్స్ నుండి విద్యార్థులకు ఉన్నతమైన సాంకేతికత విద్యను నేర్చుకునేందుకు కంప్యూటర్స్, ప్రింటర్స్ ఇతర పరికరాలను అందజేయడం చాలా సంతోషంగా ఉందన్నారు. ప్రస్తుతం ప్రైవేట్ పాఠశాలల కన్నా ప్రభుత్వ పాఠశాలలకు ఎంతో డిమాండ్ ఉందన్నారు. కరోనా విపత్తు వచ్చినప్పటి నుండి పేద ప్రజలు తమ పిల్లలను ప్రైవేట్ పాఠశాలలో అధిక ఫీజుల వలన చదివించలేక ప్రభుత్వ పాఠశాలలకు పంపించడంతో ప్రస్తుతం అడ్మిషన్లు ఖాళీగా లేవని అన్నారు. స్వయంగా తానే ఓ విద్యార్థిని స్కూల్లో చేర్చడానికి ప్రధానోపాధ్యాయులకు అభ్యర్థన చేశానని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో బ్యాంక్ సిబ్బంది రీజనల్ ఆఫీసర్ హరికృష్ణ, ఏ జీ ఎం మాధవి, సుధీర్, పాఠశాల హై స్కూల్ ఇంచార్జి రామలింగం, అసిస్టెంట్ సిద్దు, స్కూల్ ఉపాధ్యాయులు, బీజేపీ డివిజన్ అధ్యక్షులు హరీష్ రెడ్డి, యాంజల్ జగన్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర బడ్జెట్-2025 పేదల వ్యతిరేక బడ్జెట్'

నవతెలంగాణ - చంపాపేట్

సీఐటీయూ హైదరాబాద్ సౌత్ కమిటీ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 2025 ఆర్థిక సంవత్సర బడ్జెట్‌ను వ్యతిరేకిస్తూ ఐఎస్‌సదన్ సంతోష్ నగర్ చౌరస్తా



వద్ద శనివారం నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి ఎం. శ్రవణ్ కుమార్, సీఐటీయూ సీనియర్ నాయకులు బాల్నాయక్, ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర నాయకులు రాములు మాట్లాడుతూ దేశ అభివృద్ధిని బలహీనపరిచే విధంగా బడ్జెట్ ప్రవేశపెట్టడం సరైనది కాదన్నారు. ఈ బడ్జెట్లో ఎరువులు, విత్తనాలు, పురుగుల మందులపై సబ్సిడీలో భారీగా కోతలు విధించారన్నారు. 60 వేల కోట్ల కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థల వాటాల విక్రయం ద్వారా ఆదాయం సమర్పించుకోవడం ప్రభుత్వ రంగాన్ని ధ్వంసం చేయడమే అని అన్నారు. కార్పొరేట్ కంపెనీలు పెట్టుబడిదారులకు రూ. రెండు లక్షల 14 వేల కోట్ల బకాయిలను మాఫీ చేసి ప్రభుత్వ రంగం బ్యాంకులను బలహీనపరుస్తున్నది మండిపడ్డారు. ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని బీహార్‌కు వరాలు.. తెలంగాణకు మొండి చేయి చూపెట్టిన పరిస్థితి ఈ బడ్జెట్లో తేటతెల్లమవుతుందన్నారు. తెలంగాణ అభివృద్ధికి కేంద్ర బడ్జెట్లో వాటా పెంచాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్లను వెంటనే రద్దు చేయాలని, పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కనీస వేతనం 26వేల రూపాయలు పెంచి, కార్మికులకు న్యాయం చేయాలని కోరారు. ఎం. మీనా అధ్యక్షతన జరిగిన నిరసనలో సీఐటీయూ జిల్లా నాయకులు వి. రామ్ కుమార్ నాయక్, కే. జంగయ్య, ఎస్. కిషన్, వీరన్న, మీసాల లక్ష్మమ్మ, కృష్ణ నాయక్, స్వరూప, కార్యకర్తలు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-హస్తినాపురం

కేంద్ర బడ్జెట్ పేదల వ్యతిరేక బడ్జెట్ అని హస్తినాపురం డివిజన్ పరిధి లోని సాగర్ రింగ్ రోడ్డులో సీపీఐ(ఎం) పార్టీ నాయకుల ఆధ్వర్యంలో శనివారం నిరసన వ్యక్తం చేశారు. తర్వాత కేంద్రం దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి పగడాల యాదయ్య మాట్లాడుతూ కేంద్ర బీజేపీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన- 2025 బడ్జెట్..పేదల, మధ్యతరగతి వారికి వ్యతిరేకమైన బడ్జెట్ అని అన్నారు. కార్పొరేట్ శక్తులకు లాభాలు చేకూర్చే విధంగా బడ్జెట్ ఉందన్నారు. అంతేకాదు నిరుద్యోగుల సమస్యను పరిష్కరించే విధంగా, ధరలు నియంత్రించే విధంగా ఈ బడ్జెట్ లేదన్నారు. దీనితోపాటు ఉపాధి హామీకి నిధులు పెద్దగా పెంచలేదన్నారు. రైతులకు ఉపయోగపడే కనీస మద్దతు ఊసే లేదన్నారు. దళితులు, గిరిజనులు, ఆదివాసులకు రక్షణ లేని బడ్జెట్‌గా ఉందన్నారు. ముఖ్యంగా సంపద సృష్టికి మూలమైన సంఘటిత, అసంఘటిత రంగ కార్మికులకు రక్షణ లేని బడ్జెట్‌గా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ బడ్జెట్లో 15 లక్షల 68 వేల 936 కోట్ల లోటుతో ఉందని, ఈ లోటు పూడ్చేందుకు ప్రజలపైన భారాలు మోపి పెద్దలకు దోచిపెట్టడానికి సిద్ధమయిందని ఆరోపించారు. విద్యా వైద్యానికి నిధులు ఆశాజనకంగా లేవు కావున బడ్జెట్ను సవరించి ప్రజలకు ఉపయోగకరంగా ఉండే విధంగా కేంద్ర బడ్జెట్ ఉండాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు, పోరాటాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం చంద్రమోహన్, జగదీష్, జగన్, ఈ నరసింహ, సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు కేసరి నర్సిరెడ్డి, సర్కిల్ కార్యదర్శి ఆలేటి ఎల్లయ్య, ఐద్వా నాయకురాలు సంధ్య, కమ్మర్, జి రవీందర్, మంతెన యాదయ్య, బి దుర్గారావు, ఎం వీరయ్య, శ్రీనివాస్, చైతన్య, డి రాధ, కాశయ్య మూర్తి, నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.



'బడంగ్‌పేట్ ' ప్రత్యేక అధికారికి శుభాకాంక్షలు



నవతెలంగాణ-బడంగ్‌పేట్

మహేశ్వరం నియోజకవర్గం బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మున్సిపల్ ప్రత్యేక అధికారి పి.శ్రీనివాస్ రెడ్డిని శనివారం బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో కమిషనర్ సరస్వతి కలిసి పుష్పగుచ్ఛం అందచేసి, ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశం మేరకు తన బాధ్యతలు నిర్వహించి.. ప్రజల సమస్యల పరిష్కారం కోసం తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అధికారుల, సిబ్బంది, ప్రజల సహకారంతో మున్సిపల్ కార్పొరేషన్ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కార్పొరేషన్ సిబ్బంది రాకేష్, డోమినిక్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

పార్కు కబ్జాపై హైడ్రా కొరడా

- అక్రమంగా కబ్జా చేసిన పార్కు చెరువులను కాపాడటమే హైడ్రా లక్ష్యం
- సుల్తాన్ పూర్‌లో అక్రమ నిర్మాణాలను కూల్చి వేసిన హైడ్రా అధికారులు





నవతెలంగాణ-బడంగ్‌పేట్

మహేశ్వరం నియోజకవర్గం బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ 13వ డివిజన్ పరిధిలోని సుల్తాన్‌పూర్ గ్రామంలోని గౌతంనగర్ కాలనీలో గల అక్రమ నిర్మాణాలను బాలాపూర్ పోలీసుల సహకారంతో శనివారం హైడ్రా అధికారులు కూల్చివేశారు. ఈ సందర్భంగా హైడ్రా అధికారులు మాట్లాడుతూ గ్రామానికి చెందిన అన్ను శ్రీనివాస్ రెడ్డి అను రైతు సర్వే నెంబర్ 62లో 8వందల చదరపు గజాల పార్కు స్థలాన్ని అక్రమంగా ఆక్రమించుకొని, అక్రమ నిర్మాణాలను చేసినట్లు స్థానికులు హైడ్రా అధికారులకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ఈ విషయంపై స్పందించిన హైడ్రా అధికారులు.. బాలాపూర్ పోలీసుల సహకారంతో ఆ అక్రమ నిర్మాణాలను కూల్చి వేసినట్టు తెలిపారు. ప్రభుత్వ భూములను ఎవరూ స్వాధీనం చేసుకున్న వదిలేది లేదని హెచ్చరించారు. ఎవరైనా పార్కు స్థలాలను, ప్రభుత్వ భూములను ఆక్రమించినట్లు తెలిసిన వెంటనే నేరుగా తమకు సమాచారం ఇవ్వాలని కోరారు.

నవతెలంగాణ కథనానికి స్పందన





నవతెలంగాణ -నాగోల్

'రంగులకు నోచుకోలేని డివైడర్' అనే శీర్షికతో ఇటీవల నవ తెలంగాణ దినపత్రికలో వచ్చిన వార్తకు సంబంధిత అధికారులు, సదర్ కాంట్రాక్టర్స్ స్పందించారు. దీంతో నాగోల్ డివిజన్‌లోని ఆనంద్ నగర్ చౌరస్తాలో నూతనంగా నిర్మించిన సిమెంట్ డివైడర్‌ను వాహనదారులు గమనించే విధంగా రేడియం రెడ్ స్టిక్కర్లను శనివారం అంటించారు. నగరంలో నిర్మించిన డివైడర్లకు రంగులను వేస్తూ, వాటిపై గ్రిల్స్‌ను బిగిస్తారని.. దీంతో దశలవారీగా పనులు జరుగుతు న్నాయని నాగోలు ట్రాఫిక్ సీఐ వెంకటేశ్వర్లు నవతెలంగాణ పత్రికకు ఫోన్ ద్వారా సమాచారం అందించారు. దీనిలో భాగంగానే నాగోల్ డివిజన్‌లోని ఆనంద నగర్ చౌరస్తాలో నిర్మించిన డివైడర్‌తో ప్రమాదాల గురి కాకుండా వాహనదారులు గమనించే విధంగా తాత్కాలికంగా రేడియం స్టిక్కర్లను అంటించడం జరిగిందని.. త్వరలో ఆనంద నగర్ చౌరస్తా లోని డివైడర్‌కు కూడా రంగులను వేయడం, గ్రిల్స్ బిగించడం జరుగుతుందని ఎల్బీ నగర్ ట్రాఫిక్ సీఐ వెంకటేశ్వర్లు తెలిపారు.

మెట్రో టెర్మినల్‌కు ప్రభుత్వ భూమిని కేటాయించాలని తహశీల్దార్‌కు వినతిపత్రం అందజేత



నవతెలంగాణ-మేడ్చల్
మండల పరిధిలోని సోమారం గ్రామంలోని సర్వేనెంబర్ 80లో ఉన్న ప్రభుత్వ భూమిని మెట్రో టెర్మినల్, మెట్రో వర్క్ షాప్‌కు కేటాయించాలని కోరుతూ బీజేపీ మున్సిపాలిటీ అధ్యక్షురాలు జల్లి శైలజ, జిల్లా ఉపాధ్యక్షుడు ప్రభాకర్ రెడ్డి, బీజేపీ సీనియర్ నాయకులు పాతూరి సుధాకర్ రెడ్డి, డీ.వీ.కిషన్ రావుల ఆధ్వర్యంలో తహశీల్దార్ శైలజకు వినతి పత్రం అందజేశారు. ప్యారడైజ్ నుండి మేడ్చల్ వరకు మెట్రో రైలును పొడిగిస్తూ ఇటీవల సీఎం రేవంత్ రెడ్డి నిర్ణయం తీసుకున్న విషయం తెలిసిందే. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మున్సిపాలిటీ బీజెవైఎం అధ్యక్షులు కానుకంటి వంశీ విజయ్ వంజరి, అవినాష్ చారీ, మహేష్ గౌలికర్, పురుషోత్తం పాల్గొన్నారు.

జవహర్‌నగర్ మున్సిపల్ కమిషనర్‌కు శుభాకాంక్షలు



నవతెలంగాణ- జవహర్‌నగర్
జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ నూతన కమిషనర్‌గా బాధ్యతలు చేపట్టిన వసంతను మాజీ డిప్యూటీ మేయర్ శ్రీనివాస్, మాజీ కార్పొరేటర్ నవీన్‌కుమార్ శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పూలబొకే అందజేసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.

పద్మశాలీల అభివృద్ధికి కృషి చేస్తా



- ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

నవతెలంగాణ-ఉప్పల్
ఉప్పల్‌లో ఉన్న పద్మశాలీల అభివృద్ధికి పూర్తిగా సహకరిస్తానని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. భక్త మార్కండేయ జయంతిని పురస్కరించుకొని శనివారం కొమ్మిడి కృష్ణారెడ్డి గార్డెన్‌లో నిర్వహించిన పద్మశాలీల ఆత్మీయ సమ్మేళనానికి హాజరై మాట్లాడుతూ.. ఉప్పల్ ప్రాంతంలో 2000 మందితో పద్మశాలీల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించడం గొప్ప విషయమని నిర్వాహకులను అభినందించారు. రాబోయే ఎన్నికల్లో నిర్ణయాత్మక శక్తిగా పద్మశాలి సమాజ ఉంటుందన్నారు. ఈ ప్రాంతంలో పద్మశాలి వైకుంఠధామం కోసం స్థలం కేటాయించాలని కోరడంతో స్థల సేకరణకు ప్రయత్నం చేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం అఖిలభారత పద్మశాలి సంఘం జాతీయ అధ్యక్షులు కందగట్ల స్వామి మాట్లాడుతూ పద్మశాలి సమాజం ఐక్యంగా ముందుకెళ్లాలని, రాబోయే ఎన్నికల్లో పద్మశాలి కార్యకర్తలను గెలిపించుకోవాలన్నారు. పద్మశాలి సంఘం రాష్ట్ర అధ్యక్షులు వల్లకాటి రాజకుమార్ మాట్లాడుతూ. స్థానిక సంస్థల ఎన్నికల్లో మన పద్మశాలి కులస్తులను కనీసం 500 మందికి తగ్గకుండా ఎన్నికల్లో నిలబెట్టి గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ ఐక్యత రేపు మన అభివృద్ధికి నాంది అని సూచించారు. ఈ సమావేశానికి చిల్కానగర్ కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజు, సామల నాగరాజు, పెండెం నాగార్జున, రాచకొండ శివ కుమార్, పాము రాజేష్ తదితరులు పాల్గొన్నారు

ప్రకృతి అందాలకు నిలయం కలర్స్ థీమ్ పార్కులు

- మేయర్ గద్వాల్ విజయలక్ష్మి



నవతెలంగాణ-సిటీబ్యూరో
పర్యావరణ పరిరక్షణకు, ప్రకృతి అందాలకు నిలయంగా కలర్స్ థీమ్ పార్కులు నిలుస్తాయని మేయర్ గద్వాల్ విజయలక్ష్మి అన్నారు. శనివారం మల్లాపూర్, కాప్రా సర్కిల్-1, 5వ వార్డ్‌లో రెండు ఎకరాల విస్తీర్ణంలో రూ. 2.94 కోట్లతో ఏర్పాటు చేసిన 'కలర్స్ థీమ్ పార్కును మేయర్ గద్వాల్ విజయలక్ష్మి, ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి, డిప్యూటీ మేయర్ మోతే శ్రీలతారెడ్డిలతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ... జీహెచ్ఎంసీ ఆధ్వర్యంలో ఈ ప్రాజెక్టును ప్రారంభించి, కలర్స్ థీమ్ పార్కును ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడం ఆనందంగా ఉందన్నారు. ఈ పార్కులో ఏర్పాటు చేసిన వాటర్ ఫౌంటెన్, ప్లే కోర్ట్, సెల్ఫీ వాల్స్, పిల్లల ఆట స్థలం వంటి సౌకర్యాలు అందరికీ మరింత ఆహ్లాదాన్ని, ఆనందాన్ని కలిగిస్తాయన్నారు. పార్కులోని 107 రకాల వివిధ రంగుల మొక్కలు, ప్రకృతితో మనసుకు చక్కటి ప్రశాంతతను అందిస్తాయన్నారు. పర్యావరణ పరిరక్షణకు ఇలాంటి ప్రాజెక్టులు ఎంతో అవసరమని పేర్కొన్నారు. జీహెచ్ఎంసీ అభివృద్ధితో పాటు పర్యావరణం, ప్రజల ఆరోగ్యానికి ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు. ప్రజలు ఈ పార్కును సద్వినియోగం చేసుకోవాలని, పార్కు స్వచ్ఛంగా, నిత్యహరితంగా ఉంచేందుకు సహకరించాలని కోరారు. జీహెచ్ఎంసీ పరిధిలో ఇలాంటి మరిన్ని అభివృద్ధి పనులను కొనసాగిస్తామని ఆమె అన్నారు. డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్‌రెడ్డి మాట్లాడుతూ ఈ ప్రాజెక్టును ప్రారంభించుకోవడం ఒక గొప్ప మైలురాయన్నారు. కలర్స్ థీమ్ పార్కు పేరుకు తగ్గట్టుగానే ప్రకృతి అందాలతో కళకళలాడుతుందని, ఇక్కడ ఏర్పాటు చేసిన సెల్ఫీ వాల్స్, జలపాతం వంటి ఆకర్షణలు ఈ ప్రాంతం పేరు అంతటా వినిపించేలా చేస్తాయన్నారు. ముఖ్యంగా పిల్లలకు ఆట స్థలం, యువతకు క్రీడా అవకాశాలు, పెద్దలకు యోగా షెడ్ అందుబాటులో ఉండటం ఒక సమగ్ర ఆహ్లాద కేంద్రంగా ఈ పార్కు నిలుస్తుందని పేర్కొన్నారు.

మల్లాపూర్ ప్రజల కోరిక తీరింది: ఉప్పల్ ఎమ్మెల్యే

ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ... మల్లాపూర్ ప్రాంత ప్రజల చిరకాల కోరిక తీరిందని, మంచి పార్కును జీహెచ్ఎంసీ అందజేసినందుకు హర్షం వ్యక్తం చేస్తూ ధన్యవాదాలు తెలిపారు. ఈ పార్కు కేవలం పిల్లల కొరకు కాకుండా పెద్దలకు, యువతకు కూడా వినోదం, ఆరోగ్య సాధనగా ఉపయోగపడుతుందన్నారు. ప్రత్యేకంగా యోగా షెడ్, స్కేటింగ్ రింగ్ వంటి సౌకర్యాలు కల్పించడం ఇక్కడి ప్రజల శారీరక ఆరోగ్యానికి దోహదపడతాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో జోనల్ కమిషనర్ హేమంత్ కేశవ్ పాటిల్, కార్పొరేటర్లు పన్నాల దేవేందర్ రెడ్డి, ప్రభు దాస్, ఎస్.ఇ, యూబీడీ అధికారులు, డిప్యూటీ కమిషనర్, ఈఈలు, ఏ.ఎం.హెచ్.ఓ, స్థానిక ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

దొంతిరి హరిశంకర్ రెడ్డికి ఘన సన్మానం



నవతెలంగాణ-బోడుప్పల్
పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ 25వ డివిజన్ కార్పొరేటర్‌గా దొంతిరి హరిశంకర్ రెడ్డి ఐదేండ్ల పదవీ కాలం పూర్తి చేసిన సందర్భంగా సాయి హిల్స్ కాలనీ అశోషియేషన్ అధ్యక్షులు మధు, కార్యదర్శి మోహన్ రెడ్డిల ఆధ్వర్యంలో ఆత్మీయ సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేసి దొంతిరి హరిశంకర్ రెడ్డి ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ప్రజా సంక్షేమం కోసం, డివిజన్ అభివృద్ధి లక్ష్యంగా నిరంతరం ప్రజలందరికీ అందుబాటులో ఉంటూ 25వ డివిజన్‌ను ఆదర్శవంతంగా తీర్చిదిద్దినందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులో రాజకీయంగా మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించి ప్రజలకు మరింత సేవలు చేయాలని పలువురు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ప్రజ్వల హాస్పిటల్ ఎండీ విక్టర్ ఇమ్మానియేల్, సాయి హిల్స్, శ్రీసాయి నగర్, విహారిక, క్రాంతి కాలనీల అధ్యక్ష, కార్యదర్శులు, కాలనీల వాసులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

వేసవిలో నిరంతరాయంగా విద్యుత్ అందిస్తాం



- రూ. 38 కోట్లతో అభివృద్ధి పనులకు శ్రీకారం
- విద్యుత్ సమస్యల ఫిర్యాదుకు 1912 టోల్ ఫ్రీ నెంబర్
- అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్ రవీందర్

నవతెలంగాణ-ఉప్పల్
వేసవికాలంలో ప్రజలకు నిరంతరాయంగా విద్యుత్తును సరఫరా చేస్తామని, విద్యుత్ సమస్యల పరిష్కారానికి 1912 టోల్ ఫ్రీ నెంబర్లు ఏర్పాటు చేసినట్టు ఉప్పల్ అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్ రవీందర్ అన్నారు. ఉప్పల్, బోడుప్పల్, రామంతాపూర్, చిల్కానగర్, ఉప్పల్ భగాయత్‌లలో రూ.38 కోట్లతో పలు అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టామని చెప్పారు. శనివారం ఉప్పల్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఉప్పల్ ఏడీ పరిధిలో రూ. 5 కోట్లతో ట్రాన్స్‌ఫార్మర్ కెపాసిటీ పెంచుతున్నామన్నారు. రూ.29కోట్లతో కొత్త ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు చేస్తామని చెప్పారు. 79 ట్రాన్స్‌ఫార్మర్స్‌కు రూ.5 కోట్లతో కెపాసిటీ పెంచుతున్నామని వెల్లడించారు. రూ.2 కోట్లతో 11 కేవీ 7 ఫీడర్స్ ఏర్పాటు చేస్తున్నామన్నారు. కోటిన్నరతో ఎల్టీలైన్ ఏర్పాటు చేయబోతున్నామని తెలిపారు. రూ.3.50 కోట్లతో బోడుప్పల్ సబ్ స్టేషన్‌కు 33 కేవీ లైన్ ఏర్పాటు చేయబోతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వినయ్ కుమార్ రెడ్డి, కిరణ్ కుమార్, లావణ్య, నిఖిల్ తదితరులు పాల్గొన్నారు.

అశోక మణిపురి కాలనీలో ఉచిత వైద్య శిబిరం



నవతెలంగాణ-కాప్రా
కాప్రా డివిజన్‌లోని అశోక మణిపురి కాలనీ కమ్యూనిటీ హాల్ దగ్గర కుషాయిగూడ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రమాదేవి, పల్లె దావఖాన డాక్టర్ విజయ రాణి ఆధ్వర్యంలో శనివారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ వైద్య శిబిరంలో బీపీ, షుగర్, రక్తహీనతతో పాటు పలు రకాల రోగాలకు ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఆధార్ కార్డ్ తెచ్చిన వారికి (ఆయుష్మాన్ హెల్త్ కార్డ్) అభయ కార్డు చేశారు. ఈ కార్యక్రమంలోనాయకులు దామోదర్ రెడ్డి, విజయ్ ఆనంద్ , రాజు వంశరాజ్, కాలనీ పెద్దలు నాగభూషణం, తదితరులున్నారు.

భూగర్భ డ్రయినేజీ ఏర్పాటు చేయాలని వినతి



నవతెలంగాణ-కాప్రా
కాప్రా డివిజన్‌లోని లేక్ వ్యూ కాలనీలో భూగర్భ డ్రయినేజీ వ్యవస్థ పైప్‌లైన్లు, నూతన సీసీ రోడ్లు ఏర్పాటు చేయాలని కార్పొరేటర్ స్వర్ణరాజ్ శివమణికి లేక్ వ్యూ కాలనీ జనరల్ సెక్రటరీ శ్రీనివాస్, కోశాధికారి జగదేశ్ రెడ్డిలు శనివారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ సంబంధిత అధికారులకు మాట్లాడి భూగర్భ డ్రయినేజీ వ్యవస్థ పైప్ లైన్లు, సీసీ రోడ్లు ఏర్పాటు చేయిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మెన్ విఠల్ నాయక్, సంతోష్ చారి ఉన్నారు.

కార్పొరేట్ల అనుకూల బడ్జెట్‌ను వ్యతిరేకించండి



- సీపీఐ(ఎం) మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కార్యదర్శి పి. సత్యం

నవతెలంగాణ-కాప్రా
2025- 26 ఏడాదికి సంబంధించి కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్ సామాన్య ప్రజానీకానికి ఎంతో నిరాశపరిచిందని సీపీఐ(ఎం) మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కార్యదర్శి పి.సత్యం తెలిపారు. శనివారం బడ్జెట్ ప్రతులను తగులబెట్టారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. బడ్జెట్ మీద ఎన్నో ఆశలతో ఉన్న ప్రజలను, కార్మికులను నిరాశపర్చిందన్నారు ఎప్పటి నుంచో పెట్రోల్, డీజిల్‌లను జీఎస్టీ పరిధిలోకి తీసుకుంటారని ఆశిస్తున్న ప్రజలకు నిరాశే మిగిలిందన్నారు. పెరుగుతున్న నిరుద్యోగం మీద బడ్జెట్‌లో ఎలాంటి ప్రకటన చేయకపోవడం శోచనీయమన్నారు. మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకం కేటాయింపుల విషయంలో ఎలాంటి ప్రకట చేయకపోవడం దుర్మార్గమైన చర్య అని మండిపడ్డారు. ధరల నియంత్రణ విషయంలో ఎలాంటి హామీ ఇవ్వకపోవడం ప్రజలను నిరాశపరిచిందన్నారు. ఇన్సూరెన్స్ రంగంలో ఎఫ్డిఐలను 74 శాతం నుంచి 100 శాతం పెంచటం వల్ల ఇన్సూరెన్స్ రంగం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటుందన్నారు. ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని బీహార్ రాష్ట్రానికి బడ్జెట్‌లో ఎక్కువ నిధులు కేటాయించారని ఆరోపించారు. ఆంధ్రప్రదేశ్‌కు భాగానే నిధులు కేటాయించారని తెలిపారు. తెలంగాణకు బడ్జెట్‌లో మొండి చెయ్యి చూపించారని విమర్శించారు. మద్దతు ధరపై ఎలాంటి ప్రకటన చేయకపోవడం దారుణమన్నారు. మధ్యతరగతి ప్రజలకు ఆశించిన స్థాయిలో టాక్స్ మినహాయింపు ఇవ్వలేదన్నారు. బడ్జెట్ కార్పొరేట్లకు అనుకూలంగా, ప్రజలకు, కార్మికులకు, రైతులకు, విద్యార్థులకు, కూలీలకు వ్యతిరేకంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జి. శ్రీనివాసులు, ఐ. రాజశేఖర్ జిల్లా కమిటీ సభ్యులు ఆర్. సంతోష్, గణేష్, నర్సింగరావు, శ్రీనివాసరావు, అంజయ్య శోభారాణి, గౌసియా, తదితరులు పాల్గొన్నారు.

సీఐటీయూ ఆధ్వర్యంలో బడ్జెట్ ప్రతులు దహనం



2025-26 ఏడాదికి కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్ సామాన్య ప్రజానీకాన్ని, కార్మిక కర్షకులను, బడుగు, బహీన వర్గాలను ఎంతో నిరాశపరిచిందని సీఐటీయూ మేడ్చల్ సహాయ కార్యదర్శి జి. శ్రీనివాసులు అన్నారు. ఈ సందర్భంగా బడ్జెట్ ప్రతులను ఈసీఐఎల్ చౌరస్తాలో తగులబెట్టారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ మేడ్చల్ జిల్లా ఉపాధ్యక్షులు పి.గణేష్, సహాయ కార్యదర్శి ఐ.రాజశేఖర్ కాస్మిక్ ఎంప్లాయిస్ యూనియన్ ప్రధాన కార్యదర్శి డి. కొండల్ రెడ్డి కార్మికులు శివ, శ్రీనివాస్, జేసురాజు, శ్రీధర్, శ్రీనివాసచారి, పద్మ, లలిత, కృష్ణవేణి తదితరులున్నారు.

కబేళా కార్మికుల సమస్యలను సీఎం దృష్టికి తీసుకువెళ్తా

- మేడ్చల్ కాంగ్రెస్ ఇన్‌చార్జి తోటకూర వజ్రేష్ యాదవ్



నవతెలంగాణ-బోడుప్పల్
చెంగిచెర్లలోని జంతువధశాలలో పని చేస్తున్న కబేళా కార్మికుల (మెండెందారులు) సమస్యలను సీఎం దృష్టికి తీసుకువెళ్తానని టీపీసీసీ ఉపాధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్ అన్నారు. శనివారం కబేళాలో పని చేసుకును కార్మికులు చేసిన ఆందోళనకు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా వజ్రేష్ యాదవ్ మాట్లాడుతూ చెంగిచెర్లలో నాటి సర్కార్ స్లాటర్ హౌజ్ ఏర్పాటు చేసిన నాటి నుండి నేటి వరకు ఒకే వ్యక్తి గుత్తాధిపత్యం చేస్తూ కార్మికులకు అన్యాయం చేశాడని, నేడు సదరు కాంట్రాక్టర్ కాల పరిమితి ముగియడంతో వెళ్లిపోయాడని, ఇప్పుడు మెండెందారులు ఎవరూ భయపడాల్సిన అవసరం లేదన్నారు. నూతన కాంట్రాక్టర్ వచ్చే వరకు అధికారులు కార్మికులను ఇబ్బందులు పెట్టవద్దని సూచించారు. అనేక రాష్ట్రాల నుండి వేలాది మంది రైతులు మేకలు, గొర్లు తెచ్చి ఇక్కడ వ్యాపారం చేస్తున్నారని తెలిపారు. అలాంటి కార్మికులు ఉండేందుకు కనీస వసతులు లేవని, వారికి వసతి ఏర్పాటు చేసేలా త్వరలోనే సీఎం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారం అయ్యేలా చూస్తానన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ బోడుప్పల్ నగర అధ్యక్షులు పోగుల నరసింహ రెడ్డి, కాంగ్రెస్ నేతలు పాల్గొన్నారు.

మాదక ద్రవ్యాలు, మద్యం వద్దు



- మాతృశ్రీ విద్యాలయ హై స్కూల్ ఆధ్వర్యంలో అవగాహనా ర్యాలీ

నవతెలంగాణ-నేరేడ్‌మెట్
మల్కాజిగిరి డివిజన్‌లోని ఆర్.కె. నగర్, ఆనంద్‌బాగ్‌లో ఉన్న మాతృశ్రీ విద్యాలయ హై స్కూల్ ఆధ్వర్యంలో హెచ్ఎం పి. సందీప్ నాయకత్వంలో మాదక ద్రవ్యాలు, మద్యం సేవించడంతో వచ్చే దుష్ప్రభావాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థులు, తల్లిదండ్రులు, సమాజాన్ని మేల్కొల్పేందుకు ర్యాలీలు, ఉపన్యాసాలు, కౌన్సెలింగ్ సెషన్లు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు పి. సందీప్ మాట్లాడుతూ "మాదక ద్రవ్యాలు, మద్యం యువత భవిష్యత్తును నాశనం చేస్తాయన్నా రు. విద్యార్థులు తమ లక్ష్యాలను సాధించాలంటే వాటికి దూరంగా ఉండాలని సూచించారు. ఆరోగ్యక రమైన సమాజాన్ని నిర్మించేందుకు మనమందరం కృషి చేయాలన్నారు.



హెచ్‌ఎండబ్ల్యూఎస్ఎస్‌బీ అధికారులతో ఎమ్మెల్యే మర్రి సమీక్ష



నవతెలంగాణ-నేరేడ్‌మెట్-అల్వాల్
మల్కాజిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి బోయిన్‌పల్లిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శనివారం హెచ్ఎండబ్ల్యూఎస్ఎస్‌బీ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మౌలాలి డివిజన్ పరిధిలోని హనుమాన్ నగర్‌లోని డ్రయినేజీ, భరత్ నగర్‌లో మంచినీటి సరఫరా ఎత్తు ప్రాంతాలకు సరిగ్గా జరగడం లేదన్నారు. వెంటనే అవసరమైన చోట స్లుఇస్ వాల్వ్‌లను ఏర్పాటు చేయాలన్నారు. అల్వాల్ సర్కిల్ పరిధిలోని మచ్చ బొల్లారం డివిజన్‌లోని ఏడు జేఏసీ కాలనీలు శ్రీనివాసిక కాలనీ, గంగా అవెన్యూ, ఎం.ఈ.ఎస్ కాలనీ, ఎం.హెచ్.ఆర్ కాలనీ, కాశీపురం, శాన్వి ప్రైడ్ విల్లాస్, గ్రీన్ ల్యాండ్స్ ఎంక్లేవ్‌లలో సమస్యాత్మకంగా మారిన డ్రైన్ ఔట్లెట్ సమస్యను పరిష్కరించేలా ప్రణాళికలను ఉన్నతాధికారులకు పంపించాలన్నారు. మంచినీటి కనెక్షన్లు త్వరితగతిన ఇవ్వాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జీఎం సునీల్, డీజీఎం సాంబయ్య, మేనేజర్ సుజయ్, బీఆర్ఎస్ నాయకులు డోలి రమేష్, జీ.కే.హనుమంతు రావు, అమీణుద్దీన్, భాగానంద్ రావు, ఉష శ్రీ, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా భాస్కర్ యాదవ్ జన్మదిన వేడుకలు

- శుభాకాంక్షలు తెలిపిన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, కవిత, మల్లారెడ్డి, శంభీపూర్ రాజు





నవతెలంగాణ- మేడ్చల్
జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మెన్, మేడ్చల్ మున్సిపాలిటీ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బసురాది భాస్కర్ యాదవ్ జన్మదిన వేడుకలు శనివారం ఘనంగా జరిగాయి.ఈ సందర్భంగా ఆయన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, ఎమ్మెల్సీ కవిత, ఎమ్మెల్యే మల్లారెడ్డి, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు నివాసాలకు వెళ్లి వారి ఆశీర్వాదం తీసుకున్నారు. వారు భాస్కర్ యాదవ్‌కు పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కలిసిన వారిలో మండల అధ్యక్షులు దయానంద్ యాదవ్, ఉపాధ్యక్షులు రఘుపతి రెడ్డి, ప్రధాన కార్యదర్శి సుదర్శన్, నాయకులు భాగ్యరెడ్డి, మాజీ కో ఆప్షన్ సభ్యులు నవీన్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ గోపని వెంకటేష్, మాజీ సర్పంచ్‌లు బాబు యాదవ్,మహేందర్,కరుణాకర్,గణేష్,తాజా మాజీ కౌన్సిలర్ తుడుం గణేష్, బీఆర్ఎస్ మండల యూత్ అధ్యక్షులు హరత్ రెడ్డి,ఉపాధ్యక్షులు వెంకట్, నాయకులు కోలా వెంకటేష్ తదితరులున్నారు.

కాంగ్రెస్ అభివృద్ధికి కృషి చేస్తా



- మేడ్చల్ బీ బ్లాక్ మహిళ అధ్యక్షురాలు ఈగ శ్వేత రాజు

నవతెలంగాణ - జవహర్ నగర్
కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి శాయశక్తుల కృషి చేస్తానని మేడ్చల్ జిల్లా బీ బ్లాక్ మహిళా అధ్యక్షురాలు ఈగ శ్వేత రాజు ముదిరాజ్ అన్నారు. కాంగ్రెస్ మేడ్చల్ జిల్లా బీ బ్లాక్ మహిళా అధ్యక్షురాలిగా ఈగ శ్వేతా రాజు ముదిరాజ్‌ను నియమించి శనివారం గాంధీ భవన్‌లో రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు సునీతారావు, మేడ్చల్ జిల్లా మహిళ అధ్యక్షురాలు రజోల్ల లక్ష్మిలు నియామక పత్రాన్ని అందజేశారు. తనపై నమ్మకంతో అప్పగించిన బాధ్యతను నెరవేరుస్తానని, పార్టీ ఎదుగుదలకు కష్టపడుతానని శ్వేతా రాజు తెలిపారు. తన నియామకానికి సహకరించిన పెద్దలందరికీ ధన్యవాదాలు తెలిపారు.

విద్యుత్ సమస్యలపై సమీక్ష



నవతెలంగాణ-నేరేడ్‌మెట్
విద్యుత్ సమస్యలపై మల్కాజిగిరి సర్కిల్ గౌతం నగర్‌లోని విద్యుత్ ఏడీఈ కార్యాలయంలో శనివారం విద్యుత్ వినియోగదారులతో, ఏఈలతో మల్కాజిగిరి ఏడీఈ చంద్రశేఖర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వేసవిలో ప్రజలకు ఎలాంటి విద్యుత్ సమస్యలు తలెత్తకుండా సమ్మర్ యాక్షన్ ప్లాన్ కింద పనులు చేసేందుకు మల్కాజిగిరి సబ్ డివిజన్‌కు రూ. 4 కోట్ల బడ్జెట్ కేటాయించినట్లు తెలిపారు. మల్కాజిగిరి సబ్ డివిజన్ పరిధిలోని మీర్జాలగూడ, వసంతాపురి, మల్కాజిగిరి, వినాయక్ నగర్ సెక్షన్ పరిధిలో పనులు చేస్తున్నట్లు తెలిపారు. వేసవిలో విద్యుత్ సమస్యలు రాకుండా ఓవర్‌లోడ్ ట్రాన్స్‌ఫార్మర్స్‌లను గుర్తించి, అదనపు ట్రాన్స్‌ఫార్మర్స్‌ను ఏర్పాటు, వాటి సామర్థ్యం పెంపు, ఇంటర్ లింకింగ్ లైన్ల ఏర్పాటు, తదితర పనులను ఇప్పటికే చేపట్టినట్లు తెలిపారు. ఫిబ్రవరిలో మిగితా పనులు పూర్తి చేసి వేసవిలో విద్యుత్ సమస్యలు రాకుండా చర్యలు తీసుకోవాలని ఏఈలకు, సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఏఈలు, సిబ్బంది, వినియోగదారులు, తదితరులు పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత



నవతెలంగాణ-కీసర
జనవరి 26 మహా హారతి కార్యక్రమం ట్యాంక్ బాండ్ లో జరిగిన ప్రమాదంలో నాగారం వాస్తవ్యుడు సిలివేరి అజయ్ ప్రమాదవశాత్తు మరణించిచారు. ఆ కుటుంబాన్ని ఆదుకోవడానికి భారత్ మాత ఫౌండేషన్ నుండి రూ.20 లక్షలు ఆర్థిక సాయం అందజేశారు. నాగారం మున్సిపల్ మాజీ చైర్మెన్ కౌకుంట్ల చంద్రారెడ్డి భరత్ మాత ఫౌండేషన్ వారితో సంప్రదింపులు చేసి వారి ఆర్థిక స్థితిగతులు వారికి వివరించారు. నిరుపేద కుటుంబం, ఎదిగిన కొడుకును పోగొట్టుకున్న కుటుంబాన్ని ఆదుకోవాలని అభ్యర్థించారు. ఆ కుటుంబంలోని ఒకరికి ఉద్యోగం కల్పించాలని వారిని అభ్యర్థించారు. వారు సానుకూలంగా స్పందించి శుక్రవారం మృతుడి కుటుంబ సభ్యులకు రూ.20 లక్షలు అందించారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా బీజేపీ అధ్యక్షులు పట్లల్లో విక్రమ్ రెడ్డి, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

కలెక్టర్‌కు టీజీవో డైరీ అందజేత



నవతెలంగాణ-సిటీబ్యూరో
తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా 2025 నూతన డైరీని జిల్లా కలెక్టర్ గౌతమ్‌కు శనివారం అందజేశారు. ఈ కార్యక్రమంలో టీజీఓ అధ్యక్షులు వినోద్‌కుమార్, విజయకుమారి, తదితరులు పాల్గొన్నారు.



కూకట్‌పల్లి నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పట్లోళ్ల రాజశేఖర్ రెడ్డి జన్మదినం సందర్భంగా.. కూకట్‌పల్లి నియోజకవర్గ కోఆర్డినేటర్ సతీష్‌అరోరా ఆధ్వర్యంలో కేక్ కట్ చేయించి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పవన్ కుమార్, నాగేశ్వరరావు, చిక్కం వంశీ, లక్ష్మణ్, రంగమోహన్, రెడ్డి, మోజెస్, దేవరాజ్ తదితరులు పాల్గొన్నారు. నవతెలంగాణ-కూకట్‌పల్లి

రాజేశ్వరి వృద్ధాశ్రమాన్ని కూల్చేయడం హేయమైన చర్య



- సీపీఐ(ఎం) నాయకులు, ప్రజా సంఘాలు

నవతెలంగాణ-కూకట్‌పల్లి
ఎన్నో ఏండ్లుగా ఆల్విన్ కాలనీలో వృద్ధాశ్రమం నడుపుతూ, వృద్ధులకు, అనాథలకు సేవలందిస్తున్న రాజేశ్వరి వృద్ధాశ్రమాన్ని కూల్చివేయడంపై సీపీఐ(ఎం) నాయకులు మండిపడ్డారు. గత 15 సంవత్సరాలుగా అందరూ ఉండి ఎవరూ లేని అనాథలుగా రోడ్ల మీద ఉండే అభాగ్యులను, పోలీసులు కస్టడీ సేఫ్ క్రింద, ఆశ్రమంలో ఉచితంగా చేర్పిస్తు.. వారికి భోజన, వసతి ఏర్పాటుకై లక్షలు వెచ్చించిందన్నారు. 500 పై చిలుకు గజాల ఆశ్రమాన్ని పక్కా నిర్మాణాలు చేసి, గొప్ప మానవతా మందిరంగా రాజేశ్వరి నడుపుతుందన్నారు. వృద్ధాశ్రమాన్ని, నర్సింగ్ రావు గౌడ్ అనే వ్యక్తి, తల్లి దండ్రులు 1100ల గజాల భూమిని సదురు రాజేశ్వరికి అమ్మడం జరిగిందని.. సదరు విక్రయ దారు మరణాంతరం, దొంగ (ఫేక్) గోశాల పేరుతో అక్ర మ కేసులు బనాయించి, ఆశ్రమ నిర్వాహకురాలిని గుం డాలతో చంపుతానని బెదిరించారు. కోట్ల రూపాయల విలువ గల ఆశ్రమ భూమిని కబ్జా చేసేందుకు, నడవలేని అనాథ వృద్ధులను బయట పడేశారు. తన తల్లిదండ్రుల నుంచి, తను సంపాదించుకున్న సొమ్ముగల ఆశ్రమాన్ని, లక్షల విలువైన రోగుల మంచాలు, ఫర్నిచర్‌లతో సహా బుల్డోజర్లతో కూల్చివేశారు. ఈ దుర్మార్గమైన చర్యని రాజ కీయ పార్టీలు, ప్రజా సంఘాలు ఖండించాలని సీపీఐ (ఎం) నాయకులు అన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందిం చి, సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి సీతక్కలు వెను వెంటనే ఆశ్రమానికి, అనాథలకు అండగ ఉండాలన్నారు. రాష్ట్ర స్వచ్ఛంద సంస్థల ఫెడరేషన్ కన్వింగ్ కమిటీ కన్వీనర్ డాక్టర్ ఆలేటి ఆటం, సీపీఐ(ఎం) కూకట్‌పల్లి మండల కార్యదర్శి ఎం,శంకర్, కూకట్‌పల్లి పార్టీ శాఖ కార్యదర్శి ధర్మారావు, ఆశ్రమ నిర్వాహకు రాలు రాజేశ్వరి ఒక ప్రకటనలో కోరారు.

నర్సింహారెడ్డి ఇంజినీరింగ్ కళాశాలలో
బడ్జెట్‌పై అవగాహన..





నవతెలంగాణ-మేడ్చల్
మైసమ్మ గూడలోని నర్సింహారెడ్డి ఇంజినీరింగ్ కళాశాలలో శనివారం కేంద్ర బడ్జెట్ 2025పై అవగా హన కార్యక్రమాన్ని ఎంబిఏ విభాగం వారు నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల జె.త్రిశూల్ రెడ్డి మాట్లాడుతూ యూనియన్ బడ్జెట్ 2025 కేవలం సంఖ్యలకు సంబంధించినది మాత్రమే కాదని, ఇది మన ఆర్థిక వ్యవస్థ వ్యాపారాల భవిష్యత్తును రూపొందిస్తుందన్నారు. ఈ సంవత్సరం, ప్రభుత్వం వృద్ధి, ఉద్యోగాలు డిజిటల్ పరివర్తనపై దృష్టి సారించిందన్నారు. స్టార్టప్‌లు, చిన్న వ్యాపారాలు పరిశ్రమలకు మద్దతు ఇవ్వడానికి కొత్త విధానాలు ఉన్నాయని, తద్వారా యువ పారిశ్రామికవేత్తలు విజయం సాధించడం సులభం అవుతుందని తెలిపారు. అనంతరం కళాశాల డైరెక్టర్ డా.ఎ.మోహన్ మాట్లాడుతూ యూనియన్ బడ్జెట్ 2025 యొక్క సమగ్ర అవలోకనం, ప్రభుత్వ ఆర్థిక ప్రాధాన్యతలు, ప్రారంభ పర్యావరణ వ్యవస్థ అభివృద్ధి, ఆర్థిక సంస్కర ణలను గుర్తు చేశారు. ఆర్థిక ధోరణులతో నవీకరించబ డాలని భవిష్యత్ కెరీర్ వృద్ధికి ప్రభుత్వ విధానాలను ఉపయోగించుకోవాలని విద్యార్థులను ప్రోత్సహించారు. బడ్జెట్‌ను విమర్శనాత్మకంగా విశ్లేషించి ఎంటర్ప్రెన్యూర్షిప్ కార్పొరేట్ వ్యూహాలపై దాని ప్రభావాన్ని అర్థం చేసుకోవాలని కళాశాల ప్రిన్సిపాల్ డా.ఆర్ లోకనాథం విద్యార్థుల ను కోరారు. అనంతరం ఎంబిఏ విభాగాధిపతి డా.పి నాగరాజు మాట్లాడుతూ మేనేజ్‌మెంట్ విద్యార్థులకు ఆర్థిక అక్షరాస్యత ప్రాముఖ్యతను వివరించారు. వ్యాపార నిర్ణయాలు ఆర్థిక వృద్ధిని రూపొందించడంలో బడ్జెట్ ఎలా కీలక పాత్ర పోషిస్తుందో తెలియచేసారు. ఈ కార్యక్రమం ద్వారా అకడమిక్ లెర్నింగ్ వాస్తవ ప్రపంచ ఆర్థిక విధానాల మధ్య అంతరాన్ని విజయవంతంగా తగ్గించగలదని, ఆర్థిక ప్రణాళిక వ్యాపార వ్యూహాల గురించి విద్యార్థులకు ఆచరణాత్మక జ్ఞానాన్ని అందించగలదని డా. నాగరాజు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఛైర్మన్ జె నర్సింహారెడ్డి, కార్యదర్శి జె.త్రిశూల్ రెడ్డి, కోశాధికారి త్రిలోక్ రెడ్డి, డైరెక్టర్ డా.ఎ. మోహన్, కళాశాల ప్రిన్సిపాల్ డా.ఆర్.లోకనాథం, పలు విభాగాధిపతులు, అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

'లక్ష డప్పులు'ను దిగ్గిజయం చేయాలి



- ఎంజేఎఫ్ ప్రతినిధి కొలెపాక వెంకట్ మాదిగ
- జగద్గిరిగుట్టలో ఎంజెఎఫ్ ఆధ్వర్యంలో భారీ డప్పుల ప్రదర్శన

నవతెలంగాణ-జగద్గిరిగుట్ట
ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ ఇచ్చిన పిలుపులో భాగంగా.. ఈనెల 7న నగరంలోని ఎల్బీ స్టేడియం వద్ద జరిగే లక్ష డప్పులు.. వేల గొంతుకల ప్రదర్శనలో మాదిగలు వర్గీకరణకు అనుకూలంగా ఉన్న యావత్ ప్రజానీకంతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దిగి వచ్చేలా దిగ్విజయం చేయాలని మాదిగ జర్నలిస్ట్ ఫోరం ప్రతినిధులు,ఎమ్మార్పీఎస్ నాయకులు పిలుపునిచ్చారు. ఈ నిరసన ప్రదర్శనను జయప్రదం చేయాలని కోరుతూ శనివారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం జగద్గిరిగుట్ట లాస్ట్ బస్ స్టాప్ వద్ద మాదిగ జర్నలిస్టు ఫోరం ఆధ్వర్యంలో డప్పుల ప్రదర్శన చేశారు. ఈ సందర్భంగా సీనియర్ జర్నలిస్ట్..ఎంజెఎఫ్ నాయకులు కొలెపాక వెంకట్ మాదిగ ప్రదర్శనకు తరలి వెళ్లేందుకు తన వంతుగా 10 డప్పులను బహుకరించారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ న్యాయమైన ఎస్సీ వర్గీకరణపై 30 ఏండ్ల సుదీర్ఘ పోరాటం అనంతరం సుప్రీంకోర్టు ఇచ్చిన గ్రీన్ సిగ్నల్‌ను కొంతమంది వర్గీకరణ వ్యతిరేక శక్తులు చేస్తున్న కుట్రలను తిప్పికొట్టేందుకు ఈనెల 7న నగరంలో జరిగే మహా పదర్శనకు ప్రతి ఒక్కరు మద్దతు తెలపాలని కోరారు. అంతకు ముందు జగద్గిరిగుట్ట పురవీధుల్లో భారీగా ర్యాలీ చేపట్టారు. ఈ కార్యక్రమంలో మహాజన వర్కింగ్ జర్నలిస్ట్ ఫోరం డప్పు రామస్వామి, ఎంజెఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎర్రోళ్ల బాబు, జాతీయ నాయకులు ముక్కర్ల లాలయ్య, కొలెపాక వెంకట్, మేడ్చల్ జిల్లా కన్వీనర్ జోగు వెంకట్, కుత్బుల్లాపూర్ అధ్యక్షులు పి.గణేష్, నాగేశ్వర్ రావు, శ్రీశైలం పాల్గొన్నారు.

ఆదర్శవంతమైన కాలనీలుగా తీర్చిదిద్దడమే లక్ష్యం



- కార్పొరేటర్ నార్నె శ్రీనివాస్ రావు

నవతెలంగాణ-కేపీహెచ్‌బీ
సమస్య రహిత ఆదర్శవంతమైన కాలనీలు గా తీర్చిదిద్దడమే నా ప్రథమ లక్ష్యమని హైదర్ నగర్ డివిజన్ కార్పొరేటర్ నార్నె శ్రీనివాస్ రావు అన్నారు. శనివారం హైదర్ నగర్ డివిజన్ పరిధిలోని సెవెన్ హిల్స్ లో జరుగుతున్న వరద కాలువ పనులను ఆయన అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హైదర్ నగర్ డివిజన్ పరిధిలోని సెవెన్ హిల్స్ శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దేవాలయంలో జరుగుతున్న బ్రహ్మోత్సవాలలో భాగంగా స్వామి వారి ఊరేగింపు నిజాంపేట్ రోడ్డు లో ప్రతి ఏడు జరిగినట్లే జరుపుటకు, నిజాంపేట్ రోడ్డు వద్ద చేపడుతున్న వరద కాలువ పనులు, ఊరేగింపుకు అడ్డు లేకుండా రోడ్డు ను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. నిజాంపేట్ రోడ్డు వద్ద చేపడుతున్న వరద కాలువ పనులు, ఊరేగింపుకు అడ్డు లేకుండా రోడ్డును త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. ఏ చిన్న సమస్య అయిన నా దృష్టికి వచ్చిన తప్పకుండా పరిష్కరిస్తామన్నారు. కాలనీ లలో మౌలిక వసతుల కల్పనకు ప్రథమ ప్రాధాన్యత ఇస్తూ, కాలనీలను అన్ని రంగాలలో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకు వెళుతున్నామన్నారు. అభివృద్ధి పనులను నాణ్యత ప్రమాణాలతో చేపట్టాలని, నాణ్యత విషయంలో ఎక్కడ రాజి పడకూడదని, ప్రజలకు స్వచ్ఛమైన, చక్కటి ఆహ్లాదకరమైన వాతావరణం కలిపిస్తామన్నారు. హైదర్ నగర్ డివిజన్‌ను అన్ని రంగాలలో అభివృద్ధి చేసి ఆదర్శవంతమైన, అగ్రగామి డివిజన్‌గా తీర్చిదితామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జీహెచ్‌ఎంసీ ఏఈ రాజీవ్, శ్రీ వేంకటేశ్వర స్వామి ఇఓ.సత్యనారాయణ, కాలనీ వాసులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

1-19 ఏండ్ల పిల్లలకు అల్బెండజోల్ మాత్రలు అందించాలి

- మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్ రాధికాగుప్తా





నవతెలంగాణ-సిటీబ్యూరో
జాతీయ నులిపురుగుల నివారణా దినోత్సవం సందర్భంగా జిల్లాలో ఈ నెల 10 నుంచి 17వ తేదీ వరకు 1-19 ఏండ్ల వయస్సు గల పిల్లలకు అల్బెండజోల్ మాత్రలు అందించాలని మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్ రాధికాగుప్తా తెలిపారు. శనివారం కలెక్టరేట్‌లోని జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి కార్యాలయంలో ఏర్పాటు చేసిన నేషనల్ వామింగ్ డే సమీక్షా సమావేశానికి డీఎంఅండ్‌హెచ్‌ఓ రఘునాథస్వామితో కలిసి జిల్లా అదనపు కలెక్టర్ హాజరై మాట్లాడారు. ప్రభుత్వ ప్రయివేటు పాఠశాలలు, కాలేజీల్లో ఈ మాత్రలను అందించాలన్నారు. ఆశా, అంగన్‌వాడీ వర్కర్లు వారి వారి పరిధిలో ఇంటింటికీ వెళ్లి మాత్రలు అందించేలా చర్యలు తీసుకోవాలన్నారు. 1-2 ఏండ్ల చిన్నారులకు సగం మాత్ర, 2-3 ఏండ్ల పిల్లలకు మొత్తం మాత్ర పొడిచేసి అందించాలనీ, 3-19 ఏండ్ల పిల్లలకు మాత్ర చప్పరించాలని సూచించారు. ఈ నెల 17వ తేదిన మాపప్ డే నిర్వహించి మాత్రలు వేసే సమయంలో అందుబాటులో లేని పిల్లలకు ప్రత్యేకంగా మాత్రలు అందించాలని సూచించారు. అనంతరం జిల్లాలో మాతా శిశు మరణాలపై సమీక్ష నిర్వహించి చిన్న చిన్న సమస్యలతో శిశువుల మరణాలు సంభవిస్తున్నాయనీ, అలా జరగకుండా తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలన్నారు. గర్భం దాల్చిన అనంతరం రోటీన్ చెకప్ కోసం హాస్పిటల్స్‌కు వచ్చిన ప్రతిసారీ తల్లికే కాకుండా కుటుంబ సభ్యులకు కూడా బిడ్డ పుట్టిన తర్వాత తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి పూర్తి అవగాహన కల్పించాలన్నారు. పుట్టిన బిడ్డల్లో ఏదైనా అనారోగ్య సమస్య ఉంటే వారి చికిత్సకు కాలయాపన చేయకుండా సరైన మార్గ నిర్దేశం చేయాల్సిన బాధ్యత డాక్టర్లదే అని సూచించారు. జిల్లాలో మొత్తం 5 శిశుమరణాల కేసులు నమోదయ్యాయనీ, అందులో రెండు వలసదారుల మరణాలు ఉన్నట్టు తెలిపారు. వలసదారులకు కూడా అవసరమైన మేరకు అవగాహన కల్పించి శిశ మరణాలు సంభవించకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు.


హత్య కేసును ఛేదించిన పోలీసులు



నవతెలంగాణ-బాలానగర్
సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలో జింకాలవాడలో హత్య కేసును గురువారం బాలానగర్ పోలీసులు, ఎస్ఓటితో సంయుక్తంగా కృషిచేసి 24 గంటల వ్యవధిలోనే ఛేదించారు. హత్యకు సంబంధించిన నలుగురిని అరెస్ట్ చేసినట్టు సమాచారం. ఈ సందర్భంగా బాలానగర్ డీసీపీ సురేష్ కుమార్ మాట్లాడుతూ హత్యకు గురైన వ్యక్తి కత్తి కృష్ణా గౌడ్ (42)గా గుర్తించినట్టు పోలీసులు తెలిపారు. ఈ నేపథ్యంలో నిందితులను విచారించగా..ఇందుకు పాత కక్షలే హత్యకు దారి తీసినట్టు వెల్లడించారు. డీసీపీ సురేష్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. ఇరువురి వ్యక్తుల మధ్య గొడవలో ఆకుల కృష్ణ ముదిరాజ్‌పై గతంలో మృతుడు కృష్ణా గౌడ్ దాడికి పాల్పడ్డాడు. దీన్ని మనసులో కక్ష పెంచుకున్న ఆకుల కృష్ణా ముదిరాజ్ తన మిత్రుడైన గంబు శంకర్ గౌడ్, జి.నరేష్, మాదారబోయిన రవితో కలిసి కృష్ణా గౌడ్‌ను దారుణంగా కొట్టి, హత్య చేసి శవాన్ని జింకాలవాడలో పడేసి పారిపోయారు. సమాచారం అందుకున్న బాలానగర్ పోలీసులు, సీఐ నర్సింహా రాజు నేతృవంలో.. వెంటనే సంఘటన స్థలానికి చేరుకుని దర్యాప్తు ప్రారంభించారు. సాంకేతిక నైపుణ్యంతో ఇంటెలిజెన్స్ ఇన్‌పుట్‌లను ఉపయోగించి, క్రైమ్ బృందం నిందితులను గుర్తించి 24 గంటల వ్యవధిలోనే అదుపులోకి తీసుకున్నట్టు పేర్కొన్నారు. ఈ సందర్భంగా డీసీపీ సురేష్ కుమార్, బాలానగర్ ఏసీపీ హనుమంతా రావు నేతృత్వంలో కేసును చాకచక్యంగా వ్యవహరించిన బాలానగర్ పోలీసులను, ఎస్ఓటి సిబ్బందిని అభినందించారు.

కేంద్ర బడ్జెట్‌లో దళితులకు అన్యాయమే..

- దేశ వ్యాప్త సబ్ ప్లాన్ అమలు చేయాలి
- కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి ఎన్. బాలపీర్



నవతెలంగాణ-దుండిగల్
ఆర్థిక సంవత్సరం 2025-2026 లో రూ.50,65,345లతో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ బడ్జెట్ ప్రవేశపెట్టారు. అంకెల్లో తప్ప ఆచరణలో దళితుల అభివృద్ధికి చేసింది శూన్యమేనని కేవీపీఎస్ మేడ్చల్ జిల్లా కార్యదర్శి ఎన్.బాలపీర్ విమర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో 20 కోట్ల జనాభా కలిగిన దళితులకు జనాభా ప్రకారం బడ్జెట్ కేటాయింపులు జరగలేదన్నారు. కేంద్ర బీజేపీ సర్కార్ గత పదేండ్లుగా కాగితాల్లో అంకెలను పెంచుతూ వాటి ఖర్చులో తుంచుతూ దళితులకు అన్యాయమే చేస్తుందని ఆయన అన్నారు. 20 శాతం జనాభా కలిగిన దళితులకు 16 శాతం మాత్రమే బడ్జెట్లో కేటాయింపులు జరిగాయన్నారు. స్పెషల్ కాంపోనెంట్ ప్లాన్ కింద రూ.1,68,478 కోట్ల, సంక్షేమ బడ్జెట్లో రూ.13,611 కోట్ల కేటాయించగా.. అంబరిల్లా బడ్జెట్లో 9400 కోట్లు కేటాయించారని తెలిపారు. మొత్తం బడ్జెట్ లో సుమారు 8వేల కోట్ల రూ. లు రివైజ్ చేశారని దీనివల్ల దళితులకు అన్యాయం జరిగిందన్నారు. 2024 -25 బడ్జెట్లో 1,65,597.70 కోట్ల రూపాయల కేటాయించి ఇప్పుడు ప్రస్తుతం 2025 -26 బడ్జెట్లో కేవలం 3000 కోట్ల రూపాయలు మాత్రమే పెంచారని చెప్పారు. అది కూడా జనాభా దామాషా ప్రకారం పెంచలేదన్నారు దళితుల బడ్జెట్ను అంబ్రిల్లా స్కీం ప్రకారంగా 102 శాఖల ద్వారా ఖర్చు చేస్తున్నారని మొత్తం బడ్జెట్‌ను ప్రతి రాష్ట్రానికి ఒక నోడల్ అధికారిని కేటాయిం చి బడ్జెట్ అంతా ఒకచోట పూల్ చేసి కేవలం దళితుల సంక్షేమం కోసమే వారి ప్రత్యక్ష ప్రయోజనాల కోసమే ఖర్చు చేయా లన్నారు. దేశవ్యాప్తంగా ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ చట్టం అమలు చేయకపోవడం వల్ల దళితులకు జనాభా దామాషా ప్రకారం నిధులు కేటాయించబడటం లేదన్నారు. దళితు లు నేటికీ అక్షరాస్యతలో 64శాతం దగ్గరే ఆగిపోయారని వారి అక్షరాస్యత అభివృద్ధి కోసం చేసింది శూన్యం అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో దళిత మహిళలు 30 శాతం అక్షరాస్యతే కలిగి ఉన్నారని చెప్పారు. గ్రామీణ ప్రాంతాలలో కనీస ప్రాథమిక సౌకర్యాలకు నోచుకోకు ండా ఇల్లు ఉపాధికి నోచుకోవడం లేదన్నారు. దుర్భర పరిస్థితులు ఎదుర్కొంటున్నారని చెప్పారు కేంద్ర ప్రభు త్వం బడ్జెట్ను అంకెల్లో పెంచుతూ వాటిని ఖర్చు చేయడంలో ఘోరంగా విఫలమవుతుందని తెలిపారు. మొత్తం దశాబ్దకాలంలో కేంద్ర బీజేపీ సర్కార్ దళితుల కోసం కేటాయించిన బడ్జెట్ ఖర్చు చేసిన నిధులు దళితుల సంక్షేమానికి జరిగిన ప్రయోజనాలపై కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక శ్వేత పత్రం విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

స్మశాన వాటికను అభివృద్ధి చేయాలి



నవతెలంగాణ-కేపీహెచ్‌బీ
స్మశాన వాటికలలో అధునాతన వసతులతో అభివృద్ధి చేయాలనీ కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అధికారులకు తెలిపారు. కూకట్‌పల్లి నియోజకవర్గంలోని అల్లాపూర్ డివిజన్ పరిధిలో స్మశాన వాటికలను శనివారం ఎమ్మెల్యే, కార్పొరేటర్ సబీహా గౌసుద్దీన్, అధికారులతో కలిసి పరిశీలించారు. ముందుగా పర్వత్ నగర్ హిందూ స్మశాన వాటిక, ముస్లిం స్మశాన వాటిక, రామారావు నగర్ హిందూ స్మశాన వాటిక, ముస్లిమ్స్ స్మశాన వాటిక, పండిత్ నెహ్రూ నగర్ ముస్లిమ్స్ స్మశాన వాటిక, రాజీవ్ గాంధీ నగర్ ముస్లిం స్మశాన వాటిక, క్రిస్టియన్స్ స్మశాన వాటిక, హిందూ స్మశాన వాటిక, యూసుఫ్ నగర్ హిందూ స్మశాన వాటిక పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అన్ని స్మశాన వాటికలలో ముఖ్యముగా నీటి సమస్య తీవ్రంగా ఉందని, స్మశాన వాటికలలో విద్యుత్ దీపాలు, కాలనీలో మంచినీటి సరఫరా సక్రమంగా లేదని స్థానికుల ఫిర్యాదు మేరకు జలమండలి అధికారులపై ఎమ్మెల్యే ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జీహెచ్‌ఎంసీ ఇంజనీరింగ్ అధికారులు, జలమండలి అధికారులు, శానిటేషన్ అధికారులు, డివిజన్ అధ్యక్షులు లింగాల ఐలయ్య, కోఆర్డినేటర్ వీరారెడ్డి, నాగుల సత్యం, జాహిద్ షరీఫ్ బాబా, జ్ఞానేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

కూకట్‌పల్లి: కూకట్‌పల్లి గ్రామంలోని, హనుమాన్ టెంపుల్ వద్ద నిర్మించబోయే, షెడ్డు నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమంలో ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు పాల్గొన్నారు.



లక్ష డప్పులు కోటి గొంతుకలు విజయవంతం చేయండి



నవతెలంగాణ-కూకట్‌పల్లి
ఈనెల 7వ తేదీన నగరంలో జరగనున్న.. మందే మాదిగల గుండె చప్పుడు, లక్ష డప్పులు కోటి గొంతుకలు, సన్నాహక సమావేశం, శనివారం మూసాపేట గూడ్స్ షెడ్ రోడ్‌లో, మాదిగ సోదరులు ఎస్సీ వర్గీకరణ అమలు కోసం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కూకట్‌పల్లి కాంగ్రెస్ ఇన్‌చార్జి బండి రమేష్ ముఖ్య అతిథిగా హాజరై.. వారికి సంఘీభావం ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆది నుంచి కాంగ్రెస్ పార్టీ ఎస్సీ, ఎస్టీల, పేద ప్రజల పక్షమేనని అన్నారు. ఎస్సీ వర్గీకరణ కోసం కాంగ్రెస్ పార్టీ ఎప్పటినుంచో అనుకూలంగా ఉందన్నారు. మన ప్రియతమ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సైతం, ఈ వర్గీకరణ నిర్వహించేందుకు కృత నిశ్చయంతో ఉన్నారని పేర్కొన్నారు. వచ్చే శుక్రవారం జరిగే సమావేశాన్ని విజయవంతం చేయాల్సిందిగా, కాంగ్రెస్ కార్యకర్తలకు ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ అధ్యక్షులు నాగిరెడ్డి, తూము వేణు, ఎక్స్ వైస్ ఛైర్మెన్ లక్ష్మయ్య, రఘు, తూము సంతోష్, చున్నుపాష, శివ చౌదరి, తదితరులున్నారు.

ఐరిస్ ఫ్లోరెట్స్ వరల్డ్ స్కూల్‌లో
"ఇన్‌క్రెడిబుల్ ఇండియా"



నవతెలంగాణ-కుత్బుల్లాపూర్
ఐరిస్ ఫ్లోరెట్స్ వరల్డ్ స్కూల్‌లో శనివారం "ఇన్ క్రెడిబుల్ ఇండియా" థీమ్‌తో ప్రత్యేక సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రి ప్రైమరీ విద్యార్థులు భారతదేశంలోని వివిధ రాష్ట్రాల సంస్కృతి, సంప్రదాయ వస్త్రధారణలతో పాల్గొన్నారు. సమృద్ధి సంస్కృతి, దేశభక్తి, సంప్రదాయాలను ప్రతిబింబించే సంగీత నృత్యాలు ప్రదర్శించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ శ్రీమతి డాక్టర్.తులసి కుమారి నంద మాట్లాడుతూ..మన సంస్కృతి సంప్రదాయాలను పాటిస్తూ విద్యార్థులకు తెలియజేయవలసిన బాధ్యత అందరిపై ఉందని అన్నారు. అనంతరం ఛైర్మెన్ శ్రీ శిరీష్ తుర్లపాటి, డైరెక్టర్ శ్రీమతి రాధిక ప్రసంగిస్తూ... విద్యార్థి దశలోనే సంస్కృతి సంప్రదాయాలపై తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు అవగాహన కల్పించాలన్నారు. ఐరిస్ ఫ్లోరెట్స్ వరల్డ్ స్కూల్‌లో ఇలాంటి సంబరాలు విద్యార్థుల సమగ్ర అభ్యున్నతికి తోడ్పడతాయన్నారు.

ప్రజాపాలనలో దరఖాస్తు చేసుకోలేదా..?

నవతెలంగాణ-కుత్బుల్లాపూర్
సాధారణ ప్రజలందరూ ప్రజా పాలన సేవా కేంద్రా ల ద్వారా అర్హులైన వారి నుంచి ఇందిరమ్మ ఇండ్లు, ఫిర్యాదుల కోసం కొత్త దరఖాస్తులను స్వీకరించడానికి తెలంగాణ ప్రభుత్వం ఆదేశాలు జారీ చేయడం జరిగింది. అందులో భాగంగా కుత్బుల్లాపూర్ సర్కిల్-25 డిప్యూటీ కమిషనర్ కార్యాలయం ప్రెస్ నోట్ రిలీజ్ చేశారు. కుత్బు ల్లాపూర్ సర్కిల్ పరిధిలోని మొత్తం నాలుగు వార్డులలో జీహెచ్‌ఎంసీ వార్డు నెం -127 రంగారెడ్డి నగర్, వార్డు ఆఫీస్ గాంధీనగర్, డీపీఓ శ్రీమతి హిమబిందు సెల్ నం:7674831188, వార్డు నెంబర్: 130 సుభాష్ నగర్, వార్డ్ ఆఫీస్ గణేష్ గ్రౌండ్, ఏఎంసీ సిహెచ్. కృష్ణ, నం:8978901241, వార్డు నెంబర్ 131-కుత్బుల్లా పూర్, వార్డు ఆఫీస్-పద్మ నగర్ రింగ్ రోడ్డు, సూపర్డెంట్ ఆర్ గిరిబాబు- నం: 9989930220, వార్డు నెంబర్ - 132 - జీడిమెట్ల, వార్డ్ ఆఫీస్ - గాయత్రి నగర్ సీఓ కిషోర్-9700670026. కొత్త ఇందిరమ్మ ఇండ్ల దరఖా స్తులు, ఫిర్యాదులు స్వీకరించడానికి ప్రజాపాలన సేవా కేంద్రాలు, సంబంధిత వార్డు కార్యాలయాలలో డిజిగ్నేటె డ్ ఆఫీసర్‌గా వార్డు అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్లు నియమించ బడ్డారు. ఇప్పటివరకు దరఖాస్తు చేసుకొని వారి ఫిర్యాదు లు తీసుకోవడం జరుగుతుంది. కొత్త ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తులు, ఫిర్యాదులు స్వీకరించబడుతున్నాయి. ఎలాంటి సందేహాలు ఉన్న పైన తెలిపిన ఆఫీసర్స్‌ను సంప్రదించగలరు.

మెప్మా పై మున్సిపల్ కమిషనర్ సమావేశం..



నవతెలంగాణ-దుండిగల్
కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపల్ ఆఫీస్ నందు మున్సిపల్ కమిషనర్ ఎస్.వెంకటేశ్వర్ నాయక్ మెప్మాపైన సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యుగాంతర్ ఎన్జీవో వారు డిజిటల్ ట్రాన్సాక్షన్ పైన ఓరెంటేషన్ కార్యక్రమం ఇవ్వడం జరిగింది. చిన్న చిన్న కీప్యాడ్ ఫోన్ వాడే వాళ్ల కూడా డిజిటల్ ట్రాన్సాక్షన్ ఏ విధంగా చేయాలో వివరిం చారు. అదేవిధంగా ఇందిరా మహిళా శక్తి పైన రివ్యూ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఎస్ వెంకటేశ్వర్ నాయక్, యుగాంతర్ ఎన్జీవో నుంచి తేజస్విని, సిఓ మంజుల, మహిళా రిసోర్స్ పర్సన్, మహిళా గ్రూపు సభ్యులు పాల్గొన్నారు.

12

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక

సికింద్రాబాద్ - సనత్‌నగర్ - జూబ్లీహిల్స్

ఆదివారం | ఫిబ్రవరి 02, 2025 | www.navatelangana.com

ఉత్తమ వైద్యులకు సమాజంలో గుర్తింపు

- ఎమ్మెల్యే పద్మారావు



నవతెలంగాణ-ఓయూ

సమాజంలో వైద్య వృత్తి పవిత్రమై నందని, ప్రజల్లో ఆదరణ పొందిన వైద్యుల కు నిరంతరం గుర్తింపు ఉంటుం దని సికింద్రాబాద్ ఎమ్మెల్యే మాజీ డిప్యూటీ స్పీకర్ తీగుల్ల పద్మారావు గౌడ్ అన్నారు. సికింద్రాబాద్‌కు చెందిన వైద్యాధికారిణి డాక్టర్ సక్కు బాయి పదవీ విరమణను పురస్కరించుకొని శనివారం సితాఫలమండీలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాల యంలో ఎమ్మెల్యేను ఆమె కలిసారు. ఆమెను పద్మారావుగౌడ్ ఘనంగా సత్కరించారు. ఈ సంద ర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. సికింద్రాబాద్ నియోజకవర్గ ప్రజలకు డాక్టర్ సక్కు బాయి సేవలు చిరస్మరనీయంగా నిలుస్తాయని ప్రశంసించారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

జలమండలి ఎండీకి వినతిపత్రం



నవతెలంగాణ-ఓయూ

హబ్సిగూడ డివిజన్ కార్పొరేటర్ కక్కిరేణి చేతన హరీష్, జీహెచ్ఎంసీ జలమండలి ఎండీ అశోక్ రెడ్డిని శనివారం ఆయన కార్యాలయంలో కలిసి డివిజన్‌లోని పలు సమస్యలపై వినతి పత్రం అందజేశారు. రామ్ రెడ్డి నగర్, సాయి చిత్రనగర్ అండర్ గ్రౌండ్ డ్రయినేజీ వ్యవస్థ పనులు త్వరగా పూర్తి చేయాలని డివిజన్‌లో మంచినీటిలో మురుగునీటి కలుషిత జలాలు కలవకుండా తగు చర్యలు తీసుకోవాలని ఆమె కోరారు. ఎండీ సానుకూలంగా స్పందిస్తూ.. సమస్యల్ని త్వరలోనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.

ఆరోగ్య సమస్యలు రావడానికి పేద, ధనిక తేడా ఉండదు

- ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్



నవతెలంగాణ-బేగంపేట్

ఆరోగ్య సమస్యలు రావడానికి పేద, ధనిక తేడా ఉండదని మాజీమంత్రి, సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. శనివారం వెస్ట్ మారేడ్‌పల్లిలోని తన కార్యాలయంలో రాంగోపాల్‌పేట, బన్సీలాల్‌పేట డివిజన్‌లకు చెందిన పలువురు లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరైన ఆర్థిక సహాయం చెక్కులను పంపిణీ చేశారు. తగు జాగ్రత్తలు తీసుకోవడం ద్వారానే ఆరోగ్యంగా ఉంటారనే విషయాన్ని గుర్తు పెట్టుకోవాలని చెప్పారు. వైద్య సేవల విషయంలో తన సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ అత్తిలి అరుణ గౌడ్, రాంగోపాల్ పేట డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు అత్తిలి శ్రీనివాస్ గౌడ్, నాయకులు గణేష్, జనార్ధన్, అభిషేక్, లడ్డు, సాయిబాబా, రంజిత్ తదితరులు ఉన్నారు.

జాగ్రత్త.. గతేడాది మాదిరే భూగర్భ జలాలు అడుగంటాయ్

- రెట్టింపు ట్రిప్పులతో వినియోగదారులకు నీటిని అందించాల్సి రావచ్చు
- అయ్యప్ప సొసైటీ ఫిల్లింగ్ స్టేషన్‌ను సందర్శించిన ఎండీ



నవతెలంగాణ-సీటీబ్యూరో

మాదాపూర్‌లోని అయ్యప్ప సొసైటీలోని ఫిల్లింగ్ స్టేషన్‌ను ఎండీ అశోక్ రెడ్డి సందర్శించారు. గత కొన్ని రోజులుగా ట్యాంకర్ బుకింగ్స్ పెరగడంతో, ట్యాంకర్ బుకింగ్స్, డెలివరీ మీద దృష్టి సారించింది. ఇందులో భాగంగానే శనివారం ఎండీ ఈ ఫిల్లింగ్ స్టేషన్‌కు వచ్చారు. మొదటగా ట్యాంకర్ ఫిల్లింగ్ స్టేషన్ పరిసరాలను పరిశీలించారు. ట్యాంకర్ ఫిల్లింగ్, టోకెన్ జనరేషన్ వివరాలు తనిఖీ చేశారు. ఇక్కడ ప్రస్తుతం ఉన్న 3 ఫిల్లింగ్ స్టేషన్లతో మరో 3 ఫిల్లింగ్ పాయింట్లను ఏర్పాటు చేసుకోవాలన్నారు. డిమాండ్‌ను బట్టి ట్యాంకర్ల సంఖ్యను సైతం పెంచుకోవాలని సూచించారు. ఈ సందర్భ ంగా ఎండీ మాట్లాడుతూ.. గతేడాది లాగే భూగర్భ జలాలు అడుగంటడంతో ట్యాంకర్ పెరిగే అవకాశం ఉందని, దానికి అనుగుణంగా ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా చేయడానికి సిద్ధంగా ఉండాలన్నారు. ఒక ట్యాంకర్ ఫిల్లింగ్ స్టేషన్ లోపలికి వచ్చి, నీటిని నింపుకొని బయటికి వెళ్లేందుకు దాదాపు 8-10 నిమిషాలు పడుతుందని అంచనా వేసినట్టు చెప్పారు. ఈ సమయాన్ని 5 నిమిషాలకు తగ్గిస్తే ఒకరోజులో రెట్టింపు ట్రిప్పులను డెలివరీ చేసే అవకా శం ఉంటుందని తెలిపారు. ఈ సమయాన్నే తగ్గించుకోవడానికి అన్ని ఫిల్లింగ్ స్టేషన్ల పరిసరాల్లో పలు మార్పులు చేర్పులు చేయాలని సూచించారు. ట్యాంకర్ వచ్చి వెళ్లడానికి మంచి అంతర్గత రోడ్లను నిర్మించుకోవాలని, ఫిల్లింగ్ బే (ట్యాంకర్లలో నీరు నింపే ప్రాంతం) సరైన విధంగా ఉండేలా చూసుకోవాలన్నారు. అలాగే ఎక్కువ ట్యాంకర్లు బుక్ అయ్యే ఫిల్లింగ్ స్టేషన్‌లో అదనపు ఫిల్లింగ్ పాయింట్లను ఏర్పాటు చేసుకోవాలని పేర్కొన్నారు. పగటి సమయంలో గృహ వినియోగదారులకు, రాత్రి వేళల్లో హాస్టళ్లు, హోటళ్ల వంటి వాణిజ్య వినియోగ దారులకు ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా చేయాల న్నారు. దీని వల్ల వెయిటింగ్ పిరియడ్, పెండెన్సీ తగ్గించవచ్చన్నారు. ట్యాంకర్ బుకింగ్‌లో అక్రమాల కు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని ఎండీ హెచ్చరించారు. ప్రతి ట్యాంకర్ టోకెన్‌పై బార్ కోడ్ ఉండేలా ఏర్పాట్లు చేస్తున్నట్టు వెల్లడించారు. దీని వల్ల ప్రతి ట్రిప్పుల లెక్కలు పక్కాగా ఉంటాయన్నారు. మరుగుదొడ్లు, వెయిటింగ్ రూమ్‌లు లేని ఫిల్లింగ్ స్టేషన్లలో వాటిని ఏర్పాటు చేయాలని చెప్పారు. రాత్రి సమయంలో లైటింగ్ సరిగ్గా ఉండే లా చూసుకోవాలన్నారు. ప్రతి ఫిల్లింగ్ స్టేషన్‌లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసినట్టు ఎండీ తెలిపారు. ఇవి ఖైరతాబాద్ లోని ప్రధాన కార్యాలయానికి అనుసంధానమై ఉంటాయన్నారు. దీని వల్ల ప్రతి కదలికను పర్యవేక్షిస్తున్నట్టు గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో జీఎం బ్రిజేష్, డీజీఎం, మేనేజర్, తదితరులు పాల్గొన్నారు.

సీఎం చిత్రపటానికి పాలాభిషేకం



నవతెలంగాణ-ఓయూ

తెలంగాణ స్టూడెంట్స్ పొలిటికల్ జాక్ ఫౌండర్ ప్రెసిడెంట్ వలిగొండ నరసింహ ఆధ్వర్యంలో శనివారం ఓయూ ఆర్ట్స్ కళాశాల ఎదుట ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వలిగొండ నరసింహ మాట్లాడుతూ.. మాదిగల చిరకాల ఆకాంక్ష అయినటువంటి ఎస్సీ వర్గీకరణ ఉద్యమానికి మొదటి నుంచి వెన్నుదన్నుగా ఉంటూ రేవంత్ రెడ్డి గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఎస్సీ వర్గీకరణ అంశాన్ని అసెంబ్లీలో లేవనెత్తి సస్పెన్షన్ గురై, అనునిత్యం మాదిగ పక్షపాతిగా ఉన్నారు. మాదిగ ఉద్యమాలకు అండదండలు అందిస్తూ, తెలంగాణ ముఖ్యమంత్రి హోదాలో సుప్రీం కోర్టు రాజ్యాంగ ధర్మాసనంలో ఎస్సీ వర్గీకరణపై వాదనలు జరుగుతున్న సమయంలో ప్రత్యేక న్యాయవాది ఏర్పాటు చేసి, మంత్రివర్యులు దామోదర రాజనర్సింహ నాయకత్వంలో మాదిగ ఎమ్మెల్యేల బృందాన్ని ఢిల్లీకి పంపించారు. సుప్రీంకోర్టులో తెలంగాణ పక్షాన బలంగా వాదనలు వినిపించి, సుప్రీంకోర్టు రాజ్యాంగ ధర్మాసనం ఎస్సీ వర్గీకరణకి అనుకూలంగా తీర్పు ఇచ్చిన వెంటనే అసెంబ్లీలో ఎస్సీ వర్గీకరణ అమలు చేస్తానని ప్రకటించి, దానికి అనుగుణంగానే మంత్రి వర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి నేతృత్వంలో మంత్రివర్గ ఉపసంఘం ఏర్పాటుచేసి, మంత్రి వర్గ ఉపసంఘం సిఫారసుల మేరకు రిటైర్డ్ జస్టిస్ షమీమ్ అక్తర్ నేతృత్వంలో ఏక సభ్య కమిషన్ ఏర్పాటు చేసి, దాని రిపోర్టును త్వరలో ప్రత్యేక అసెంబ్లీ సమావే శాలు ఏర్పాటు చేసి మాదిగ, మాదిగ ఉపకులాల 30 ఏండ్ల ఆకాంక్ష అయినటువంటి ఎస్సీ వర్గీకరణ కోసం విధివిధానాలు ప్రకటిస్తానని శుక్రవారం జరిగిన ఓ బహిరంగ సభలో చేప్పారు. ఈ కార్యక్రమంలో రీసెర్చ్ స్కాలర్స్, విద్యార్థులు పోతుగంటి రాము, పల్లె అర్జున్, రవితేజ, సందీప్, వెంకట్, నవీన్, త్రినాధ్, ఆదిత్య శివ, సంతోష్, తదితర విద్యార్థులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.



కంటోన్మెంట్ బోర్డు లక్ష్మి నగర్‌కి చెందిన లీలావతికి శనివారం కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ గణేష్ తన కార్యాలయంలో కళ్యాణ లక్ష్మి చెక్కును అందజేశారు.

నవతెలంగాణ-కంటోన్మెంట్

యూజీసీ ముసాయిదా మార్గదర్శకాలను వ్యతిరేకిద్దాం..



- ఎస్ఎఫ్ఐ ఓయూ కమిటీ

నవతెలంగాణ-ఓయూ

ఇటీవల కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం రాష్ట్రాల హక్కులను హరిస్తూ, సమాఖ్య స్ఫూర్తికి విరుద్ధంగా రాష్ట్రీయ విశ్వవిద్యాలయాలపై పెత్తనం కోసం విశ్వవిద్యాలయాలను విధ్వంసం చేసే యూజీసీ ముసాయిదా మార్గదర్శకాలు 2025ను తీసుకువచ్చింది. ఈ ముసాయిదా మార్గదర్శకాలను వ్యతిరేకిస్తూ ఎస్ఎఫ్ఐ ఓయూ కమిటీ ఆధ్వర్యంలో ఉస్మానియా యూనివర్సిటీలో కరపత్రాన్ని పంచుతూ.. విద్యార్థులు, ప్రొఫెసర్లు ఆలోచించి ఈ ముసాయిదా వ్యతిరేకించాలని కోరారు. శనివారం ఉస్మానియా విశ్వవిద్యాలయంలో విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఓయూ ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొ.కాశిం కరపత్రాలు ఆవిష్కరించారు. ఎస్ఎఫ్ఐ ఓయూ అధ్యక్షులు కలకోటి ఉదయ్ కుమార్ మాట్లాడుతూ.. రాజ్యాంగంలో చట్టాలు చేసే అధికారం కేంద్ర జాబితాలో ఉండే అంశాలను, రాష్ట్ర ప్రభుత్వం పరిధిలో ఉండే అంశాలను, ఉమ్మడి పరిధిలో ఉండే అంశాలను రాజ్యాంగంలో స్పష్టంగా పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వాలు నియమించే వైస్ చాన్సలర్‌లను భవిష్యత్తులో కేంద్ర ప్రభుత్వం ఢిల్లీ నుంచి నియమించేలా సవరణలు చేస్తామని అంటున్నారు. యూనివర్సిటీలపై ఆధిపత్యం చెలాయించాలనే ఆలోచన వెనుక సాంస్కృతిక దాడి, కుట్ర ఉంది.

ఈ కుట్రపై ప్రొఫెసర్లు, విద్యార్థులు ఆలోచన చేసి వ్యతిరేకించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఓయూ ఎస్ఎఫ్ఐ విద్యార్థులు పాల్గొన్నారు.

మందకృష్ణకు మద్దతుగా డప్పులతో ర్యాలీ



నవతెలంగాణ-జూబ్లీహిల్స్

ఫిబ్రవరి 7న ఎల్బీనగర్ నుంచి ట్యాంక్ బండ్ వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహం వరకు లక్ష డప్పులు, వెయ్యి గొంతుకలతో జరిగే ర్యాలీకి మద్దతుగా శనివారం జూబ్లీహిల్స్ నియోజకవర్గంలోని అన్ని డివిజన్‌లలో ఎమ్మార్పీఎస్ మాదిగ సోదరులు ప్రచారం నిర్వహించారు. పార్టీలకు అతీతంగా, బీజేపీ, కాంగ్రెస్, బీఆర్ఎస్‌కు చెందిన మాదిగ సోదరులు డబ్బులతో ఎల్బీ స్టేడియంకు రావలని ఎల్లారెడ్డిగూడ అంబేద్కర్‌నగర్‌లో, రహమత్‌నగర్‌లో, వెంగళరావు నగర్‌లో ర్యాలీగా ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో అరుణ్ మాదిగ, గ్యార నాగరాజు మాదిగ, రవి మాదిగ, మురళి మాదిగ, రామకృష్ణ, కొత్తపల్లి, శివశంకర్, మహేష్, మాదిగ సోదరులు పాల్గొన్నారు.

గుండె ఆపరేషన్ విజయవంతం



- బ్లడ్ డోనర్ లైఫ్ సేవర్ ఫౌండేషన్ సహకారం

నవతెలంగాణ-బంజారాహిల్స్

విశాఖపట్నం జిల్లా నర్సీపట్నంకి చెందిన నవీన్‌కి మూడు నెలల క్రితం ఒక బాబు జన్మించాడు. ఆ బాబుకి పుట్టిన వెంటనే గుండెలో రంధ్రం ఉందని వైద్యులు గుర్తించారు. బాబుకి తక్షణ శస్త్రచికిత్స అవసరమని సూచిస్తూ బంజారాహిల్స్‌లో ఉన్న రెయిన్‌బో చిల్డ్రన్స్ హార్ట్ ఇన్‌స్టిట్యూట్ శస్త్రచికిత్స నిర్వహించారు. బాబు ఆపరేషన్ ఖర్చులను భరించే స్థోమత నవీన్‌కు లేకపోవడంతో బ్లడ్ డోనర్ లైఫ్ సేవర్ ఫౌండేషన్‌ను ఆర్థిక సహాయానికి సంప్రదించారు. ఫౌండేషన్ సభ్యుల సహకారంతో కేవలం రెండు రోజుల్లోనే రూ.40 వేల ఆర్థిక సహాయం అందించడంతో ఆపరేషన్ విజయవంతంగా పూర్తయిందని, ప్రస్తుతం బాలుడి ఆరోగ్యం నిలకడగా ఉందని, ఈ సాయాన్ని అందించిన ప్రతి ఒక్కరికి నవీన్ తన హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

25న మాల విద్యార్థి యువజన గర్జన సభ



నవతెలంగాణ-ఓయూ

ఫిబ్రవరి 25న ఉస్మానియా విశ్వవిద్యాలయం ఆర్ట్స్ కళాశాల ఎదుట మాల విద్యార్థి యువజన గర్జన సభను విజయవంతం చేయాలని తెలంగాణ మాల స్టూడెంట్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు వెంకట్ చినేని కోరారు. రాజ్యాంగ వ్యతిరేఖ విధానాలు ఖండించాలని దానికి షెడ్యూల్ కులాలు ఐక్యం కావాలని పిలుపునిచ్చారు. ఎస్సీ వర్గికరణకు వ్యతిరేకంగా జరిగే ఈ సభకు మాల విద్యార్థులు యువకులు భారీగా తరలి రావాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.

ఔటా ఆధ్వర్యంలో పలువురికి సత్కారాలు



- వయోపరిమితి పెంపు హర్షణీయం: ఔట

నవతెలంగాణ-ఓయూ

రాష్ట్రంలో ప్రభుత్వ విశ్వవిద్యాలయల్లో పనిచేస్తున్న ప్రొఫెసర్స్ వయోపరిమితి పెంపుకోసం కృషి చేసిన ఉన్నత విద్యామండలి చైర్మెన్ ప్రొ.వి.బాలకిష్ట రెడ్డి, వైస్ చైర్మెన్ ప్రొ.ఇటుకల పురుషోత్తం, ఎమ్మెల్సీ ప్రొ. కోదండరాంలను శనివారం ఓయూ ఔట ఆధ్వర్యంలో వేరు వేరుగా ఘనంగా సన్మానించారు. వయోపరిమితి పెంపుకోసం కృషి చేసిన తోడ్పాటు ఇచ్చిన వారికి అధ్యక్షుడు ప్రొ.మనోహర్ కృతజ్ఞతలు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఉన్నత విద్యామండలి సెక్రెటరీ ప్రొ.శ్రీరాం వెంకటేష్, ఔట కార్యవర్గ సభ్యులు ప్రొ.సురేందర్ రెడ్డి, ప్రిన్సిపాల్ ప్రొ.టి.గంగాధర్, ప్రొఫెసర్స్ డీన్ ప్రొ. కృష్ణయ్య, ప్రొ. కిషన్, ప్రొ.రాంచందర్, ప్రొ.శ్రీను నాయక్, ప్రొ.లక్ష్మ రెడ్డి, ప్రొ.మురళీధర్ రెడ్డి, ప్రొ.విజయ్ కుమార్, ప్రొ. కొటేశ్వర్ పాల్గొన్నారు.

రేపు క్యాన్సర్ అవగాహన డ్రోన్ షో



నవతెలంగాణ-బంజారాహిల్స్

ప్రపంచ క్యాన్సర్ అవగాహన దినోత్సవం పురస్కరించుకొని ఈనెల 3న క్యాన్సర్ అవగాహన డ్రోన్ షోను నిర్వహిస్తున్నట్టు కామినేని ఆస్పత్రి ఆంకాలజీ వైద్య నిపుణులు కిరణ్ కుమార్ తెలిపారు. సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఇందుకు సంబంధించిన పోస్టర్‌ను వైద్యులు జయంతి, అవినాష్ రెడ్డి, వెంకట సింహ, అనీ క్యూ హసన్‌తో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. క్యాన్సర్ మహమ్మారి నానాటికి ఉధృత రూపం దాల్చుతుందని అన్నారు. ప్రాథమిక దశలో గుర్తించకపోవడంతో క్యాన్సర్ మరణాలు పెరుగుతున్నాయని ఆందోళన చేశారు. ఈ నేపథ్యంలోనే విస్తృత అవగాహన కల్పించే లక్ష్యంతో 200 డ్రోన్‌లతో అవగాహన కల్పిస్తున్నట్టు చెప్పారు. ఎల్బీనగర్‌లోని జీడి గోయెంకా పాఠశాలలో నిర్వహిస్తున్నట్టు చెప్పారు.

ఓయూలో కేసీఆర్ కప్ క్రికెట్ టోర్నమెంట్



నవతెలంగాణ-ఓయూ

ఫిబ్రవరి 17న తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన సందర్భంగా బీఆర్ఎస్వీ రాష్ట్ర కార్యదర్శి నాగారం ప్రశాంత్ ఆధ్వర్యంలో ఉస్మానియా యూనిర్సిటీలో రాష్ట్రస్థాయి కేసీఆర్ కప్ - 2025 క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించారు. ఈ టోర్నమెంట్‌ను మాజీ తుంగతుర్తి ఎమ్మెల్యే గాదరి కిషోర్ ప్రారంభించారు. అనంతర ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ఒంటెద్దు నర్సింహ రెడ్డి, నేవూరి ధర్మేందర్ రెడ్డి, పల్లా ప్రవీణ్ రెడ్డి, వల్లమల్ల కృష్ణ, తొట్ల స్వామి యాదవ్, వీరబాబు, మంద సురేష్, బీఆర్ఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కడారి స్వామి యాదవ్, పడాల సతీష్, టైగర్ రఘురాం, గుండగాని కిరణ్ గౌడ్, వేల్పుగొండ వెంకట్, జంగయ్య దశరథ్, జిల్లా నాగయ్య రమేష్ గౌడ్, కాటంశివ విద్యార్థులు పాల్గొన్నారు.

చేనేతను ప్రతి ఒక్కరూ ప్రోత్సహించాలి

- డాక్టర్ మాధవి చౌదరి



నవతెలంగాణ-బంజారాహిల్స్

బంజారాహిల్స్ రోడ్ నెంబర్ 12లోని కళింగ కల్చరల్ హాలులో ఏర్పాటు అయిన జాతీయ చేనేత పట్టు వస్త్ర ప్రదర్శనను సెలబ్రెటీ సీక్రెట్స్ ఫౌండర్ డా. మాధవి చౌదరి శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె ఇక్కడి హాలులో కొలువుదీరిన చేనేత కారులు వస్త్రోత్పత్తులు తిలకిస్తూ, చేనేత కారులతో విభిన్న రకాల హ్యాండ్ లూమ్ చీరల తయారీ విధానం, ప్రత్యేకత తెలుసుకుంటూ కలవడిగా తిరిగి మాట్లాడారు. భారతీయ సంస్కృతిలో పట్టు, హ్యాండ్ లూమ్ వస్త్రో ఉత్పత్తులకు ఎంతో ప్రత్యేకత ఉందని మాధవి చౌదరి అన్నారు. ఈ ఉత్పత్తులకు నేటికి వన్నె తగ్గలెదన్నారు. నేటి తరం యువతలో కూడా హ్యాండ్ లూమ్ ఉత్పత్తులను ఎంతో ఆదరిస్తున్నారని, ప్రతి ఒక్కరు చేనేతకారులను మరింత ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. నిర్వాహకులు జయేష్ గుప్తా మాట్లాడుతూ.. ఈ నెల 9వ తేది వరకు కొనసాగుతున్న ప్రదర్శనలో దేశంలోని 14 రాష్ట్రాల నుంచి చేనేత కారులు, చేతి పని బృందాలు తమ సిల్క్ హ్యాండ్ లూమ్ చీరలు, డ్రెస్ మెటిరియల్ వంటి 75 వేల రకాల వస్త్రో ఉత్పత్తులను అందుబాటులో ఉంచారని వివరించారు.

స్కాలర్‌షిప్‌లకు దరఖాస్తులు ఆహ్వానం

నవతెలంగాణ-బేగంపేట్

జంటనగరాలకు చెందిన మున్నూరు కాపు విద్యార్థిని, విద్యార్థులకు స్కాలర్షిప్‌లను అందిస్తున్నట్టు సికింద్రాబాద్ కాపు సంఘం ట్రస్టు బోర్డు ఒక ప్రకటనలో తెలిపింది. ఇంటర్మీడియేట్, డిగ్రీ, పాలిటెక్నిక్, మెడిసిన్, ఇంజనీరింగ్, లా, అగ్రికల్చర్, ఎంబీఏ, ఎంసీఏ, ఫార్మసీ, యానిమల్ హస్బెండరి తదితర విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులు ఈస్కాలర్షిప్‌లకు అర్హులని వారు తెలిపారు. దరకాస్తుదారులు గడిచిన పరీక్షల్లో 75 శాతం కంటే అధికంగా మార్కులు సాధించి ఉండాలని, తల్లిదండ్రులను కోల్పోయిన, ఆర్థికంగా వెనుకబడిన, వికలాంగులకు ప్రాధాన్యత ఇస్తామని తెలిపారు. ఈ నెల 5వ తేదీ నుంచి దరకాస్తులను ఎంజీ రోడ్డు చర్మాస్ పక్కన ఉండే సికింద్రాబాద్ కాపు సంఘం కార్యాలయంలో పొందవచ్చని పూర్తి చేసిన దరకాస్తులు 25వ తేదీ లోపు అందించాలని సూచించారు. ధరకాస్తుతో పాటు కుల ధృవీకరణ, బోనోఫైడ్, ఆదాయ ధృవీకరణ, మార్కుల మెమో, అడ్రస్ ప్రూఫ్‌లు అందించాలని మరిన్ని వివరాలకు ఆఫీస్ ఇన్‌చార్జి పట్టెం సుదర్శన్‌రావును లేదా 040-27849399, 8500660334 నంబర్లను సంప్రదించాలని సూచించారు.

తెలంగాణకు 'శూన్యాసిత్ బడ్జెట్'

- కాంగ్రెస్ నాయకుడు మహేష్ గౌడ కాసుల




నవతెలంగాణ-జూబ్లీహిల్స్

వికసిత్ భారత్ బడ్జెట్.. తెలంగాణ రాష్ట్రానికి ఇది "శూన్యసిత్ బడ్జెట్" తెలుగు రాష్ట్రాల పేర్లను కాని, బడ్జెట్ కాని తెలుపలేదని కాంగ్రెస్ నాయకుడు మహేష్ గౌడ్ కాసుల వివరించారు. విభజన చట్టం హామీ మేరకు బయ్యారం ఉక్కు ఫ్యాక్టరీ ఏర్పాటు చేయాల్సి ఉంది. అయితే దీనిపై ఎలాంటి స్పందన లేదు. దీంతో పాటు పీఎం ఆవాస్ యోజన ఇండ్లలో రాష్ట్రానికి 20 లక్షల ఇండ్లు కేటాయించాలని సీఎం రేవంత్ రెడ్డి కేంద్రాన్ని కోరుతున్న దాని ఊసే లేదు. మూసీ నది పునరుజ్జీవానికి, స్కిల్ యూనివర్సిటీ, ట్రైబల్ యూనివర్సిటీ, ఐఐఎం ఏర్పాటు, సైనిక్ స్కూల్, నవోదయ విద్యాలయాలు, ఇలా కేంద్రాన్ని తెలంగాణ అడిగినా నిధులు కేటాయించలేదు. ఇప్పుడు తెలంగాణ నుంచి ఎనిమిది మంది బీజేపీ పార్లమెంటు సభ్యులు ఎక్కడ ముఖం పెట్టుకొని తెలంగాణలో తిరుగుతారు. ఈ బడ్జెట్‌పై ఆలోచించి తెలంగాణ బీజేపీ ఎంపీలు ప్రధానమంత్రితో కేంద్రమంత్రి నిర్మలమ్మతో తెలంగాణకు బడ్జెట్ కేటాయించాల్సిందిగా, హైదరాబాద్ నగర కాంగ్రెస్ నాయకుడు మహేష్ గౌడ్ కాసుల ఒక ప్రకటనలో తెలిపారు.

నదీ కావ్యంలోని ప్రతి కవితా ఓ అద్భుతం

- హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ



నవతెలంగాణ-బంజారాహిల్స్

ఓ జర్నలిస్టుగా ఆమె చూసిన సామాజిక అంశాలపై రాసిన నది కావ్యంలోని ప్రతి కవిత అద్భుతమని హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ అన్నారు. శనివారం సోమాజిగూడ ప్రెస్ క్లబ్‌లో ఆంధ్రప్రదేశ్ సమాచార కమిషన్ చైర్మెన్ రెహానా రచించిన నదీ కావ్యం కవిత సంపుటిని మీడియా అకాడమీ చైర్మెన్ శ్రీనివాస్ రెడ్డి, మన తెలంగాణ పత్రిక ఎడిటర్ దేవులపల్లి అమర్, సీనియర్ పాత్రికేయులు కమ్మినేని శ్రీనివాసరావు, నేమాని భాస్కర్, రచయిత యాకూబ్, మల్లీశ్వర్‌లతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా దత్తాత్రేయ మాట్లాడుతూ.. మనసు లోతుల నుంచి వెలువడేదే కవిత్వమని అన్నారు. ఉద్యమం సాహసం ధైర్యం బుద్ధి శక్తి పరాక్రమం ఈ ఆరు కలగలిసి ఉన్నవారే విజయాన్ని సాధించగలుగుతారని తెలిపారు. ఆమె పాత్రికేయ జీవితంలో మీడియాపరంగా వెల్లడించలేని అంశాలను తన కవితల ద్వారా వివరించినట్టు చెప్పారు.

సౌత్ ఇండియా షాపింగ్‌మాల్ 39వ షోరూమ్ ప్రారంభం



నవతెలంగాణ-సిటీబ్యూరో

సౌత్ ఇండియా షాపింగ్‌మాల్ 39వ షోరూమ్‌ను క్లాక్‌టవర్ సెంటర్ మహబూబ్‌నగర్‌లో శనివారం ఆవిష్కరించింది. ఈ కార్యక్రమానికి మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాసరెడ్డి, లక్ష్మణ్ యాదవ్, ఆనంద్‌గౌడ్, షబ్బీర్ అహ్మద్, లక్ష్మణ్ ముఖ్యఅతిథులుగా విచ్చేసి షోరూమ్‌ను శుభారంభం చేశారు. ప్రముఖ సినీతార ఊర్వశి రౌతేలా జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ విశేష కార్యక్రమం కలకాలం గుర్తుండిపోయేలా, వస్త్రప్రియులు ఆనందించేలా, సౌత్ ఇండియా షాపింగ్ మాల్ తమ ప్రత్యేకతను చాటి చెప్పారు. రాబోయే వివాహాది శుభకార్యాలను దృష్టిలో ఉంచుకుని అన్ని తరాలను, తరగతులను అలరించే లక్షలాది వైవిధ్యభరిత వస్త్రశ్రేణి ఇక్కడ అందుబాటులో ఉండటం విశేషం. ఈ శుభ సందర్భాన్ని ప్రతిబింబిస్తూ, స్థానికులకు సౌత్ ఇండియా షాపింగ్‌మాల్ సంస్థ డైరెక్టర్లు సురేశ్ సీర్ణ, అభినయ్, రాకేశ్, కేశవ్ స్వాగతం పలికారు. డైరెక్టర్లు మాట్లాడుతూ.. సమయంలో మహబూబ్‌నగర్ పరిసర ప్రాంత వస్త్రప్రియుల అభిరుచులను దృష్టిలో ఉంచుకుని విశేష సేవలు అందిస్తున్న సౌత్ ఇండియా షాపింగ్‌మాల్ వారి అంకిత భావాన్ని ప్రశంసిస్తున్న కొనుగోలుదారులందరికీ తమ హృదయపూర్వక కృతజ్ఞతలను, సంతోషాన్నీ వ్యక్తం చేశారు. మహబూబ్‌నగం వాసులు కోరుకునే నాణ్యతకు, నవ్యత్వానికీ పెద్దపీట వేసి, వారి అభిరుచులను అడుగడుగునా ప్రతిబింబించే వైవిధ్యభరిత వస్త్రశ్రేణిని, షాపింగ్ అనుభూతిని ఒకేచోటకు తీసుకురావటం ఎంతో ప్రతిష్టాత్మకంగా భావిస్తున్నామన్నారు. రాబోయే వివాహాది శుభకార్యాలకు, భారతీయ సంప్రదాయ కలెక్షన్లకు తమ షోరూమ్ విశేషమైన కేంద్రంగా, ఆకర్షణీయ షాపింగ్ గమ్యస్థానంగా కొనుగోలుదారులు తప్పక అభిమానిస్తారని తెలిపారు. అదేవిధంగా ప్రారంభోత్సవ సందర్భంగా షోరూమ్ వారు ఇస్తున్న 'కాస్ట్-టు-కాస్ట్' అమ్మకాలను వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ముఖ్యంగా అన్నిరకాల ఆదాయవర్గాల వారికీ అందుబాటులో ఉండటం వీటి ప్రత్యేకత అన్నారు. స్థానిక కొనుగోలుదారుల నుంచి లభిస్తున్న ప్రోత్సాహం సంతోషదాయకం. వారు కోరుకునే ప్రతి వెరైటీని అందించేందుకు మేము ఆసక్తితో ఎదురు చూస్తున్నామని పేర్కొన్నారు. ముఖ్యంగా పెళ్లికుమార్తెల కోసం మా వద్ద ఉన్న అద్భుతమైన ప్రత్యేక మగ్గాలపై చేసిన పట్టుచీరల కళాత్మకమైన పనితనాన్ని చూడాల్సిందే. జీవితంలో గుర్తుండిపోయే మధుర క్షణాల కోసం వాటిని మీరు సరసమైన ధరలకు సొంతం చేసుకుంటారు. అలాగే పెళ్లికుమారుల కోసం మావద్దనున్న ఎత్నిక్‌వేర్ గురించి ఎంత చెప్పినా తక్కువే. అలాగే పెళ్లికి వచ్చే అతిథుల కోసం స్పెషల్ కలెక్షన్స్‌తో పాటు పెట్టుబడి చీరలు మా ప్రత్యేకత. మరి ఆలస్యం దేనికి? వెంటనే మా వద్దకు విచ్చేయండి. మనోహరమైన దుస్తుల్లో మంగళవాద్యాల నేపథ్యాన్ని సుసంపన్నం చేసుకోవాలని చేప్పారు.

పెట్రోల్ కోసం వెళ్లి వ్యక్తి అదృశ్యం



నవతెలంగాణ - జవహర్ నగర్

పెట్రోల్ కోసం వెళ్లిన వ్యక్తి అదృశ్యమైన సంఘటన జవహర్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం జానిపల్లి ప్రత్యూష, రాజేష్ దంపతులు బీజేఆర్ నగర్ లోని వారి సొంత ఇంట్లో నివాసముంటున్నారు. గురువారం రాజేష్ పనికి వెళ్లి సాయంత్రం ఇంటికి వచ్చాడు. అనంతరం పెట్రోల్ కోసం తన యునికాన్ బైక్ TS08JB2832పై బయటకు వెళ్లి ఇంతవరకు తిరిగి రాలేదు. దాంతో తెలిసిన అన్ని ప్రదేశాలలో, బంధువుల ఇంట్లో అతని కోసం భార్య వెతికినా ఆచూకీ లభించలేదు. దాంతో శనివారం ప్రత్యూష పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

ఘనంగా మడేలేశ్వర స్వామి జయంతి



నవతెలంగాణ-కొత్తపేట

చైతన్యపురిలోని మడేలేశ్వర స్వామి జయంతిని తెలంగాణ రజకుల పోరాట సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కోడూరి రవితేజ పాల్గొని తన పదవిని రాజీనామా చేస్తున్నట్టు ప్రకటించారు నూతన అధ్యక్షునిగా అక్కనపల్లి గణేష్, ఉపాధ్యక్షునిగా రావుల వెంకటరాములు, ప్రధాన కార్యదర్శి కేతూరి రవి, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా దూదిగా వీరన్న, సహకార దర్శి పగిలి రాజు, కార్యవర్గ సభ్యులు పొడుపుగంటి లింగన్న, కొత్తపెల్లి శ్రీకాంత్, తేజలను నియమించారు.

పార్ట్‌టైమ్ ఉద్యోగాల పేరుతో మోసాలు

- ఐదుగురు నిందితులను అరెస్టు చేసిన సీసీఎస్ పోలీసులు

నవతెలంగాణ-సిటీబ్యూరో

ఉద్యోగాలిప్పిస్తానంటూ అమాయకులను టార్గెట్ చేసుకుని మోసాలకు పాల్పడుతున్న ఐదుగురు ముఠా సభ్యులను హైదరాబాద్ సీసీఎస్ పోలీసులు అరెస్టు చేశారు. నిందితుల నుంచి ఆరు మొబైల్ ఫోన్లు, 11 పాస్‌బుక్‌లతోపాటు తదితర వస్తువులను స్వాధీనం చేసుకున్నారు. శనివారం సీసీఎస్ ఇన్‌స్పెక్టర్ కే.మధులత తెలిపిన వివరాల మేరకు.. ఖమ్మం జిల్లాకు చెందిన పీ.దేవకృపా ఖైరతాబాద్‌లో నివాసముంటోంది. కృష్ణా జిల్లాకు చెందిన వీవీ శివశంకర్, రంగారెడ్డి జిల్లాకు చెందిన బీ.బాలరాజు,మైత్రి, మణికొండకు చెందిన సీ.విజయ్ సాగర్‌లు ఒక ముఠాగా ఏర్పాడ్డారు. సులువుగా డబ్బులు సంపాదించాలని పథకం వేసిన నిందితులు పార్ట్‌టైమ్ ఉద్యోగా పేరుతో మోసాలు చేయాలని నిర్ణయించుకున్నారు. ఇందులో భాగంగా 'నౌకరీ.కామ్' పేరుతో వెబ్‌సైట్‌ను ఏర్పాటు చేశారు. ఆన్‌లైన్‌లో ఫోన్‌నెంబర్లను సేకరిస్తున్న నిందితులు 'నౌకరీ.కామ్' అధికారులుగా పరిచయం చేసుకుంటున్నారు. ప్రముఖ కంపెనీలు, హోటెళ్లలో పార్ట్‌టైమ్, ఫుల్ టైమ్ ఉద్యోగాలిపిస్తాంటూ నమ్మిస్తున్నారు. ముందుగా రైటింగ్ టాస్క్‌ను పూర్తిచేయాలని చెపుతున్నారు. టాస్క్‌పూర్తి చేసిన తర్వాత కాన్సెప్ట్ కాల్ అంటూ ఓ 'లీడర్' కాల్ చేస్తారు. మీరు సెలక్ట్ అయ్యారని, డిపాజిట్ కింద డబ్బులను కట్టించుకుంటారు. బ్యాంక్ డిటేయిల్స్ తీసుకుంటారు. ఆ తర్వాత మీరు పంపించిన టాస్క్‌లో తప్పులున్నాయని, మీరు పంపిన డబ్బులను తీసుకోవాలంటే మరికొన్ని డబ్బులను డిపాజిట్ చేయాలంటూ అందినకాడికి డబ్బులను దండుకుంటున్నారు. ఇదే తరహాలో నగరానికి చెందిన ఓ యువకున్ని నమ్మించిన ఈ ముఠా రూ.1,93,760 డబ్బులను దండుకున్నారు. బాధితుని ఫిర్యాదుతో సీసీఎస్ పోలీసులు విచారణ జరిపించి నిందితులను అదుపులోకి తీసుకున్నారు. కేసును ఛేదించినందుకు ఎస్‌ఐలు విజయ, బీ.ప్రణీత, కానిస్టేబుళ్లు కే.సాగర్, డీ.ప్రణీత, ఎన్.బాస్కర్, మణీష్ తివారీ, ఏ.పావణిని డీసీపీ ప్రత్యేకంగా అభినందించారు.

కార్మిక, రైతు, ప్రజా వ్యతిరేక బడ్జెట్ ఆర్థిక సంస్కరణల కొనసాగింపే బడ్జెట్

- సీఐటీయూ మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కార్యదర్శి జె.చంద్రశేఖర్



నవతెలంగాణ-సిటీబ్యూరో

కార్మిక, రైతు, ప్రజా వ్యతిరేక బడ్జెట్ ఆర్థిక సంస్కరణల కొనసాగింపే 2025-26 బడ్జెట్ అని సీఐటీయూ మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కార్యదర్శి జె.చంద్రశేఖర్ అన్నారు. శనివారం కేంద్రమంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్‌పై ఆయన మాట్లాడారు. రూ.50,65,345 కోట్లతో 2025-26 కేంద్ర బడ్జెట్‌ను కేంద్రమంత్రి పార్లమెంట్‌లో ప్రవేశపెట్టారని తెలిపారు. గత బడ్జెట్ కంటే సుమారు రూ.3లక్షల కోట్లు ఈ బడ్జెట్‌లో అదనంగా కేటాయించినా జీడీపీ లోటు 4.4 శాతంగా చూపడం ఆర్థిక వ్యవస్థపై ప్రతికూల ప్రభావం పడనున్నదని సీఐటీయూ ఆందోళన వ్యక్తం చేస్తున్నట్టు తెలిపారు. ఈ బడ్జెట్‌లో ఫిస్కల్ రెవెన్యూ లోటు రూ.15,68,936 కోట్లు కాగా, నికర లోటు రూ.5,23, 246 కోట్లు అనీ, మొత్తం బడ్జెట్‌లో మార్కెట్ అప్పులు రూ.11,53,834 కోట్లు, ఇతర అప్పులు రూ.15,66,452 కోట్లు, మొత్తం అప్పులు రూ.27,20,286 కోట్లుగా ప్రతిపాదించడం ప్రస్తుత ఆర్థిక సంక్షోభ పరిస్థితుల్లో మన ఆర్థిక వ్యవస్థపై ప్రతికూల ప్రభావం పడనున్నదని తెలిపారు. ఈ నేపథ్యంలో 2025-26 కేంద్ర బడ్జెట్‌ను మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కార్మిక, రైతాంగ, వ్యవసాయ కార్మికులు తీవ్రంగా వ్యతిరేకించాలని పిలుపునిచ్చారు. సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల్లో ఉపాధి కల్పన, కార్మిక భద్రత అంశాలు ఈ బడ్జెట్‌లో ప్రతిపాదించకపోవడం అన్యాయం అని తెలిపారు. రైతు రుణమాఫీ పథకం, ధరల స్థిరీకరణ, ఉపాధి హామీ చట్టానికి నిధుల పెంపును కేంద్రం విస్మరిం చిందని పేర్కొన్నారు. విద్యుత్ రంగం సంస్కరణలు, వ్యవసాయ, పారిశ్రామిక రంగాలకు తీవ్ర హాని కలగనున్నదని తెలిపారు. బీమా రంగంలో ఎఫ్‌డిఐలు 74 శాతం నుంచి 100 శాతం పెంచడం జాతీయ బీమా సంస్థలను బలహీనం చేయడమే అని అభిప్రాయపడ్డారు. కార్మికవర్గం సుదీర్ఘకాలం లేబర్ కోడ్ల రద్దుకు, కనీస వేతనం రూ.26వేల డిమాండ్, స్కీమ్ వర్కర్లను కార్మికులుగా గుర్తించాలన్న డిమాండ్, అసంఘటిత కార్మికుల సంక్షేమం వంటి అంశాలను ఈ బడ్జెట్‌లో ప్రస్తావించకపోవడం కార్మిక వ్యతిరేక చర్య అని తెలిపారు. ఈ బడ్జెట్ సాధారణ ప్రజలు, కార్మికవర్గంపై రానున్న రోజుల్లో మరిన్ని భారాలు మోపి ఉపాధి కల్పన స్థాయిలను మరింత క్షీణింపజేస్తుందని తెలిపారు.

హైదరాబాద్ జిందాబాద్ ఆధ్వర్యంలో విద్యార్థులకు పోటీలు



నవతెలంగాణ-బంజారాహిల్స్

హైదరాబాద్ జిందాబాద్ ఖైరతాబాద్ జోన్ ఆధ్వర్యంలో ఫిలింనగర్ లోని జీహెచ్ఎంసీ గౌతమ్ నగర్ కమిటీ హాల్ లో విద్యార్థుల ప్రతిభ ను ప్రోత్సాహించటం కోసం విద్యార్థులకు వ్యాస రచన, ఉపన్యాసం, డ్రాయింగ్ పోటీలు నిర్వహించారు. స్కూల్స్ స్థాయిలో విజేతలైన విద్యార్థులు ఖైరతాబాద్ జోనల్ స్థాయి పోటీలలో పాల్గొన్నారు ఈ ప్రతిభా పోటీలకు ముఖ్య అతిథి గా వచ్చిన సీనియర్ జర్నలిస్ట్ పాశం యాదగిరి మాట్లాడుతూ విద్యార్థులదే భవిష్యత్, బాగా చదువుకోవాలి అన్నారు. చదువు కమర్షియాల్‌గా ఉండకూడదని, సామాజిక స్పృహ తో ఉండాలన్నారు. ఇతరులకు సహాయం చెసే మనస్తత్వం పెంచుకోవాలన్నారు. ముఖ్యంగా రాజ్యాంగం మీద అవగాహన ఉండాలని సూచించారు. ఈ రోజు రాజ్యాంగం కూని అయిపోతున్నదన్నారు. ఈ రాజ్యాంగం మారుతే పేదలకు, విద్యార్థులకు భవిష్యత్ ఉండదని, మళ్ళీ వెట్టిచాకిరీ పరిస్థితులు వస్తాయని తెలిపారు. ఆ పరిస్థితులు రాకుండ ఉండాలంటే రాజ్యాంగం మీద అవగాహన పెంచుకొని దాన్ని కాపాడుకోవాలని అన్నారు

హైదరాబాద్ జిందాబాద్ జనరల్ సెక్రటరీ వీరయ్య మాట్లాడుతూ గణతంత్ర దినోత్సవం వారోత్సవాల సందర్భంగా విద్యార్థుల ప్రతిభను ప్రోత్సాహించటం కోసం, 8 సంవత్సరాల నుంచి ప్రతి సంవత్సరం ఈ పోటీలు నిర్వహిస్తున్నామని తెలిపారు. జోనల్ స్థాయి పోటీలలో విజేతలైన వారికి ఆదివారం(నేడు) రవీంద్ర భారతి లో జరుగనున్న కల్చరల్ ఫెస్ట్‌లో ప్రముఖుల చేతుల మీదిగా ప్రైజ్ లు ఇస్తామని, ప్రతి ఒక్కరూ వచ్చి విజయవంతం చేయాలని కోరారు ఈ కార్యక్రమం లో శ్రీనివాస రావు, ప్రముఖ మిమిక్రీ ఆర్టిస్ట్ మల్లం రమేష్, ఖైరతాబాద్ జోన్ అధ్యక్షులు మాదవి, జోన్ నాయకులు మహారాజు, వెంకటేష్, ట్ మహేష్, గ్రేటర్ నాయకులు శ్రీనివాస్, మోహన్, రమేష్, సంగీత, హస్మిత, తదితరులు పాల్గొన్నారు



శతక పద్యాలలో నీతి భక్తి ఉంటాయి

నవతెలంగాణ-కల్చరల్

శతక పద్యాలలో నీతి భక్తి అంశాలు ఉంటాయని గాన సభ అధ్యక్షుడు కళా జనార్ధన మూర్తి అన్నారు. శ్రీ త్యాగరాయ గానసభ లోని కళా సుబ్బారావు కళా వేదిక పై ప్రముఖ జర్నలిస్ట్ శంకర నారాయణ విజయవాడ కనక దుర్గమ్మ గురించి రచించిన పాట ఆడియో విడుదల కార్యక్రమం జరిగింది. ముఖ్య అతిథిగా జనార్ధన మూర్తి పాల్గొని ఆడియో ను విడుదల చేసి మాట్లాడారు. శంకర నారాయణ శతక పద్య రచనలో ప్రతిభా వంతుడని ఇప్పటికీ 35 శతకాలు రాశారని చెప్పారు. శంకర నారాయణ మాట్లాడుతూ పాటకు స్వర రచన చేసి గానం చేసిన రాయావరపు విశ్వేశ్వర రావును అభినందించారు. గుండవరపు గీత పెరి అన్నపూర్ణ తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర బడ్జెట్‌లో మైనార్టీ సంక్షేమానికి మొండి చెయ్యి..

- ఆవాజ్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి ఎండీ అబ్బాస్



నవతెలంగాణ - ధూల్ పేట్

కేంద్ర ప్రభుత్వం మైనార్టీ సంక్షేమానికి బడ్జెట్లో మొండిచెయ్యి చూపించిందని ఆవాజ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎండీ అబ్బాస్ ఒక ప్రకటనలో అన్నారు. 'రూ.50 లక్షల కోట్ల బడ్జెట్లో మైనార్టీలకి కేవలం 3350 కోట్లు కేటాయించడం చాలా అన్యాయం. అందులో కూడా గతంలో కేటాయించిన వాటికంటే పెద్ద ఎత్తున కోతలు విధించారు. పోస్ట్ మెట్రిక్ స్కాలర్షిప్ లో 700 కోట్ల రూపాయల కోత విధించింది. ఒకవైపు వక్ఫ్ భూములను డిజిటలైజ్ చేస్తామని చెప్తూనే, రెండోవైపు వక్ఫ్ బడ్జెట్ లో కోతలు విధించింది. మైనార్టీ విద్య బడ్జెట్లో 900 కోట్ల రూపా యల కోత విధించింది. స్కిల్ డెవలప్మెంట్ ప్రోగ్రామ్స్ కోతలు విధించి మైనార్టీ నిరుద్యోగ యువత ఆశలపై నీళ్లు చల్లింది. రాష్ట్రాల్లోని మైనార్టీ డెవలప్మెంట్ కార్పొరేషన్లకు నిధులు సమకూర్చి, మైనారిటీ యువతకి, చిన్న వృత్తులు చేసుకునే వారికి ఆర్థిక సహాయం అందజేయాల్సిన నేషనల్ మైనారిటీ డెవలప్మెంట్ కార్పొరేషన్ కు నిధుల కేటాయింపులే లేవు.

కేంద్ర ప్రభుత్వ స్కీములకు సంబంధించిన బడ్జెట్లో 900 కోట్ల రూపాయల కోత విధించింది. అలాగే సామాజిక సేవలకు సంబంధించిన బడ్జెట్లో 1200 కోట్ల రూపాయల కోత విధిం చింది. వివిధ డిపార్ట్మెంట్లకు సంబంధించిన స్కీములను ఒకే గొడుగు కింద అమలు చేసే అంబరిల్లా స్కీమ్స్ సంబంధించిన బడ్జెట్లో కూడా 1200 కోట్ల రూపాయల కోత విధించింది. మైనార్టీ సంక్షేమ బడ్జెట్ చూసినప్పుడు కోతలు, తగ్గింపులే కనిపి స్తున్నాయి. మైనార్టీ సంక్షేమం పట్ల కేంద్ర ప్రభుత్వం వివక్ష పాటిస్తున్నది. బడ్జెట్లో కేంద్ర ప్రభుత్వం వివక్షను ఆవాజ్ రాష్ట్ర కమిటీ తీవ్రంగా ఖండిస్తున్నది. బడ్జెట్ కేటాయింపుల్లో వివక్షను నిరసిస్తూ ఆందోళనలకు పిలుపు నిచ్చింది.



పార్క్ సమస్యను పరిష్కరించాలి..

- ఆవాజ్ జిల్లా కార్యదర్శి అబ్దుల్ సత్తార్

నవతెలంగాణ - ధూల్ పేట్

సంతోష్ నగర్ పార్క్ సమస్యలను వెంటనే పరిష్కరించాలనీ ఆవాజ్ జిల్లా కార్యదర్శి అబ్దుల్ సత్తార్ అన్నారు. ఆవాజ్ నగర కమిటీ ఆధ్వర్యంలో సంతోష్ నగర్ లైబ్రరీ పక్కన ఉన్న పార్క్‌ను సందర్శించారు. ఈ పార్కులో ఫిట్నెస్, వాకింగ్ వ్యాయామానికి వచ్చే వారికి వెంటనే ఏర్పాటు చేయాలని జీహెచ్ఎంసీ చార్మినార్ జోనల్ కమిషనర్ వెంకన్నకు ఆయన నాయకత్వంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్కులో కరోనా తర్వాత అధిక సంఖ్యలో వాకర్స్ అండ్ ఫిట్‌నెస్ ప్రియులు, మహిళలు యువత వృద్ధులు పెరిగారన్నారు. వాకింగ్ జిమ్స్ ఫిట్‌నెస్ గ్రూప్ ను ఎంతో మంది యువత, పెద్దవారు సద్వినియోగం చేసుకుంటున్నారన్నారు. అలాంటి జిమ్ సామాన్లు తుప్పు పట్టి విరిగి పాడై పోయాయన్నారు. ప్రజారోగ్య రీత్యా తక్షణమే ఈ పార్కులో జిమ్ సామాన్లు ఏర్పాటు చేసి సమస్యను పరిష్కారం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు. మహమ్మద్ సాదత్, మహమ్మద్ మెహబూబ్ అలి హాఫీస్ ఇఫ్తెఖారుద్దీన్, స్వామినాథన్ తదితరులు పాల్గొన్నారు.

'నాగారం సెరినిటీ'లో ఘనంగా వార్షికోత్సవ వేడుకలు





- ముఖ్య అతిథిగా పాల్గొన్న కాంగ్రెస్ మేడ్చల్ నియోజక వర్గ ఇన్‌చార్జి వజ్రేష్ యాదవ్

నవతెలంగాణ-కీసర

నాగారం సెరినిటీ పాఠశాలలో సంబరం వార్షికోత్సవ వేడుకలు విద్యార్థుల నృత్యాలు ,కేరింతలతో అలరించాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కాంగ్రెస్ మేడ్చల్ నియోజక వర్గ ఇన్‌చార్జి వజ్రేష్ యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చదువు తో పాటు సాంస్కృతిక కార్యక్రమంలో పాల్గొనడం చాలా సంతోషం అన్నారు. నాగారం సెరినిటీ పాఠశాల విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతో ఉత్సాహంగా ఉన్నాయని తెలిపారు.కార్యక్రమంలో నాగారం సెరినిటీ పాఠశాల కరెస్పాండెంట్ నోముల జంగిరెడ్డి , ముఖ్య కార్యదర్శి నోముల వసంత, కాంగ్రెస్ పార్టీ మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు హరివర్ధన్ రెడ్డి ,మాజీ జడ్పీటీసీ ముప్పు రాంరెడ్డి ,మాజీ చైర్మెన్ కౌకుంట్ల చంద్రారెడ్డి ,మాజీ వైస్ చైర్మెన్ బి.మల్లేష్ యాదవ్ ,కాంగ్రెస్ నాగారం మున్సిపల్ అధ్యక్షుడు ముప్పు శ్రీనివాస్ రెడ్డి ,మాజీ కౌన్సిలర్ లు అనంత్ రెడ్డి ,హరిబాబు ,వెంకట్ రెడ్డి ,శ్రీనివాస్ , సురేష్ తదితరులు పాల్గొన్నారు.



IN THE COURT OF THE HON'BLE SENIOR CIVIL JUDGE-CUM-VIII ADDITIONAL CHIEF JUDICIAL MAGISTRATE, RANGAREDDY DISTRICT AT: CHEVELLA
I.A.No.623 OF 2024 IN I.A.No.37 OF 2024 IN O.S.NO.50 OF 2016

BETWEEN:
V.JANAKI RAMA RAJU & OTHERS ...Petitioners/Respondents /Defendants
AND
BHEEM SINGH & OTHERS ...Respondents/Petitioners /Plaintiffs

To,
1.BHEEM SINGH, S/o.Late Laxman Singh, R/o.H.No.9-5-112/2 Ramdevguda, Golconda, Hyd
2.JAYA SINGH, S/o.Late Shambu Singh, R/o.H.No.9-5-112/4, Ramdevguda, Golconda, Hyd
3.SHANKAR SINGH, S/o.Late Shambu Singh, R/o.H.No. 9-5-112/4, Ramdevguda, Golconda, Hyderabad.

Whereas the above petitioners has filed a petition under Order IX Rule 7 R/W Section 151 of CPC, and the same is posted to 14.02.2025 at 10:30 A.M in the forenoon to show cause of against the application, failing which the said application will be heard and determined exparte.

(BY ORDER OF THE COURT)
M/S P. ABHILASH TEJASWI
K. NAGALAKSHMI
ASSOCIATES & ADVOCATES
O/o. H.No. 1-7-1022/31/A, Harinagar, Ramnagar, Hyderabad - 500020.
Ph: 8886889688

SUMMONS FOR SETTLEMENT OF ISSUES (O. 5, rr.1. 5.)
IN THE COURT OF JUNIOR CIVIL JUDGE TANDUR, VIKATRABAD DIST AT: TANDUR
O.S. NO. 20 OF 2022

BETWEEN;
Smt.Seni bai ...Plaintiff
And
Sayed Mahaboob and another

To,
Sayed Mahaboob S/o Sayed Mashaq age 53 years Occ; business r/o H.no. 9-4-4/51/17, Towlichowki, Hakeempet, Hyderabad

WHEREAS. Plaintiff has instinted a suit against you by for declaration ownership and perpetual Injunction cancellation of sale deeds you are hereby summoned to appear in this Court in person, or by a pleader duly instructed, and able to answer all material question relating to the suit, or who shall be accompanied sorne person able to answer all on the 27.day of February 2025 (27-2-2025) at. 10.30 a.m...O'clock such questions, in the.noon, to answer the claim;

1[and further you are hereby directed to file on that day a written statement of your defence and to produce on the said day all documents in your possession or power upon which you base your defence or claim for set-off or counterclaim, and where you rely on any other document whether in your possession or power or not, as evidence in support of your defence or claim for set-off or counterclaim, you shall enter such documents in a list to be annexed to the written statement.]

Take note that, in default of your appearance on the day before mentioned, the suit will be heard and determined in your absence.

//By the order of the Court//
B.BHAVANAPPA
ADVOCATE
2-2-226/2A. Shanthi Nagar Tandur-501141 Vikarabad Dist

IN THE COURT OF THE HON'BLE PRINCIPAL JUNIOR CIVIL JUDGE-CUM-VIII ADDL.JUDICIAL MAGISTRATE, R.R.DISTRICT COURTS, AT:KUKATPALLY
O.S.No. 540 of 2023 (New)
O.S.No. 47 of 2020 (Old)

Between:
Canara Bank, Miyapur Branch, R.R.Dist., **...Petitioner/Plaintiff**
And
Smt M. Sunitha, **...Respondent/Defendant**

To,
Smt M.Sunitha W/o Pratap Reddy, aged about 31 years, Occ: Business, R/o F.No. 09-B1-303, Janapriya Apartments, Miyapur -500049. Ph No.: 9986784952.

Take notice that the above named Petitioner/Plaintiff have instituted the above suit against you for recovery of Rs.60,811/- together with costs and future interest. You are hereby summoned to appear before the Hon'ble Court in person on the 11th February, 2025, at 10.30 am. In default of your appearance on the day aforementioned, the suit will be heard and determined in your absence.

//By Order of the Court//
Sd/- N. Venugopala Rao,
Prashanth Kumar, Advocates
1-2-234/2/1, Plot No.2/P, Road No.4, SRL Colony, Kothapet, Hyderabad.
Mob: 9849264568

BEFORE THE HON'BLE CHAIRMAN, MOTOR ACCIDENTS CLAIMS TRIBUNAL (HON'BLE DISTRICT JUDGE) AT MULUGU
I.A.NO. 102 OF 2023 IN M.V.O.P.NO. 466 OF 2022

Between:
Alagonda Kalavathi & others ...Petitioners
and
Bommaraboina Shiva Krishna @ Shiva Prasad & others ... Respondents

NOTICE

To
R2 - Kodari Sumalatha, W/o. Kodari Lingaiah, aged major, Occu: Business, R/o.H.No.3-109, Ahmedguda, Keesara, Medchal- Malkajigiri District.

Whereas above named Petitioners filed the above claim petition to Award compensation of Rs. 1,18,74,000.00 on account of death of Alagonda Rajaiah, S/o. late Muthaiah in the motor vehicle accident as the claim petition against Respondent No.3 dismissed filed above The above. I.A.No. 102/2023 to restore the claim petition. I.A.No.102/2023 is posted on 17-02-2025 for your appearance and counter. You are therefore informed to appear before the above named court on the date of hearing on 17-02-2025 at about 10.30 a.m. in person or through counsel, else the matter will be decided exparte.

//By order of the Court//
K. KUMARA SWAMY
Advocate
Date: 01.02.2025 Hanumakonda

IN THE COURT OF THE HON'BL VII JR. CIVIL JUDGE, CITY CIVIL COURT AT : HYDERABAD
OS No. 1394 of 2024

Between :
State Bank of India SMEC, Hyderabad ...Plaintiff
And
M/s. Economy Engineers ...Defendant

To,
M/s. Economy Engineers, Rep by its Prop. M. Vinay Babu, Shop No. 2-140/3, Road No.3, Shobana Colony, Balanagar, Hyderabad - 500042.

NOTICE

The abovenamed plaintiff filed suit for Money Recovery against both of you for Rs. 2,11,905/- (Rupees Two Lakhs Eleven Thousand Nine Hundred and five only) before the Hon'ble VII Jr. Civil Judge, City Civil Courts, at Hyderabad The Hon'ble Court has directed notice against you through paper publication and the matter is posted to **04-02-2025** for your appearance. You have to appear before Hon'ble VII Jr. Civil Judge, City Civil Courts, at Hyderabad., at 10-30 AM or If you fail to appear before Hon'ble Court, the matter will be heard and you are set ex-parte.

BY ORDER OF THE HON'BLE VII JR. CIVIL JUDGE, CITY CIVIL COURTS, AT HYDERABAD
M.P. SANJAY
Advocate for the Plaintiff
H.No. 31, Tarbund Bazar, Tarbund, Secunderabad – 500 009
Ph : 040-29558473, Cell : 888562542

IN THE COURT OF HON'BLE III ADDL. DISTRICT JUDGE RANGAREDY DISTRICT AT:L.B.NAGAR
E.P.No. 108 of 2024

BETWEEN:
RAMOJU SUNIL ...Decree Holder
AND
SMT MADHAVI CHERUKURI W/O. N.V.S.R. Naidu. ..Judgment Debtor

To,
Smt. Madhavi Cherukuri, W/o. NSVR Naidu, Aged about 45 years, Occ: Business, R/o. Plot No 9, Subadhra Nagar, Vanasthalipuram, Ranga Reddy Dist. R/o. H.No. 5-4-84/3/1, Sharada Nagar, Vanasthalipuram, Ranga Reddy Dist.
Ph: 8500310217

Please take notice that the Decree Holder filed the above Execution Petition on the Judgment and Decree passed by the Hon'ble III ADDL.DISTRICT JUDGE, R.R.DIST COURT AT L.B.NAGAR in MVOP 450/2018 Hon'ble Court adjourned the matter to **25.02.2025** and you are hereby directed to appear before the Hon'ble III ADDL.DISTRICT JUDGE, R.R.DIST COURT AT L.B.NAGAR at 10.30 A.M either in person or through an advocate on 25.02.2025 at 10:30 AM, failing which the matter will be decided in your absence.

**\\ by order of the court **
M/s Ravi Chandra.B
(AP/1027/2016)
Advocates.
Address: # 504, Golden Green Apartments, Erramanzil Colony, Panjagutta, Hyderabad - 82
9703072729
ravichandraadvocate@gmail.com

IN THE COURT OF THE HON'BLE PRINCIPAL JUNIOR CIVIL JUDGE-CUM-XIV ADDL. JUDICIAL MAGISTRATE: AT : HAYATHNAGAR
O.S.No. 48 OF 2025

Between:
VELDANDA VENKATA RAMANA ... Plaintiff
A N D
1.The MRO/ Tahasildar Abdullapur Met Mandal ... Defendants
2. All Concern

To
All Concern ... Defendants
Notice/summons to All Concern

Please take notice to all concern and to general public hear by notice that, the above plaintiff filed suit for declaration of Legal Heirs to declare him as Legal Heirs of Late Veldanda Sowbagyamma was died on 24-01-2018, as such above named plaintiff only legal heirs to her, and who are having any objections, therefore it is to inform to the general public that. If anybody having any objection related to said facts and persons, may be appear before this Hon'ble court on **17-01-2025** at 10.30 AM, either in person or through on Advocate duly instructed by you, with all relevant documents, failing which the matter will be decided on merits in ex-parte.

// By Order of the Hon'ble Court //
P.VITTAL
Advocate
H-No.9-3-79, Champapet, Hyderabad-500079
Ph.No.9246578782

PUBLIC NOTICE

The General Public are hereby informed that my client **Devalla Rana Vijay Kumar S/o. Late D. Anjaenyulu,** Aged about 48 years Occ: Business R/o.H.No.S1/B-359, Sachivalayanagar, Vanasthalipu ram , R.R.District submit that on 14th January, 2025, while he was travelling from his house (Sachivalayanagar) to Vanasthalipuram Complex, he lost his bag containing other papers and one Original Sale deed bearing document no.2850/2003, dated 28-02-2003 in respect of H.No.S1/B-359 admeasuring 131.57 sq. yards situated at Survey No.201, Sahebnagar Kalan, Sachivalayanagar, Phase-III, Vanasthalipuram, L.B.Nagar Municipality, Hayathnagar Mandal, Ranga Reddy District.
His late father is the owner of the said House and he lost the said original documents. My client put all his possible efforts in search, but all went in vain. So if any person or persons if found the above said documents may be pleased to handover them to my client or to the undersigned and such person will be suitably compensated.

Sd/-(E. VENUGOPAL)
Advocate
FLAT NO.402, MADHAVARAM ELEGANCE, PHASE-IV, C.B.I.COLONY, VANASTHALIPURAM, HYDERABAD-70.
PHONE: 9848870359
MAIL: LAWYERVENU@YAHOO.COM

IN THE COURT OF THE III ADDL. DISTRICT JUDGE, RANGA REDDY DISTRICT: AT: L.B NAGAR
O.S No. 1233 Of 2015

Between:
Smt. G. Nagamani ..Plaintiff
AND
Rangolla Balaraj & others ...Defendants

To,
M/s. Muppa Homes Private Limited, Represented by its Director, Sri. M. Bhaskar Rao, S/o. Ankamma, aged about 50 years, Occ; Director, H. No. 6-3-668/10/68, Durganagar Colony, Punjagutta, Hyderabad-38. ...Defendant No.2

Sir,
Please take notice that the plaintiff filed above Suit for Partition and separate possession against the defendants in respect of suit property i.e., agricultural land bearing Sy. No. 461/AA admeasuring Ac. 1-08 gts., situated at Vattinagulapally (V), Rajendranagar (M), Ranga Reddy District. The above suit is posted to **07-02-2025** at 10.30 A.M., for your summons. If you fails to appear on the said date and time, the matter will be decided in your absence.

(BY ORDER OF COURT)
Kasoju Yadagiri (AP3045/95)
Advocate
Sri Sai Nilayam, 9-1-33/29/A, Langerhouse, Hyderabad-8.
Cell: 9848827443,

BEFORE THE HON'BLE ARBITRIAL TRIBUNAL COMPRISING OF SOLE ARBITRATOR SRI SUBRAMANYAM GARU RETD.DIST JUDGE. AT: HYDERABAD.
ARBITRATION APPLICATION NO.66 of 2023

Between:
Raj Kumar Rodda S/o Amruth Rao roadda, Aged about:51 year Occ;Business R/o H.No:1030/G, Dr.Sarojini Modi Hospital,Station bazaar, Gulbarga, Karnataka, 585102. ...CLAIM PETITIONER
AND
M/s Stan Plus Technologies Private Limited (Red Ambulance) A private company in-corporated under indian companies Act.,Rep by it's Manager. ...RESPONDENT

To,
M/s Stan Plus Technologies Private Limited (Red Ambulance) A private company in corporate under Indian companies Act.,Rep by it's Manager. having office at, MLA Colony, Road no:12, Near Lotus pound, Banjara Hills, Hyderabad-500033.

Please take notice that petitioner has field the above case for adjudicate his claims. in the above case the Hon'ble arbitrator was pleased to ordered notice by way of publication against you (Respondent). The above case is stands posted on: 17-2-2025 for your appearance. Therefore you are hereby directed to appear either by person or through pleader before the Hon'ble Arbitrator tribunal, at his office on above date at 11.00 A.M., failing which the above case will be heard and decided as per law.

// By order of the court//
HARI RAO LAKKARAJU
D.VIJAYENDER RAO
ADVOCATES
Kranthi towers, BARAKTHPURA, HYDERABAD.27 ,9848216503
Ph.No:9440839162(aribitrator)
Counsel for petitioner.

IN THE COURT OF THE HON'BLE XXI JUNIOUR CIVIL JUDGE, AT: HYDERABAD
O.S.NO.2829 OF 2019

Between:
M/s Esennar Tranformers Pvt Ltd Unit-II Office situated Plot No 12 Flat No 4. Arvind Apartment, Sunder Nagar Erragadda Hyderabad 500 038 Rep By Mr. K Shyam Babu S/o Basavaiah age 47 Years Occ: Manager Stores and authorized Signatory R/o Isnapur Hyderabad ...Plaintiff
And
Sri Hema Electricals H.NO.6-624/13/A/15A Raghavendra Nagar Quthbullapur Road Hyderabad-500 055 Telangana ...Defendant

To,
Sri Hema Electricals H.NO.6-624/13/A/15A Raghavendra Nagar Quthbullapur Road Hyderabad-500 055 Telangana ...Defendant

Please take notice that the above suit is filed against you for recovery of amount Rs 08,96,000-00 (Rupees Eight Lakhs Ninety Six thousand Rupees Only) and the same is posted on 28-02-2025 at 10:30 AM for your appearance, if you fail to attend the court on the that day the Matter will Be heard and decided exparte.

// By Order of Court//
Chinthamanu Ramanjaneyulu
Advocate
Flat No 402, Devender Mansion Subash Nagr Sanath Nagar Hyderabad 500 018 Telangana
Mobile No 94405 58451

LOST OF DOCUMENTS

I,MOHAMMED MINHAJUDDIN, S/O, MOHAMMED IFTEQUAR UDDIN aged about 43 years. Occ: Business, Rio Flat No-003, Tower No A. Nagarjuna Residency. Gachibowl Serilingampally Mandal, Ranga Reddy District 500032 Telangana State do hensby solemnly affirm on oath as under.
I submit that, on **25-01-2024,** while I was having tea at Mallapur Hotel at Circle, I Lost my Cover which contains original Link Documents vide Document **No.8091/2019,** dt: 04-05-2019. Registered at Sub Registrar Office Champapet I searched for it in all possible places but could not trace it out That the said Document was Sale Deed in respect of Land bearing Plot No.95, admeasuring 200 Sq. Yards, in Survey Nos.75/1, Situated at Balapur Village and Mandal, Ranga Reddy District. Under Badangpet Municipal Corporation
I further submit that the above said Original Registered Link Documents is not having any Litigations or not having any Civil or Criminal cases on the said property or pledge anywhere
The above said facts are true and correct to the best of my knowledge and belief. If anything found faise. I may be Call:8885187590
Punished under sec BNS 236 & 237
G. NIRANJANA REDOY, BALLB.
ADVOCATE & NOTARY
(Appointed by Gout Tesaregana, Indis H.No 11-6-2842. Pochammabagh, Saroornagar, Hyd- 500 036

మహిళ అదృశ్యం..



నవతెలంగాణ - ధూల్ పేట్

ఓ మహిళ అదృశ్యమైన సంఘటన మంగళ్ హాట్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. సబ్ ఇనిస్పెక్టర్ షేక్ అస్లం తెలిపిన వివరాల ప్రకారం.. మంగళ్ హాట్ నరేందర్ స్వీట్ హౌస్ ప్రాంతానికి చెందిన మారుతి నిర్గుడే భార్య శిల్ప నిర్గుడ్ విద్యార్థిని. గత నెల జనవరి 24న ఉదయం ఇంట్లో నుంచి బయటకు వెళ్లిన ఆమె ఎంతకీ తిరిగి రాలేదు. దాంతో కుటుంబసభ్యులు బంధువుల వద్ద వాకాబు చేశారు. ఫలితం లేకపోవడంతో పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు. చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

గోషామహల్ డిప్యూటీ కమిషనర్‌గా శశికళ బాధ్యతలు



నవతెలంగాణ - ధూల్ పేట్

గోషామహల్ జీహెచ్ఎంసీ సర్కిల్ - 14 ఇన్‌చార్జి డిప్యూటీ కమిషనర్‌గా కార్వాన్ సర్కిల్ 13 డిప్యూటీ కమిషనర్ శశికళ భాధ్యతలు చేపట్టారు. ఇప్పటివరకు భాధ్యతలు నిర్వర్తించిన డిప్యూటీ కమిషనర్ విద్యాధర బదిలీపై సెక్రటేరియట్ కు వెళ్లారు. సర్కిల్ లోని వివిధ విభాగాల అధికారులు, సిబ్బంది ఆయనను సన్మానించి వీడ్కోలు తెలిపారు. ఈ క్రమంలో శశికళకు డిప్యూటీ కమిషనర్‌గా భాధ్యతలు అప్పగించారు. సర్కిల్ పరిధిలో ప్రజా పాలన, ఇందిరమ్మ ఇండ్ల, రేషన్ కార్డుల సర్వే ల, వివిధ విభాగాల పనులను ఆమెకు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. సర్కిల్ పరిధిలో ప్రజలకు సేవలు అందిస్తామన్నారు. అన్ని విభాగాల అధికారులతో కలిసి సమన్వయం చేసుకొని ఎక్కడా నిర్లక్ష్యం కాకుండా పనులు నిర్వర్తిస్తామని తెలిపారు.





ఆకట్టుకుంటున్న గ్రాండ్ నర్సరీ మేళా..

నవతెలంగాణ-అంబర్‌పేట

మొక్కలు పెంచడం అంటే భావితరాలకు మంచి భవిష్యత్తు అందించడమేనని, ప్రకతిని ప్రేమించడమంటే సమాజాన్ని ప్రేమించడమేనని పర్యావరణ ప్రేమికులు స్పష్టం చేశారు. నెక్లెస్‌రోడ్డు పీపుల్స్ ప్లాజాలో ఆలిండియా హార్టికల్చర్, అగ్రికల్చర్ షో మొక్కల ప్రియులను ఆకట్టుకుంటోంది. శుక్రవారం పెద్ద ఎత్తున సందర్శకులు మేళాకు తరలివచ్చారు. ఈ ప్రదర్శన లో వర్టికల్ గార్డెనింగ్, హైడ్రోఫోనిక్ సిస్టమ్, టెర్రస్ గార్డెనింగ్ వంటి నూతన టెక్నాలజీ ప్రత్యేకంగా నిలిచాయి. కిచెన్, అవుట్ డోర్, ఎక్ సోటిక్ టిక్, బల్బ్, సీడ్, సీడ్ లింక్స్ ,ఇండోర్, ఆడినియం, బోన్సాయ్, క్రీపర్స్, ఫ్లవర్స్, ఇంపోర్టెడ్ ప్లాంట్స్ ప్రదర్శించారు. దేశవ్యాప్తంగా డార్జిలింగ్, కోల్‌కతా, ఢిల్లీ, హర్యానా, ముంబయి, బెంగుళూరు, పూణే, షిర్డీ, కడియం, చెన్నై తెలంగాణ, ఆంధ్రా తదితర ప్రాంతాల నుంచి వచ్చిన 150 స్టాల్స్‌ప్రదర్శిస్తున్నారు. బోన్సాయ్ వక్షాలు, పూలు, పండ్ల మొక్కలు అబ్బురపరుస్తున్నాయి.బిజీగా ఉండే నగర వాసులకు గార్డెనింగ్ మానసిక ఒత్తిడి తగ్గించి ఆరోగ్యాన్ని, ఆనందాన్ని ఉల్లాసాన్ని కలిగిస్తాయని షో ఇన్‌చార్జి ఖాలీద్ అహ్మద్ అన్నారు. ఫిబ్రవరి 3 వరకూ ఉదయం 9 గంటల నుంచి రాత్రి 9గంటల వరకు ఈ షో జరుగుతందని తెలిపారు. ఈ షోలో మెడిసినల్ ప్లాంట్స్, రకరకాల పండ్లు, పూల మొక్కలు, అగ్రికల్చర్, హార్టీకల్చర్‌కు అవసరమైన పనిముట్లు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతగా మొక్కలు పెంచుతూ పర్యావరణ పరిరక్షించాలన్నారు. స్టాల్స్ లో ఏర్పాటు చేసిన ఈ ప్రదర్శనలో నర్సరీ స్టాల్స్ తో పాటు మెడిసినల్ ప్లాంట్స్ , ఫ్రూట్, ఫ్లవర్‌ప్లాంట్స్, బల్బ్స్ ప్రదర్శించారు.

మాటలు ఎక్కువ చేతలు తక్కువని కేంద్ర బడ్జెట్ రుజువు చేసింది

- **సీపీఐ(ఎం) నగర కార్యదర్శి వర్గ సభ్యులు మహేందర్**

నవతెలంగాణ-అంబర్‌పేట

నరేంద్ర మోడీ ప్రభుత్వం మాటలు ఎక్కువ.. చేతలు తక్కువని మరోసారి కేంద్ర బడ్జెట్ నిరూపించిందని సీపీఐ(ఎం) నగర కార్యదర్శి వర్గ సభ్యులు మహేందర్ అన్నారు. శనివారం కేంద్ర ప్రభుత్వ ప్రవేశపెట్టిన బడ్జెట్ పై ఆయన మాట్లాడారు. సంపన్న వర్గాలకు చెందిన బ్యాంకు రుణాలను మాఫీ చేసిన మోడీ ప్రభుత్వం నిరుపేదలకు ఈ బడ్జెట్‌లో ఏమిచ్చిందని ప్రశ్నించారు. బయ్యారం ఉక్కు ఫ్యాక్టరీ సంగతి లేదన్నారు. మూడు కోట్ల ఇండ్లు కడతామంటున్నారని.. గతంలో చెప్పిన లక్ష్యాలను చేరుకోలేదని.. ఇపుడు కొత్తగా ఇన్ని కోట్ల ఇండ్లు అంటే నమ్మేదెలా? అని ప్రశ్నించారు. ఉపాధి హామీ పథకం లక్ష్యాన్ని బడ్జెట్ దెబ్బతీసిందన్నారు. జీఎస్టీ ఒక శాతం తగ్గిస్తామంటే చాలా మందికి మేలు జరిగేదని, బడ్జెట్‌లో రాజకీయ కోణమే ఎక్కువ కనిపించిందని



విమర్శించారు. సంపన్న వర్గాల కోసమే బీజేపీ ఆలోచిస్తుందని ఈ బడ్జెట్ రుజువు చేసిందన్నారు. ప్రధానంగా ఈ బడ్జెట్‌లో పేద, సాధారణ ప్రజలకు, ఎటువంటి ప్రతిపాదనలు కానీ కేటాయింపులు కానీ లేకపోవడం ఈ ప్రభుత్వ నీతి, నైజం తెలుస్తున్నదని తెలిపారు. మధ్యతరగతి ప్రజలకు రూ.12 లక్షల వరకు పన్ను మినహాయింపు ఇచ్చినట్టు చెప్పటం పూర్తిగా మభ్యపెట్టడమే అవుతుందన్నారు. అందులో రూ.8 లక్షలు పొదుపు చేసుకున్న వారికి మాత్రమే ఇది వర్తిస్తుందనే అంశం తెలియకుండా ప్రజలను మభ్య పెట్టారని అన్నారు. అదేవిధంగా ఇప్పటికే మూసివేసిన చిన్న మధ్య తరహా పరిశ్రమలకు ప్రోత్సాకంగా ఆదుకోవటానికి ఎటువంటి కేటాయింపులు ఇవ్వకుండా, అందులో పని చేసిన కార్మికులకు ఆదుకోకుండా ఇప్పుడు రుణాలు ఇస్తామని చెప్పటం అంటే ఇది కేవలం కొద్ది మంది దళారులకు మాత్రమే ఉపయోగపడుతుందన్నారు. వ్యవసాయ కనీస మద్దతు ధర నిర్ణయించకుండా ఈరోజు వ్యవసాయ రంగాన్ని కార్పొరేట్ శక్తులకు కట్టబెట్టే పద్ధతుల్లో ప్రభుత్వం ప్రయత్నం చేస్తున్నదని విమర్శించారు. ఇప్పటికైనా తెలంగాణ రాష్ట్రం నుంచి ఎన్నికైన బీజేపీ ప్రజా ప్రతినిధులు కేంద్రం మీద ఒత్తిడి తీసుకొచ్చి తగినన్ని నిధులను కేటాయించేలా చూడాలన్నారు. రాష్ట్రానికి నిధులు తీసుకు రానందుకు వెంటనే రాష్ట్రానికి చెందిన 8 మంది బీజేపీ ఎంపీలు రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.

ఉపకార వేతనాలకు దరఖాస్తుల ఆహ్వానం

నవతెలంగాణ-సిటీబ్యూరో

హైదరాబాద్ జిల్లాలోని ప్రభుత్వ ప్రయివేట్ కళాశాలల విద్యార్థులు ఉపకార వేతనాల కోసం దరఖాస్తులు చేసుకోవాలని జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి అధికారి కోటజీ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉపకార వేతనాలకు మరో రెండు నెలల గడువు మాత్రమే ఉందని పేర్కొన్నారు. గతేడాదితో పోలిస్తే 23941 దరఖాస్తులు రాగా ఈ సంవత్సరం 17,854 దరఖాస్తులు మాత్రమే వచ్చాయని తెలిపారు. మార్చి 31వ తేదీ వరకు గడువు ఉండడంతో దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. telanganaepaa.cgg.gov.in వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

చదువుతో పాటు క్రీడల్లో రాణించాలి





- **ఎమ్మెల్యే ముఠా గోపాల్**

నవతెలంగాణ - ముషీరాబాద్

విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లోనూ రాణించాలని ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్ అన్నారు. రాంనగర్‌లోని సెయింట్ పాయిస్ ఎక్స్ హై స్కూల్ 66 వ స్పోర్ట్స్ మీట్ వార్షికోత్సవం శనివారం జరిగింది. ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే హాజరయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థినీ, విద్యార్థులు పరేడ్, మార్చ్ ఫాస్ట్‌ను నిర్వహించారు. పలు సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొన్న విద్యార్థిని విద్యార్థులు అందరినీ ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో సెంట్ జోసెఫ్ ప్రావిన్స్ సుపీరియర్ ప్రెసిడెంట్ కె.మార్గరెట్, ఫిజికల్ డైరెక్టర్ మేజర్ జయసుధ, ముషీరాబాద్ మండల్ మాజీ డీఈవో చిరంజీవి, ఇండియన్ అథ్లెటిక్ నందిని అగసర, సెయింట్ పాయిస్ ఇన్స్టిట్యూట్స్ కరస్పాండెంట్ నక్షత్ర, సూపర్ హిట్ కన్వీనర్ మాణిక్యం, సెయింట్ పాయిస్ హై స్కూల్ ప్రిన్సిపాల్ లిండా, మాణిక్యం, రీటా మాధురే తదితరులు పాల్గొన్నారు.



పేద కుటుంబాలు లబ్ది పొందేలా చూడాలి

- **కార్పొరేటర్ ఎ.పావని వినయ్ కుమార్**

నవతెలంగాణ - ముషీరాబాద్

ప్రభుత్వం చేపట్టిన ప్రజా పథకాల అమలుకు సంబంధించిన సర్వేలో ప్రతి పేద కుటుంబం లబ్ధి పొందేలా కచ్చితంగా ప్రత్యేక దృష్టి వహించాలని కార్పొరేటర్ ఎ.పావని వినయ్ కుమార్ అధికారులకు సూచించారు. గాంధీనగర్ డివిజన్ లోని అరుంధతి నగర్ తదితర బస్తీలలో ప్రభుత్వం చేపట్టిన ప్రజా సర్వేపై ప్రజల అభిప్రాయాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆరు పథకాల అమలులో అవకతవకలున్నాయని, డివిజన్ లో చాలా మంది పేదల పేర్లు నమోదు కాలేదని, పథకాల సర్వే లో లబ్ది పొందని ప్రజలు ప్రభుత్వం పై ఆగ్రహంగా అన్నారని తెలిపారు. న్యాయం చేయాలని వారు వేడుకుంటున్నారన్నారు. మరోసారి పేదల పేర్లు నమోదు చేసుకునే అవకాశం కల్పించేందుకు అధికారులకు సూచించామని, త్వరలో అధికారులు వచ్చి అందరి పేర్లను నమోదు చేసుంటారని తెలిపారు. గాంధీనగర్ డివిజన్‌లోని ప్రతి పేద కుటుంభం లబ్ది పొందేలా కచ్చితంగా ప్రత్యేక దష్టి సారిస్తామని ప్రజలకు కార్పొరేటర్ హామీ ఇచ్చారు. సర్వేలో ఏవైనా సమస్యలుంటే తమ కార్పొరేటర్ కార్యాలయంలో ఫిర్యాదు చేయాలని సూచించారు. బీజేపీ ఓబీసీ మోర్చ అసెంబ్లీ కన్వీనర్ ఎం.ఉమేష్, సురేష్, నాయకులు ఆనంద్ రావు, అరుణ్ కుమార్, ప్రశాంత్, అరుంధతి నగర్ బస్తీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ద బెస్ట్ ఆంకాలజిస్ట్ అవార్డుకు ప్రొఫెసర్లు ఎంపిక...



నవతెలంగాణ -సుల్తాన్ బజార్

క్యాన్సర్ నివారణకు, క్యాన్సర్ రహిత సమాజ స్థాపనకు గత 25 ఏండ్లకు పాటుపడుతున్న ప్రొఫెసర్ డాక్టర్ గీతా నాగశ్రీ, ప్రొఫెసర్ బి. ఉమాకాంత్ గౌడ్, ప్రొఫెసర్ జోసఫ్ బెంజిమెన్‌లను ప్రపంచ క్యాన్సర్ వ్యాధి నివారణ దినం సందర్భంగా ద బెస్ట్ ఆంకాలజిస్ట్ అవార్డు 2025కు ఎంపిక చేసినట్టు తెలంగాణ సిటిజన్స్ కౌన్సిల్ రాష్ట్ర శాఖ అధ్యక్షులు డాక్టర్. రాజనారాయణ ముదిరాజ్, సెక్రెటరీ జనరల్ డాక్టర్ కె.పి హేమంత్ కుమార్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 4న ఉదయం 11 గంటలకు కోఠిలోని చాకలి ఐలమ్మ మహిళా యూనివర్సిటీలోని దర్బార్ హాల్లో జరిగే కార్యక్రమంలో యూనివర్సిటీ వీసీ ప్రొఫెసర్ సూర్య ధనంజయ్ ముఖ్యఅతిథిగా, అలాగే ప్రముఖ విద్యావేత్త, జాతీయ పర్యావరణ పరిరక్షణ అభివృద్ధి మండలి సభ్యులు లయన్ డాక్టర్ కోమటిరెడ్డి గోపాల్ రెడ్డి లు పాల్గొని ప్రసంగిస్తారన్నారు. ఈ సందర్భంగా విద్యార్థినీలతో క్యాన్సర్ వ్యాధిపై ర్యాలీని నిర్వహిస్తున్నట్టు తెలిపారు.

"ప్రొఫెసర్ డాక్టర్ గీత నాగశ్రీ జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో క్యాన్సర్ పై ఎన్నో సదస్సుల్లో పాల్గొని ప్రజలను జాగతి పరిచారు. హైటెక్ సిటీ లోని కేర్ ఆస్పత్రిలో సీనియర్ గైనకాలజీ సర్జికల్ ఆంకాలజిస్ట్‌గా సేవలం దిస్తున్నారు. ప్రొఫెసర్ డాక్టర్ బి ఉమాకాంత్ గౌడ్ ఎంఎస్ జే ప్రభుత్వ క్యాన్సర్ రీజనల్ క్యాన్సర్ సెంటర్ (హైదరాబాద్)లో క్యాన్సర్ చికిత్స నిపుణులు. గత 25 సంవత్సరాలుగా నిరుపేదలకు ప్రత్యేకించి తెలంగాణలోని వివిధ జిల్లాల నుండి వచ్చే క్యాన్సర్ రోగులకు ఓపికతో వ్యాధిపట్ల అవగాహన కల్పించి ఎన్నో ప్రశంసలు అందుకున్నారు. ప్రొఫెసర్ జోసెఫ్ బెంజిమెన్ రేడియాలజీ ప్రొఫెసర్ గా ప్రభుత్వ ఎంఎన్‌జే క్యాన్సర్ ఆస్పత్రిలో సీని యర్ రేడియాలజీగా సేవలందిస్తున్నారు. ఎన్నో పరిశోధనా పత్రాలు క్యాన్సర్ రేడియేషన్ లో జరిగిన సదస్సులో సమర్పించారు. నిరుపేద ప్రత్యేకించి గ్రామీణ ప్రాంతాల నుండి వచ్చే క్యాన్సర్ రోగులకు మంచి సలహాలు సూచనలు మనో ధైర్యాన్ని ఇచ్చారు. వారికి జాగతి పరిచి క్యాన్సర్ రోగ నివారణకు కృషి చేస్తున్నారు" అని పేర్కొన్నారు.

ఎంపీ లక్ష్మణ్‌కు పోస్ట్ ద్వారా 'ఆరు గ్యారంటీ' వివరాలు..

- **కాంగ్రెస్ సీనియర్ నేత తేజ గౌడ్**

నవతెలంగాణ - ముషీరాబాద్



ఆరు గ్యారెంటీలలో అర గ్యారెంటీ కూడా అమలు కాలేదని బీజేపీ రాజ్యసభ సభ్యుడు కె.లక్ష్మణ్ మాట్లాడటం ఆయన అవగాహనా రాహిత్యానికి నిదర్శనమని కాంగ్రెస్ సీనియర్ నేత తేజ గౌడ్ మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాదికాలంలో అమలు చేసిన సంక్షేమ పథకాలు, వాటికి కేటాయించిన నిధులను వివరాలను తెలియజేస్తూ శనివారం ఒక లేఖను ఆయన ఎంపీ లక్ష్మణ్‌కు పోస్ట్ ద్వారా పంపించారు. ఈ సందర్భంగా తేజ గౌడ్ మాట్లాడుతూ ఈ లేఖలో ఏడాది కాలంలో ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలు, ఆరుగ్యారంటీల అమలు వివరాలు వివరంగా ఉన్నాయని తెలిపారు. ప్రతి వ్యక్తి బ్యాంక్ ఖాతాలో రూ.15 లక్షల బ్లాక్ మనీ తెప్పిస్తామని చెప్పిన మోడీ హామీ ఏమైందని, ఏటా కోటి మందికి ఉద్యోగాలిస్తామని, పదేండ్ల కాలం ఎంతమందికి ఇచ్చారని ప్రశ్నించారు. భిన్నత్వంలో ఏకత్వానికి ప్రతీక అయిన భారతదేశంలో ప్రజల మధ్య చిచ్చుపెట్టి లబ్ది పొందడం తప్ప బీజేపీ దేశానికి చేసిందేమీ లేదని అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత ఉచిత బస్సు ప్రయాణాన్ని 136 కోట్ల మంది లబ్ది పొందారని, ఇందుకు రాష్ట్ర ప్రభుత్వం రూ.4500 కోట్లను ఖర్చు చేసిందని, గృహ జ్యోతి పథకాన్ని 50 లక్షల మంది గృహిణులు ఉపయోగించుకుంటున్నారన్నారు. రూ.500లకే గ్యాస్ సిలిండర్ 43 లక్షల కుటుంబాలకు అందుతున్నాయని వివరించారు. రైతుబంధు, రుణ మాఫీ, రైతు భరోసా కింద రూ.58,280 కోట్లను రైతు సంక్షేమానికి సీఎం రేవంత్ రెడ్డి ఖర్చు చేశారని తెలిపారు. పార్టీ ముషీరాబాద్ డివిజన్ మాజీ అధ్యక్షుడు జి ఎస్ చారి, రామకష్ణ, రాజు, ఆరిఫ్ తదితరులు పాల్గొన్నారు



మల్లన్న ఆలయ పునర్నిర్మాణానికి కృషి

- **కాంగ్రెస్ ఖైరతాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి తోలుపునూరి కృష్ణ గౌడ్**

నవతెలంగాణ-అంబర్‌పేట

మల్లన్న ఆలయానికి పునర్నిర్మాణానికి తన వంతు కృషి చేస్తానని కాంగ్రెస్ ఖైరతాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి తోలుపునూరి కృష్ణ గౌడ్ అన్నారు. శనివారం బాగ్ అంబర్‌పేట డివిజన్ పరిధిలోని మల్లన్న ఆలయంలో ఆయన దర్శనం చేసుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ ఈ ఆలయనికి ఎంతో చరిత్ర ఉందని, దేవాలయ పునర్నిర్మాణానికి ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు కంచె చంద్రశేఖర్, ఆలయ ప్రతినిధులు సత్యనారాయణ, కృష్ణ, లక్ష్మణ్, శీను, శ్రీకాంత్, తోలుపునూరి నరేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ఫీజు రియంబర్స్ మెంట్ బకాయిలను విడుదల చేయాలి



తెలంగాణ ప్రయివేటు డిగ్రీ, పీజీ కాలేజీల మేనేజ్మెంట్ అసోసియేషన్ అధ్యక్షులు సూర్యనారాయణ రెడ్డి

నవతెలంగాణ - ముషీరాబాద్

ఫీజు రియంబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని తెలంగాణ ప్రయివేటు డిగ్రీ, పీజీ కాలేజీల మేనేజ్మెంట్ అసోసియేషన్ అధ్యక్షులు సూర్యనారాయణ రెడ్డి డిమాండ్ చేశారు. శనివారం ఇందిరాపార్క్ ధర్నా చౌక్ వద్ద నిరసన ర్యాలీ నిర్వహించి ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ప్రయివేటు డిగ్రీ కాలేజీలకు మూడేండ్లుగా ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు చెల్లించకపోవడంతో స్టాఫ్‌కు వేతనాలు, కాలేజీ బిల్డింగ్ లకు అద్దెలు కట్టలేక పోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. యాజమాన్యాలు దిక్కుతోచని పరిస్థితిలో కళాశాలలు నిర్వహించలేక చతికిలబడుతున్నప్పటికీ ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని మండిపడ్డారు. ఫీజు బకాయిలను ఇచ్చి ఇవ్వనట్టుగా కేవలం 25 శాతం యాజమాన్యాలకి 5 శాతం ఫీజులు చెల్లించి 75 శాతం యాజమాన్యాలకు ఏమి చెల్లించకుండా కాలయాపన చేస్తూ అటు విద్యార్థుల భవిష్యత్తును, ఇటు యాజమాన్యాల భవిష్యత్తును అయోమయంలో ఉంచుతోందన్నారు. రాష్ట్రంలో ఉన్నత విద్యా మనుగడను ప్రశ్నార్థకం చేస్తూ వ్యవహరిస్తున్నారన్నారు. ఈ విషయంపై పలుమార్లు ఉపముఖ్యమంత్రి దష్టికి తీసుకెళ్లామని డిసెంబర్ 20 లోగా పూర్తి బకాయిలు చెల్లిస్తామని హామీనిచ్చారు. కానీ ఇప్పటివరకు బకాయిలు చెల్లించకపోవడంతో, పలువురు యజమానులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని తెలిపారు. ముఖ్యమంత్రి జోక్యం చేసుకొని బకాయిలను విడుదల చేసి తమను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ర్యాలీలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామకష్ణ, కోశాధికారి దాసరి శంకర్, ఓయూ అధ్యక్షులు సీతారామరెడ్డి, కాకతీయ యూనివర్సిటీ అధ్యక్షులు ఉపేందర్ రెడ్డి, మహాత్మ యూనివర్సిటీ నాగేందర్ రెడ్డి, శాలివాహన యూనివర్సిటీ అధ్యక్షులు వెంకటేశ్వ రరావు, తెలంగాణ యూనివర్సిటీ అధ్యక్షుడు హరిప్రసాద్, పాలమూరు యూనివర్సిటీ నారాయణ తదితరులు పాల్గొన్నారు.



బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి బండారు విజయలక్ష్మి శనివారం పార్టీ జాతీయ అధ్యక్షులు కేంద్రమంత్రి జగత్ ప్రకాష్ నడ్డాను వారి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు.
నవతెలంగాణ - ముషీరాబాద్

బడ్జెట్‌పై స్పందన

ఎన్నికలున్న రాష్ట్రాలకేమో వరాలు, లేని రాష్ట్రాల పట్ల వివక్ష

- **బీఆర్ఎస్ సీనియర్ నాయకులు నగేష్ ముదిరాజ్**

నవతెలంగాణ - ముషీరాబాద్



దేశమంటే మట్టి కాదోయ్.. దేశమంటే మనుషులోయ్.. అంటూ ప్రసంగించిన నిర్మల సీతారామన్ , దేశమంటే కొన్ని రాష్ట్రాలే అన్నట్టు బడ్జెట్ ప్రవేశ పెట్టడం బాధాకరమని బీఆర్ఎస్ సీనియర్ నాయకులు నగేష్ ముదిరాజ్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ పై స్పందిస్తూ బడ్జెట్లో తెలంగాణ రాష్ట్రానికి చోటు లేదా? తెలంగాణ ప్రాంత ప్రయోజనాలకు విలువ లేదా? బీజేపీ తరపున తెలంగాణ నుంచి ఇద్దరు కేంద్ర మంత్రులు, 8 మంది ఎంపీలు ఉండిరాష్ట్రానికి ఏం సాధించారని ప్రశ్నించారు. ఏడాది కాలంలో 30 సార్లకు పైగా ఢిల్లీకి వెళ్లి ఏం సాధించారో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ ప్రజలకు సమాధానం చెప్పాలన్నారు. 8 మంది బీజేపీ, 8 మంది కాంగ్రెస్ ఎంపీలు ఉండి రాష్ట్రానికి ప్రత్యేకంగా రూ.8 కూడా అధికంగా సాధించిన దాఖలాలు లేవన్నారు.

తెలంగాణకు అన్యాయం : యూత్ కాంగ్రెస్ నాయకులు సంపత్ యాదవ్

నవతెలంగాణ-అంబర్‌పేట



కేంద్ర ప్రభుత్వ ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో నగరానికి రాష్ట్రానికి తీవ్ర అన్యాయం జరిగిందని యూత్ కాంగ్రెస్ నాయకులు టీ. సంపత్ యాదవ్ అన్నారు. రాష్ట్రానికి చెందిన ప్రాజెక్టులకు బడ్జెట్ కేటాయించకుండా పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టుకు జాతీయ హోదా కల్పించకుండా తీవ్ర అన్యాయం చేశారని అన్నారు. 8 మంది బీజేపీ ఎంపీలను రాష్ట్రం నుంచి గెలిపిస్తే ఎలాంటి నిధులు విడుదల చేయలేదని విమర్శించారు.

ప్రత్యేక కోర్టులకు నిధులు కేటాయించలేదు

- **స్కై ఫౌండేషన్ ప్రెసిడెంట్ సంజీవ్ కుమార్**

నవతెలంగాణ - ముషీరాబాద్



రైతులకు, మధ్య తరగతి వ్యాపారస్తులకు అనుకూలమైన బడ్జెట్ కానీ మహిళల సాధికారతకు, విద్యార్థునుల చదువు, భవిష్యతు కోసం ప్రత్యేక ప్రణాళికలు రూపొందించలేదని స్కై ఫౌండేషన్ ప్రెసిడెంట్ సంజీవ్ కుమార్ ఒక ప్రకటనలో అభిప్రాయపడ్డారు. నిధులను కేటాయించలేదు, దేశంలో నిరుద్యోగుల సంఖ్య బాగా విపరీతంగా పెరిగిందన్నారు. యువతకు స్వయం ఉపాధి పొందేలా చర్యలు, ప్రణాళికలు లేవు, నిధులు కేటాయింపు లేదు, క్రీడా రంగాన్ని విస్మరించారు, ఇంకా ముఖ్యంగా దేశంలో ఆకలితో మరణిస్తున్నవారి సంఖ్య, నిరాశ్రయుల సంఖ్య చాల పెరిగిపోయిందని చెప్పారు. నివారణ చర్యలు చేపట్టేలా ప్రత్యేక శాఖను కేటాయించలేదు... ఆర్థిక నేరాల విషయంలో చాల కేసులు పెండింగ్‌లోనే ఉంటున్నాయన్నారు. నష్టపోయినవాళ్లకు సత్వర న్యాయం జరగడంలేదని, కేసులను పరిష్కరించే దిశగా ప్రత్యేక కోర్టులను ఏర్పాటు చేయడానికి కావలసిన నిధులు కేటాయిం చకపోవడం దురదష్టకరమన్నారు బడ్జెట్ అంకెలు భారీగా ఆకర్షణీయంగా ఉన్నాయి కానీ ఆచరణలో సాధ్యం చేసినప్పుడే లక్ష్యాలను నెరవేర్చడానికి అవకాశం ఉంటుందని తెలిపారు.

ఇది పూర్తిగా ఎన్నికల బడ్జెట్

- **బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఎర్రబోలు నరసింహారెడ్డి**

నవతెలంగాణ-అంబర్‌పేట



కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ బీహార్, ఢిల్లీ ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని ప్రకటించినట్లు ఉందని, బడ్జెట్ ప్రజలను నిరాశపరిచిందని, ఇది పూర్తిగా ఎన్నికల బడ్జెట్ అని బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఎర్రబోలు నరసింహారెడ్డి విమర్శించారు. కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు తీవ్ర అన్యాయం జరిగిందని విమర్శించారు.

ఆకట్టుకున్న కూచిపూడి నృత్యం

నవతెలంగాణ-సుల్తాన్‌బజార్

అజిత రెడ్డి కుమార్తెలు నాంపల్లి ఎగ్జిబిషన్ మైదానంలోని సాంస్కృతిక కళావేదికలో కూచిపూడి నృత్యం చేశారు ఈ నృత్యం ప్రేక్షకులను ఆకట్టుకుంది.



హెబ్రోన్ చర్చి సంక్షోభంపై శ్వేత పత్రం విడుదల



నవతెలంగాణ-ముషీరాబాద్

ఇటీవల కాలంలో గోల్కొండ చౌరస్తాలోని ప్రతిష్టాత్మక హెబ్రోన్ చర్చిలో జరుగుతున్న పరిణామాలపై శ్వేత పత్రాన్ని విడుదల చేశారు. శనివారం కశిష్ ఫంక్షన్‌హాల్‌లో ప్రవీణ్ పగడాల అధ్యక్షతన నగరంలోని వివిధ ప్రాంతాలకు చెందిన చర్చిల ప్రతినిధులు సమావేశమైయ్యారు.ఇండిపెండెంట్ చర్చస్ అధ్యక్షులు డాక్టర్ వై.మోహన్‌బాబు మాట్లాడారు. హెబ్రోన్ చర్చి వ్యవస్థాపకులు బ్రదర్ భక్తసింగ్ 1971 సంవత్సరంలో ప్రభుత్వ లావాదేవీల నిమిత్తమై 8 మందితో కూడిన ఒక సోసైటీని ఏర్పాటు చేశారని కాలక్రమేనా ఎవరికి ఏ విధమైన బాధ్యత అప్పజెప్ప కుండా అందరూ మరణించారని తెలిపారు. కొంత కాలానికి 2000 సెప్టెంబర్ 17న బ్రదర్ భక్తసింగ్ కూడా మరణించారని ఆ తరువాత 2004 సంవత్సరంలో భక్తసింగ్‌తో కలిసి పని చేసిన బ్రదర్ ఫిలిప్ అధ్యక్షతన ఒక ట్రస్ట్ ఏర్పాటు చేశారని తెలిపారు. ఫిలిప్ కూడా 2013 సంవత్సరంలో మరణించడంతో దానిని అదునుగా తీసుకున్న కొందరు కోర్టుకు వెళ్లి సోసైటీ ఇంకా చలామణీలో ఉంది కాబట్టి ట్రస్ట్‌కు ఏవిధమైన బాధ్యతలు లేవని కోర్టు ఆర్డర్ పుట్టించారని ఇదే అన్ని సమస్యల ప్రారంభానికి దారి తీసిందని తెలిపారు. అయితే హెబ్రోన్ చర్చితో సంబంధం లేని, నేర చరిత్ర కలిగిని రాగి వీరాచారి అనే వ్యక్తి నకిలీ పత్రాలను సృష్టించి జిల్లా రిజిస్ట్రార్ కార్యాలయంలో ఆమోదం కోసం సమర్పించారన్నారు. అయితే అవి ఇంత వరకు సంబంధిత కార్యాలయం అధికారులచే ఆమోదించలేదని కానీ ఈ నకిలీ పత్రాలను కోర్టుకు చూపి ఒక ఇంజక్షన్ ఆర్డర్‌ను తెచ్చుకోని 2017వ సంవత్సరంలో సంఘాన్ని ఆధీనంలోకి తీసుకున్నారని తెలిపారు. దీన్ని ద్వారా ఏడు సంవత్సరాలు అంటే 2024 వరకు కోనసాగి విశ్వాసులను బెదిరిస్తు సంఘంలో వచ్చిన ఆదాయాన్ని అక్రమంగా ఆర్జిస్తున్నా ఎవరు పట్టించుకోలేదన్నారు. 2024 సెప్టెంబర్ 1వ తేదీన వీరాచారి అనే వ్యక్తిని హెబ్రోన్ చర్చి నుంచి బయటకు పంపించడం జరిగిందని అప్పటి నుంచి శాంతియుతంగా చర్చి కార్యక్రమాలు జరుగుతున్నా యన్నారు. హఠాత్తుగా 2025 జనవరి 23న వీరాచారి అతడి 100 మంది అనుచరులు చర్చిలో చోరబడి సంఘం వ్యక్తులపై దాడి చేసి రూ.1.17 కోట్ల సమ్మును తీసుకు వెళ్లారని ఆరోపించారు. ఇప్పటికి వీరాచారి దౌర్జన్యంగా చర్చిలోనే ఉన్నాడని తెలిపారు. వీరాచారి అనే వ్యక్తిని చర్చి నుంచి బయటకు పంపాలని అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే హెబ్రోన్ చర్చి కార్యక్రమాలు సజావుగా సాగడానికి స్వయం ప్రతిపత్తి కలిగిన పెద్దలతో కమిటి ఏర్పా టు చేయాలని కోరారు. రెవరెండ్ భాస్కరాయా, బిషప్ జాన్ గొల్లపల్లి, రెవరెండ్ ప్రసాద్ చౌదరి, రెవరెండ్ జోనాతన్ ఎడ్వార్డ్స్, రెవరెండ్ డాక్టర్ గేరా ఇసాక్, బ్రదర్ జాన్ స్టివర్ట్ పాల్గొన్నారు.

అంతరిక్షంలో తొలి భారతీయ మహిళ కల్పనా చావ్లా



కల్పనా చావ్లా... అందమైన భవిష్యత్ కోసం కలలు కంటూ గాలిలో మేడలు కట్టకుండా జీవిత లక్ష్యాన్ని సాధించుకున్నారు. అంతరిక్షంలో అడుగుపెట్టి చరిత్ర సృష్టించిన తొలి భారతీయ మహిళ. అంతరిక్షంలో ఏ చిన్న పొరపాటు జరిగినా బూడిద కూడా మిగలదని తెలిసి కూడా ధైర్యంగా ముందడుగు వేశారు. మరణాన్ని సైతం చిరునవ్వుతో స్వీకరించిన ధీశాలి. ఆమె జీవితం నేటి తరానికి స్ఫూర్తిదాయకం. పట్టుదల, కృషి, అంకితభావం ఉంటే సాధించలేనిది ఏదీ ఉండదని నిరూపించిన ఆమె స్ఫూర్తిదాయక జీవిత విశేషాలు...

కల్పనా చావ్లా హర్యానా రాష్ట్రంలోని కర్నాల్ పట్టణంలో 1962 మార్చి 17న పుట్టారు. అయితే పాఠశాలలో చేరినప్పుడు రికార్డుల ప్రకారం అధికార జన్మదినం జూలై 1, 1961కి మార్చారు. తల్లిదండ్రులకు ఈమె చివరి సంతానం. తండ్రి బనారసీలాల్ చావ్లా ఓ వ్యాపారి. పేదరికం నుంచే ఆయన పైకెదిగారు. పట్టుదల, అందుకు తగిన కృషి ఉంటే సాధించలేనిది ఏదీ లేదని నిరూపించిన వ్యక్తి ఆయన. టైర్ల వ్యాపారాన్ని ప్రారంభించి మొదట్లో ఎన్నో కష్టనష్టాలకు గురయ్యారు. అయినా పట్టుదలతో ముందుకు సాగిపోయారు. అప్పటి వరకూ టైర్ల తయారీకి విదేశీ యంత్రాన్ని ఉపయోగించేవారు. తర్వాత దేశీయంగానే ఆ యంత్రాన్ని రూపొందించి రాష్ట్రపతి నుంచి అభినందనలు అందుకున్నారు. తర్వాత ఆర్థికంగా నిలదొక్కుకున్నారు. ఈయన ప్రభావం కల్పనపై పడింది. జీవితంలో ఏదో సాధించాలన్న తపన కల్పనలో పాదుకోవడానికి తండ్రే కారణం. 'పరిస్థితులు ఎలాగున్నా కన్న కలల్ని నిజం చేసుకోవడమే అంతిమ లక్ష్యం అన్న మాటలు నా తండ్రి జీవితంలో నిజమయ్యాయి. ఫలితంగా అవే నాలోనూ జీర్ణించుకుపోయాయి. అందుకు నాన్నే కారణం' అంటూ తొలి అంతరిక్షయానం తర్వాత జరిగిన ముఖాముఖిలో కల్పన పంచుకున్నారు.

ఆకాశంలో ఎగరాలని...

కల్పనా కర్నాల్ పట్టణంలో టైగోర్ పబ్లిక్ స్కూల్లో చదువుకున్నారు. తోటి పిల్లలంతా కామిక్ పుస్తకాలు చదువుతూ, బార్బీ బొమ్మల్లా అలంకరించుకుంటుంటే ఆమె తెల్లవారు జామునే లేచి సైకిల్‌పై బడికెళ్ళేవారు. బళ్ళో చిత్రలేఖన పాఠాలలో విమానం బొమ్మలు గీయటానికి ఇష్టపడేవారు. ఈమె సోదరుడు సంజయ్ కమర్షియల్ పైలట్ కావాలని కలలు కనేవాడు. అతని గదిలో విమానాల బొమ్మలుంచేవాడు. అవి కల్పనలో స్ఫూర్తిని కలిగించాయి. కల్పన తన కలల్ని నిజం చేసుకోవటానికి ఈమె సోదరుడు సంజయ్ ప్రోత్సాహం ఎంతో ఉంది. ఇద్దరి కలలూ ఒకటే, ఆకాశంలో ఎగరడం. కల్పనా పంజాబ్ ఇంజనీరింగ్ కాలేజీలో ఏరోనాటికల్ ఇంజనీరింగ్ చేశారు. 1982లో అమెరికా వెళ్లి అక్కడ టెక్సాస్ విశ్వవిద్యాలయం నుండి 'ఏరోస్పేస్ ఇంజనీరింగు'లో మాస్టర్స్ డిగ్రీ పూర్తి చేశారు. 1986లో రెండవ మాస్టర్ అఫ్ సైన్సు డిగ్రీని, ఏరోస్పేస్ ఇంజనీరింగ్‌లో పిహెచ్.డిని బౌల్డర్‌లో ఉన్న కోలోరాడో విశ్వవిద్యాలయం నుంచి పొందారు.

రెండు వేల మందితో పోటీ పడి

కల్పనా చదువులో ఎప్పుడూ ముందు ఉండేవారు. ఈమెను ఉపాధ్యాయులు ఎక్స్‌ట్రావెర్ట్‌గా పేర్కొనేవారు. సహజంగా ఒక వ్యక్తి 20 నుండి 30 ఏండ్ల మధ్య వయసులో కెరియర్‌ను ప్రారంభించినా అప్పటి నుంచి ఓ 15 ఏండ్లు కష్టపడితేగాని పేరు రాదు. కానీ కల్పన పిన్నవయసులోనే గొప్ప వ్యక్తిగా పేరు తెచ్చుకున్నారు. ఈమె నాసాలో ఉద్యోగానికి దరఖాస్తు చేసినపుడు ఈమెతో రెండు వేల మంది పోటీ పడ్డారు. అయితే ఈమె మాత్రమే నాసా శాస్త్రవేత్తగా ఎంపికయ్యారు. తల్లిదండ్రులు సంప్రదాయవాదులే అయినా కొత్త పద్ధతులను ఎప్పుడూ ఆహ్వానించేవారని ఆమె చెబుతుంటారు. తన కెరియర్‌ను వారెప్పుడూ అడ్డుకోలేదనని, తాను కోరుకున్న దానికి ఆమోదం తెలిపేవారని అన్నారు. కల్పనా కాలిఫోర్నియాలో ఓ కంపెనీ ఉపాధ్యక్షురాలిగా పనిచేసారు. పరిశోధన శాస్త్రవేత్తగా ఎంతో అనుభవం గడించారు. ఏరో డైనమిక్స్ ఉపయోగానికి సంబంధించిన సమర్థమైన మెళకువలు నేర్చుకున్నారు. సిమ్యులేషన్, అనాలసిస్ ఆఫ్ ఫ్లో ఫిజిక్స్ తదితర వైవిధ్యమున్న అంశాలను శోధించారు. ఇదంతా నేషనల్ ఏరోనాటిక్స్ అండ్ స్పేస్ అడ్మినిస్ట్రేషన్ (నాసా)కు దరఖాస్తు చేయకముందే జరిగింది. 1983లో ఆమె విమానయాన శిక్షకుడు, విమాన చోదక శాస్త్ర రచయిత ఐన జీన్-పియర్ హారిసన్‌ను వివాహం చేసుకున్నారు. 1990లో యునైటెడ్ స్టేట్స్ దేశ పౌరసత్వం పొందారు.





యువతకు స్ఫూర్తిగా

కల్పనా 1997లో మొదటి సారిగా కొలంబియా స్పేస్ షటిల్‌లో రోబోటిక్ ఆర్మ్ ఆపరేటరుగా అంతరిక్షంలోకి వెళ్లారు. 2003లో రెండవసారి అదే రకమైన స్పేస్ షటిల్‌లో ఆమె అంతరిక్ష ప్రయాణం చేశారు. ఆ నౌక ప్రమాదానికి గురవడంతో మరణించిన ఏడు మంది సిబ్బందిలో ఈమె కూడా ఒకరు. 2003 ఫిబ్రవరి 1న వారు ప్రయాణిస్తున్న అంతరిక్ష నౌక భూ వాతావరణంలోకి ప్రవేశిస్తుండగా ఈ దుర్ఘటన జరిగింది. మరణానంతరం కల్పనకు కాంగ్రెషనల్ స్పేస్ మెడల్ ఆఫ్ ఆనర్ అందించారు. పలు వీధులు, విశ్వవిద్యాలయాలు, సంస్థలకు ఈమె పేరు పెట్టారు. భారతదేశంలో కూడా ఆమెకు మంచి గుర్తింపు వచ్చింది. ఎంతో మందికి స్ఫూర్తిదాయకంగా నిలిచారు. ■

ఓ లక్ష్యం అంటూ ఉంటే...

రోదసీకి వెళ్ళే ముందు నాసాకి ఇచ్చిన ఇంటర్వ్యూలో ఈమె తన కెరియర్ ఎలా ప్లాన్ చేసుకున్నారో చెబుతూ 'ఉన్నత పాఠశాలలో చదువుకుంటున్నప్పుడు మేం కర్నాల్ అనే చిన్న ఊర్లో ఉండేవాళ్ళం. ఆ ఊర్లో ఫ్లయింగ్ క్లబ్ ఉండటం చాలా కలిసి వచ్చింది. నేనూ, మా అన్నయ్య సైకిల్ తొక్కుతూ ఊళ్ళో తిరుగుతుంటే ఆకాశంలో పుష్పక్ విమానాలు కన్పించేవి. ఇద్దరికీ వాటిల్లో ప్రయాణించాలని ఉండేది. ఒకసారి నాన్నను అడిగితే ఫ్లయింగ్ క్లబ్‌కు తీసుకువెళ్ళి ఆ విమానంలో ప్రయాణించే అవకాశం కల్పించారు. ఏరోనాటికల్ ఇంజనీరింగ్‌కు సంబంధించి ఇదే నా తొలి అనుభవం. ఎదిగే కొద్దీ జె.ఆర్.డి టాటా గురించి కూడా తెలిసింది. తొలిసారి మన దేశంలో విమానాలను నడిపింది ఈయనే. ఆనాడు టాటా నడిపిన విమానాన్ని కూడా చూశాను. అప్పుడు నా ఆలోచనలు అలా అలా మబ్బుల్లో తేలిపోయాయి. పాఠశాలలో 'నీవు ఏం కావాలని అనుకుంటున్నావు' అని అడిగినపుడు 'ఏరోస్పేస్ ఇంజనీర్' అని ఠక్కున చెప్పేదాన్ని. అది నాకింకా గుర్తే. పదో తరగతి తర్వాత ఇంటర్‌లో చేరాలంటే ఏ గ్రూపు తీసుకోవాలన్నది ముందే నిర్ణయించుకోవాల్సి ఉండేది. నేను ఏరో స్పేస్ ఇంజనీర్ కావాలని అనుకున్నందున లెక్కలు, భౌతికశాస్త్రం, రసాయన శాస్త్రం చదవాలని నిర్ణయించుకున్నాను. ఇంజనీరింగ్ ముందే ఈ అంశాలలో ప్రావీణ్యం సంపాదించాలి. తర్వాత పంజాబ్ ఇంజనీరింగ్ కళాశాలలో ఏరోస్పేస్ ఇంజనీరింగ్‌లో సీటు వచ్చింది. అప్పట్లో నా లక్ష్యం ఏరోస్పేస్ ఇంజనీర్ కావడమే. వ్యోమగామి అవుతానని ఆ రోజుల్లో ఊహించలేదు. ఎయిర్ క్రాఫ్ట్ ఇంజనీర్ కావాలని కోరుకున్నాను. ఇంజనీరింగ్ మొదటి ఏడాది కూడా తరగతి గదిలో అడిగినప్పుడు 'ఫ్లైట్ ఇంజనీర్' అవుతాను అని చెప్పాను. అప్పట్లో ఫ్లైట్ ఇంజనీర్ అంటే ఏం చేస్తారో కూడా నాకు అవగాహన లేదు. నేను అనుకొన్న ఎయిర్ క్రాఫ్ట్ డిజైనింగ్‌కూ, ఫ్లైట్ ఇంజనీర్‌కూ సంబంధం లేదు. ఇంజనీరింగ్ కళాశాలలో నాతో పాటు ఏడుగురే అమ్మాయిలం ఉండేవాళ్ళం. వాళ్ళల్లో ఏరోస్పేస్ ఇంజనీరింగ్ చేసింది నేనొక్కదాన్నే. ఏరోస్పేస్ ఇంజనీరింగ్ కావాలన్నప్పుడు మా ప్రధానోపాధ్యాయులు వద్దన్నారు. చాలా కష్టమని, ఎలక్ట్రికల్ గానీ, మెకానికల్‌గానీ తీసుకోమన్నారు. ఏరోస్పేస్ ఇంజనీరింగ్ ఇవ్వండి, లేదంటే ఇంటికి వెళ్ళిపోతాను అని చెప్పా. చివరికి ఇవ్వక తప్పిందికాదు. నీకు అందుబాటులో ఉన్నదీ, లేనిదీ అని కాదు. ఒక లక్ష్యాన్ని ఏర్పరచుకున్న తర్వాత ఆ వైపు మాత్రమే ప్రయాణించాలి అని మాత్రమే నేను యువతకు సూచించగలను' అని పంచుకున్నారు. ■



కార్పొరేట్లకే మూటలు

(మొదటిపేజీ తరువాయి)

వారికి ఇచ్చే కేటాయింపుల్లో భారీగా కోతలు పడ్డాయి. మరోవైపు ప్రభుత్వ రంగ సంస్థల్లోని రూ.47,000 కోట్ల విలువ చేసే వాటాలను ప్రయివేటు, కార్పొరేట్ శక్తులకు విక్రయించాలని నిర్ణయించింది. భారత బీమా రంగంలో 100 శాతం ఎఫ్‌డీఐలను అనుమతిస్తూ. దేశీయ బీమా సంస్థల ఉనికిని ప్రమాదంలో పడేసింది. మరోవైపు అణు విద్యుత్, మౌలిక వసతుల కంపెనీలు, మెడికల్ టూరిజం, సోలార్, విద్యుత్ వాహనాలు, షిప్‌ల తయారీ, టెలికం రంగాల్లోని పారిశ్రామిక వర్గాలకు భారీ మద్దతును ప్రకటించి.. కార్పొరేట్ల పట్ల తన ప్రేమను ప్రదర్శించింది. సున్నా శాతం పేదరికం లక్ష్యమంటూనే ఆ వర్గాల ఉన్నతి కోసం తీసుకున్న చర్యలను మాత్రం వెల్లడించలేదు.

ఉదయం 11 గంటలకు బడ్జెట్ సమావేశాలు ప్రారంభం కాగానే విపక్షాలు ఆందోళనకు దిగాయి. ప్రయాగ్‌రాజ్‌లోని కుంభమేళా తొక్కిసలాట, మృతుల ఘటనపై తొలుత చర్చించాలని నినాదాలు చేశారు. సభ్యుల ఆందోళన మధ్యనే మంత్రి బడ్జెట్ ప్రసంగాన్ని ప్రారంభించారు. తమ డిమాండ్‌ను అంగీకరించకపోవడంతో కాసేపటికే ప్రతిపక్షాలు సభ నుంచి వాకౌట్ చేశాయి. దాదాపు గంటంపావు పాటు చేసిన ప్రసంగంలో అత్యధిక సమయం పరిశ్రమలు, వాటికి ప్రోత్సాహాలపైనే మాట్లాడారు. సంస్కరణల పదాలను 30 సార్లు, పన్ను పదాన్ని 87 సార్లు, ఎంఎస్‌ఎంఇ పదాన్ని 15 సార్లు, ఎగుమతులు పదాన్ని 11 సార్లు వాడారు. సీతారామన్ తన 8వ బడ్జెట్ ప్రసంగంలో.. పేదలు, యువత, రైతులు, మహిళలకు ప్రత్యేక ప్రాధాన్యమిస్తున్నామన్నారు. ప్రపంచంలోనే అత్యధిక వృద్ధి రేటు సాధిస్తున్న దేశాల్లో భారత్ ఒకటని అన్నారు. సున్నా శాతం పేదరికమే లక్ష్యంగా పెట్టుకున్నట్టు తెలిపారు. వికసిత్ భారత్‌తో జీరో పేదరికం వైపు అడుగులు వేస్తున్నామన్నారు. ఎట్టకేలకు మధ్య తరగతి ప్రజలు, ఉద్యోగుల డిమాండ్‌ను మోడీ సర్కార్ పరిగణనలోకి తీసుకుంది. గత పదేండ్ల నుంచి ఆదాయపు పన్ను పరిమితులను పెంచాలనే డిమాండ్ ఉండగా.. తాజాగా రూ.12 లక్షల వరకు ఆదాయపు పన్ను మినహాయింపును ఇస్తున్నట్లు బడ్జెట్‌లో సీతారామన్ ప్రకటించారు. దీనికి సంబంధించి ఫిబ్రవరి రెండో వారంలో ఓ బిల్లును తీసుకురానున్నట్లు ప్రకటించారు. ప్రపంచ వ్యాప్తంగా వృద్ధి మందగించిన భారత్ మెరుగైన పనితీరు కనబర్చుతుందన్నారు. దేశంలో వెనుకబడిన జిల్లాల్లో వ్యవసాయానికి ప్రోత్సాహం ఇస్తామన్నారు. 1.7 కోట్ల గ్రామీణ రైతులకు లబ్ది చేకూర్చుతామన్నారు. కిసాన్ క్రెడిట్ కార్డుల పరిమితిని రూ.3 లక్షల నుంచి 5 లక్షలకు పెంచుతామన్నారు. పత్తి ఉత్పాదకత పెంచేందుకు జాతీయ స్థాయిలో కమిషన్ ఏర్పాటు చేస్తామన్నారు. యూరియా ఉత్పత్తిని పెంచుకోవడానికి ఈశాన్య రాష్ట్రాల్లో కొత్త కర్మాగారాలను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. 'ఎస్‌ఎంఇలకు ఇచ్చే రుణాలు రూ.5 కోట్ల నుంచి రూ.10 కోట్లకు పెంచుతున్నాం. స్టార్టప్‌లకు రూ.10 కోట్ల నుంచి రూ.20 కోట్లకు పెంపు. బొమ్మల తయారీకి ప్రత్యేక పాలసీని రూపొందిస్తాం. ఎంఎస్‌ఎఇంలకు రూ.10వేల కోట్లతో ఫండ్ ఏర్పాటు. సూక్ష్మ, చిన్న సంస్థలకు తొలి ఏడాది రూ.10 లక్షల వరకు క్రెడిట్ కార్డులు జారీ చేస్తాం. వచ్చే ఐదేండ్లలో ఎంఎస్‌ఎంఇలకు రూ.1.5 లక్షల కోట్ల నిధులు కేటాయిస్తాం. ఎగుమతులు పెంచేలా ఎంఎస్‌ఎంఇ, వాణిజ్య శాఖల ద్వారా ప్రత్యేక ఏర్పాటు చేయనున్నాం. క్లీన్‌టెక్



మిషన్ కింద సోలార్, ఇవి, బ్యాటరీ పరిశ్రమలకు ప్రోత్సాహాన్ని కల్పిస్తాం. నేషనల్ మాన్యుఫాక్చరింగ్ మిషన్ కింద పరిశ్రమలకు మద్దతును అందిస్తాం. బీమా రంగంలో విదేశీ ప్రత్యక్ష పెట్టుబడుల పరిమితిని 74 శాతం నుంచి 100 శాతానికి పెంచాలని నిర్ణయించాం. చిన్న స్థాయి అణు రియాక్టర్ల కోసం జాతీయ అణుశక్తి మిషన్ ద్వారా 2030 నాటికి నాలుగు చిన్న, మధ్యస్థాయి రియాక్టర్లను ఏర్పాటు చేయనున్నాం. రూ.20వేల కోట్లతో నేషనల్ న్యూక్లియర్ ఎనర్జీ మిషన్‌ను ఏర్పాటు చేయడం ద్వారా 2047 నాటికి 100 గిగావాట్ల అణువిద్యుత్ ఉత్పత్తి లక్ష్యంగా పెట్టుకున్నాం. ప్రయివేటు భాగస్వామ్యంతో మెడికల్ టూరిజంను ప్రోత్సహిస్తాం. రూ.120 మార్గాల్లో ఉడాన్ పథకం అమలు చేయనున్నాం" అని సీతారామన్ తన బడ్జెట్‌లో పేర్కొన్నారు. "ఐఐటి పాట్నాను విస్తరిస్తాం. అన్ని స్కూళ్లకు బ్రాడ్‌బ్యాండ్ సేవలు అందించనున్నాం. పదేళ్లలో ఐఐటిల్లో విద్యార్థుల సంఖ్య రెట్టింపు. విద్యా రంగంలో ఏఐ వినియోగం. కోటి మంది గిగ్ వర్కర్లకు పీఎం జన్ ఆరోగ్య యోజన కింద ఆరోగ్య బీమా పథకం కల్పించనున్నాము. జ్ఞాన భారత మిషన్‌లో భాగంగా ఐఐటి, ఐఐఎస్ విద్యార్థులకు రూ.10వేల కోట్ల స్కాలర్‌షిప్‌లు అందిస్తాం. రాష్ట్ర ప్రభుత్వాలతో కలిసి 22 పర్యాటక ప్రాంతాల అభివృద్ధి చేస్తాం. బీహార్‌లో మఖనా రైతుల కోసం ప్రత్యేక బోర్డు చేస్తాము. అంగన్‌వాడీ సెంటర్లకు కొత్త రూపురేఖలు రానున్నాయి." అని సీతారామన్ తెలిపారు.

బడ్జెట్‌లోని ప్రధాన గణంకాలు..

రెవెన్యూ వసూళ్ల రూ.34,20,409 కోట్లుగా ఉండొచ్చని అంచనా. పన్ను వసూళ్ల రూ.28,37,409 కోట్లు, పన్నేతర వసూళ్ల రూ.5,83,000 కోట్లు, మూలధన వసూళ్ల రూ.16,44,936 కోట్లు. మొత్తం ఆదాయం రూ.50,65,345 కోట్లుగా చూపగా.. మొత్తం వ్యయం రూ.50,65,345 కోట్లుగా తెలిపింది.

కేటాయింపులు..

రక్షణ శాఖకు రూ.4,91,732 కోట్లు, గ్రామీణాభివృద్ధికి రూ.2,66,817 కోట్లు, హోంశాఖకు రూ.2,33,211 కోట్లు, వ్యవసాయ, అనుబంధ రంగాలకు రూ.1,71,437 కోట్లు, విద్యకు రూ.1,28,650 కోట్లు, ఆరోగ్యానికి రూ.98,311 కోట్లు, పట్టణాభివృద్ధికి రూ.96,777 కోట్లు, ఐటి టెలికంకు రూ.95,298 కోట్లు, విద్యుత్‌కు రూ.81,174 కోట్లు, వాణిజ్యం, పరిశ్రమలకు రూ.65,553 కోట్లు, సామాజిక సంక్షేమానికి రూ.60,052 కోట్లు, వైజ్ఞానిక విభాగాలకు రూ.55,679 కోట్లు చొప్పున కేటాయింపులు జరిపారు.

మరోమారు దద్దరిల్లిన దండకారణ్యం

(మొదటిపేజీ తరువాయి)

స్వాధీనం చేసుకున్నారు. ఐఎన్ఎస్ఏఎస్ రైఫిల్, బీజీఎల్ లాంచర్ సహా అనేక ఆయుధాలు స్వాధీనం చేసుకున్నామని ఎస్పీ తెలిపారు. ఇంకా చాలా మంది మావోయిస్టులు మరణించి లేదా గాయపడే అవకాశం ఉన్నట్టు వివరించారు. ఈ ప్రాంతంలో పెట్రోలింగ్ సెర్చ్ ఆపరేషన్ ఇంకా కొనసాగుతోంది. ఈ ఏడాది ప్రారంభం నుంచి ఇప్పటివరకు 53 మంది మావోయిస్టులు మృతిచెందినట్టు పోలీసు ఉన్నతాధికారులు తెలిపారు.

సంక్షేమానికి, అభివృద్ధికి బడ్జెట్‌లో సమప్రాధాన్యం

బీజేపీ ఎల్పీనేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్



కేంద్ర బడ్జెట్‌లో సంక్షేమానికి, అభివృద్ధికి సమప్రాధాన్యం కల్పించారని బీజేపీ ఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి కొనియాడారు. ఈ మేరకు శనివారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. సామాన్యుల కలలను సాకారం చేసేలా ఉందని పేర్కొన్నారు. రూ.12 లక్షల వరకు నో ట్యాక్స్ అని ప్రకటించడం మధ్య తరగతి ప్రజలకు తీపికబురు అని పేర్కొన్నారు. వ్యవసాయ రంగాన్ని పరిపుష్టం చేయడం, సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల ఏర్పాటు ద్వారా నిరుద్యోగ సమస్యను తగ్గించడం, మహిళా సాధికారతను సాధించడం లక్ష్యాలుగా రూపొందిన బడ్జెటు ఇది అని వివరించారు. ఎగుమతుల్లో 45 శాతం వరకు ఎంఎస్‌ఎంఇల భాగస్వామ్యం, వచ్చే ఐదేండ్లలో లక్షన్నర కోట్ల రూపాయల సహాయం, దేశీయంగా తయారీ పరిశ్రమలకు మద్దతు వంటివి స్టార్టప్‌లను ప్రోత్సహించడమేనని తెలిపారు. క్రెడిట్ గ్యారంటీ రూ.ఐదు కోట్ల నుంచి రూ.10 కోట్లకు పెంపును స్వాగతించారు. పట్టణ పేదలు, వర్తకులకు రూ.30 వేల పరిమితితో క్రెడిట్ కార్డులు ఇవ్వడం బాగుందని తెలిపారు. ఐదు లక్షల మంది ఎస్సీ, ఎస్టీ మహిళలకు ఔత్సాహిక పారిశ్రామికవేత్తల కింద రూ.2కోట్ల రుణాలివ్వడాన్ని స్వాగతించారు. అన్ని జిల్లాస్పత్రుల్లో 200 డేకేర్ క్యాన్సర్ సెంటర్లను ఏర్పాటు చేయాలనే నిర్ణయం బాగుందని పేర్కొన్నారు. ఐఐటీ విద్యార్థులకు రూ.పది వేల కోట్ల స్కాలర్ షిపుల అంశాన్ని స్వాగతించారు.

పసుపు బోర్డు ఊసెత్తని కేంద్ర బడ్జెట్

బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

పసుపు బోర్డు ఏర్పాటు చేశామని గొప్పలు చెప్పుకుంటున్న బీజేపీ ప్రభుత్వం బడ్జెట్‌లో ఒక్క పైసా కూడా కేటాయించకపోవడం పట్ల బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఎక్స్‌లో ఆగ్రహం వ్యక్తం చేశారు. "స్పైసెస్ బోర్డు, టీ బోర్డు, కాఫీ బోర్డు, రబ్బర్ బోర్డులకు నిధులు కేటాయించిన కేంద్ర ప్రభుత్వం, పసుపు బోర్డుకు మాత్రం ఒక్క రూపాయి కూడా కేటాయించలేదు. ఆర్భాటంగా ప్రారంభించి నిధులు కేటాయించకుండా కేంద్ర ప్రభుత్వం మోసం చేసింది. నిధులు లేకుండా పసుపు బోర్డు ఎలా పని చేస్తుంది? ఎలా పరిశోధనలు చేస్తుంది?" అని కవిత ప్రశ్నించారు.

సాహసోపేత సంస్కరణలు

(మొదటిపేజీ తరువాయి)

సంతోషంగా స్వాగతిస్తున్నామని పేర్కొన్నారు.పన్ను విధానంలో మార్పులు తీసుకురావడం, వినియోగదారుడి చేతుల్లో ఆదాయాన్ని ఉంచడం వంటి చర్యలు బలమైన వృద్ధికి దోహదం చేస్తాయని మహీంద్రా అండ్ మహీంద్రా గ్రూప్ సీఈవో అనీశ్ షా పేర్కొన్నారు.



నిరాశపరిచిన బడ్జెట్ : పట్నం



నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

కేంద్రప్రభుత్వం ప్రవేశపెట్టిన 2025-26 బడ్జెట్ పట్టణ ప్రాంతాల అభివృద్ధి, గృహనిర్మాణ అవసరాలకు తగినట్టు లేదని పట్నం ప్రధాన కార్యదర్శి డీజీ నర్సింహారావు అన్నారు. పట్టణాభివృద్ధికి కేవలం రూ.1,01,918 కోట్లు కేటాయించారని తెలిపారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో రూ.82,577 కోట్లు ప్రతిపాదించి, రూ.69,414 కోట్లకు సవరించారని పేర్కొన్నారు. ప్రధానమంత్రి ఆవాస్ యోజన స్కీం ద్వారా ఐదు కోట్ల ఇండ్లు కడతామని ప్రతిపాదించి, కేవలం రెండు కోట్లు మాత్రమే నిర్మించారని వివరించారు. కేంద్రవాటాగా కేవలం రూ.1.50 లక్షలు మాత్రమే కేటాయిస్తున్నారనీ, దీనితో మిగిలిన సొమ్మును రాష్ట్ర ప్రభుత్వాలు భరించాల్సి వస్తుండటంతో ఇండ్ల నిర్మాణం నత్తనడకన సాగుతున్నదని విమర్శించారు. పట్టణాల్లో వీధివ్యాపారులకు రూ.30వేలు అందచేస్తామనే హామీని వెంటనే అమలు చేయాలని కోరారు. గతంలో ప్రకటించిన స్మార్ట్‌సిటీలకు ఈ బడ్జెట్‌లో ప్రత్యేకంగా నిధులు కేటాయించకపోవడాన్ని ఆయన తప్పుపట్టారు. పట్టణ ప్రాంతాల్లో నిరుద్యోగులకు ఉద్యోగ, ఉపాధి లభించేవరకు వారికి నెలకు రూ.10వేలు చొప్పున నిరుద్యోగ భృతి ఇవ్వాలనీ, కేంద్రప్రభుత్వ ఉద్యోగ ఖాళీలను వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు.ఇన్సూరెన్స్ రంగంలో వందశాతం విదేశీ ప్రత్యక్ష నిధులను అనుమతించడాన్ని ఆయన ఖండించారు. దేశ భద్రతా రంగాన్ని ప్రయివేటు వ్యక్తుల చేతిలో పెడుతూ న్యూక్లియర్ ఎనర్జీ రంగంలో తీసుకొస్తున్న సంస్కరణలను తక్షణం విరమించుకోవాలని డిమాండ్ చేశారు.

ఆదాయపన్ను శ్లాబులు ఇవే

న్యూఢిల్లీ : సంవత్సరానికి పన్నెండు లక్షల రూపాయల వరకూ ఆదాయం పొందే వారు ఆదాయపన్ను చెల్లించాల్సిన అవసరం లేదని పార్లమెంటుకు సమర్పించిన బడ్జెట్‌లో ఆర్థిక మంత్రి ప్రకటించారు. 'రూ.0-4 లక్షల ఆదాయం వరకూ పన్ను ఉండదు. రూ.4-8 లక్షల ఆదాయం పొందే వారు 5 శాతం, రూ.8-12 లక్షల ఆదాయం పొందే వారు 10 శాతం, రూ.12-16 లక్షల ఆదాయం పొందే వారు 15 శాతం, 16-20 లక్షల ఆదాయం పొందే వారు 20 శాతం, రూ.20-24 లక్షల ఆదాయం పొందే వారు 25 శాతం, రూ.24 లక్షలకు పైబడి ఆదాయం పొందే వారు 30 శాతం పన్ను చెల్లించాల్సి ఉంటుంది. క్యాపిటల్ గెయిన్స్ వంటి ప్రత్యేక రేటు ఆదాయం కాకుండా రూ.12 లక్షల వరకూ సాధారణ ఆదాయం పొందే పన్ను చెల్లింపుదారులకు రిబేటు వర్తిస్తుంది. శ్లాబ్ రేటు తగ్గింపు కారణంగా పొందే ప్రయోజనానికి ఇది అదనం' అని ఆర్థిక మంత్రి వివరించారు. కాగా అధిక ఆదాయం పొందే వారు నూతన పన్ను విధానం కింద రేటు హేతుబద్ధీకరణ కారణంగా రూ.1.1 లక్షల వరకూ పొదుపు చేసుకోవచ్చు. రూ.12 లక్షల వరకూ ఆదాయం ఉన్న వారి కోసం పన్ను శ్లాబులు ఉన్నప్పటికీ వారు వ్యక్తిగత ఆదాయపన్ను చెల్లించాల్సిన అవసరం లేదని నిర్మలా సీతారామన్ ప్రకటించారు. ప్రస్తుతం రూ.12 లక్షల వార్షిక ఆదాయం ఉన్న వారు రూ.80 వేల ఆదాయపన్ను చెల్లించాల్సి వస్తోంది. ఆదాయపన్ను రిబేటు పరిమితిని ఆర్థిక మంత్రి రూ.7 లక్షల నుండి రూ.12 లక్షలకు పెంచిన నేపథ్యంలో రూ.12 లక్షల వరకూ ఆదాయం పొందుతున్న వారు ఎలాంటి పన్ను చెల్లించాల్సిన అవసరం లేదు. రూ.12 లక్షల వరకూ ఆదాయం ఉన్న వారికి మాత్రమే ఈ రిబేటు వర్తిస్తుంది. రూ.12.1 లక్షల ఆదాయం ఉన్నప్పటికీ నూతన విధానం ప్రకారం పన్ను చెల్లించాల్సిందే. అంటే రూ.12.1 లక్షల ఆదాయం వచ్చే వారు శ్లాబులను బట్టి రూ.61,500 పన్ను చెల్లించాలి. అదే విధంగా రూ.15 లక్షల ఆదాయం పొందే వారు రూ.1,05,000 పన్ను చెల్లించాలి. పన్ను చెల్లింపుదారులు పాత లేదా కొత్త విధానాన్ని ఎంచుకోవచ్చు. పాత విధానంలో ఇంటి అద్దె, బీమా, ఇతర దీర్ఘకాలిక పెట్టుబడి పథకాలపై మినహాయింపులు ఉంటాయి. 2020లో ప్రవేశపెట్టిన కొత్త విధానంలో పన్ను రేట్లు తక్కువగా ఉన్నప్పటికీ మినహాయింపులు ఉండవు.

బడ్జెట్‌లో తెలంగాణపై వివక్ష

నేడు టీపీసీసీ ఆధ్వర్యంలో భారీ ధర్నా



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణపై వివక్షకు నిరసనగా నేడు సాయంత్రం హైదరాబాద్‌లోని ట్యాంక్‌బండ్ అంబేడ్కర్ విగ్రహం వద్ద భారీ ధర్నా నిర్వహించనున్నట్టు టీపీసీసీ అధ్యక్షులు మహేశ్ కుమార్ గౌడ్ తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా 3న అంబేడ్కర్ విగ్రహాల వద్ద నిరసన కార్యక్రమాలు చేపట్టాలని టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ పిలుపునిచ్చారు. నిరసన కార్యక్రమంలో ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, పోటీ చేసిన అభ్యర్థులు, డీసీసీలు, యువజన కాంగ్రెస్, ఎన్ఎస్ యూఐ, మహిళ కాంగ్రెస్ విభాగంతో పాటు పార్టీ అనుబంధ సంఘాలు పాల్గొనాలని ఆయన సూచించారు. నిరసనలో భాగంగా ప్రధాన మంత్రి, ఆర్థిక మంత్రి తెలంగాణ కేంద్ర మంత్రుల దిష్టి బొమ్మలను దహనం చేయాలని కోరారు.

రాజకీయ లబ్ధే లక్ష్యం

కేంద్ర బడ్జెట్‌లో సర్కారు తీరు | ఆదాయ మినహాయింపు అత్తెసరే | ఎన్నికలు జరిగే ఢిల్లీ, బీహార్‌పై నజర్

న్యూఢిల్లీ : ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తన బడ్జెట్‌లో ప్రధానంగా మూడు అంశాలపై దృష్టి సారించారు. అవన్నీ పాలక పక్షానికి రాజకీయ లబ్ధి చేకూర్చేవే. మధ్య తరగతి ప్రజలకు చేరువయ్యేందుకు ఆమె తన బడ్జెట్‌లో అనేక వరాలు ప్రకటించారు. ముఖ్యంగా ఢిల్లీ శాసనసభ ఎన్నికల్లో వేతన జీవుల ఓట్లు దండుకునేందుకు మునుపెన్నడూ లేని విధంగా వారికి ఆదాయపన్ను మినహా యింపులు ఇచ్చారు. తద్వారా ఎన్డీఏ ప్రభుత్వం పేదలు, మధ్య తరగతి ప్రజల పక్షానే ఉన్నదని చెప్పుకునే ప్రయత్నం చేశారు. ఇక సంకీర్ణ రాజకీయాలను కూడా ఆమె బాగానే ఒంట పట్టించుకున్నారు. ఈ ఏడాది చివర్లో బీహార్‌లో శాసనసభ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో కీలక మిత్రపక్షమైన జేడీయూని ప్రసన్నం చేసుకునేందుకు ఆ రాష్ట్రంపై వరాల జల్లులు కురిపించారు. మరోవైపు ఆగ్రహంతో ఉన్న అన్నదాతలను శాంతింపజేసేందుకు వ్యవ సాయ రంగానికి కేటాయింపులు పెంచారు.

ముందుగా మధ్య తరగతి జీవుల విషయానికి వద్దాం. ఈ వర్గానికి చెందిన వారు మొదటి నుండీ అధికార బీజేపీపై గుర్రుగానే ఉంటున్నారు. తమను పట్టించుకునే నాథుడే కరువయ్యాడని వారు ఆగ్రహంతో ఉన్నారు. వారిని శాంతపరచేందుకే మధ్య తరగతి వేతన జీవులకు బడ్జెట్‌లో గణనీయంగా పన్ను రాయితీలు కల్పించారు. క్యాపిటల్ గెయిన్స్ పన్నును వసూలు చేస్తే తప్ప రూ.12 లక్షల వరకూ వార్షిక ఆదాయం కలిగిన వారు ఆదాయపన్ను చెల్లించాల్సిన అవసరం లేకుండా చేశారు. మరి కొద్ది రోజుల్లో దేశ రాజధాని ఢిల్లీలో శాసనసభకు ఎన్నికలు జరగబోతున్నాయి. అక్కడ మధ్య తరగతి ప్రజానీకం ఎక్కువగా ఉంటారు. అధికార అమ్‌ఆద్మీ పార్టీ ఇప్పటికే 'మధ్య తరగతి మ్యానిఫెస్టో'ను ప్రకటించింది. ఇప్పటి వరకూ తమ ప్రభుత్వం అమలు చేసిన పథకాలు వారికి ఎలా ప్రయోజనం చేకూర్చాయో సోదాహరణంగా వివరించింది. ఈ నేపథ్యంలో అమ్‌ఆద్మీ ఎత్తుగడలను చిత్తు చేసి, మధ్య తరగతి వేతన జీవుల మెప్పు పొందాలని బీజేపీ భావించింది. దానికి అనుగుణంగానే బడ్జెట్‌లో వరాలు ప్రకటించింది. బీహార్ విషయానికి వస్తే ఈ ఏడాది చివరలో అక్కడ శాసనసభ ఎన్నికలు జరగాల్సి ఉంది. ప్రాంతీయ పార్టీలైన జేడీయూ, ఎల్‌జేపీ (రాం విలాస్) ఎన్డీఏకు కీలక భాగస్వా ములుగా ఉన్నాయి. నిర్మలా సీతారామన్ తన బడ్జెట్ ప్రసంగంలో బీహార్ పేరును ఆరుసార్లు ప్రస్తావించారు. పనిలో పనిగా మిథిలాంచల్‌నూ (ఉత్తర బీహార్) గుర్తు చేశారు. పూర్వోదయ పథకంలో భాగంగా బీహార్‌లో ఫుడ్ టెక్నాలజీ సంస్థను ఏర్పాటు చేస్తామని, రైతుల ఆదా యాన్ని పెంచుతామని, యువతకు నైపుణ్యాన్ని కల్పిస్తామని, మఖనా బోర్డును ఏర్పాటు చేస్తా మని, గ్రీన్‌ఫీల్డ్ విమానాశ్రయాన్ని నిర్మిస్తామని, పాట్నా ఎయిర్‌పోర్టును విస్తరిస్తామని....ఇలా హామీలు ఇచ్చుకుంటూ పోయారు. మిథిలాం చల్‌లో పశ్చిమ కోసీ కెనాల్ ప్రాజెక్ట్, ఐఐటీ పాట్నాలో మౌలిక సదుపాయాల పెంపు వంటివి కూడా ఈ హామీల జాబితాలో ఉన్నాయి. బడ్జెట్‌లో అన్నదాతలను ప్రసన్నం చేసుకునే ప్రయత్నం కూడా జరిగింది. దేశంలో వ్యావసాయకంగా వెనుకబడిన వంద జిల్లాలను గుర్తించి అక్కడ వ్యవసాయాభివృద్ధి కోసం చర్యలు తీసుకుంటామని ఆర్థిక మంత్రి ప్రకటించారు. ప్రధానమంత్రి ధన్‌ధాన్య కృషి యోజన పథకం 1.7 కోట్ల మంది రైతులకు ప్రయోజనం చేకూరుస్తుందని ఆమె చెప్పారు. కిసాన్ క్రెడిట్ కార్డ్ రుణ పరిమితిని రూ. 5 లక్షల నుండి రూ.7 లక్షలకు పెంచుతామని కూడా తెలిపారు.

ఎన్నికల ఏడాదిలో బీహార్‌కు వరాలు

న్యూఢిల్లీ : ఈ ఏడాదిలో బీహార్ శాసనసభకు ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ కేంద్ర బడ్జెట్‌లో ఆ రాష్ట్రంపై వరాల వాన కురిపించారు. తూర్పు ప్రాంతంలో ఫుడ్ ప్రాసెసింగ్‌కు ఊతమిచ్చేలా బీహార్‌లో నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫుడ్ టెక్నాలజీని ఏర్పాటు చేయబోతున్నారు. మఖానా ఉత్పత్తి, ప్రాసెసింగ్, వాల్యూ ఎడిషన్, మార్కెటింగ్ కోసం ఆ రాష్ట్రంలో బోర్డును కూడా ఏర్పాటు చేస్తారు. పాట్నాలోని ఐఐటీలో అదనపు మౌలిక సదుపాయాలు కల్పిస్తారు. బీహార్‌లో ఎన్డీఏ మిత్రపక్షమైన జేడీయూ అధికారంలో ఉన్న విషయం తెలిసిందే. జేడీయూతో పాటు తెలుగుదేశం పార్టీ కూడా ఎన్డీఏలో భాగస్వామిగా ఉంది. కేంద్రంలో మోడీ ప్రభుత్వ మనుగడకు ఈ రెండు పార్టీల మద్దతే కీలకం.

బీమా రంగంలోకి 100 శాతం ఎఫ్‌డీఐలు




న్యూఢిల్లీ : బీమా రంగంలో విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులకు (ఎఫ్‌డీఐలు) గణనీయంగా పెంచుతున్నామని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తన బడ్జెట్ ప్రసంగంలో ప్రకటించారు. ప్రస్తుతమున్న 74 శాతం ఎఫ్‌డీఐ పరిమితిని 100 శాతానికి పెంచుతామని ఆమె తెలిపారు. తద్వారా బీమా రంగంలో విదేశీ కంపెనీల ప్రవేశానికి తలుపులు బార్లా తెరిచారు. పెట్టుబడుల ప్రవాహాన్ని పెంచేందుకు ఈ నిర్ణయం తీసుకున్నామని ఆర్థిక మంత్రి చెప్పారు. 2047 నాటికి అందరికీ బీమా అనే లక్ష్యాన్ని సాధించడానికే వంద శాతం ఎఫ్‌డీఐలను అనుమతిస్తున్నామని ఆమె చెప్పుకొచ్చారు. విదేశీ పెట్టుబడులను గణనీయంగా ఆకర్షించడానికి, బీమా రంగంలో పోటీతత్వాన్ని పెంచడానికి ఈ నిర్ణయం దోహదపడుతుందని ఆర్థిక నిపుణులు తెలిపారు. అయితే ఎఫ్‌డీఐ పరిమితి పెంపుదల దేశంలో పూర్తి ప్రీమియంను పెట్టుబడి పెట్టే కంపెనీలకే వర్తిస్తుంది.

కేంద్రం అప్పు రూ.180 లక్షల కోట్లు

నవతెలంగాణ న్యూఢిల్లీ బ్యూరో : కేంద్ర ప్రభుత్వం అప్పు రూ.180 లక్షల కోట్లకు పెరగనుంది. శనివారం పార్లమెంట్‌లో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ కేంద్ర బడ్జెట్ ప్రవేశపెట్టారు. అందులో కేంద్ర అప్పులను పేర్కొన్నారు. 2025-26 ఏడాదికి గాను రూ. 180,78,254.08 కోట్లు అప్పు పెరగనున్నట్లు పేర్కొన్నారు. అందులో దేశీయ అప్పు రూ.174,14,333.42 కోట్లు, విదేశీ అప్పు రూ.6,63,920.67 కోట్లు ఉంటుందని ప్రభుత్వం అంచనా వేసింది. గతేడాది 2024-2025 బడ్జెట్‌లో రూ.165,50,553.49 కోట్లను అప్పుగా చూపించింది. అందులో దేశీయ అప్పు రూ.159,32,257.73 కోట్లు కాగా, విదేశీ అప్పు రూ. 6,18,295.76 కోట్లు అని పేర్కొంది. అంటే ఏడాదిలో రూ.15,27,700.59 కోట్లు అప్పు

రాష్ట్రాలకు కేంద్ర పన్నుల వాటా



గిగ్ వర్కర్లకు ఐడీ కార్డులు... వీధి వ్యాపారులకు క్రెడిట్ కార్డులు



న్యూఢిల్లీ : దేశంలోని కోటి మంది గిగ్ వర్కర్ల కోసం ఆన్‌లైన్ వేదికల ద్వారా గుర్తింపు కార్డులు జారీ చేస్తామని ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తన బడ్జెట్ ప్రసంగంలో ప్రకటించారు. వారిని ఈ-శ్రమ్ పోర్టల్‌లో కూడా నమోదు చేస్తామని, సామాజిక భద్రతా పథకం ద్వారా ఆరోగ్య రక్షణ కల్పిస్తామని ఆమె చెప్పారు. వీధి వ్యాపారుల కోసం రూ.30,000 పరిమితితో యూపీఐతో అనుసంధానించిన క్రెడిట్ కార్డులు మంజూరు చేస్తామని కూడా ఆమె తెలిపారు. పీఎం స్వానిధి ద్వారా ఇప్పటికే 68 లక్షల మంది వీధి వ్యాపారులు లబ్ధి పొందారని అంటూ దీనిని విస్తరిస్తామని ఆర్థిక మంత్రి చెప్పారు.

రూపాయి రాక..పోక

న్యూఢిల్లీ : ప్రభుత్వ ఖజానాకు చేరే ప్రతి రూపాయిలోనూ 66 పైసలు ప్రత్యక్ష, పరోక్ష పన్నుల ద్వారానే సమకూరుతున్నాయని కేంద్ర బడ్జెట్ పత్రాలు చెబుతున్నాయి. 24 పైసలు అప్పుల ద్వారా వస్తుండగా 9 పైసలు పెట్టుబడుల ఉపసంహ రణ వంటి పన్నేతర ఆదాయం నుండి జమ అవుతున్నాయి. ఒక పైసా రుణేతర మూల ధనపు వసూళ్ల ద్వారా సమకూరుతోంది. కార్పొరేట్, వ్యక్తిగత ఆదాయ పన్ను సహా ప్రత్యక్ష పన్నుల రూపంలో 39 పైసలు వస్తున్నాయి. ఆదాయపన్ను ద్వారా 22 పైసలు, కార్పొరేట్ పన్ను ద్వారా 17 పైసలు ఖజానాకు జమ అవుతున్నాయి. పరోక్ష పన్నులకు సంబంధించి ప్రతి రూపాయి ఆదాయంలోనూ గరిష్టంగా 18 పైసలు వస్తు సేవల పన్ను (జీఎస్టీ) ద్వారా వస్తున్నవే. రూపాయిలో ఎక్సైజ్ సుంకం ద్వారా ఐదు పైసలు, కస్టమ్స్ సుంకం ద్వారా నాలుగు పైసలు ఆర్జించవచ్చునని ప్రభుత్వం భావిస్తోంది. ఇక వ్యయం విషయానికి వస్తే ప్రతి రూపాయి రాబడిలోనూ 20 పైసలు వడ్డీ చెల్లింపులకే ఖర్చవుతున్నాయి. పన్నులు, సుంకాల్లో రాష్ట్రాల వాటా 22 పైసలు. రక్షణ రంగానికి ఎనిమిది పైసలు కేటాయించారు. ప్రతి రూపాయి రాబడిలోనూ కేంద్ర రంగ పథకాల అమలు కోసం 16 పైసలు ఖర్చు చేస్తారు. కేంద్ర ప్రభుత్వ ప్రాయోజిత పథకాల కోసం 8 పైసలు ఖర్చవుతాయి. 'ఆర్థిక కమిషన్, ఇతర బదిలీల' కోసం 8 పైసలు కేటాయించారు. సబ్సిడీలకు 6 పైసలు, పెన్షన్లకు 4 పైసలు ఖర్చు చేస్తారు. ఇతర ఖర్చుల కోసం ప్రతి రూపాయి ఆదాయంలోనూ 8 పైసలు కేటాయించారు.

రక్షణ రంగానికి రూ .6.81 లక్షల కోట్లు



న్యూఢిల్లీ : కేంద్ర బడ్జెట్‌లో రూ.1,92,387 కోట్లను మూలధనపు వ్యయం కోసం కేటాయించారు. ఇందులో ఎక్కువ భాగం నూతన ఆయుధాలు, యుద్ధ నౌకలు, ఇతర సైనిక హార్డ్‌వేర్ కొనుగోలుకు వెచ్చిస్తారు. 2025-26 బడ్జెట్‌లో రక్షణ రంగానికి రూ.6,81,210 కోట్ల కేటాయింపులు జరిగాయి. ప్రస్తుత ఆర్థిక సంవత్సరపు కేటాయింపులు రూ.6.22 లక్షల కోట్లతో పోలిస్తే ఇది స్వల్పంగా పెరిగింది. ప్రాంతీయ భద్రతకు సంబంధించి వేగంగా చోటుచేసుకుంటున్న మార్పులను దృష్టిలో పెట్టుకొని సాయుధ దళాల ఆధునీకరణ కోసం కేటాయింపులు పెంచినట్లు కన్పిస్తోంది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో మూలధనపు వ్యయం కోసం రూ.1.72 లక్షల కోట్ల కేటాయింపు జరిగింది. సవరించిన అంచనాల్లో దీనిని రూ.1,59,000 కోట్లుగా చూపారు.

ప్రజలను మోసగించారు !

సీపీఐ(ఎం) విమర్శ

అసమానతలు పెంచే బడ్జెట్

మధ్య తరగతి వర్గాల పేరుతో ప్రచారమే

ప్రజా వ్యతిరేక బడ్జెట్‌పై ఆందోళనలకు పిలుపు

న్యూఢిల్లీ : కేంద్ర ప్రభుత్వం శనివారం పార్లమెంట్‌లో 2025-26 సంవత్సరానికి ప్రవేశపెట్టిన కేంద్ర బడ్జెట్ దేశ ప్రజల అవసరాలకు దారుణంగా ద్రోహం చేసిందని సిపిఎం విమర్శించింది. ఆర్థిక వ్యవస్థలోని పలు రంగాలు ఎదుర్కొంటున్న డిమాండ్ సమస్యను పరిష్కరించడానికి, మూకుమ్మడి నిరుద్యోగం, వేతనాల కుంగుబాటు వంటి కారణాల వల్ల మెజారిటీ వర్గాల చేతుల్లో కొనుగోలు శక్తి కొరవడిన సమస్యలకు మూల కారణాన్ని పరిష్కరించడానికి బదులుగా ఖర్చులు తగ్గిస్తూనే, అధిక ఆదాయాలు కలిగిన అతి తక్కువ మందికి పన్నుల్లో కోతలను ప్రకటించడం ద్వారా ఆర్థిక వ్యవస్థను ఉత్తేజితపరచడానికి మోడీ ప్రభుత్వం ఈ బడ్జెట్‌లో ప్రయత్నించింది. భారతదేశంలో కార్మిక వర్గం ఎదుర్కొంటున్న నిస్సహాయ పరిస్థితులను ఆర్థిక సర్వే ఎత్తి చూపించింది. గత ఐదేళ్లుగా ఆదాయాల్లో తగ్గుదలను ప్రముఖంగా పేర్కొనగా ఈ బడ్జెట్ మాత్రం ప్రభుత్వ వ్యయాల్లో కోతలపై ప్రధానంగా దృష్టి పెట్టింది. మరోవైపు సంపన్నులకు రాయితీలు ఇవ్వడంపై కూడా దృష్టి సారించింది. దీనివల్ల భారతదేశంలో ఇప్పటికే వున్న అసమానతలు ఇంకా పెరుగుతాయని పొలిట్‌బ్యూరో విమర్శించింది. సంపన్నులపై, బడా కార్పొరేట్ సంస్థలపై పన్నులు వేయడం, ఉపాధిని ఉత్పత్తి చేయడానికి దోహదపడేలా ప్రభుత్వ పెట్టుబడులను పెంచడం ద్వారా వనరులను సమీకరించడానికి, అలాగే మన ప్రజలకు కనీస వేతనాలకు హామీ కల్పించడానికి బదులుగా అందుకు వ్యతిరేకంగా చర్యలు చేపట్టడాన్ని ఎంచుకుంది. ప్రయివేటు పెట్టుబడులను ప్రోత్సహించడం ద్వారా సంపన్నుల వల్ల మరింత పెద్ద మొత్తంలో సంపద పోగుపడాలని కోరుకుంటోంది. ఇందుకోసం ప్రభుత్వ ఆస్తులు, ప్రభుత్వ వ్యయాలను కూడా వారి సేవలో వుంచుతోంది. బీమా రంగంలో వంద శాతం ఎఫ్‌డీఐని ప్రవేశపెట్టాలని ఈ బడ్జెట్‌లో ప్రభుత్వం ప్రతిపాదించింది. అలాగే విద్యుత్ రంగాన్ని ప్రయివేటీకరించాలని కూడా భావిస్తోంది. అందువల్ల ఇది సంపన్నుల కోసం సంపన్నులు రూపొందించిన బడ్జెట్.

జీడీపీలో శాతంగా వ్యయాన్ని చూసినట్లైతే మరోసారి ఇది తగ్గనుంది. 2020-21 నుండి ప్రతి ఏటా ఇలా జరుగుతూనే వుంది. 2024-25లో వ్యయం 14.6శాతం వుండగా, 2025-26లో ఇది 14.2శాతానికి తగ్గింది. పైగా ప్రభుత్వం ఆర్భాటంగా చెబుతున్న దానికి పూర్తి భిన్నంగా జరుగుతోందని బడ్జెట్ పత్రాలను బట్టి చూస్తే తెలుస్తోంది. వాస్తవానికి బడ్జెట్‌లో ఖర్చు చేస్తామని హామీ ఇచ్చిన దాని కన్నా దాదాపు లక్ష కోట్ల రూపాయిలు తక్కువగా గతేడాది ఖర్చు పెట్టారు.

బడ్జెట్‌లో పేర్కొన్న గణాంకాలతో పోలిస్తే, గతేడాది, కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాలకు రూ.1,12,000కోట్ల మేరకు బదలాయింపు మొత్తాలను తగ్గించింది. కేంద్ర ప్రాయోజిత పథకాలకు ఇచ్చే నిధులను రూ.90వేల కోట్లు మేరకు తగ్గించగా, ఆర్థిక సంఘం, ఇతర బదలాయింపుల ద్వారా రావాల్సిన మొత్తాలను రూ.22వేల కోట్లు తగ్గించారు. ఆ రకంగా, సమాఖ్యవాదం సూత్రాలను నీరుగార్చడాన్ని, రాష్ట్రాల హక్కులపై దాడులు జరపడాన్ని బడ్జెట్ ప్రతిబింబించింది. వాస్తవానికి ద్రవ్యోల్బణాన్ని పరిగణనలోకి తీసుకున్నట్లైతే ఈ కేటాయింపులు స్తంభించాయి. జీడీపీలో శాతంగా చూస్తే గతేడాది కన్నా తగ్గాయి. గతేడాది బడ్జెట్‌లో ఆహార రంగానికి కేటాయింపులు రూ.2.05 లక్షల కోట్లుగా వున్నాయి. కానీ గతేడాది సవరించిన అంచనాల్లో వ్యయం రూ.7,830కోట్లు తగ్గింది. ఈసారి బడ్జెట్‌లో ప్రతిపాదిత మొత్తం రూ.2.03 లక్షల కోట్లుగా వుంది. అంటే ఇది గతేడాది బడ్జెట్‌లో ప్రతిపాదించిన మొత్తాల కన్నా తక్కువగానే వుంది.

అలాగే, విద్యా రంగానికి కూడా గతేడాది బడ్జెట్‌లో కేటాయింపులు 1.26లక్షల కోట్లు కాగా సవరించిన అంచనాలు చూస్తే వారు 11,584కోట్లు తక్కువగా ఖర్చు పెట్టారని తెలుస్తోంది. ఈ ఏడాది బడ్జెట్‌లో విద్యా రంగ కేటాయింపులు గతేడాది బడ్జెట్ అంచనాల కన్నా కేవలం 14,596 కోట్లు మాత్రమే ఎక్కువ. సాధారణంగా చూసినట్లైతే ఈ కేటాయింపులు కేవలం 2.3శాతమే పెరిగాయి.

అదే ద్రవ్యోల్బణాన్ని పరిగణనలోకి తీసుకున్నట్లైతే వాస్తవంగా ఎలాంటి పెరుగుదల లేదు. ఇక ఆరోగ్య రంగ కేటాయింపులకు సంబంధించి సవరించిన అంచనాలు గతేడాది బడ్జెట్ అంచనాల కన్నా తక్కువగానే వున్నాయి. వ్యవసాయం, అనుబంధ కార్యకలాపాల రంగంలో బడ్జెట్ అంచనా 1.5లక్షల కోట్లుగా వుండగా, ప్రభుత్వం వ్యయం సవరించిన అంచనాల ప్రకారం 10,992కోట్లు తక్కువగా వుంది. గతేడాది సవరించిన అంచనాల ప్రకారం ఎల్పిజి సబ్సిడీని 14.7 వేల కోట్ల నుండి ఈ ఏడాది బడ్జెట్‌లో 12వేల కోట్లకు తగ్గించారు.

కార్పొరేట ప్రయోజనాల కోసమే


మోడీ ప్రభుత్వ దివాళాకోరుతనాన్ని 2025-26 కేంద్ర బడ్జెట్ ప్రతిబింబిస్తోంది. సంపన్నులు, కార్పొరేట్ రంగ ప్రయోజనాలను పరిరక్షించేం దుకు ప్రభుత్వం కట్టుబడివుందని రుజువైంది. ఆర్థిక వ్యవస్థలో మాంద్యాన్ని పరిష్కరించేం దుకు కనీసం ఎలాంటి వాస్తవిక విధానాన్ని రూపొందించలేక పోయింది. పెట్టుబడు లను సృష్టించలేదు, ఉపాధి వృద్ధిని తీసుకురాలేదు అనడానికి పెద్ద ఎత్తున సాక్ష్యాధారాలు కనిపిస్తున్నాయి. 2025-26 సంవత్సరానికి కేంద్ర బడ్జెట్ అనేది ఘోరంగా విఫలమైన విధానానికి తాజా కొనసాగింపు మాత్రమే. మోడీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ ప్రజా వ్యతిరేక బడ్జెట్‌కు వ్యతిరేకంగా నిరసనలు చేపట్టడానికి ప్రజలను సమీకరించాల్సిందిగా అన్ని పార్టీ శాఖలకు పొలిట్‌బ్యూరో పిలుపిస్తోంది.





ఉపాధి హామీ చట్టానికి కేటాయింపులు అరకొరే

గ్రామీణ పేదలకు జీవనాడిగా వున్న మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ చట్టానికి కేటాయింపులు అరకొరగా వున్నాయంటేనే ఈ ప్రభుత్వ నయవంచన అర్ధమవుతోంది. డిమాండ్ పెరిగినప్పటికీ కేటాయింపులు మాత్రం 86వేల కోట్ల రూపాయల దగ్గరే ప్రతిష్టంభించాయి. ఇది గ్రామీణ పేదలపై క్రూరంగా దాడి చేయడమే కాదు, వంద రోజులు పని కల్పించాలన్న చట్టబద్ధమైన హక్కుపై అత్యంత దారుణంగా దాడి చేయడమే. వ్యవసాయ రంగ దుస్థితిని పరిష్కరించడానికి, రైతుల ఆత్మహత్యలను నివారించడానికి కీలకమైన అంశమైన రైతులకు కనీస మద్దతు ధర (ఎంఎస్‌పి) కల్పించాలన్న డిమాండ్‌ను ప్రభుత్వం పెడచెవిన పెడుతోంది.



జనాభాలో ఆయా సామాజిక గ్రూపుల శాతం ఎలా వుందో ఆ దామాషా మేరకే వ్యయం కూడా వుండాలని మార్గదర్శకాలు నిర్దేశిస్తుండగా, మొత్తం వ్యయాల్లో ఇటువంటి వ్యయాల వాటాలు గణనీయమైన రీతిలో తగ్గుతున్నాయి. 2025-26 సంవత్సరానికి, ఎస్సి, ఎస్టీలకు వరుసగా మొత్తం వ్యయాల్లో కేవలం 3.4శాతం, 2.6శాతం మాత్రమే కేటాయింపులు వున్నాయి. ఈశాన్య ప్రాంతాలకు కేటాయింపులు కూడా బడ్జెట్ గణాంకాలతో పోలిస్తే రూ.13వేల కోట్లు తగ్గాయి. బాలల సంక్షేమంపై కూడా కేటాయింపుల్లో కోత పడింది. 2023-24 బడ్జెట్‌తో పోలిస్తే 2024-25 సంవత్సరానికి సాధారణ బడ్జెట్, కన్నా చిన్నదిగా వుంది.

దేశ జనాభాలో ఒక శాతం కన్నా తక్కువే...

పన్ను మినహాయింపు పరిమితిని రూ.12 లక్షలకు పెంచడం ద్వారా "మధ్య తరగతి ప్రజలకు సాయం చేస్తున్నాం" అన్న ప్రచారం చాలా జరుగుతోంది. వ్యక్తిగత ఆదాయపన్నులో తీసుకువచ్చిన ఈ మార్పుల వల్ల మధ్య తరగతి ప్రజలు పొందే ప్రయోజనం దేశ జనాభాలో ఒక శాతం కన్నా తక్కువమంది వుండే సంపన్న వర్గం పొందే ప్రయోజనాల కన్నా చాలా తక్కువగా వుండనుంది. ఆదాయపన్ను రాయితీల కారణంగా ప్రభుత్వానికి వచ్చే నష్టం రూ.లక్ష కోట్లలో ప్రధాన వాటా పొందేది కూడా వారే కానున్నారు. అన్నింటికంటే ముఖ్యంగా, అధిక ఆదాయ పన్ను స్లాబ్ రేట్లను పెంచరాదని ప్రభుత్వం నిర్ణయించింది. దీన్ని దిగువ మధ్య తరగతి వర్గాల పన్ను భారం తగ్గింపుతో కలిపివుంటే బాగుండేది.



పేదరికాన్ని కాదు.. పేదల్ని నిర్మూలించే బడ్జెట్

ఆర్‌ఎస్‌ఎస్ డైరెక్షన్‌లో అంబానీ, అదానీ తయారీ

ఈ బడ్జెట్ కార్పొరేట్లకు అనుకూలం.. కష్టజీవులకు వ్యతిరేకం

నేటి నుంచి వారం పాటు నిరసనలు

అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి బి.వెంకట్

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

పార్లమెంట్‌లో ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్ పేదరికాన్ని కాదు..పేదల్ని నిర్మూలించేలా ఉందని అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి బి.వెంకట్ విమర్శించారు. ఈ బడ్జెట్ కార్పొరేట్లకు అనుకూలంగా, పేదలకు వ్యతిరేకంగా ఉందని నొక్కి చెప్పారు. అంబానీ, అదానీ తయారు చేసిన బడ్జెట్‌ను ఆర్‌ఎస్‌ఎస్ కనుసన్నల్లో ఆర్థిక మంత్రి చదివినట్టు ఉందని తీవ్రస్థాయిలో వ్యాఖ్యానించారు. తెలుగు రాష్ట్రాలకు జరుగుతున్న అన్యాయంపై సీఎంలు చంద్రబాబు, రేవంత్‌రెడ్డి ప్రశ్నించకుంటే చరిత్ర క్షమించదని హెచ్చరించారు. కేంద్ర బడ్జెట్‌ను నిరసిస్తూ శనివారం అని ప్రాంతాల్లోనూ వ్యవసాయ కార్మిక సంఘం, సీఐటీయూ, రైతు సంఘం ఆధ్వర్యంలో బడ్జెట్ కాపీలను దహనం చేశామని తెలిపారు. వారం పాటు పెద్ద ఎత్తున నిరసనలు చేపట్టాలని పిలుపునిచ్చారు. శనివారం ఆంధ్రప్రదేశ్‌లోని నెల్లూర్‌లో ఆయన మీడియాతో మాట్లాడారు. గత బడ్జెట్‌తో పోలిస్తే ఈసారి ఐదు శాతం నిధులు పెరిగాయనీ, ఆ స్థాయిలో సామాజిక న్యాయం, గ్రామీణాభివృద్ధి, ఉపాధి హామీకి నిధులు కేటాయించలేదని విమర్శించారు. గ్రామీణ ప్రాంతాల్లో వలసలను నివారించడంలో ఉపాధి హామీ చట్టాన్ని మరింత బలోపేతం చేయడానికి రూ.2.5 లక్షల కోట్లు కేటాయించాలని డిమాండ్ చేస్తుంటే.. మోడీ సర్కారు మాత్రం రూ.86 వేల కోట్లకే పరిమితం చేసిందని వివరించారు. ఉత్పత్తి వర్గాలైన గ్రామీణ ప్రాంతాల్లోని రైతులు, వ్యవసాయ కార్మికులు, పట్టణ ప్రాంతాల్లోని అసంఘటిత కార్మికులు, కార్మికులు, సామాజికంగా దళితులు, గిరిజనులు, మైనార్టీలు, ఓబీసీలు, మహిళలను బడ్జెట్ విస్మరించిందని విమర్శించారు. ఆహారభద్రతా చట్టానికి గతంలో 2.70 లక్షల కోట్లు కేటాయిస్తే..ప్రస్తుతం రూ.2.04 లక్షల కోట్లకు కుదించడం దుర్మార్గమన్నారు. గత బడ్జెట్‌లో గ్రామీణాభివృద్ధి కోసం రూ.2.60 లక్షల కోట్లు ప్రకటించి కేవలం 1.90 లక్షల కోట్లే ఖర్చుపెట్టిన విషయాన్ని గుర్తుచేశారు. ఇలాగైతే గ్రామాలు ఎలా అభివృద్ధి చెందుతాయని ప్రశ్నించారు. గత బడ్జెట్‌లో తాగునీటి సౌకర్యం కోసం జలజీవన్ పథకానికి రూ.70 వేల కోట్లు ప్రకటించి..రూ.22 వేల కోట్లే ఖర్చుపెట్టారనీ, ఈసారి బడ్జెట్‌లో రూ. 65 వేల కోట్లు కేటాయిస్తున్నామని గొప్పగా చెప్పారని విమర్శించారు. దేశ జీడీపీలో రూ.70 లక్షల కోట్ల విలువైన వ్యవసాయ రంగంపై అంబానీ, అదానీ లాంటి అంతర్జాతీయ పెట్టుబడిదారుల కన్ను పడిందనీ, అందుకే కేంద్ర ప్రభుత్వం అన్నదాతను సాగుకు దూరం చేసేలా ఎరువుల సబ్సిడీల్లో కోత పెట్టిందని వివరించారు. సామాజిక న్యాయానికి పాతరేసిందని విమర్శించారు. దేశంలోని పేదలందరికీ ఇండ్లు కట్టిస్తామని చెబుతూనే..గత బడ్జెట్‌లో కేటాయించిన నిధుల్లో గ్రామీణ ప్రాంతాలకు సంబంధించి 40 శాతం, పట్టణ ప్రాంతాలకు సంబంధించి 60 శాతం నిధుల్లో కోత పెట్టిన విషయాన్ని గుర్తుచేశారు.



విద్యావైద్య రంగాలను విస్మరించిన కేంద్ర బడ్జెట్

కేంద్ర బడ్జెట్ విద్యావైద్య రంగాలను విస్మరించిందని విమర్శించారు. కేటాయింపుల్లో పేపర్ల మీద బాగా చూపి గ్రామీణ ప్రాంతాలకు, సంక్షేమ రంగాలకు, సామాన్య ప్రజానీకానికి సంబంధించిన నిధుల్లో కేంద్రం నిర్దాక్షిణ్యంగా కోతపెడుతున్న తీరును ఎండగట్టారు. అదే సమయంలో కార్పొరేట్లకు పెద్ద ఎత్తున ఇస్తున్న పన్నుల రాయితీలను ఎత్తిచూపారు. ఎస్సీ, ఎస్టీ పిల్లలకు ఇచ్చే స్కాలర్ షిప్పుల నిధుల్లో 22 శాతం కోతపెట్టిందనీ, ఆ వర్గాల పిల్లలను ఉన్నత చదువులకు దూరం చేయడంలో భాగంగానే జరుగుతున్నదని చెప్పారు. ఇది ఆధిపత్య భావజాల బడ్జెట్ కాకపోతే ఇంకేమవుతుందని ప్రశ్నిం చారు. అంగన్‌వాడీ కేంద్రాలకు సంబంధి ంచిన పోషక్-1, పోషక్-2 పథకాల్లో రెండింటికీ బడ్జెట్‌లో కోతపెట్టిందని వివరించారు. గత బడ్జెట్‌లో వైబ్రెంట్ ఇండియా పథకానికి రూ.1,000 కోట్లు కేటాయించి రూ.209 కోట్లు మాత్రమే ఖర్చుపెట్టిన విషయాన్ని ఎత్తిచూపారు. విభజన హామీలు ఏమయ్యాయని నిలదీశారు. పోలవరం నిర్వాసితుల పట్టించుకోవడం మానేసి కాంట్రాక్టర్ల కోసం నిధులు కేటాయించడ మేంటని ప్రశ్నించారు. ఇది కార్పొరేట్ల అనుకూల బడ్జెట్‌లా ఉందని విమర్శించారు.

Printed and Published by Nandayala Narsimha Reddy On behalf Of Navatelangna Printers Private Limited, Printed At M.H Bhavan, 1st Floor, Plot No. 21/1, Azamabad Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020,Telangana State, Published at Navatelangana Printers Private Limited, M.H Bhavan,1st Floor No.21/1, Azamabad, Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020, Telangana State, Editor : R.Sudha Bhaskar TELTEL/2014/59462.